ఆదివారం ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
15-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 256, పేజీలు : 10+4 వెల : 8.00

పాస్‌పోర్ట్ స్కాంలో 24 మందిపై కేసు

ఇజ్రాయెల్, గాజా యుద్ధంపై ఇస్లామిక్ దేశాల సమావేశం

5లో

## మైనారిటీల సంక్షేమానికి

# ప్రత్యేక కార్యాచరణ

## క్రైస్తవ మిషనరీలు, చర్చిల ఆస్తుల పరిరక్షణ

## త్వరలో క్రైస్తవ భవనం అందుబాటులోకి

## కులమతాలకు అతీతంగా సంక్షేమం: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** క్రైస్తవులతో సహా మైనార్టీ వర్గాల సంక్షేమానికి ప్రత్యేక కార్యచరణను చేపట్టి అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. క్రైస్తవులందరికి ప్రతి జిల్లా కేంద్రంలో కమ్యూనిటి హాలు ఉండాలనే అంశంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందున్నారు.క్రైస్తవ మిషనరీల ఆస్తుల విషయంలో ప్రభుత్వం దృష్టి పెడుతుంద న్నారు.వీటిని కబ్జాచేసేందుకు ప్రయత్నించే శక్తుల చర్యలను పూర్తిస్థాయిలో నియంత్రిస్తామన్నారు. పురాతన ప్రార్ధనాలయాల పరిరక్షణ విషయం ప్రభుత్వం కీలకం తీసుకుంటుందన్నారు., క్రైస్తవ మతాన్ని అనుసరించే దళితులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌పై కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు.ఈ విషయంలో ఇప్పటికే ఎపి అసెంబ్లీ తీర్మానంచేసి కేంద్రానికి పంపింద న్నారు. అయితే విషయం న్యాయస్థానం పరిధిలో ఉందన్నారు. న్యాయపరమైన చిక్కులు పరిష్కార మైతే, ప్రభుత్వం తక్షణం కేంద్రం అనుమతితో చట్టం తేవడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. క్రిస్టియన్ మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ జాన్ వేస్లీ ఆధ్వర్యంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పలు సమస్యలపై సీఎం జగన్‌ను కలుసుకుని వినతి పత్రం సమరించారు.ఆయనకు చిరుసత్కారం చేసి ప్రార్థనలు చేసారు.

ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులను ఏస్సీలుగా పరిగణించాలనే విషయంలో తానుపాదయాత్రలో చేసిన వాగ్దానానికి కట్టుబడి ఉంటానన్నారు. మతం మారినంత మాత్రన పేద రికం పోతుందా అని మీరు ప్రశ్నించారు.నిజమే ఆ దిశలో ఆలోచించినందువల్లనే పేదరిక నిర్మూలన దిశలో ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఎదురైన ముందుకు సాగుతుందన్నారు. పెత్తందారులు వారి వర్గ ప్రయోజనాలను ఆలోచించి ఇబ్బందులు పెడు తున్నా తమ ప్రభుత్వం ముందడుగులు వేస్తూ పోతుందన్నారు. ఈప్రభుత్వం మతాలు, కులాలకు, వర్గాలకతీతంగా పేదరికమే అర్హతగా సంక్షేమం అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలతో నిరుపేదలకు మేలు జరుగుతుందన్నారు.పారదర్శకంగా,వివక్షలేకుండా వారికి పథకాలు అందుతున్నాయన్నారు. పాస్టర్లుకు గౌరవ వేతనం ఇచ్చి సహకారం అందిస్తున్నామ న్నారు. క్రైస్తవులకు స్మశన వాటికలు కేటాయించేం దుకు కీలక నిర్ణయం తీసుకున్నామ న్నారు. చాలా ప్రాంతాల్లో ఈసమస్య

≫2



## భారత్ దెబ్బకు

# పాక్ చిత్తుచిత్తు!

7వికెట్లతేడాతో టీం ఇండియా ఘన విజయం -వివరాలు 'ఆట'లో

## రూ. 20 వేల కోట్లతో

# మత్స్యరంగానికి ప్రోత్సాహం

## రాష్ట్రంలో మత్స్యరంగం అభివృద్ధికి రూ. 2,500 కోట్లు మంజూరు

## దేశంలో 30% మత్స్యసంపద ఎపిలోనే

## త్వరలోనే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ జాతికి అంకితం

## కేంద్ర మత్స్య, పశుసంవర్థకశాఖ మంత్రి పురుషోత్తం రూపాల వెల్లడి



శనివారం నెల్లూరులో ఏర్పాటుచేసిన సింహపురి సేంద్రీయ మేళాను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

**నెల్లూరు,అక్టోబరు14 ప్రభాతవార్త-విద్య:** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా దేశంలోని మత్స్యరంగాన్ని ప్రోత్సహించేందుకు రూ.20వేల కోట్లు ఖర్చు చేయ నున్నామని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ మంత్రి పురుషోత్తం రూపాల పేర్కొన్నారు.శనివారం నగరంలోని స్థానిక విఆర్‌సి మైదానంలో ఏర్పాటుచేసిన సింహపురి సేంద్రీయ మేళాను ఆయన రాష్ట్రమత్స్యశాఖమంత్రి సీదిరి అప్పలరాజుతో కలిసి ప్రారంభిం చారు. తొలుత సేంద్రీయ, మత్స్యఉత్పత్తుల, ఆహార పదార్థాలు, చిరుధాన్యాల స్టాల్స్‌ను మంత్రులు సందర్శించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యరంగ అభివృద్ధికి కేంద్ర పూర్తి సహాయ సహకా రాలు అందిస్తుందన్నారు. ఇప్పటికే రూ.2500కోట్లరూపాయలతో ఏర్పాటుచేసిన ప్రాజెక్టులను ఆంధ్రాకు ఇవ్వటం జరిగిందన్నారు. మరో రెండు ప్రాజెక్టులకు కూడా తమ రాష్ట్రానికి ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు కోరుతున్నారని, దీనిపై త్వరలోనే మంచి నిర్ణయం తీసుకుంటా మన్నారు. ప్రధానమంత్రి మత్స్యసందన యోజన పథకంకింద అత్యధికంగా ఆంధ్రా

≫2

# విశాఖలో కృష్ణాబోర్డు కార్యాలయం

**విజయవాడ,అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖకు కృష్ణా బోర్డు కార్యా లయాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది.ఈ కార్యాలయంకోసం ఇప్పటికే విశాఖ నగరంలో అన్ని వసతులతో కూడిన భవనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఈ నూతన భవన సముదా యంలోకి హైదారాబాద్ నుంచి విశాఖకు కృష్ణా బోర్డు కార్యాలయాన్ని తక్షణం తరలించాలని బోర్డు ఛైర్మన్ శివ్‌నందన్‌కుమార్‌కు ఎపి జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ లేఖరాసారు.కృష్ణా,గోదావరి నదీ జలాల వినియో గంలో రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు రాకుండా చూసేందుకు కృష్ణా, గోదావరి బోర్డులను విభజన చట్టం ద్వారా కేంద్రం ఏర్పాటు చేసింది.కేంద్రం కృష్ణాబోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లోను,గోదావరి బోర్డు కార్యాలయం తెలంగాణాలోను ఏర్పాటు చేయాలని నిర్దేశించింది. ప్రస్తుతం రెండు బోర్డుల కార్యాలయాలు హైదారాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి.ఈ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలనుకుంటున్నారె అక్కడ భవనం,వసతులు కల్పిస్తే హైదారాబాద్ నుంచి తరలిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి కృష్ణాబోర్డు తెలిపింది. విశాఖలో నార్త్‌కోస్ట్ సీఈ కార్యాలయం ప్రాంగణంలో నిర్మించిన భవనంలో ఒక అంతస్తును కృష్ణాబోర్డు కార్యాలయానికి ప్రభుత్వం కేటాయించి,బోర్డుకు తెలిపింది.




## చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉంది

### ఆయన వ్యక్తిగత డాక్టర్ల సూచనతోనే మందులు వాడుతున్నాం

### కోర్టు ఆదేశిస్తే ఏసి ఏర్పాటు

### కోస్తా జిల్లాల జైళ్లశాఖ డిఐజి రవికిరణ్



శనివారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతున్న జైళ్లశాఖ డిఐజి రవికిరణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 14, ప్రభాతవార్త :** రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య, భద్రత విషయంలో అప్రమత్తంగాఉంటూ అన్ని చర్యలు తీసుకుంటున్నామని కోస్తా జిల్లాల జైళ్ల శాఖ డిఐజీ రవికిరణ్ స్పష్టం చేశారు. శనివారం రాజ మండ్రిలో మీడియాతో మాట్లాడిన ఆయన పలు అంశాలను వివరించారు. చంద్రబాబు నాయు డుకు రాజమండ్రి ప్రభుత్వాసుపత్రి నుండి 5గురు ప్రత్యేక వైద్య నిపుణులు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వీరిలో అసోసియేట్ ప్రొఫెసర్ జనరల్ మెడిసిన్ విభాగం డాక్టర్ మార్కండేయులు, అసోసియేట్ ప్రొఫెసర్ జనరల్ సర్జరీ విభాగం సిహెచ్‌వివి శివకుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డెర్మటాలజీ విభాగం డాక్టర్ సిహెచ్‌వి సునీత దేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ అనస్తీషి

≫2



బాంబుదాడులతో ధ్వంసమైన గాజా నగరం

# హమాస్ టాప్ కమాండర్ హతం

### ఉధృతరూపందాల్చిన గాజా 'వార్'

### 1,300 భవనాలు నేలమట్టం

### 2,215కు పెరిగిన మృతులు

### 24 గంటల్లో గాజా ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ హుకుం

**జెరూసలెం, అక్టోబరు 14:** ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధంలో హమాస్ సీనియర్ కమాండర్ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. గాజాస్ట్రిప్‌లో జరిగిన వైమానిక దాడిలో హమాస్ ఉగ్ర గ్రూప్‌లోని సీనియర్ సభ్యుడు మురాద్ అబూ మురాద్‌ని హతమార్చినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు (ఐడిఎఫ్) వెల్లడించింది. అబూమురాద్ గత వారం ఇజ్రాయెల్ ప్రజలను ఊచకోత కోసం టైమ్‌లో ఉగ్రవాదులకు దిశానిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అతడిని లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్ మట్టుబెట్టింది. అయితే హమాస్ శనివారం కూడా ఇజ్రాయెల్‌పై దాడులను కొనసాగించింది. ఈ దాడుల్లో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటివరకు ఇజ్రాయెల్‌లో 13 వందలకుపైగా మరణించగా.. ఇజ్రాయెల్ ఎదురుదాడుల్లో గాజాలో 1500 మందికిపైగా మృతి చెందారు. ఇజ్రాయెల్‌లో దాదాపు 1500 మంది హమాస్ ఉగ్రవాదులు హతమయ్యారని ఇజ్రాయెల్ పేర్కొంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చుతోంది.

≫2

≫




శనివారం న్యూఢిల్లీలో పి-20 సమ్మిట్ ముగింపు సమావేశంలో పాల్గొన్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# మత్స్యరంగానికి ప్రోత్సాహం

≫ లోనే లబ్దిదారులు ఉన్నారన్నారు. కృష్ణపట్నం వద్ద ఫిషింగ్‌జెట్టిని త్వరలోనే ఏర్పాటుచేసేందుకు సన్నాహకాలు చేస్తున్నామన్నారు. సాగర్ పరిక్రమ కార్యక్రమంలో భాగంగా గుజరాత్, మహారాష్ట్ర, గోవా కర్ణాటక, కేరళ, తమిళనాడు, మీదుగా జలమార్గంలో ప్రయాణిస్తూ కృష్ణపట్నం చేరుకోవటం జరిగిందన్నారు. ఈ జల మార్గ పర్యటన ద్వారా తీర ప్రాంతాల అభివృద్ధి, మత్స్యకార ప్రజల జీవన స్థితిగతులు, మౌళిక వసతుల కల్పన వంటి వాటిని తెలుసుకోగలిగామన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకార రంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రధాని నరేంద్ర మెడీ అధికారంలోకి రాగాన ఓ నూతన శాఖను ఏర్పాటుచేసి తనను మంత్రిగా నియమించటం జరిగిందన్నారు. దేశంలో మూడు కోట్ల మత్స్యకార కుటుంబాలకు 8000 కిలోమీటర్ల మేర తీరప్రాంతం ఉందని, దేశంలోని మత్స్య సంపదలో 30శాతం రాష్ట్రంలోనే లబిస్తుందన్నారు. ప్రజలు డిల్లీ చుట్టూ తిరగకుండా మంత్రులే ప్రజల వద్దకు వెల్లి వారి సమస్యలను తెసుకునేలా చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. ప్రతీ ఒక్కరి ఆహారంలో మత్స్యకార ఉత్పత్తులు భాగం కావాలని కోరారు. గుజరాత్‌కు చెందిన అమూల్ మిల్క్ కో ఆపరేటివ్ సంస్థ పెద్ద ఎత్తున మార్కెటింగ్ చేసి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఇదే తరహాలో మత్స్యకార ఉత్పత్తులనుకూడా భారీస్థాయిలో మార్కెటింగ్ చేయనున్నామన్నారు. త్వరలోనే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను జాతికి అంకితం చేయనున్నానని తెలిపారు. రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు 95శాతం పూర్తి అయ్యాయన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార అభివృదికి తోడ్పాటునందిస్తుం దన్నారు. మత్స్యకార బరోసా కింద ఒక్కో కుటుంబానికి రూ.10వేల నగదుతో పాటు రాయితీతో డిజిల్, మరణించిన మత్స్యకార కుటుంబాలకు రూ.10లక్షల నష్టపరిహారం అందిస్తున్నామన్నారు. పులికాట్ సరస్సుకు సంభందించి డ్రెడ్జింగ్‌కు త్వరలోనే ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అనంతరం పలు సమస్యలపై మత్స్యకార సమస్యలపై సంఘ నాయకులు మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు బీదా మస్తాన్‌రావు, బివిఎల్ నరసింహారావు, మత్స్య శాఖ కమిషనర్ కన్నబాబు, ఆప్కాప్‌చైర్మన్ అనిల్‌బాబు, ఇన్‌చార్జ్ కలెక్టర్ రోణింకి కూర్మనాద్, జేడీ నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం బాగానే ఉంది

≫యాలజీవిభాగం డాక్టర్ ఎస్‌వివిఎస్ మహేంద్ర, పాథాలజీ విభాగం డాక్టర్ ఎస్ హిమజా బృందం చంద్రబాబును ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి ఆయనతో స్వయంగా మాట్లాడి చంద్రబాబు యొక్క ఆరోగ్య నివేదికను ఇవ్వడం జరిగిందని డిఐజి రవికిరణ్‌తెలిపారు. చంద్రబాబు వాడుతున్న మందులను డాక్టర్లు పరిశీలించారని ఆయన వ్యక్తిగత డాక్టర్లు ఇచ్చినమందులనే ప్రస్తుతం వాడుతున్నారని అందులో ప్రత్యేకంగా మార్చి వాడాలని చంద్రబాబుకు తెలిపినా తన వ్యక్తిగత డాక్టర్లు సలహాలమేరకే తానువాడతానుతప్ప ప్రత్యేకంగా మార్చి వాడనని తెలిపారన్నారు. చంద్రబాబు ప్రత్యేక హోదా కల్గినవ్యక్తి ఆయనను ఆ హోదాలోనే చూస్తున్నామే తప్ప ఆయన్ను ఏ విధంగా కించపర్చడం లేదని డిఐజి వివరించారు. ములాఖత్ 45 నిమిషాల పాటు ఉంటుందని సమయం అవుతుందని చెప్పామే తప్ప ఏ ఒక్కరిని దూషణతో మాట్లాడలేదంటూ డిఐజి రవికిరణ్ తెలిపారు.

# ప్రత్యేక కార్యాచరణ

≫ పరిష్కారమైందన్నారు. సచివాలయాల పరిధిలో స్మశాన వాటికల ఏర్పాటుకు కృషి జరుగుతుందన్నారు, మైనార్టీలకు తన 52 నెలల ప్రభుత్వ పాలనలో పూర్తి న్యాయం చేసామన్నారు. క్రైస్తవులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు ప్రయత్నం జరుగుతుందన్నారు. పాస్టర్లు గౌరవ వేతనం అందిస్తున్నామన్నారు. తన సుదీర్ఘపాదయాత్రలో ఎన్నో సమస్యలను గమనించానన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఏంకోరుకుంటున్నారన్నది గమనించానన్నారు. మన రైతులు వారి రెక్కలకు మరింత బలం కావాలని కోరుకుంటున్నానన్నారు. అనేక కారణాలతో ఆర్దికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని, వారిలో ఆత్మ విశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన వాటా రావాలని కోరుకున్నారన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్దికంగా, సామాజికంగా, విద్యాపరంగా మరింత అభివృద్ధిని కోరుకున్నారు. గత ప్రభుత్వ బకాయిలన్ని చిరునవ్వుతో మెసామన్నారు. స్వాతంత్ర్యం ప్రాణవాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు. అది ముమ్మాటికి నిజమన్నారు. మన స్వేచ్ఛను, రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు.. దేవాలయాల బోర్డుల్లో, నామినేటేడ్ పోస్టుల్లో, నామినేటేడ్ కాంట్రాక్టుల్లో అన్ని కులాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, పేదల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతారు కాబట్టి వారికి ఇంగ్లీషు మీడియం చదువులు అందకుండా, ప్రభుత్వోద్యోగాలు తగ్గి జౌట్‌సోర్సింగ్ మీద ఆధారపడిన కాలంలో ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్ వర్తింప చేయకుండా, అందులోను ఈ ఉద్యోగాలు పదవులన్నింటిలోను మహిళలకు పగం వాటా ఇవ్వకుండా, అభివృద్ధి ఫలాలను అందరికి అభివృద్ధి ఫలాలను అందరికి పంచే విధంగా అధికార వికేంద్రీకరణ చేయకుండా, సామ్యవాదం ఏలా సాధ్యమని ముఖ్యమంత్రి జగన్ ప్రశ్నించారు. సామ్యవాదం, సమానత్వం, సమన్యాయం వంటివి కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితంచేసి, రాజ్యాంగంలోని మొదటి పేజికే అర్థం లేకుండా, మనం ఏ సమాజాన్ని నిర్మిస్తున్నట్లు అంటూ ముఖ్యమంత్రి ఉద్వేగంతో మాట్లాడారు. అందుకే మనం అభివృద్ధిని కార్యచరణలోకి తీసుకుని వస్తున్నామన్నారు. రాజ్యాంగంలోని మొదటి పేజీలో రాసిన జస్టిస్, లిబర్టీ, ఈక్వాలిటి, ఫ్రెటర్నిటీ అనే పదాలకు నిర్వచనంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. 62శాతం ఉన్న రైతాంగానికి, 50శాతం ఉన్న అక్కచెల్లెమ్మలకు అండగా నిలిస్తే వారి జీవితాల్లో ఆర్దిక విప్లవాలు రాకపోయినా మంచిమార్పులు వస్తాయని నమ్మామన్నారు, ఆ దిశలోనే రైతు భరోసా, చేయూత, అమ్మఒడి, ఆసరా వంటి పథకాలు అమలు చేయాలని కంకణం కట్టుకుని కార్యచరణలో పెట్టామన్నారు. ఇంటింటి అవసరాలు, ఆనందాలు నిండాలనే దిశలో పాలన సాగిస్తున్నామన్నారు. పేదల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించాలని సంక్షేమ పథకాలతో అడుగులు ముందుకు వేస్తున్న ప్రభుత్వం తమదన్నారు. ఆర్దిక ఇబ్బందులున్నా తట్టుకుంటూ సంక్షేమ విషయంలో ముందుకు సాగుతున్నామన్నారు.

## భావోద్వేగానికి గురై మీడియాతో మాట్లాడని లోకేష్

### చంద్రబాబు ఆరోగ్యంపై జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్‌ను ప్రశ్నించిన నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,అక్టోబరు 14, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును ములాఖత్ అనంతరం ఆయన తనయుడు నారా లోకేష్ భావోద్వేగానికి గురై మీడియాతో మాట్లాడకుండానే కారు ఎక్కి వెళ్లిపోయారు. ములాఖత్ అనంతరం చంద్రబాబు ఆరోగ్యంపై జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్‌ను నారా లోకేష్ ప్రశ్నించినట్లు సమాచారం. చంద్రబాబు ఆరోగ్యంపై అక్కడే ఉన్న డిఐజిని లోకేష్ గట్టిగా ప్రశ్నించారు. ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగిందని దీంతో లోకేష్ భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన నివేదికను చూపించి చంద్రబాబు అనారోగ్యంపై డిఐజిని నిలదీశారు. చంద్రబాబుకు ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు ఓ పక్క స్పష్టంగా నివేదిక ఉన్నప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టించేలా డిఐజి ప్రకటనలు ఇవ్వడాన్ని లోకేష్ ప్రశ్నించారు. చంద్రబాబుకు సౌకర్యాలపై అధికారులకు వైద్యులు సూచన చేసి 48 గంటలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని లోకేష్ ప్రశ్నించినట్లు తెలిసింది. డీ హైడ్రేషన్ బారిన పడిన చంద్రబాబును చల్లని వాతావరణంలో పెట్టాలన్న వైద్యుల సూచనలు ఎందుకు అమలు చేయలేదనిప్రశ్నించి, వైద్యుల సూచనలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందా లేదా చెప్పండి అంటూ డిఐజిని లోకేష్ ప్రశ్నించారు. లోకేష్ ప్రశ్నలకు ఎటువంటి సమాధానం చెప్పకుండా ములాఖత్ సమయం అయిపోయింది. వెంటనే వెళ్లాలి అంటూ దురుసుగా డిఐజి రవికిరణ్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. దాంతో రాజమండ్రిలోని క్యాంపు కార్యాలయంలో భవిష్యత్ కార్యాచరణ చేసేందుకు లోకేష్ వాహనం వెంట పలువురు టిడిపి నేతలు వెళ్లారు.



గుజరాత్‌లోని గాంధీనగర్‌లో శనివారం అంగన్‌వాడీ విద్యార్థులతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## చంద్రబాబును అంతమొందించేందుకు కుట్ర

### -నారా లోకేష్ ఆగ్రహం

**అమరావతి, అక్టోబరు 14, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును అంతమొందించేందుకు కుట్ర జరుగుతోందని పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ ఆరోపించారు. చంద్రబాబును రిమాండ్‌లోనే ఉంచాలనే కుట్ర జరుగుతోందని, అందుకు తగిన విధంగా వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. 'చంద్రబాబు జీవితం ప్రమాదంలో ఉందని, భద్రతలేని జైలులో ఆరోగ్యం క్షీణించేలా చేసి ప్రాణహాని తలపెడుతున్నారు' అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.. ఏ తప్పుచేయని చంద్రబాబుపట్ల వైఎస్సార్సీ ప్రభుత్వం రాక్షసంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.. చంద్రబాబు ఆరోగ్యంపై జైలు అధికారుల తీరు సందేహాస్పదంగా ఉందని, చంద్రబాబుకు ఎటువంటి హాని జరిగినా జగన్ సర్కార్, జైలు అధికారులదే బాధ్యత అని అన్నారు.. చంద్రబాబు ఆరోగ్యంపై ఎందుకింత కక్షఅని లోకేష్ ప్రశ్నించారు. జైలులో దోమలు ఎక్కువ ఉన్నాయన్నా అధికారులు పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిగా తిరగని ఫ్యాన్ పెట్టారని, చన్నీళ్లు ఇస్తున్నారని చెప్పినా లెక్కచేయటం లేదన్నారు.. ఇప్పటికే చంద్రబాబు బరువు తగ్గిపోయారని, అలర్జీ వచ్చిందన్నారు. డీ హైడ్రేషన్‌కు చంద్రబాబు గురయ్యారని తెలిపారు. ఇప్పటికీ ఇలా జరుగుతున్నా జైలు పరిసరాలు అపరిశుభ్రంగానే ఉన్నాయని లోకేష్ మండిపడ్డారు.

## తెలంగాణలో భారీగా నగదు, మద్యం, డ్రగ్స్, బంగారం జప్తు

### ఎన్నికల సందర్భంగా కొనసాగుతున్న దాడులు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల హడావిడి మొదలవడంతో అక్రమ నగదు తరలింపు, బంగారం స్మగ్లింగ్, మద్యం పంపిణి, డ్రగ్స్ సరఫరా విషయంలో ఐటితో పాటు పోలీసు, ఇతర సర్కారీ విభాగాల అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా వరుసగా జరుపుతున్న దాడులు రాజకీయ వర్గాలతో పాటు వ్యాపార వర్గాలను హడలెత్తిస్తున్నాయి. జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలు, ఇతర పట్టణాలలో దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఆదాయపు పన్ను శాఖ అధికారులతో పాటు పోలీసు, ఇతర సర్కారీ విభాగాలు నిర్వహించిన దాడుల్లో 48 కోట్ల 32 లక్షల 99 వేల 968 రూపాయల నగదు, నాలుగు కోట్ల 72 లక్షల 52 వేల 850 రూపాయల మద్యం, సారా తయారీకి వాడే బెల్లం జప్తు చేశారు. దీంతో పాటు రెండు కోట్ల 48 లక్షల 96 వేల 710 రూపాయల గంజాయి, 17 కోట్ల 50 లక్షల ఒరెండు వేల 116 రూపాయల బంగారు, వెండి నగలు జప్తు చేశారు. దీంతో పాటు కోటీ 90 లక్షల 80 వేల 553 రూపాయల కంప్యూటర్లు, బియ్యం, చీరలు, ఇతర వస్తువులను కూడా జప్తు చేశారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
**DrawDate on:14/10/23**

| DAY - SINGAM SERIES Dr No:208 | DAY - KUIL SERIES Dr No:208 |
|---|---|
| 1st Prize Rs.100000/- 558957 | 1st Prize Rs.100000/- 682477 |
| 2nd Prize Rs.7000/- 03874 | 2nd Prize Rs.7000/- 16644 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02047 20106 45042 58038 58659 | 03664 08886 16153 31899 37123 |
| 61661 62513 64752 70965 82909 | 45725 48039 48187 71884 73544 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0700 1339 1604 1845 1946 5762 5795 | 0075 0400 0984 2372 6344 6444 8283 |
| 6696 7036 9076 | 8711 8794 8887 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0772 1051 1702 3389 5117 5663 6418 | 0760 1409 1786 3259 3808 4048 4144 |
| 6528 8682 9601 | 4231 6728 8036 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0069 1314 2788 3742 5406 6730 8607 | 0236 1739 3281 4184 6172 7479 9054 |
| 0087 1420 2860 3993 5611 7119 8791 | 0458 1905 3326 4254 6290 7624 9111 |
| 0193 1464 2939 4189 5638 7178 8813 | 0698 2240 3327 4449 6291 7802 9251 |
| 0334 1575 2984 4417 5722 7188 9292 | 0727 2285 3337 4779 6468 7878 9270 |
| 0469 1698 3065 4431 5768 7433 9485 | 0764 2305 3400 4840 6550 7962 9291 |
| 0573 1765 3102 4619 5827 7484 9593 | 0923 2396 3444 4994 6566 7966 9309 |
| 0597 1928 3131 4671 5829 7506 9636 | 1010 2413 3469 5095 6711 8044 9369 |
| 0794 1939 3151 4705 5908 7574 9857 | 1177 2429 3643 5099 6788 8106 9374 |
| 0911 2181 3252 4755 5968 7663 9929 | 1207 2460 3770 5267 6867 8158 9569 |
| 1013 2409 3376 4813 6150 7788 9935 | 1316 2668 3783 5333 7074 8319 9823 |
| 1017 2459 3515 4826 6179 7836 | 1321 2669 3799 5573 7090 8392 |
| 1065 2491 3574 4945 6224 7957 | 1353 2703 3884 5577 7143 8609 |
| 1115 2547 3610 5076 6251 8187 | 1374 2997 3908 5582 7199 8753 |
| 1143 2555 3711 5171 6564 8454 | 1579 3010 3944 5861 7287 8861 |
| 1275 2649 3741 5238 6592 8456 | 1671 3096 3947 6096 7288 8940 |

**ROSA DEAR DIAMOND SATURDAY**
**DrawDate on:14/10/23**

| DAY - ROSA SERIES Dr No:208 | DAY - DEAR SERIES Dr No:208 |
|---|---|
| 1st Prize Rs.100000/- 728699 | 1st Prize Rs.100000/- 362334 |
| 2nd Prize Rs.7000/- 71771 | 2nd Prize Rs.7000/- 07440 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10457 24914 30964 40785 46983 | 09539 10883 14982 16930 17494 |
| 61382 65691 92716 98471 99423 | 27028 34488 56339 84949 94311 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0066 1125 1164 1510 3090 4613 6102 | 0571 1341 1617 4436 7207 7428 8679 |
| 6380 7845 9048 | 9462 9803 9935 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1124 1733 2489 4951 5310 5365 8225 | 0007 1744 3364 3662 4151 5497 5665 |
| 8408 8724 8837 | 5914 6596 7754 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1455 2918 4149 5849 7331 8828 | 0021 1347 2778 4112 5345 7537 8892 |
| 0054 1465 2941 4215 5949 7485 8901 | 0054 1565 3080 4268 5783 7640 9017 |
| 0117 1487 2942 4318 5972 7610 9072 | 0142 1690 3188 4291 5875 7854 9348 |
| 0280 1592 3073 4591 5975 7630 9073 | 0341 1758 3207 4500 6198 8010 9379 |
| 0322 1898 3372 4700 6061 7644 9092 | 0442 2155 3253 4553 6268 8144 9535 |
| 0373 1962 3376 4762 6145 7757 9302 | 0582 2191 3280 4617 6337 8243 9598 |
| 0397 2107 3435 4978 6148 7914 9431 | 0641 2199 3329 4673 6721 8401 9672 |
| 0561 2118 3452 5027 6210 7949 9584 | 0687 2319 3488 4708 6850 8413 9847 |
| 0594 2189 3525 5056 6390 7982 9720 | 0711 2333 3818 4712 6964 8444 9913 |
| 0811 2313 3585 5119 6551 8102 9975 | 0904 2335 3867 4714 7113 8447 9925 |
| 1027 2592 3660 5133 6675 8170 | 0988 2375 3870 5213 7235 8462 |
| 1202 2614 3692 5354 6704 8542 | 1115 2431 3898 5235 7247 8615 |
| 1385 2741 3751 5397 6806 8674 | 1185 2457 3900 5306 7337 8637 |
| 1407 2796 3803 5623 6989 8729 | 1211 2467 3941 5322 7356 8674 |
| 1447 2852 3821 5747 7218 8785 | 1326 2606 4096 5338 7425 8813 |

**THANGAM VAIRAM SKILL SATURDAY**
**DrawDate on:14/10/23**

| DAY - THANGAM SERIES Dr No:208 | DAY - VAIRAM SERIES Dr No:67 |
|---|---|
| 1st Prize Rs.100000/- 715924 | 1st Prize Rs.50000/- 475748 |
| 2nd Prize Rs.7000/- 69409 | 2nd Prize Rs.7000/- 06021 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03261 14311 22617 25289 35648 | 03281 04791 07282 20423 23119 |
| 62542 64302 64695 75028 78499 | 55937 67190 76833 87447 90703 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0657 0837 2498 3230 5744 6309 6994 | 0634 1034 3107 4877 5815 6094 6869 |
| 7182 7327 7626 | 8019 8321 9694 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0488 1221 1399 3019 4163 4480 4933 | 1044 1594 1597 1704 3742 4547 4591 |
| 4964 6477 8261 | 5430 6283 7608 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1096 3249 4661 6668 7554 8968 | 0021 1119 2371 4637 6276 7952 8855 |
| 0063 1130 3276 4829 6761 7840 9059 | 0023 1217 2524 4672 6516 7982 9179 |
| 0137 1330 3330 4983 6823 7902 9071 | 0051 1411 2564 4774 6807 8102 9197 |
| 0249 1546 3472 5185 6829 8025 9113 | 0053 1421 2638 4822 7088 8155 9453 |
| 0280 2017 3481 5264 6845 8186 9198 | 0161 1432 2950 4867 7132 8196 9475 |
| 0298 2108 3577 5465 6874 8214 9205 | 0163 1445 3169 5106 7237 8211 9713 |
| 0486 2314 3690 5544 6875 8325 9573 | 0219 1601 3394 5167 7327 8236 9782 |
| 0561 2419 3698 5838 6914 8376 9654 | 0331 1642 3523 5235 7368 8283 9875 |
| 0582 2493 3773 5917 6940 8478 9849 | 0344 1762 3581 5400 7615 8291 9889 |
| 0609 2577 3808 5940 6983 8604 9908 | 0432 1824 3936 5528 7626 8330 9946 |
| 0625 2666 3861 6012 6995 8660 | 0482 1868 4034 5603 7647 8392 |
| 0626 2731 3888 6083 7022 8835 | 0687 1900 4196 5664 7671 8435 |
| 0661 2880 4214 6392 7078 8866 | 0868 1994 4215 6070 7720 8437 |
| 0732 2897 4231 6467 7100 8876 | 0874 2157 4425 6071 7854 8580 |
| 0953 3211 4417 6572 7283 8928 | 1089 2363 4609 6271 7898 8833 |

**NALLANERAM MANI SKILL SATURDAY**
**DrawDate on:14/10/23**

| DAY - NALLANERAM SERIES Dr No:208 | DAY - MANI SERIES Dr No:67 |
|---|---|
| 1st Prize Rs.50000/- 739403 | 1st Prize Rs.50000/- 153234 |
| 2nd Prize Rs.7000/- 74246 | 2nd Prize Rs.7000/- 60978 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03394 04318 14575 17963 18008 | 06282 11853 29015 36150 36834 |
| 29617 54259 68416 74208 78003 | 50228 50561 53398 60084 68884 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0500 1264 2799 3305 3764 5337 7276 | 0622 0908 2920 3036 3218 4386 5128 |
| 7763 7809 9368 | 5458 8778 9374 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0269 0822 1271 1672 4012 4666 5849 | 0097 4158 4204 4842 6317 6867 7413 |
| 9161 9274 9419 | 7633 8976 9739 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0017 0971 2173 3387 5852 7242 8855 | 0003 1654 2909 3907 6029 7287 8623 |
| 0033 0979 2255 3433 5934 7343 8923 | 0063 1762 2977 3930 6153 7587 8642 |
| 0057 1212 2389 3692 5937 7495 9025 | 0069 1819 3053 4179 6159 7669 8780 |
| 0141 1240 2428 3915 6048 7539 9136 | 0173 1842 3060 4338 6173 7677 8842 |
| 0152 1314 2516 4076 6058 7594 9248 | 0254 1897 3171 4521 6602 7719 9047 |
| 0277 1567 2531 4428 6444 7673 9565 | 0313 1916 3217 4556 6643 7758 9084 |
| 0370 1582 2551 4455 6524 7722 9638 | 0423 1971 3258 4692 6646 7877 9252 |
| 0542 1618 2750 4510 6687 7803 9831 | 0491 2034 3289 4936 6652 7934 9670 |
| 0548 1785 2843 4589 6871 8004 9934 | 0639 2085 3300 5378 6755 8039 9703 |
| 0594 1876 2980 4715 6888 8402 9986 | 0641 2104 3496 5508 6963 8091 9911 |
| 0608 1889 3059 4766 6988 8523 | 0681 2204 3515 5571 7004 8203 |
| 0762 1893 3151 5029 6995 8525 | 0871 2309 3649 5814 7102 8339 |
| 0793 1948 3220 5062 7199 8597 | 0928 2318 3671 5905 7165 8354 |
| 0799 2030 3225 5089 7229 8618 | 0975 2475 3869 5937 7250 8480 |
| 0905 2062 3311 5119 7241 8694 | 1292 2795 3884 5964 7273 8515 |

**KUMARAN VISHNU WAVE SATURDAY**
**DrawDate on:14/10/23**

| DAY - KUMARAN SERIES Dr No:208 | DAY - VISHNU SERIES Dr No:208 |
|---|---|
| 1st Prize Rs.50000/- 227389 | 1st Prize Rs.50000/- 643113 |
| 2nd Prize Rs.7000/- 69146 | 2nd Prize Rs.7000/- 72300 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05818 10979 27685 46368 48368 | 23948 37317 38697 47574 48936 |
| 54567 78288 85746 93883 97993 | 58879 70693 77240 81555 83964 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0958 1132 1294 2796 4725 4949 5118 | 2493 3173 7429 7430 7456 7541 9359 |
| 7117 7639 8082 | 9564 9580 9769 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0941 3051 3352 3366 3747 3822 6064 | 0718 0815 1800 2122 4449 4575 5781 |
| 7203 8094 9647 | 7436 7622 7628 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0229 1526 2576 3797 5347 7089 9005 | 0000 1707 3398 4319 5712 8059 9621 |
| 0444 1587 2587 3905 5386 7133 9264 | 0053 1893 3567 4339 5903 8083 9636 |
| 0483 1607 2637 4112 5416 7211 9273 | 0321 1926 3598 4425 6055 8097 9684 |
| 0707 1615 2731 4606 5480 7299 9486 | 0573 2263 3615 4442 6203 8176 9701 |
| 0805 1660 2748 4670 5516 7325 9503 | 0623 2289 3754 4613 6279 8415 9712 |
| 0809 1729 2784 4744 5615 7482 9541 | 0675 2556 3768 4734 6285 8433 9727 |
| 0820 1743 2923 5004 5722 7484 9607 | 0837 2560 3778 4801 6676 8442 9745 |
| 0911 1789 3043 5069 5842 7752 9745 | 0845 2641 3863 4944 6708 8479 9793 |
| 1094 1834 3460 5119 5871 7831 9761 | 0877 2653 3977 5133 6723 8827 9894 |
| 1110 2209 3480 5141 5914 8015 9952 | 1052 2729 4095 5279 6938 8987 9907 |
| 1123 2425 3565 5164 6101 8305 | 1317 3009 4102 5321 7376 8999 |
| 1238 2472 3594 5240 6266 8314 | 1406 3091 4133 5353 7433 9058 |
| 1358 2528 3613 5250 6531 8723 | 1499 3305 4177 5503 7897 9080 |
| 1414 2533 3760 5286 6798 8811 | 1613 3323 4262 5522 7910 9132 |
| 1449 2572 3788 5317 6957 8843 | 1648 3347 4282 5627 7969 9165 |

**SWARNALAXMI LION GOLD SATURDAY**
**DrawDate on:14/10/23**

| SWARNALAXMI SERIES Dr No:208 | DAY - LION SERIES Dr No:67 |
|---|---|
| 1st Prize Rs.50000/- 321834 | 1st Prize Rs.50000/- 564179 |
| 2nd Prize Rs.7000/- 76402 | 2nd Prize Rs.7000/- 42989 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19535 32640 32981 43743 54170 | 18268 29274 31277 42333 53569 |
| 65171 65362 65988 87364 98397 | 64813 75645 75745 86885 97518 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1399 1786 3381 4595 4724 6810 7487 | 0090 0503 0741 1099 1303 2447 6178 |
| 7690 8152 8499 | 7010 7175 8794 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0071 1305 3041 4453 5212 5454 6185 | 0026 0781 1066 3772 4702 5520 6390 |
| 6699 7090 9222 | 7794 9225 9361 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1625 3309 4159 5570 7312 8956 | 0105 2000 3562 4898 6744 8070 9093 |
| 0097 1677 3383 4194 5708 7411 9010 | 0642 2119 3685 5120 6759 8092 9196 |
| 0191 2022 3412 4271 5714 7485 9021 | 0715 2121 3763 5161 6763 8218 9260 |
| 0236 2061 3413 4455 5810 7638 9035 | 0729 2142 3900 5241 6925 8275 9351 |
| 0239 2069 3449 4527 6025 7829 9165 | 0779 2440 3904 5337 7016 8472 9457 |
| 0390 2181 3544 4687 6225 7862 9432 | 1040 2483 4026 5409 7065 8502 9592 |
| 0422 2206 3624 4773 6343 7928 9522 | 1095 2635 4141 5503 7273 8723 9611 |
| 0546 2409 3845 4780 6398 8118 9769 | 1186 2728 4243 5601 7275 8776 9615 |
| 0556 2459 3853 4822 6489 8235 9817 | 1202 2773 4325 5773 7311 8881 9744 |
| 0557 2538 3879 4969 6701 8415 9935 | 1332 2794 4436 5798 7361 8882 9992 |
| 0941 2798 3885 5001 6736 8461 | 1668 3212 4446 6367 7547 8928 |
| 0956 2819 3914 5392 6772 8674 | 1733 3222 4504 6477 7560 8930 |
| 1028 3240 3957 5444 6786 8687 | 1795 3499 4752 6503 7599 9015 |
| 1344 3252 4017 5542 6833 8870 | 1824 3503 4875 6611 7975 9024 |
| 1439 3290 4107 5564 6921 8954 | 1933 3510 4878 6692 8042 9091 |

# పొన్నాల బిఆర్‌ఎస్‌లో చేరికకు రంగం సిద్ధం

### ఆయన ఇంటికి వెళ్లి ఆహ్వానించిన తెలంగాణ మంత్రి కెటిఆర్

### పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు14:** సీనియర్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యకు బిఆర్‌ఎస్ నుంచి ఆహ్వానం అందింది, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన పొన్నాల లక్ష్మయ్య ఇంటికి శనివారం మంత్రి కెటిఆర్ వెళ్లి... బిఆర్‌ఎస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్, దాసోజు శ్రవణ్‌తో కెటిఆర్...హైదరాబాద్‌లోని పొన్నాల నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా పొన్నాల నివాసం వద్దకు ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. జనగామ గడ్డ... పొన్నాల అడ్డా అంటూ నినాదాలు చేశారు. మాజీ మంత్రి పొన్నాలతో భేటీ అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి పీసీసీ అధ్యక్షుడు, సీనియర్ రాజకీయవేత్త పొన్నాల లక్ష్మయ్యను సిఎం కెసిఆర్ సూచన మేరకు బిఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించామ న్నారు. పొన్నాల ఆదివారం సిఎం కెసిఆర్‌నుకలుస్తారన్నారు. జనగామలోజరిగే బహిరంగసభలో బిఆర్‌ఎస్‌లో చేరాలని కోరగా సుముఖత వ్యక్తం చేశారు. ఆదివారం సిఎంతో మాట్లాడిన తర్వాత తన నిర్ణయం ప్రకటిస్తా నని పొన్నాల చెప్పారని తెలిపారు. బలహీనవర్గాలకు చెందిన అనేక మంది నాయకులకు ఇప్పటికే సిఎం కెసిఆర్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. పొన్నాల లక్ష్మయ్యకు పార్టీలో సుముచిత గౌరవం, ప్రాధాన్యం ఇస్తామని సిఎం చెప్పారని వెల్లడించారు. 1960లో అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేసి... నాసాలాంటి అంతర్జాతీయ సంస్థల్లో ఇంజనీర్‌గా పనిచేసినవ్యక్తి పొన్నాల అని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పివి నరసింహా రావు ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి సుదీర్ఘకాలం పాటు ప్రజాసేవ చేశారని మంత్రి కెటిఆర్ వివరించారు. వయసులో ఎద్ద, అనుభవంలో పెద్ద, బలహీన వర్గాలకు చెందిన సీనియర్ నాయకుడిని పట్టుకుని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తూలనాడిన విధానం దిగజారుడు సంస్కారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. చచ్చే ముందు పార్టీ మారడం అనడమేంది? ఎవరు ఎప్పుడు చనిపోతారో ఎవరికి తెలుసు? ఇది మంచి పద్ధతి కాదు అని తెలిపారు. 'ఆ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఎన్ని పార్టీలు మారాడు? మొదట బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్, తర్వాత టిఆర్‌ఎస్. ఆ తర్వాత తెలుగుదేశం, ఇప్పుడు కాంగ్రెస్... రేపు... ఏ పార్టీలోకి వెళ్తారో ఎవరికీ తెలియదు' అని ప్రశ్నించారు. 'అలాంటి వ్యక్తి కూడా పెద్ద పెద్ద మాటలు మాట్లిడితే చూసే వాళ్లు నవ్వుకుంటున్నారు' అని ఎద్దేవా చేశారు.

# హమాస్ టాప్ కమాండర్ హతం

≫ హమాస్ పాలనలో ఉన్న గాజాపై ఇప్పటికే బాంబుల వర్షం కురిపించి అనేక భవనాలను నేలమట్టం చేసిన ఇజ్రాయెల్ సైన్యం దాడిని మరింత ఉధృతం చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ఉత్తర గాజాలోని దాదాపు 11 లక్షల మంది పాలస్తీనీయులను 24 గంటల్లోగా ఆ ప్రాంతం ఖాళీ చేసి వెళ్లిపోవాలని శుక్రవారం ఆదేశించింది. హమాస్ ఉగ్రవాదులను పూర్తిగా ఏరివేయటానికి వీలుగా భూతల యుద్ధానికి దిగటం కోసమే ఈ హెచ్చరిక జారీ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. అంతమంది ఒక్కసారిగా తరలివెళ్లడం అసాధ్యమని, మానవ సంక్షోభవం తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొంది. ఇప్పటికే నెలకొన్న విషాదాన్ని పెనువిపత్తుగా మార్చవద్దని, ఆ ఆదేశాల్ని ఉపసంహరించుకోవాలని ఇజ్రాయెల్‌ను కోరింది. మరోవైపు, మానసిక యుద్ధంలెఒ భాగంగానే ఇజ్రాయెల్ ఇటువంటి హెచ్చరికలకు పాల్పడుతున్నదని, ఎవరూ ఉత్తర గాజాను వదిలివెళ్లవద్దని పౌరులకు హమాస్ పిలుపునిచ్చింది. సాధారణ ప్రజానీకం మాత్రం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భారీ సంఖ్యలో వెళ్లిపోతున్నారు. ఇలా వెళ్లిపోతున్న వారిపైన కూడా ఇజ్రాయెల్ దాడులు చేసిందని, 70 మంది చనిపోయారని హమాస్ ఆరోపించింది.

టెల్అవీవ్, పాలస్తీనాలోని గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న వైమానిక దాడుల్లో 1,300లకుపైగా భవనాలు నేలమట్టమయ్యాయని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. మరోవైపు ఈ దాడుల్లో2,200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. హమాస్ ఉగ్రనెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సాగిస్తున్న వరుస దాడుల్లో గాజా తీవ్రంగా వణికిపోతోంది. గతవారం రోజులుగా ఇజ్రాయెల్ సైన్యం జరుపుతున్న వైమానిక దాడులతో గాజా ప్రాంతం అల్లకల్లోలంగా మారిఇ. పెద్దపెద్ద ఆకాశహర్మ్యాలు పేకమేడల్లా కుప్పకూలుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు 1,300లకుపైగా భవనాలు నేలమట్టమైనట్లు ఐక్యరాజ్యసమితి మానవతా సంస్థ ఒసిహెచ్‌ఎ (ఆఫీస్ ఆఫ్ కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమానిటేరియన్ అఫైర్స్)' తెలిపింది. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

మరోవైపు.. ఇజ్రాయెల్ వైమానిక దాడుల కారణంగా గాజాలో మరణాల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు 2,215 మంది పాలస్తీనీయులు మరణించినట్లు హమాస్ నియంత్రణలోని ఆరోగ్య శాఖ వెల్లడించింది. వీరిలో 724 మంది చిన్నారులున్నట్లు తెలిపింది. ఇక మరో 8,714 మంది గాయపడినట్లు పేర్కొంది. గడిచిన 24 గంటల్లోనే గాజాలో 126 మంది చిన్నారులు సహా 324 మంది ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇక, గాజాలో గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్ సైన్యం.. ఉత్తర గాజాలోని పాలస్తీనీయులు తక్షణమే ఆ ప్రాంతాన్ని వీడి వెళ్లిపోవాలని ఆదేశించింది. దీంతో ప్రాణభయంతో వారంతా వలసబాట పట్టారు.

## వారం - వర్జ్యం

తేది : 15-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ఆశ్వీయుజ శు.పాడ్యమి రా.7.59
చిత్త సా.6.44, వ.రా.10.29-11.59,
దు.సా.4.08-4.54, చిత్త కార్తె
శుభసమయం ఉ.6.30-7.30
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**వృషభం :** సభలు సమావేశాలలో పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.

**మిథునం :** నూతన వస్తు, ఆభరనాలు కొనుగోలు చేస్తారు. సంఘంలో ఆదరణ.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**సింహం :** మిత్రుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. భాగస్వామ్య వ్యాపారాల అభివృద్ధి.

**కన్య :** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం.

**తుల :** ఆస్తి తగాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. ఆర్థికసమస్యల నుండి బయటపడతారు.

**వృశ్చికం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. యోగా చేయండి.

**మకరం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. రుణాలు తీరుస్తారు.

**కుంభం :** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**మీనం :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుండును.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలకు 'అంకురార్పణ'

## నేటి రాత్రి తొలిగా పెద్దశేషవాహానం



బ్రహ్మోత్సవాలకు సేనాధిపతి పర్యవేక్షణ

**తిరుమల, అక్టోబరు 14ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలం కొండల్లో సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు శనివారం రాత్రి అంకురార్పణతో శ్రీకారం చుట్టారు. ఈఏడాది అధికమాసం రావడంతో శనివారం నుండి 23వతేదీ సోమవారం వరకు తొమ్మిదిరోజులపాటు నల్లనయ్యకు మలివిడత నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.

ఈ ఉత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం నిత్య కైంకర్యాలన్నీ పూర్తిచేసుకున్న తరువాత రాత్రి 7గంటలకు శ్రీనివాసుడి సర్వసేనాధిపతి విశ్వక్సేనుడు ఆలయం నుండి వెలుపలకు వచ్చి నాలుగు మాఢవీధుల్లో ఊరేగుతూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకు రార్పణం, బీజావాహనం అత్యంత ముఖ్యమైంది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థిం చేందుకు అంకురార్పణ నిర్వహిస్తారు. శనివారం రాత్రి 7గంటల నుండి 9గంటలవరకు సేనాధిపతిని వసంతమండపానికి వేంచేపుచేసి అక్కడ మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత పవిత్ర మండపంలోని యాగశాలలో వైదిక కార్యక్ర మాలు చేపట్టారు. భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్ను సేకరించి సుగంధ ద్రవ్యాలను నాటారు. నవధాన్యాలకు మొలక లొచ్చేవరకు నీరుపోస్తారు. అంకురాలను ఆరోపింప జేయడాన్ని "అంకురార్పణం" అనే భావిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్, వివిఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

**నేటి రాత్రి పెద్దశేషవాహానం:**
తొమ్మిదిరోజుల పాటు ఏడుకొండల్లో కన్నుల పండువగా జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి 7గంటలకు తొలివాహానంగా పెద్దశేషవాహా నసేవ జరుగుతుంది. ఏడుతలల శేషునిపై దేవదేవుడు ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు.



శనివారం ఊబలంకలో మాట్లాడుతున్న బండారు సత్యానందరావు

# చంద్రబాబు ఆరోగ్యంపై జగన్ కుట్ర

## హెల్త్ బులెటిన్ పోలీసులు విడుదల చేయడమేంటి?

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు

**రావులపాలెం,అక్టోబరు 14, ప్రభాతవార్త :** టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై జగన్ కుట్ర పన్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు ఆరోపించారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఊబలంకలో శనివారం ఆయన మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అక్రమ అరెస్టు చేసిన చంద్రబాబును అధికారం అడ్డుపెట్టుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. చంద్రబాబు ఆరోగ్యం పట్ల ఆయన సతీమణి భువనేశ్వరి ఆందోళన చెందుతున్నా జగన్ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తుండటం దుర్మార్గం అన్నారు. డీ హైడ్రేషన్, చర్మ సంబంధిత వ్యాధితో బాధపడుతూ 5 కేజీల బరువు తగ్గడం, మరో రెండు కిలోలు తగ్గితే కిడ్నీలకు ప్రమాదం ఉందని తెలిపినా ప్రభుత్వం స్పందించకపోవడం హేయమైన చర్య అన్నారు. డాక్టర్లు విడుదల చేయాల్సిన చంద్రబాబు హెల్త్ బులిటెన్ పోలీసు అధికారి సంతకంతో విడుదల చేయడం ఏంటని సత్యానందరావు ప్రశ్నించారు. ఇదంతా జగన్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగంగానే జరుగుతోందనే అనుమానం కలుగుతోందన్నారు. తక్షణమే చంద్రబాబుకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఆరోగ్యానికి ఎటువంటి హాని జరిగినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని సత్యానందరావు హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు చింతా భాస్కరరెడ్డి, మేడపాటి గంగిరెడ్డి, దండు విజయరామరాజు, మేడపాటి కాసురెడ్డి, చింతా శ్రీరామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజలు సంతోషంగా ఉండాలి'



**తిరుమల,అక్టోబరు 14 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సంతోషంగా వుండాలని, లోకం సుభిక్షంగా వర్ధిల్లాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. తిరుమలేశుని శనివారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవరావు, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జున దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సత్తవర్తనతో భక్తులకు సేవలు

## తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి



**తిరుమల,అక్టోబరు 14 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠమ్ తిరుమలపుణ్యక్షేత్రంలో జరుగుతున్న స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులపట్ల పోలీసు అధికారులు, సిబ్బంది సంయమనంతో, సత్రవర్తనతో సేవలందించాలని తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి సూచించారు. తిరుమలలో ఆలయం పరిసరాలతో బాటు మాడవీధులు, గ్యాలరీలు, ఇతరప్రాంతాల్లో బందోబస్తు విధుల్లో ఉండే పోలీసులు సమయస్ఫూర్తితో, స్నేహపూర్వకంగా మెలగాలని హితవుచేశారు. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది భక్తుల్లో భగవంతుని చూడాలన్నారు. తొమ్మిదిరోజులపాటు జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా పూర్తిచేయడంలో, భక్తులకు సేవలందించడంలో అనుసరించాల్సిన విధానంపై శనివారం తిరుమలలో సమీక్షించారు. పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి,పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ భక్తుల మధ్య మాఢవీధుల్లో జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో అన్ని రకాలుగా భక్తులకు సేవలందించేందుకు పోలీసుయంత్రాంగం సిద్ధమైందన్నారు. దాదాపు 3,500మంది పోలీసు బలగాలు భక్తులకు అసౌకర్యం లేకుండా ఆలయంలో స్వామివారి దర్శనంతోబాటు మాఢవీధుల్లో గ్యాలరీల్లో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. గ్యాలరీల్లో, క్యూలైన్లలో భక్తుల తోపులాటలు, తొక్కిసలాటలకు అవకాశం లేకుండా సిసికెమెరాలు ఏర్పాటుచేసి నిరంతరాయంగా పర్యవేక్షణ ఉంటుందన్నారు. తిరుమలలో 32పాయింట్లలో పార్కింగ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మాడవీధుల్లోని గ్యాలరీల్లో వాహనసేవల వీక్షణకు 1.25లక్షలమంది భక్తులు ఉంటారని, వారికి అన్ని విధాలా పోలీసులు సేవలం దిస్తారన్నారు. గరుడసేవరోజు భద్రతకు అదనపు బలగాలు వస్తాయన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా జియోట్యాగింగ్ చేయాలన్నారు. భక్తులు తమతమ వాహనాలు పార్కింగ్ చేసే ప్రాంతాలను బందోబస్తు విధుల్లో పోలీసులు మంచిగాసూచించాలన్నారు. నేరాలు నియంత్రణతోబాటు భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఉంటుందని ఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా అదనపు ఎస్‌పిలు వెంకట్రావు, విమలకుమారి, మునిరామాయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు క్షేమంగా రావాలని వేడుకున్నా

## - టిడిపి ఎంపి కేశినేని



**తిరుమల, అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమాల కేసునుండి విముక్తికావాలని, ఈ వైఎస్సార్సీ ప్రభుత్వం కుట్రకక్షతో అరెస్టుచేసి జైల్లో పెట్టిందని, ఆయన ఆరోగ్యంగా క్షేమంగా బయటకు రావాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఆ పార్టీ ఎంపి కేశినేని నాని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి ఏమేరకు జరిగింది, రాజధాని ఏర్పాటు ప్రాధాన్యత ఏమిటనేది చిన్నపిల్లవాడిని అడిగినా చెబుతాడని అన్నారు. అలాంటిది వైఎస్సార్సీ నాయకులు, సిఎం జగన్ ప్రజల్లోని వ్యతిరేకతను చూసి భయపడి ప్రతిపక్షనేతలపై అక్రమకేసులు నమోదు చేసి తప్పుదారిపట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, అరాచకాలకు చరమగీతం పాడేరోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. శనివారం ఉదయం అనుచరులతో కలసి తిరుమలకు వచ్చిన విజయవాడ ఎంపి కేశినేని నాని ఆలయంలోనికి చేరుకుని ఆపదమొక్కులవాడిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మహాలయ అమావాస్య పూజల కోసం భారీగా భక్త జనం

## విద్యుత్ సరఫరాకు అంతరాయం, సెల్‌ఫోన్ వెలుగుల్లో పూజలు



రాహుకేతుదోష నివారణ మండపం వద్ద భక్తుల నిరీక్షణ

**శ్రీకాళహస్తి, అక్టోబరు 14 ప్రభాతవార్త:** 'దేశ నలుమూలల నుంచి శివభక్తులు స్వామి అమ్మవార్ల పూజల కోసం ఇక్కడ నిర్వహించే మహిమాన్విత రాహు కేతుదోష నివారణ పూజలకోసం అమావాస్య రోజులు పూజలు జరుపుకుంటే మంచి జరుగుతుందనే నమ్మకంతో భక్తులు ఆదివారం తండోపతండాలుగా కదలి వచ్చారు.ఓ వైపు వేసవి ఎండలు దడపుట్టిస్తున్నా లెక్క చేయక కదలి వచ్చారు. దాంతో ఆలయంలో ఎటు చూసినా శివనామ స్మరణతోపునీతమైంది. అయితే ఉదయం సుమారు గంటకు పైగా విద్యుత్ సరఫరా లేకపోవటంతో జనం తల్లడిల్లారు.సెల్‌ఫోన్ వెలుగులో భక్తులు పూజలు జరిపించుకునే దుస్థితి చోటు చేసుకుంది. అన్ని రాహుకేతుదోష నివారణ పూజల కోసం బారులు తీరారు.ఓ వైపు వేసవిని మరిపిస్తూ ఎండలు దడపుట్టిస్తుండగా, మహాలయ అమావాస్య సందర్భంగా తరలి వచ్చిన జనంతో ఆలయం కిట కిట లాడింది. దళారులు తమ ఇష్టారాజ్యంగా దండుకోగా జేబు దొంగలు తమ చేతి లాఘవంతో భక్తుల డబ్బులను దండుకున్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భకక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. గతంలో ఇక్కడ చోటు చేసుకున్ననాగపడగల సమస్యలతో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఒ సాగర్‌బాబులు స్వయంగా నాగపడగల పరిస్థితి, అలాగే వచ్చిన భకక్తులకు ప్రసాదాల అందు బాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శుక్రవారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. దాంతో 'స్వామీ!ఇదేం జనం? ఇదెక్కడి జనంఅంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలు మార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**సామన్య భక్తుల తిప్పలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు.వాటిల్లో కొందరు అధికారులు, మీడియావారు కొందరు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శనివారం ఉదయం భక్తులు పోలో మని వచ్చారు. రాత్రి 8గంటల తరువాత వచ్చిన వారికి బస చేయటానికి గదుల్లేదు. నాలుగుమాడావీధుల్లో గదులున్నా రాత్రి అయితే రేట్లు పెంచుకోవచ్చునని భావించిన యజమానులు బ్లాక్ చేసుకున్నారు. సింగిల్ గది రూ.2500లు ఖరారు చేసి దోచుకున్నారు. ఇక వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.భక్తుల నుంచి ఇబ్బందులు దేవస్థానం అధికారుల దృష్టికితెస్తున్నా ఎందుకో పట్టించుకోవటం లేదు. ఇందులో ఆంతర్యమేమిటో ఆ ముక్కంటీశునికే ఎరుక.

# కాల్వలో ఇద్దరు పిల్లలు గల్లంతు

## అవనిగడ్డలో విషాదం

**విజయవాడ,అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా అవనిగడ్డలో విషాదం చోటు చేసుకుంది. ఊరిలో పంటకాల్వ లాకులవద్ద సహజరంగా విద్యార్థులు ఈతలు కొడుతుంటారు.అక్కడ పరిస్థితులు ప్రమాదకరంగా ఉండటంతో ఈ మధ్య కాలంలో పోలీసులు పిల్లలను ఈతకు అనుమతించడం లేదు, పెద్దలు కుడా అడ్డుపడుతుంటారు.ఈ నేపథ్యంలో లాకులకు దిగువకు ఇద్దరు పిల్లలు ఆవుల సిద్దార్ధ (12), బాలయ్య(14)అక్కడ ఉన్నవారు వారిస్తున్నా వినకుండా కాల్వలో దిగి ప్రవాహనికి కొట్టుకుని పోయారు. అది గమనించిన వెంటనే స్దానికులు వారిని రక్షించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది,పోలీసులు,అగ్నిమాపక,ప్రకృతి విపత్తుల నియంత్రణాధికారుల గాలింపుల చర్యలో ఘటన స్దలానికి కొద్ది దూరంలో ఆవుల సిద్దార్ధ మృతదేహం లభ్యమైంది. బాలయ్య ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.ఈ ఘటనలో ఆవులసిద్దార్ధ కుటుంబీకులు ఆర్దిక దీనస్థితిలో ఉన్నారు. వారు జరిగిన విషాదాన్ని తలుచుకుని కుమిలిపోతున్నారు. బాలయ్య కుటుంబ పరిస్దితి ఇదే రీతిలో ఉంది.అతను సురక్షితంగా లభిస్తాడనే ఆశ అతని కుటుంబ సభ్యుల్లో కన్పిస్తున్నా,కాల్వ ప్రవాహన్ని బట్టి అతను జీవించి ఉండే అవకాశాలు తక్కువంటున్నారు.ఈ బాలుర ఇద్దరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పలు ప్రజాసంఘాలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రత్యేక యుటిఎస్ యాప్

## ● ప్రయాణికుల మొబైల్‌లో సులభంగా రైల్వే టికెట్లు ● ద.మ రైల్వే జిఎం జైన్




**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 14 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే సాధారణ, అన్ రిజర్వుడు తరగతులలో ప్రయాణించేవారి సౌకర్యార్థం, ప్రయాణికులు తమ తమ మొబైల్ ఫోన్‌ల ద్వారానే జనరల్ టిక్కెట్‌లను కొనుగోలు చేసేందుకు రైల్వే శాఖ ప్రత్యేక ఏర్పాటు చేసింది. దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేకంగా రూపొందించిన యుటియస్ మొబైల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ కోరారు. దక్షణ మధ్య రైల్వే అన్-రిజర్వ్ టికెట్ల కొనుగోలును ప్రయాణికులకు సుభతరం, సౌకర్యవంతం చేయడానికి యుటిఎస్ మొబైల్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ప్రారంభమైనప్పటి నుంచి రైలు వినియోగదారుల నుంచి సానుకూల స్పందనను పొందుతోంది. యాప్‌ను ఉపయోగించే ప్రయాణికుల సంఖ్య ఎల్లప్పుడూ ప్రోత్సాహకంగా ఉంది. దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంటే 2023-24 సెప్టెంబర్ వరకు అన్-రిజర్డ్ బుకింగ్ సెగ్మెంట్‌లో యూటిఎష్ మొబైల్ యాప్ ద్వారా 14.8 శాతం అన్-రిజర్వ్ టికెట్ల వాటా క్రమంగా పెరుగుతోంది. ఆధునిక టికెట్ల వ్యవస్థలో యూటిఎస్ యాప్ పెద్ద పురోగతి, భారతీయ రైల్వేలో అన్ రిజర్వ్డ: టికెట్లపై భారీ సంఖ్యలో ప్రయాణించే ప్రయాణికులకు ఒకవరం. ఈ యాప్ ప్రయాణికులకు నాన్ సబ్-అర్బన్ స్టేషన్‌లకు (ప్రయాణ ప్రారంభ స్టేషన్‌లు) 20 కిలోమీటర్ల పరిధిలో, సబ్-అర్బన్ స్టేషన్‌లకు 10 కిలోమీటర్ల దూరంలో టిక్కెట్‌లను కొనుగోలు చేయడానికి వీలును కల్పిస్తుంది. ఇది బహుళ బాషా సౌకర్యాన్ని అందిస్తుంది.

ప్రయాణికుల తమ సౌలభ్యం ప్రకారం బుకింగ్ కౌంటర్ల వద్ద ఎక్కువ క్యూలలో వేచి ఉండాల్సిన ఇబ్బంది లేకుండా వారి మొబైల్ ద్వారా అన్-రిజర్వ్ జర్నీ టికెట్లు, ప్లాట్‌ఫారమ్, సీజన్ టికెట్‌లను కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పిస్తుంది. డిజిటల్ ఇండియా చొరవకు అనుగుణంగా, యాప్ పేపర్‌లెస్ (నగదు రహిత) లావాదేవీలను కూడా అనుమతిస్తుంది. ప్రయాణికులు ఆర్-వాలెట్, పేటిఎం, యూటిఎస్ లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ మొదలైన వివిధ డిజిటల్ మోడ్‌ల ద్వారాచెల్లింపు చేసే వీలును కల్పిస్తుంది. ఆండ్రాయిడ్, ఐఒఎస్, విండోస్ వెర్షన్ ఆపరేటింగ్ సిస్టమ్ స్మార్ట్ ఫోన్ ఉన్న వ్యక్తులు ఈ యాప్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యుటిఎస్ యాప్ వినియోగ దారుడికి సులువుగా, బహుళ భాషా సౌకర్యాన్ని, నగదు రహిత లావాదేవీల సౌకర్యం, హెల్ప్ ట్యాబ్ వంటి వివిధ కీలక ఫీచర్లను కలిగిఉండి ఈ యాప్‌ను ఎలా ఉపయోగించాలో తెలిపేందుకు హెల్ప్‌లైన్ నెంబర్‌లు, తరచుగా అడిగే ప్రశ్నల ద్వారా దశల వారీ మార్గదర్శినితో సహా వివిధ రకాల వినియోగదార్లకు సహాయాన్ని అందిస్తుంది.


Ref.B1/221/2023, dt. 12-10-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారమ్ సి
ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద) (6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న **వి.ఆర్ పురం, కూనవరం మరియు చింతూరు మండలం, నరసింగపేట** గ్రామంలోని గిరిజన రైతులకు భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం ఏటపాక మండలం, రామగోపాలపురం గ్రామము నందు ఎ. 45.135 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూల్

జిల్లా : **అల్లూరి సీతారామరాజు** మండలం : **ఏటపాక** గ్రామం : **నరసింగపేట**

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు | | | | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 22 | 7.62 | 7.62 | జిరాయితీ పుంజ | వనమా వీర ప్రభాకర్ రావు | సర్వే నెం. 21 | సర్వే నెం. R.F.32 | సర్వే నెం.23 | సర్వే నెం.24 | లేదు |
| 2 | 23/1 | 2.55 | 2.55 | జిరాయితీ పుంజ | వనమా మంగపతి రావు | సర్వే నెం. 22 | సర్వే నెం. 32 | సర్వే నెం..23/3 | సర్వే నెం.22 | లేదు |
| 3 | 23/2 | 2.45 | 2.45 | జిరాయితీ పుంజ | వనమా మంగపతి రావు | సర్వే నెం. 23/1 | సర్వే నెం. 23/3 | సర్వే నెం. 24 | సర్వే నెం.24 | లేదు |
| 4 | 23/3 | 2.20 | 2.20 | జిరాయితీ పుంజ | వనమా మంగపతి రావు | సర్వే నెం. 23/1 | సర్వే నెం. 32 | సర్వే నెం. 25 | సర్వే నెం. 23/2 | లేదు |
| 5 | 25/1 | 3.80 | 3.80 | జిరాయితీ పుంజ | చిలుకూరి బాలినేని రామయ్య | సర్వే నెం. 24 | సర్వే నెం. 25/3,25/1,25/8,25/9 | సర్వే నెం. 26 | సర్వే నెం. 11 | లేదు |
| 6 | 25/2 | 0.375 | 0.375 | జిరాయితీ పుంజ | వనం వసంత రావు తండ్రి మంగపతి | సర్వే నెం. 25/3 | సర్వే నెం. 25/4 | సర్వే నెం. 25/8 | సర్వే నెం. 25/1 | లేదు |
| 7 | 25/3 | 0.44 | 0.44 | జిరాయితీ పుంజ | బచినేని రాఘవులు | సర్వే నెం. 24 | సర్వే నెం.25/4 | సర్వే నెం. 25/2 | సర్వే నెం.25/1 | లేదు |
| 8 | 25/5 | 0.80 | 0.80 | జిరాయితీ పుంజ | బచినేని నరసింహారావు | సర్వే నెం. 24,23 | సర్వే నెం.23 | సర్వే నెం.32 | సర్వే నెం.25/6 | లేదు |
| 9 | 25/6 | 1.50 | 1.50 | జిరాయితీ పుంజ | వనం వసంత రావు తండ్రి మంగపతి | సర్వే నెం. 24/2 | సర్వే నెం. 32 | సర్వే నెం. 25/7 | సర్వే నెం.25/4 | లేదు |
| 10 | 25/7 | 1.30 | 1.30 | జిరాయితీ పుంజ | బచినేని నాగభుషణం | సర్వే నెం. 25/6 | సర్వే నెం. 32 | సర్వే నెం. 25/8 | సర్వే నెం.25/4 | లేదు |
| 11 | 25/8 | 1.34 | 1.34 | జిరాయితీ పుంజ | చిలుకూరి బాబురావు | సర్వే నెం. 25/2 | సర్వే నెం. 32 | సర్వే నెం. 25/9 | సర్వే నెం.25/1 | లేదు |
| 12 | 25/9 | 0.46 | 0.46 | జిరాయితీ పుంజ | బచినేని నరసింహారావు | సర్వే నెం. 25/8 | సర్వే నెం.32 | సర్వే నెం. 26 | సర్వే నెం. 25/1 | లేదు |
| 13 | 26/1 | 2.40 | 2.40 | జిరాయితీ పుంజ | బచినేని నాగేశ్వరావు | సర్వే నెం. 25 | సర్వే నెం.32 | సర్వే నెం.26/2 | సర్వే నెం.8,11 | లేదు |
| 14 | 26/2 | 0.30 | 0.30 | జిరాయితీ పుంజ | బచినేని నాగేశ్వరావు | సర్వే నెం.26/1 | సర్వే నెం .32 | సర్వే నెం. 26/4 | సర్వే నెం.8 | లేదు |
| 15 | 26/3 | 0.38 | 0.38 | జిరాయితీ పుంజ | బచినేని నాగభుషణం | సర్వే నెం. 26/4 | సర్వే నెం. 26/4 | సర్వే నెం. 27 | సర్వే నెం. 25/4, 28 | లేదు |
| 16 | 26/4 | 1.45 | 1.45 | జిరాయితీ పుంజ | బచినేని వెంకటప్పయ్య | సర్వే నెం. 26/2 | సర్వే నెం. 32 | సర్వే నెం. 27 | సర్వే నెం. 26/3,28 | లేదు |
| 17 | 27/అ | 2.15 | 2.15 | జిరాయితీ పుంజ | దుదుక్కురి సత్యనారాయణ తండ్రి సుబ్బయ్య | సర్వే నెం. 26 | సర్వే నెం. 32/1 | సర్వే నెం. 32 | సర్వే నెం. 28/2 | లేదు |
| 18 | 27/ఆ | 2.15 | 2.15 | జిరాయితీ పుంజ | దుదుక్కురి శ్రీనివాస రావు తండ్రి రామచంద్రరావు | సర్వే నెం. 26 | సర్వే నెం. 32/1 | సర్వే నెం. 32 | సర్వే నెం. 28/2 | లేదు |
| 19 | 27/ఇ | 2.15 | 2.15 | జిరాయితీ పుంజ | దుదుక్కురి రామకృష్ణ తండ్రి సుబ్బయ్య | సర్వే నెం. 26 | సర్వే నెం. 32/1 | సర్వే నెం. 32 | సర్వే నెం. 28/2 | లేదు |
| 20 | 27/ఈ | 2.16 | 2.16 | జిరాయితీ పుంజ | దుదుక్కురి బాస్కరరావు తండ్రి సుబ్బయ్య | సర్వే నెం. 26 | సర్వే నెం. 32/1 | సర్వే నెం. 32 | సర్వే నెం. 28/2 | లేదు |
| 21 | 27/ఉ | 2.16 | 2.16 | జిరాయితీ పుంజ | దుదుక్కురి సూరయ్య తండ్రి సుబ్బయ్య | సర్వే నెం. 26 | సర్వే నెం. 32/1 | సర్వే నెం. 32 | సర్వే నెం. 28/2 | లేదు |
| 22 | 9/2p | 5.00 | 5.00 | Dry | దుదుక్కురి నాగరత్నం | సర్వే నెం. 14 | సర్వే నెం. 10 | సర్వే నెం.5,7,8 | సర్వే నెం. రామగోపాలపురం విలేజ్ | లేదు |
| మొత్తం | | 45.135 | 45.135 | | | | | | | |

పని గంటల సమయంలో ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటపాక యూనిట్-1, చింతూరు వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

భూసేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలంగా వున్నా దీపం కింద నీడలా గ్రామం నుంచి హైదరాబాద్ వరకు వర్గాలుగా చీలిపోయింది. కాంగ్రెస్ నేతలు ఎవరికి వారు తమ అనుచరులకు టికెట్లు ఇప్పించుకోవడానికి తహతహలాడుతున్నారు. రేవంత్‌రెడ్డి పార్టీలో తన ప్రాబల్యం పెంచుకోవడానికి ఖమ్మం జిల్లాలో తుమ్మలనాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ప్రోత్సహిస్తున్నారు.ఇది సిఎల్‌పి నాయకుడు భట్టివిక్రమార్కకు మాజీకేంద్రమంత్రి రేణుకా చౌదరికి కంటగింపుగా మారింది.నల్లగొండఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సర్వేలన్నీ రేవంత్‌కు అనుకూలంగా వుంటాయని ధృవీకరించారు.కల్వకుర్తిలో ప్యారాచూట్ నేత ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్టు ఇస్తారనే ప్రచారం జరగడంతో ఆయన అనుచరులు ప్రత్యామ్నాయఆలోచన చేయాలని నాయకుడిపై ఒత్తిడిపెంచుతున్నారు. కాంగ్రెస్‌పార్టీలోకి ఇతర పార్టీల నాయకులు రావడంతో వారికే టికెట్లు ప్రకటించడంతో పార్టీ శ్రేణులు తీవ్రఅసంతృప్తికి లోనవుతున్నారు.భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఇబ్రహింపట్నం నియోజకవర్గంకు మల్రెడ్డి నిరంజన్‌రెడ్డికి టికెట్టు ఇప్పించేందుకు కొమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు.కానీ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మల్‌రెడ్డి రంగారెడ్డికోసం తీవ్రంగా పట్టుబడుతున్నారు. మరోవైపు ఇబ్రహింపట్నం నుంచి ఇద్దరు బిసినేతలు కూడా టికెట్టు ఆశిస్తున్నారు.మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి తనకు తానుగా బరిలోనిలిచేది నేనేనని ప్రకటించుకున్నారు.మునుగోడు టికెట్టుకూడా ఎవరికిఇచ్చినా అసంతృప్తి జ్వాలపెల్లుబికి వస్తుంది. గిరిజన సంఘాల జెఏసిఖానాపూర్ ఇల్లందుటికెట్టుకావాలని ధర్నాచేశారు.గోషామహల్ టికెట్టు స్థానికేతరులకు ఇవ్వకూడదని ఆ నియోజకవర్గకార్యకర్తలు ఇప్పటినుంచే నిరసనలు మొదలు పెట్టారు. నాగం జనార్ధన్‌రెడ్డి తన కొడుకుకు టికెట్టుకావాలని గాంధీభవన్‌లో అనుచరులతో నిరసనలు చేశారు. ఒకవైపు అధికారంకోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తుంటే మరోవైపు పొన్నాల లక్ష్మయ్య లాంటివారు పార్టీనుండి రాజీనామా చేశారు.

# పడిలేచిన కడలి తరంగం కాంగ్రెస్

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు, రాహుల్ భారత్ జోడో యాత్ర, కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో కాంగ్రెస్ జవసత్వాలు పుంజుకొని పునరుజ్జీవింపబడింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సమర్థవంతంగా తన సామర్థ్యాన్ని నిరూపించుకొనే దిశగా ప్రతి అడుగు వేస్తున్నది. సార్వత్రిక ఎన్నికలకు సెమిఫైనల్‌గా భావించబడే ఐదు రాష్ట్రాల ఎన్నికలకు నవంబర్ మాసం వేదిక కానున్న తరుణంలో "హిందుత్వ" సెంటిమెంట్‌ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ ఇపుడు తన అమ్ములపొదినుంచి కులగణన, గ్యారెంటీల పేరుతో సంక్షేమపథకాల అస్త్రాలను ప్రయోగిస్తూ ప్రత్యర్థులను కూడా విస్మయం కలిగిస్తున్నది. ఛత్తీస్‌ఘడ్, మిజోరాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోసం తీవ్రంగా పోటీపడుతున్నది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో కాంగ్రెస్ అటు ఆంధ్రప్రదేశ్‌లో ఇటు తెలంగాణలో కనుమరుగైపోయింది. తెలంగాణలో టిఆర్‌ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావు ఉద్యమ నాయకుడి నుంచి పాలకుడిగా పరిణితిచెంది అనతికాలంలోనే ప్రభుత్వంపై పట్టుసాధించాడు. తెలంగాణ రాష్ట్ర సమితి నినాదమైన నీళ్ళు.నిధులు, నియామకాలు ఆచరణ దిశగా అడుగులు వేశారు. మరోవైపు తెలంగాణ ఏర్పాటుతో మొదలైన విద్యుత్‌సంక్షోభం అధిగమించడం, రైతుబంధు, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ వంటి సంక్షేమపథకాలతో లబ్ది కలిగించడంతో కాంగ్రెస్‌పార్టీ ఒక దశలో తెలంగాణ గడ్డమీద అడ్రస్ లేకుండా చేయబడింది. హుజురాబాద్, మునుగోడు ఎన్నికలలో డిపాజిట్లు గల్లంతై కాంగ్రెస్ ఎన్నడూ లేనంత అవమానభారం మోసింది.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నిరాశ నిస్పృహలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో రేవంత్‌రెడ్డిని టిపిసిసి అధ్యక్షుడిగా చేయడంతో కాంగ్రెస్‌లో పాత కొత్త అలజడి చెలరేగినా అనతికాలంలో సద్దుమణిగింది. బక్కచిక్కిన గ్రాండ్ ఓల్డ్ కాంగ్రెస్‌కు జవసత్వాలు అందించడానికి రేవంత్‌రెడ్డి విభిన్న కోణాల్లో జనంలో వుండటం కూడా ఒక కారణం. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా, చంద్రబాబు నమ్మినబంటుగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆయన ప్రజలకు, ప్రత్యర్థులకు తన నిజస్వరూపం ఆవిష్కరించడంలో ఎక్కడ కూడా తగ్గడు. తెలంగాణలో బిజెపిని ఓవర్ టేక్ చేసి బిఆర్‌ఎస్ కారుకు సమాంతరంగా ఆయన బస్సుయాత్ర పరుగులు దీసే స్థాయికి పార్టీని చేర్చినాడనటంలో సందేహంలేదు.జిహెచ్‌ఎంసి ఎన్నికల తరువాత బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి మాత్రమే అని భావిస్తున్న తరుణంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్‌ను సంస్థాగతంగా బలోపేతం చేయడానికి తీవ్రంగా కృషిచేశారు. టిపిఎస్‌సి నియామకాల అక్రమాల నుంచి మొదలుకొని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలోలోపాలు



ప్రజాక్షేత్రంలో ఎండగడుతూ బిఆర్‌ఎస్ నాయకులను ఉక్కిరిబిక్కిరి చేశారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాలను విరివిగా వాడినారు. పాదయాత్రలు ధర్నాలు నిరసనలు, బహిరంగ లేఖలు రాస్తూ తెలంగాణ రాష్ట్రపాలకుల పైచేయిసాధించారు. తెలంగాణ బిజెపి అంతర్గత కలహాలు, కర్ణాటక ఎన్నికల ఫలితాలుకూడా రేవంత్‌రెడ్డి కృషికి తోడైనది. బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీవైపు ఊగిసలాడుతూ బ్లాక్‌మెయిల్ చేసే సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూడా ఇప్పుడు సద్దుమణిగారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రాధాన్యత చాలా పెంచారు. కాంగ్రెస్ అంటేనే రెడ్ల వేదిక అనే అపవాదు కూడా ఆయన కారణంగా తగ్గింది. చంద్రబాబు శిష్యుడు అనే కారణంగా కమ్మ కులస్థులు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరించే స్థాయికి పార్టీని చేర్చారు. బిఆర్‌ఎస్ నాయకుడు, మాజీమంత్రి తుమ్మలనాగేశ్వరావును కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొనిరావడం, ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో అరెస్టు అయిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అనుచరులు హైదరాబాద్‌లో నిరసనతెలపడానికి మద్దతు పలకడం కమ్మసామాజిక వర్గం ఓటర్లను ఆకర్షించేలా వ్యవహరించారు. దీనికితోడుగా గద్దర్ వంటి ప్రజాసంఘాల నాయకులను ఎస్సీ నాయకుడు అద్దంకి దయాకర్, గిరిజన నాయకులు బెల్లయ్యనాయక్ ఎమ్మెల్యే సీతక్క వంటి వారిని ప్రోత్సహిస్తూ సామాజిక సమతుల్యలతకు రేవంత్ పెద్ద పీట వేస్తుండటంతో పొత్తుల కోసం గాంధీభవన్‌కు ఇతర పార్టీ నాయకులు వచ్చేస్తున్నారు. సీతక్క తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి కావొచ్చని రేవంత్ చేసినవ్యాఖ్య కూడా ప్రజలను ఆలోచింపజేసింది. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే కమ్యూనిస్టులు గాంధీభవన్‌కు వచ్చి చర్చలు జరిపారంటే మళ్ళీ నేను టిపిసిసి అధ్యక్షుడిగా వున్నపుడే చర్చలకు గాంధీభవన్‌కు వారు వచ్చారని ఇటీవల ఆయన వ్యాఖ్యానించారు. రెండేళ్ళుగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలను అధికారంలో వున్న బిఆర్‌ఎస్ కూడా నిర్వహించలేదు. జాతీయనేతలు ఎంతో మంది తెలంగాణకు వచ్చారు.చివరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కూడా హైదరాబాద్ వేదికగా జరిపి తెలంగాణలో కాంగ్రెస్ ప్రాభవం చాటి చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణలో విజయభేరి బహిరంగసభ సిడబ్ల్యుసి సమావేశాలు విజయవంతం కావడం కాంగ్రెస్ ఇపుడు బిఆర్‌ఎస్‌ను దాని మిత్రపక్షమైన ఎంఐఎంను కంటిమీద కునుకులేకుండా చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఈనెల 16 లేదా 18 నుంచి బస్సుయాత్ర ప్రారంభించే అవకాశం వుంది. టికెట్ల కేటాయింపులతో జరుగబోయే గొడవల మధ్య యాత్ర నిర్వహించకూడదని నిర్ణయించారు.టికెట్లు రాని నేతల అసమ్మతి కార్యకలాపాలు సద్దుమణిగాక యాత్ర చేయాలని నిర్ణయించారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు బస్సుయాత్ర కొనసాగుతూనే వుంటుంది. ఆ సమయంలో అగ్రనేత ప్రచారం కూడా బస్సుయాత్ర దారిలో కలిసి వస్తుంది. బస్సుయాత్ర సమయంలో సోనియా రాహూల్ ప్రియాంక, ఖర్గే వంటి అగ్ర నేతలు హాజరయ్యేలా షెడ్యూల్ రూపొందించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు ఐక్యంగా వున్నారనే భావన ప్రజల్లో బలంగా నాటడానికి ఈ బస్సుయాత్ర ఉపయోగపడాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తున్నది. ప్రచారానికి బస్సుయాత్ర ఒక ఊపు తెస్తుందని అంతా భావిస్తున్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి భుజంపై బుజ్జగింపుల బాధ్యతపెట్టారు. జానారెడ్డి బుధవారం నుంచి తన బాధ్యతను నిర్వహిస్తున్నారు.ఎవరైతే అవకాశాలు కోల్పోయినారో వారిని వ్యక్తిగతంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యవహారాల ఇంచార్జీ మాణిక్‌రావుఠాక్రే, దీపాదాస్ మున్షి, మీనాక్షి నటరాజన్‌లు కాంగ్రెస్ అధికారంలోకివస్తే భవిష్యత్‌లో జరగబోయే మంచి వివరిస్తున్నారు. నియోజక వర్గాల వారీగా అసంతృప్తులను గుర్తించి అధికారంలోకి రాగానే వారికి ప్రత్యామ్నాయ కీలకపదవులపై స్పష్టమైన హామిఇవ్వడం జరిగింది.గెలుపు గుర్రాలకు మాత్రమే టికెట్లు ఇస్తామని ఇటీవల ఢిల్లీకివెళ్ళిన బిసిలతో ఏఐసిసి ప్రధానకార్యదర్శి కెసి వేణుగోపాల్ అన్నారు.గెలుపుమాత్రమే గీటురాయి అని ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ప్రకారం కేవలం సిట్టింగ్ బిసిలకు మాత్రమే టికెట్టు ఇస్తామని చెప్పారు. మరోవైపు కమ్మసామాజిక వర్గంకు కనీసం 10 సీట్లుఇవ్వాలని రేణుకచౌదరి నాయకత్వంలో కమ్మ జెఏసి డిమాండ్‌చేస్తున్నది. ముస్లింలు పాతబస్తీకి మాత్రమే పరిమితం చేయకూడదని తెలంగాణలో ఆరుసీట్లు కావాలని అంటున్నారు.ఎస్సీలు రెండు అన్‌రిజర్వుడ్ సీట్లు కోరుతున్నారు.ఎస్టీలు ఆరు అన్‌రిజర్వుడు సీట్లు కోరుతున్నారు.బిజెపిని కర్ణాటకలో అధికారానికి దూరంచేసిన అవినీతి తెలంగాణలో బిఆర్‌ఎస్‌ను ఇబ్బంది పెట్టకపోవచ్చు. ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన బిజెపికార్యకర్త సంతోష్ కె పాటిల్ అనే కాంట్రాక్టర్ 2022ఏప్రిల్ 12న ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. ఆయన ఆత్మహత్య చేసుకొనే కొన్నిరోజుల ముందు ప్రధానికి లేఖ రాశారు.ఆ లేఖలో కర్ణాటక పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఈశ్వరప్పతోపాటు ఆ ప్రభుత్వంలో జరిగే అవినీతి వివరించారు. కర్ణాటక అవినీతికి ప్రత్యక్షంగా ఉదాహరణలు ఉండటంతో అక్కడి సమాజం స్పందించింది. ఇక్కడ లిక్కర్ స్కాంలోకవిత పేరువున్నా అదిప్రత్యక్ష అనుభవపూర్వకం ప్రజలకు కాదు.అది వేరేరాష్ట్రానికి సంబంధించిన అంశం కావడంతో దానిప్రభావం అంతగా వుండదు. ఇకపోతే ఓటుకు నోటుకేసులో టివిలలో రేవంత్‌రెడ్డి ప్రజలకు ప్రత్యక్షంగా కనపడినారు. అవినీతి తెలంగాణలో కాంగ్రెస్‌కు ఉపయోగపడే ఆయుధం కాదు. ఇక ఆరు గ్యారెంటీలు కూడా తెలంగాణ ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలకు భిన్నంగాలేవు ప్రజలకు కొత్త కూడా కాదు. ●

# కమిలిన 'కమలం'!

**జమ్ము-కాశ్మీర్**

**ఎ.వి.వి ప్రసాద్**

ఉత్తరంవైపు చివర నుంచి వినిపించిన ఓ సందేశం ఇప్పుడు కేంద్రంలోని అధికారపార్టీకి నిద్రపట్టకుండా చేస్తోంది. అది లడఖ్‌లో జరిగిన ఎన్నికలు. 'లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్-కార్గిల్'కు జరిగిన ఎన్నికలను దేశంలోని మిగిలిన రాష్ట్రాలు అంతగా పట్టించుకొనక పోవచ్చు గానీ, ఆ ఎన్నికలలో వచ్చిన ఫలితాలు మాత్రం అధికార, ప్రతిపక్షాలపై గట్టి ప్రభావాన్ని చూపుతాయనే అనిపిస్తుంది. ఈ ఎన్నికలకు రాజకీయంగా ప్రాధాన్యం రావడానికి కారణం జమ్ము-కాశ్మీర్‌కుగల ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసి ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడదీసిన తరువాత జరిగిన మొదటి ఎన్నికలు కావడమే. 2019లో కేంద్రం జమ్ము-కాశ్మీర్‌ను రెండుకేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చింది.ఆర్టికల్ 370ని రద్దు చేసి, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చినాలుగేళ్లయినా జమ్ము-కాశ్మీర్‌లో ఇంతవరకు ఎన్నికలు నిర్వహించలేదు.ఆ ప్రాంత ప్రజలకు ఈ అసంతృప్తి ఎక్కువగానే ఉంది. లడఖ్ కేంద్రపాలిత ప్రాంతం గనుక అక్కడి రాజకీయ పరిస్థితులు మిగిలిన రాష్ట్రాల కంటె భిన్నంగానే ఉంటాయి.లడఖ్ కౌన్సిల్‌కు తొలుత ఎన్నికలు జరిపిస్తే అక్కడిఫలితాల ప్రభావం తమకు అనుకూలంగా మిగిలిన చోట్ల కనిపించవచ్చని బిజెపి భావించి ఉండవచ్చు. మొత్తానికి ఎన్నికలు జరిపించింది. చాలాసార్లు వాయిదాపడుతూ వచ్చిన ఎన్నికలు గత వారమే పూర్తయ్యాయి కానీ ఫలితాలు మాత్రంబిజెపికి వ్యతిరేకంగా వచ్చాయి.కౌన్సిల్‌లోని మొత్తం 30 సీట్లలో నాలుగు నామినేటెడ్ కాగా, 26చోట్ల ఎన్నికలు జరిగాయి.అయితే వాటిలో 19 సీట్ల దాకా 'ఇండియా కూటమి' దక్కించుకోవడంతో బిజెపికి మింగుడుపడని పరిస్థితి ఏర్పడింది. ప్రజాభిప్రాయం మేరకే ఆర్టికల్ 370ని రద్దుచేశామని చెబుతున్న బిజెపికి లడఖ్ ఫలితాలు ఆశనిపాతంలా తగిలాయి. ఎన్నికల ముందు బిజెపి ఉధృతంగానే ప్రచారంచేసింది.పార్టీ అగ్రనేతలందరు దాదాపు నెలరోజులపాటు తమ దృష్టిఅంతా లడఖ్‌పైనే కేంద్రీకరించారు.కానీ చివరికి నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) దాని మిత్రపక్షమైన కాంగ్రెస్ మెజారిటీ స్థానాలు దక్కించుకొన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో జమ్ము-కాశ్మీర్‌కు ఇప్పట్లోఎన్నికలు నిర్వహించడానికి బిజెపి ముందుకువస్తుందా అన్నది సందేహమే. నాలుగేళ్ల క్రితం ఆర్టికల్ 370ని రద్దుచేసినప్పుడే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.బిజెపి తనకు అనుకూల ఫలితాలకోసమే ఆచర్య తీసుకొన్నదని అంతా వ్యాఖ్యానించారు.కానీలడఖ్ ఫలితాలను చూస్తే జమ్ము- కాశ్మీర్‌కు ఎటువంటి ఫలితాలు వస్తాయో తెలికగానే అర్థమవుతుంది.లడఖ్ నుంచి బిజెపికి ఒక ఎంపిఉన్నా, సానుకూల ఫలితాలు రాకపోవడమే ఆలోచించవలసిన అంశం. లడఖ్‌ను తామే కేంద్రపాలిత ప్రాంతం చేశామనీ,గత నాలుగేళ్లలోనే అక్కడ అభివృద్ధి జరిగిందనీ ఎన్నికలప్రచారంలో బిజెపినేతలు చెబుతూవచ్చారు. కానీ ఆర్టికల్ 370రద్దుతో స్థానికప్రజలు వనరులు, ఉద్యోగాలపై తమకుగల హక్కును కోల్పోయారని నేషనల్ ఫ్రంట్ నేతలు ప్రచారం చేశారు. దానితో అభివృద్ధి జరిగిందనే ప్రచారం కంటె హక్కులు కోల్పోయారనే ప్రచారమే ప్రజలపై ఎక్కువప్రభావం చూపినట్లుగా కనిపించింది. నేషనల్ కాన్ఫరెన్స్ 11సీట్లతో అధిక స్థానాలు వచ్చిన ఏకపార్టీగా అవతరించగా ఎనిమిది సీట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. ఇండిపెండెంట్లకు నాలుగురాగా, బిజెపికి రెండు సీట్లుమాత్రమే లభించాయి. ఈ ఫలితాలు ఇచ్చిన సందేశం దేశమంతా వినిపించిందనీ, ప్రజాస్వామ్య విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్రాన్ని విభజించిన బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారనీ నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడైన ఒమర్‌అబ్దుల్లా చేసిన వ్యాఖ్య గమనార్హం. ఇండియా కూటమిలోని నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు జమ్ము-కాశ్మీర్ ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలను పొందుతాయనే ఆశాభావం ఆయనవ్యక్తం చేశారు. ఇప్పుడు ఫలితాలు ఒక ఎత్తయితే, అధికారం పంచుకోవడం మరోఎత్తు. ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోవడంవల్ల కూటమిలోని రెండు పార్టీల మధ్య అధికారపంపకం జరగవలసిఉంది. కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ బలం పెరగడంతో లడఖ్‌లోకూడా అధికారశాతాన్ని కాంగ్రెస్ భారీగానే ఆశిస్తున్నట్లు కని పిస్తోంది. గత గురువారం (12,అక్టోబరు)ఈ రెండు పార్టీలమధ్య జరిగినచర్చల్లో అధికారపంపకంజరిగినట్లే కనిపించినా, కాంగ్రెస్‌నేతల్లో కొంత అసంతృప్తి కనిపించింది.ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ పోస్టులు ఎనిమిది, చైర్మన్ సీటు ఒకటి ఉండడంతో వాటిపంపకంలోకాంగ్రెస్, ఎన్‌సి నేతలమధ్య తొలుత భిన్నాభిప్రాయాలు విని పించాయి. 11సీట్లు రావడం వల్ల కౌన్సిలర్ పోస్టులు ఐదు తమకు చెందాలని నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు భావించారు.కానీ కూటమిలోని రెండు భాగస్వామ్య పక్షాలు చెరిసగం సీట్లు పొందాలని కాంగ్రెస్ నేతలు వాదించారు.అలాగే చైర్మన్ పదవిని రెండు పార్టీలు రెండున్నరేళ్ల చొప్పున తీసుకోవాలనే ప్రతిపాదనవచ్చింది. దానికి రెండు పార్టీలు తేలికగానే ఆమోదించాయి గాని,కౌన్సిలర్ పోస్టుల విషయంలోనే ఏకాభిప్రాయాని కి రావలసి ఉంది. చైర్మన్ పదవి కేబినెట్ మంత్రిహోదాతో సమానం. కౌన్సిలర్ పదవి డిప్యూటీ మంత్రి హోదాతో సమానం. అందుకే రెండు పార్టీలు పోస్టుల విషయంలో పోటీపడుతున్నాయి.చైర్మన్ పదవితొలుత తమకే ఇవ్వాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఇది కూడా ఇంకా తేలవలసి ఉంది.ఎన్నికలు జరగడానికి ముందు కౌన్సిల్ చైర్మన్‌గా నేషనల్ కాన్ఫరెన్స్ ఉండడంతో,ఇప్పుడు తొలుత తమకే ఆ అవకాశంఇవ్వాలని కూడా కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నా రు.లడఖ్ కౌన్సిల్‌ను తమవశం చేసుకోవాలని భావించిన బిజెపికి గట్టిఎదురు దెబ్బతగిలింది గనుకజమ్ము- కాశ్మీర్ ఎన్నికలలోగా పార్టీని పటిష్టం చేసుకొనే చర్యలపై ఆ పార్టీ నేతలు దృష్టి కేంద్రీకరించవలసి ఉంది. ●



ఒమర్ అబ్దుల్లా

# ఆరని మంటలు..

**పాలస్తీనా**

**గన్ని మోహన్**

మధ్యప్రాచ్యంలో మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. వారం రోజులు గడిచినా, పరిస్థితి దారికి వచ్చే సూచనలే కనిపించడం లేదు. పైపెచ్చు మరింతగా విస్తరించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. పాలస్తీనా గాజా ప్రాంతంలోని హమాస్ ఉగ్రవాదులు వారం రోజుల క్రితం (7, అక్టోబరు) హఠాత్తుగా పెద్దఎత్తున దాడులు జరపడంతో ఇజ్రాయెల్ మాత్రమేకాదు, ప్రపంచమంతా ఉలిక్కిపడింది. అది మామూలు దాడికాదు. కొన్నివేల రాకెట్లను ఒకేసారి ప్రయోగించి ఇజ్రాయెల్‌లో భయోత్పాతం సృష్టించిన హమాస్, తర్వాత నేలపై నుంచి కూడా భారీదాడులు జరపడంతో ఇజ్రాయెల్ కూడా ఎదురుదాడికి దిగింది. ఉభయపక్షాలు పూనకం వచ్చినట్లుగా చెలరేగిపోయాయి. ఇటు వీరు, అటు వారు ప్రయోగించిన రాకెట్లు, బాంబులతో సరిహద్దు ప్రాంతాలేగాక, జనావాసాలు కూడా భస్మీపటలయ్యాయి. గాజాలో గాని, ఇజ్రాయెల్‌లోని కొన్ని పట్టణాలలో గాని ఇప్పుడు ఎక్కడ చూసినా కనిపించేవి శవాలగుట్టలు, కూలిపోయిన భవనాలే. మధ్యప్రాచ్యంలో పాలస్తీనాయే చాలా చిన్న ప్రాంతం అనుకుంటే, దానిలో గాజాస్ట్రిప్ మరింత చిన్న ప్రదేశం. కేవలం 365చ.కిమీగల ఈ ప్రాంతం ఇప్పుడు ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్నదంటే- హమాస్ వల్లనే. ఇజ్రాయెల్- పాలస్తీనా మధ్యవైరం నిజానికి ఈనాటిది కాకపోయినా, హమాస్ ఉగ్రవాదుల బెడద మాత్రం కొన్ని సంవత్సరాల క్రితం తలెత్తినదే. దాదాపు నూరు సంవత్సరాలుగా ఇజ్రాయెల్ ఇటువంటి దాడులను ఎదుర్కొంటూనే ఉంది. తొలుత అరబ్-ఇజ్రేలీ ఘర్షణలు, తర్వాత ఇజ్రాయెల్-పాలస్తీనా సంఘర్షణలు, ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ తగాదా సంక్షోభాన్ని సృష్టిస్తూనే ఉన్నాయి. ఐక్యరాజ్య సమితి భద్రతామండలి, జనరల్ అసెంబ్లీ గతంలో పలు తీర్మానాలు చేసి పాలస్తీనా ఇజ్రాయెల్ సంక్షోభాన్ని నివారించడానికి చాలా ప్రయత్నాలే చేశాయి. కానీ ఇజ్రాయెల్, 'విస్తరణ కాంక్ష' వల్ల ఆ శాంతి యత్నాలకు గండిపడుతూనే ఉంది. నోబెల్ శాంతి విజేత అయిన యాసర్ అరాఫత్ గతంలో పాలస్తీనా ఇజ్రాయెల్ సయోధ్యకు చేసిన వివిధ యత్నాలు కూడా సఫలం కాకపోవడంతో రెండు ప్రాంతాలమధ్య రావణకాష్ఠం రగులుతూనే ఉంది.ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు పాలస్తీనా సమస్య పరిష్కారానికి కొంత కృషి చేసినా, చిచ్చును మరింత రెచ్చగొట్టడానికే ఆయన ప్రాధాన్యమిచ్చారని కూడా పలువురు విమర్శిస్తుంటారు. రెండు విభిన్న కోణాలలో రెండు అంశాలూ నిజమేననిపిస్తాయి. ఈస్ట్ జెరూసలెం, వెస్ట్‌బ్యాంక్ తదితర ప్రాంతాలలో ఇజ్రాయెల్ ఆక్రమణలను అన్ని దేశాలు ఖండిస్తూనే ఉన్నా, అమెరికా వత్తాసుతో అవి కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్ ఆగ్రహానికి అదే ప్రధాన కారణం. పాలస్తీనా భూభాగాల నుంచి ఇజ్రాయెల్ సేనలు వెనక్కి వెళ్లాలనీ, ఇజ్రాయెల్ తాను ఆక్రమించిన ప్రాంతాలను తిరిగి పాలస్తీనాకు అప్పగించి స్వతంత్ర పాలస్తీనా ఆవిర్భావానికి తోడ్పడాలనీ భద్రతామండలి 1967లోనే ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అమెరికా, రష్యా ఆ తీర్మానాన్ని పూర్తిగా సమర్థించాయి కూడా. కానీ దాదాపు ఆరుదశాబ్దాలు కావస్తున్నా ఆ తీర్మానాన్ని ఇజ్రాయెల్ ఇప్పటిదాకా అమలు చేయనే లేదు. అమెరికా ఇజ్రాయెల్ చర్యలన్నింటికి మొదటగా మద్దతు కూడా అదే జరుగుతోంది. హమాస్ దాడి జరపగానే అమెరికా తన మద్దతు ఇజ్రాయెల్‌కు ప్రకటించి యుద్ధనౌకలను తరలించిందిగాని, పాలస్తీనా విముక్తి విషయంలో ఒక్కమాట కూడా మాట్లాడలేకపోతోంది. రెండుసార్లు జరిగిన ఓస్లో ఒప్పందాలు కూడా నీరుగారిపోయాయి. పాలస్తీనా ప్రాంతాలను మూడు భాగాలుగా విడగొట్టిన ఇజ్రాయెల్ వాటిని తిరిగి కలపడంతో శ్రద్ధచూపకపోవడం వల్లనే ఇప్పుడు ఇంతటి దారుణమైన పరిస్థితి ఏర్పడిందనిపిస్తుంది. ఓస్లో ఒప్పందం ప్రకారం, 2007లో జరిగిన ఎన్నికల్లో గాజాప్రాంతంలో హమాస్ గెలిచింది. అప్పటి నుంచి గాజా-ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు మరింతగా క్షీణించాయి. యుఎన్ తీర్మానాలు యథావిధిగా అమలు జరిగి ఉంటే గాజా ప్రాంతం హమాస్ ఏలుబడి కిందకు వచ్చేది కాదు, ఇవాళ ఇంతటి సంక్షోభం ఏర్పడి ఉండేదీ కాదు.ఈ సంక్షోభం ముదిరి ఇజ్రాయెల్ అనుకూల, వ్యతిరేక దేశాలన్నీ రంగంలోకి దిగితే ఇది మహాసమరంగా మారే ప్రమా దం కూడా ఉంది. పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న సిరియా, లెబనాన్‌పై కూడా ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తుండడంతో ఈ ఘర్షణకు ఇప్పట్లో తెరపడుతుందా! అనే సందేహం కలుగుతోంది. తమకు బందీలుగా దొరికిన ఇజ్రాలీలను హమాస్, పాలస్తీనీయులను ఇజ్రాయెల్ చంపివేస్తుండడంతో రెండువైపులా మారణ కాండ ప్రపంచదేశాలను వణికిస్తోంది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్, తూర్పుజెరూసలెంలో ఇజ్రాయెల్ ఆక్రమణలను ఉపసంహరించుకోవాలన్నదే హమాస్ ప్రధాన డిమాండ్. హమాస్ దాడులను తిప్పికొట్టడానికి ఇజ్రాయెల్ జరుపుతున్న భీకరదాడుల వల్ల గాజా ప్రాంతంలోని వేలాది సాధారణ పౌరులు కూడా మరణిస్తున్నారు. చిన్నపిల్లలు, మహిళల హాహాకారాలతో గాజాలో వినిపిస్తున్న రోదనలు ప్రపంచమంతా ప్రతిధ్వనిస్తున్నాయి. అలాగే హమాస్ దాడుల వల్ల ఇజ్రాయెల్ కూడా తీవ్రంగా నష్టపోతోంది. ఈ దాడులు ఇలా కొనసాగడం రెండు ప్రాంతాలకూ మంచిది కాదు. సమితి భద్రతామండలి వెంటనే జోక్యం చేసుకొని గాజా హమాస్, ఇజ్రాయెల్ మధ్య సంధి కుదర్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. లేకుంటే ఇరుపక్షాలకు మద్దతు నిచ్చే దేశాలు పెరిగిపోయి యుద్ధం తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉంది. ప్రజల ప్రాణాలు రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వాల తొలికర్తవ్యం గనుక సమితి ఈ దిశలో తక్షణ చర్యలు తీసుకోవాలి. ●



బాంబు దాడులు

# కౌలుదారీ చట్టాల్లో సవరణలు అవసరం!

**బొల్లిముంత సాంబశివరావు**

భూమికి పేదరికానికి ఉన్న సంబంధంపైన, భూమి కేంద్రీకరణ, సమగ్ర భూసంస్కరణల ఎడల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అర్ధ భూస్వామ్య విధానం, భూకేంద్రీకరణ దేశంలో కొనసాగుతున్నదని, దాన్ని బద్దలు కొట్టి పేదలకు భూములు పంపిణీ చేయాలని వ్యక్తులు కోరుతున్నారు. భారతదేశంలో సుదీర్ఘకాలం ఫ్యూడలిజం కొనసాగింది. వలసపాలనలో కూడా అనేక ప్రాంతాల్లో రాజరిక వ్యవస్థ పాలన సాగింది. ఈ వ్యవస్థలో జమీందార్ల, జాగీర్ధార్ల అధీనంలో వేలాది ఎకరాల భూములున్నాయి. అధికార మార్పిడి తర్వాత కూడా సంస్థానాలు కొంతకాలం కొనసాగాయి. భూస్వామ్యవ్యవస్థ రద్దుకు అధికారం చేపట్టిన భారత పాలకులు మౌలికమైన విధానాలు అమలు జరపలేదు. బ్రిటిష్ వలసపాలన కాలంలోనే ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా భూ పోరాటాలు అనేక ప్రాంతాల్లో ప్రారంభమైనాయి. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన తెలంగాణ పోరాటం సాయుధ ప్రతిఘటనా పోరాట స్థాయికి చేరింది. పది లక్షల ఎకరాలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఫ్యూడల్ వ్యవస్థ పునాదులనే కదిలించి వేసింది. రైతాంగ పోరాటాలు ముఖ్యంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూసంస్కరణల ఎజెండాను ముందుకు తెచ్చింది. దేశంలో భూ సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరాన్ని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 తెలియచేస్తున్నది. రాష్ట్ర శాసనసభలకు మాత్రమే భూసంస్కరణల చట్టాలు రూపొందించి అమలు జరిపే అధికారం ఉంటుందని కూడా చెప్పింది. రైతాంగ పోరాటాల ఫలితంగా 1961-62 నాటికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భూ సీలింగ్ చట్టాలు ఆమోదించాయి. సీలింగ్ పరిమితిలో రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య తేడాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాల్లో ఒకే విధంగా సీలింగ్ తీసుకురావడానికి 1972లో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో కొత్త సీలింగ్ విధానాన్ని రూపొందించారు. భూమి రకం, దాని ఉత్పాదక, ఇతర కారణాలపై ఆధారపడి ప్రాంతాన్ని బట్టి భూసీలింగ్ పరిమితులకు జాతీయ మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. మొదటిరకం భూమి 10-18 ఎకరాలు, రెండవ రకం భూమి 18-27 ఎకరాలు, కొండ, ఎడారి ప్రాంతాల్లో 27-54 ఎకరాలు సీలింగ్‌గా ప్రకటించారు. దేశంలో 1961-62 మధ్యలో మిగులు భూమి 23 లక్షలుగా ప్రకటించారు. జాతీయస్థాయిలో ఒకే సీలింగ్ విధానంరూపొందించిన తర్వాత 67 లక్షల ఎకరాలుగా మిగులు భూమిని ప్రకటించారు. దేశం మొత్తంమీద మిగులు భూమి రమారమి 5కోట్ల 20 లక్షల ఎకరాలు ఉంటుందని అంచనా వేసింది. పాలకులు ప్రకటించిన 67లక్షల ఎకరాల్లో 20 లక్షల 33 వేల ఎకరాలను స్వాధీనం చేసుకుని 10 లక్షల 90 వేల ఎకరాలను 50లక్షల కుటుంబాలకు పంపిణీ చేసినట్లు జాతీయ భూసంస్కరణల కౌన్సిల్ 2008లో జనవరిలో పేర్కొన్నది. దీన్ని గమనిస్తే పకటించిన మిగులు భూమిలో 11లక్షల ఎకరాలలోపు మాత్రమే పేదలకు పంపిణీ చేయబడింది. దేశంలో 15 కోట్ల 50 లక్షల సాగు భూములు ఉంటే 67 లక్షలు మాత్రమే మిగులు భూమి ప్రకటించడం, అందులోను 11 లక్షల ఎకరాలు మాత్రమే పంపిణీ జరిగిందంటే భూసంస్కరణలు ఎంత భూటకంగా మారాయో అర్థమవుతుంది. అందుకు కారణం శాసనసభల్లో భూస్వామ్య వర్గ ప్రతినిధులు ఎక్కువగా ఉండటం, ప్రభుత్వాలు కూడా భూస్వామ్యవర్గ ప్రయోజనాలు కాపాడేవి కావటమే. పంపిణీ అయినదాంట్లో కూడాసేద్యానికి నిరుపయోగమైన భూములే ఎక్కువగాఉన్నాయి. జమ్మూకాశ్మీర్‌లో పూర్తిగా భూసంస్కరణలు అమలు జరగగా, పశ్చిమబెంగాల్, కేరళలో కొంత మేర భూ పంపిణీ జరిగింది. భూ సంస్కరణల చట్టాలేవి భూస్వామ్య వ్యవస్థలో మౌళికమైన మార్పులు తీసుకురాలేకపోయాయి. ఫలితంగా భూ కేంద్రీకరణ కొనసాగుతూనే ఉన్నది. 2020 జాతీయ శాంపిల్స్ సర్వే ప్రకారం 84శాతం ఉన్న సన్నకారు రైతులు హెక్టారు కంటే తక్కువ భూమి కలిగి ఉన్నారు. వీరి చేతుల్లో ఉన్న మొత్తం భూమి 47.3 శాతం



ఉంది. 13.8 శాతం ఉన్న ధనిక రైతాంగం పంటభూమిలో 47 శాతంపైగా కలిగి ఉన్నారు.రాష్ట్రాల వారీగాను తేడాలు ఉన్నాయి. పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో 10 శాతంగా ఉన్న భూస్వాముల వద్ద 80 శాతం భూమి ఉంది. తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో 55 శాతం భూమి పది శాతం ఉన్న భూకామందుల వద్ద ఉంది. దేశంలో కేవలం 4.9 శాతం ఉన్న ధనిక రైతాంగం 32 శాతం భూమిని నియంత్రిస్తున్నారు. భారతదేశంలో ఒక పెద్ద భూకామందు ఒక సన్నకారు రైతు కంటే 45 రెట్లు భూమి కలిగి ఉన్నాడు. సెజ్లపేరుతో ప్రభుత్వం కొత్తగా భూ ఎస్టేట్ దారులను సృష్టించి రైతుల భూములను వీరికి కట్టబెడుతున్నది. ఫలితంగా భూపంపిణీ తిరోగమనంలో సాగుతున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టం అమలు 1973లో అమల్లోకి వచ్చింది. చట్ట ప్రకారం మొదట 18 లక్షల ఎకరాలు మిగులు భూమిగా ప్రకటించింది ప్రభుత్వం. దాన్ని సవరించి 7.9 లక్షల ఎకరాలకు కుదించారు. అందులో కూడా 6.47 లక్షల ఎకరాలను స్వాధీనం చేసుకుని, 5.82 లక్షల ఎకరాలను లక్షా 79వేల మందికి పంపిణీ చేసినట్లు పాలకులు ప్రకటించారు. సిలింగ్ కింద స్వాధీనం చేసుకున్న భూస్వాముల భూములు వేళ్ల మీద లెక్కించవచ్చు. చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుని తమ భూములను భూస్వాములను కాపాడుకున్నారు. కొన్ని పార్టీలు, కొందరు వ్యక్తులు చెబుతున్నట్లుగా భూ కేంద్రీకరణ తగ్గలేదని, అది కొనసాగుతూనే ఉందని, అర్థ భూస్వామ్య విధానం గ్రామీణ జీవితాన్ని శాసిస్తున్నదని ప్రభుత్వ సంస్థలే వెల్లడిస్తున్నాయి. దేశంలో పేదరికానికి భూమి లేకపోవడం కారణంగా ఉందని అనేక సూచికలు తెలియచేస్తున్నాయి. భారతదేశంలో గ్రామీణ ప్రాంతంలో పేదరికం 25.7 శాతం ఉండగా, పట్టణ ప్రాంతంలో 13.7 శాతం ఉన్నట్లు ప్రభుత్వ సర్వేలు వెల్లడిస్తున్నాయి. క్షేత్రస్థాయి పరిశీలన చేస్తే పేదరికం ఇంకా పెరుగుతుంది. పొలిటికల్ టైమ్స్ ఆఫ్ ఇండియా 2008 కథనం ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో గ్రామీణ పేదలు, భూమిలేని కుటుంబాలు కలిగిఉంది. గ్రామీణ ప్రాంతంలో పేదలకు భూమి లేకపోవడం వలన భూకామందుల వద్ద భూమిని కౌలుకు తీసుకుంటున్నారు. కౌలు చట్టాలు రాకముందు పాలు కౌలు, నికర కౌలు అమల్లో ఉంది. భూస్వాముల దయాదాక్షిణ్యాలపై కౌలు రైతుల మనుగడ ఉండేది. తీవ్రమైన దోపిడీకి గురయ్యారు. ఇలాంటి పరిస్థితుల మధ్య తమకు రక్షణ కల్పించాలని పెద్ద ఎత్తున కౌలు రైతులు ఆందోళన ప్రారంభించారు. ఫలితంగా అన్ని రాష్ట్రాల్లో కౌలుదారీ చట్టాలు ఏర్పడ్డాయి. 1950లో తెలంగాణ కౌలుచట్టం, 1956 ఆంధ్రా కౌలుదారీ చట్టం అందులో భాగమే. ఈ రెండు చట్టాలు కౌలు రైతులకు కొన్ని హక్కులు కల్పిస్తూనే, వాటిని హరించే వాటిని కూడా ఆ చట్టాల్లో చేర్చింది. ఆంధ్రప్రదేశ్‌లో చేసిన ఏ కౌలుదారీ చట్టం కౌలు రైతులకు భూమిపై కౌలు హక్కులు కల్పించలేకపోయింది. రైతు అనుమతి తప్పనిసరి చేయడంతో కౌలు రైతులకు పంట రుణాలు, నష్టపరిహారాలు, బీమా సౌకర్యం పథకాలు వర్తించడం లేదు. అనేక ప్రాంతాల్లో కౌలు డబ్బు రూపంలోకి మారడం, కౌలు రేటు ఎక్కువ ఉండటం, కౌలుదారులకు భారంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం అసలు కౌలు రైతులను గుర్తించడం లేదు. కేరళ, జమ్మూ కాశ్మీర్, మణిపూర్ రాష్ట్రాల్లో కౌలుపై పూర్తి నిషేధం ఉంది. దేశం మొత్తంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ మంది కౌలు రైతులు ఉండగా, ఆ తర్వాత స్థానం తెలంగాణది. కౌలు చట్టాల వలన దేశవ్యాప్తంగా ఒక కోటి 24 లక్షల మంది (గ్రామీణ కుటుంబాల్లో ఎనిమిది శాతం), కౌలు రైతులకు కోటి 56 లక్షల ఎకరాల భూమి (దేశ వ్యవసాయ భూమిలో నాలుగుశాతం)పై కౌలు హక్కులు కల్పించి నట్లు ప్రభుత్వాల లెక్కలు తెలియచేస్తున్నాయి. అదే సమయంలో దేశంలోని దాదాపు 35 శాతం వ్యవసాయ భూముల నుంచి కౌలు రైతులను తొలగించారు. వాస్తవాలను పరిశీలించినప్పుడు భూసంస్కరణల వల్ల పేదలకు భూములు లభించలేదని, భూ కేంద్రీకరణలో మౌలిక మార్పులు రాలేదని, కౌలుదారీ చట్టాల వలన కౌలు హక్కులు లభించకపోగా అత్యధిక మంది కౌలు దారులు భూమి నుండి తొలగించబడ్డారని వెల్లడవుతుంది. పేదలకు భూమి లభించాలన్నా, భూమిపై కౌలు హక్కులు ఏర్పడాలన్నా యావన్మంది గ్రామీణ పేదలు సమైక్యంగా ఉద్యమించాలి. ●

# శత్రువులు మూల్యం చెల్లించుకోవడం మొదలైంది: నెతన్యాహు

**జెరూసలెం, అక్టోబరు,14:** హమాస్ ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకుని భీరక దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ ఇప్పుడు భూతల దాడులకు (గ్రౌండ్‌ఆపరేషన్) సిద్ధమైంది. ఇజ్రాయెల్ బలగాలు శుక్రవారం గాజా భూభాగంలోకి అడుగు పెట్టాయి. దీనిపై అడుగు పెట్టాయి. దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు స్పందించారు. హమాస్ మూల్యం చెల్లించుకోవడం మొదలైందని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని మరోసారి హెచ్చరించారు. హమాస్‌తో యుద్ధవేళ.. నేతన్యాహు శుక్రవారం రాత్రి దేశప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మన శత్రువులు వారు చేసిన పనికి మూల్యం చెల్లించుకోవడం మొదలుపెట్టారు. ఏం జరుగుతుందో ఇప్పుడే నేనే చెప్పలేను కానీ ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఎన్నడూ లేనంత బలంగా ఈ యుద్ధాన్ని మేము ముగిస్తాం. శత్రువులు మాపై పాల్పడిన ఆరాచకాలను మేం ఎన్నటికీ మర్చిపోలేం. వారిని ఎప్పటికీ క్షమించలేం. హమాస్‌ను సమూలంగా నాశనం చేస్తాం్జ. అని నేతన్యాహు వ్యాఖ్యానించారు. గాజా భూభాగంలో తనిఖీలు మొదలు పెట్టినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించిన కొద్ది గంటలకే నేతన్యాహు ఈ ప్రసంగం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. శుక్రవారం గాజాలో అడుగు పెట్టిన ఇజ్రాయెల్ బలగాలు ..స్థానికంగా సోదాలు చేపట్టాయి. ఇజ్రాయెల్



భూభాగంలో చొరబడేందుకు బయలుదేరిన యాంటీ ట్యాంగ్ గైడెడ్ మిస్సైల్ స్క్వాడ్‌ను అడ్డుకున్నాయి. బందీలను ఉంచిన ప్రాంతాల ఆనవాళ్ల కోసం అన్వేషిస్తున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఇదిలా ఉండగా గాజాలో హమాస్ ఉగ్రవాదుల చెరలో ఇజ్రాయెల్, ఇతర దేశాలకు చెందిన 120 మందికి పైగా పౌరులు ఉన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ధ్రువీకరించింది. ఈ మేరకు తమ అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. మరోవైపు, గ్రౌండన ఆపరేషన్‌కు సన్నద్ధమవుతున్న ఇజ్రాయెల్ బలగాలు.. నిన్న ఉత్తర గాజాలోని పాలస్తీనీయులకు హెచ్చరికలు చేశాయి. 24 గంటల్లో ఆ ప్రాంతాని వీడి వెళ్లాలని ఆదేశించాయి. దీంతో ప్రాణభయంతో అనేక మంది వలసబాట పట్టారు. కార్లు, ట్రక్కుల్లో, గాడిదలు లాగే బండ్లలో.. దుప్పట్లు, ఇరత సామాన్లు సర్దుకొని చాలామంది బిక్కుబిక్కుమంటూ గాజా సిటీని వీడుతూ కనిపించారు. దీంతో ఇజ్రాయెల్ ఆదేశాలను ఐక్యరాజ్యసమితి (యుఎఎన్) తీవ్రంగా ఖండించింది. ఉత్తర గాజాలో ప్రజల సంఖ్య దాదాపు11 లక్షలు వారందరూ 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని ఖాళీచేయడం అసాధ్యమని, ఇజ్రాయెల్ అల్టిమేటం అత్యంత ప్రమాదకరమని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు.

## 'భారత వలంటీర్‌లతో ఇజ్రాయెల్‌కు మరో ఆర్మీ'

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** హమాస్‌తో జరుగుతున్న యుద్ధంలో భారత్ తమకు మద్దతు తెలుపుతున్నందుకు ఇజ్రాయెల్ రాయబారి నౌర్‌గిలోన్ కృతజ్ఞతలు తెలిపారు. ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి చేసిన తరుణంలో ప్రధాని మోడీ ఇజ్రాయెల్‌కు మద్దతు తెలిపారు. హమాస్‌ను ఉగ్రదాడిగా పేర్కొంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మద్దతును తామ ఎప్పటికీ మర్చిపోబోమన నౌర్‌గిలోన్ అన్నారు. తమకు మద్దతు తెలుపుతున్న వాలంటీర్లతో మరో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌ను తయారు చేయవచ్చని నౌర్ గిలోన్ అన్నారు. యుద్ధంలో పోరాడుతున్న తమకు మద్దతుగా మంత్రులు ఉన్నతాధికారులు, వ్యాపారవేత్తల నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నటున పేర్కొన్నారు." ఇజ్రాయెల్ ఎంబసీ సోషల్ మీడియాను చూడండి. మద్దతు తెలుపుతున్న భారతవాలంటీర్లతో మరో రక్షణ దళాన్ని తయారు చేయవచ్చు. ఇజ్రాయెల్ తరఫున పోరడటానికి మేమంతా ఉన్నామంటూ పోస్టులు పెడుతున్నారు అని నౌర్‌గిలోన్ తెలిపారు.

భారత్-ఇజ్రాయెల్ స్నేహసబంధాలు ఎంత ప్రత్యేకమో ఇంతకంటే ఎక్కువ చెప్పలేమని అన్నారు. ఇజ్రాయెల్-హమాష్ మధ్య శనివారం ప్రారంభమైన యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. ఇరుపక్షాల వైపు రాకెట్ దాడులు, బాంబుల మోతలతో మారణోమాన్ని సష్టిస్తున్నారు. ఇరుదేశాల్లో కలిపి దాదాపు 3200 మంది మరణించగా 1300 మంది ఇజ్రాయెల్ దేశీయులు మరియ పాలస్తీనాలో 1900 మంది ప్రాణాలు కోల్పోయారు. గాజాను ఖాళీచేయాలని ఇజ్రా యెల్ దళాలు ఆదేశాలు జారీ చేశారు. వరుసదాడులతో ఇరుపక్షాలు చెలరేగిపోతున్నాయి.



## 'ఆపరేషన్ అజయ్' రెండో విడతలో భారత్‌కు 235 మంది

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** ఇజ్రాయిల్ నుంచి భారతీయులను వెనక్కితీసుకొచ్చేందుకు ప్రారంభించిన ఆపరేషన్ అజయ్ లో భాగంగా రెండో విడతలో 235 మంది భారత్‌కు చేరుకున్నారు. ఇజ్రాయిల్ -హమాస్ మధ్య భీకర పోరుకొనసాగుతోంది. దీంతో ఇజ్రాయిల్‌లో చిక్కుకుపోయిన భారతీయుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం వారిన స్వదేశానికి తీసుకొచ్చేందుకు ఆపరేషన్ అజయ్ను ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెండో విడతలో మరో 235 మంది భారతీయులతో కూడిన విమానం శనివారం ఉదయం ఢిల్లీకి చేరుకుంది. తెల్లవారు జాయుమన స్వదేశానికి చేరుకున్నభారతీయులకు కేనంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్ స్వాగతం పలికారు. హమాస్-ఇజ్రాయిల్ మధ్యకొనసాగుతున్న యుద్ధం నుంచి తమను సురక్షితంగా భారత్‌కు తీసుకురావడంపై వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంనరదమోడీకి కవృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా 18 వేల మంది భారతీయులు ఇజ్రాయిల్‌లో నివసిస్తున్నారు." ఆపరేషన్ అజయ్ లో భాగంగా 212 మంది స్వదేశానికి చేరారు. మిగిలిన వారిని విడతల వారీగా తీసుకొచ్చేందుకు భారత్ ప్రభుత్వం కృషి చేస్తోంది.

## 18 వరకు టెల్ అవీవ్‌కు ఎయిర్ ఇండియా విమాన సర్వీసులు బంద్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** ఇజ్రాయెల్-హమాస్ ఉద్రికక్తల వేళ టెల్ అవీవ్‌కు మరి కొన్ని రోజులు విమాన సర్వీసులను ఎయిర్ ఇండియా నిలిపివేసింది. విమానాల రద్దును అక్టోబరు 18 వరకు పొడిగించింది. ఇజ్రాయిల్-హమాస్‌ల మధ్య యుద్ధ నేపథ్యంలో అయితే ఉద్రిక్తల దృష్ట్యా అక్టోబరు 7న ఈ సర్వీసులను తాత్కాలికంగా నిలిపిన ఏయిర్ ఇండియా సర్వీసును మరికొన్ని రోజులు పొడిగించారు. ప్రయాణికులు, సిబ్బంది భద్రతల దృష్ట్యా (ఢిల్లీ -అవీవ్)ల మధ్య రాకపోలను ఈ నెల 18 వరకు పొడిగించినట్లు ఎయిరిఇండియా అధికారి శనివారం వెల్లడించారు. అయితే, అవసరాన్ని బట్టి ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయులను తీసుకొచ్చేందుకు ఛార్టెర్డ్ విమానాలను నడుపుతుందని ఆ అధికారి తెలిపారు. ఢిల్లీ-అవీవ్ మధ్య సోమ, మంగళ, గురు, శని, ఆదివారాల్లో ఎయిరిండియా విమానాలు నడుపుతోంది.

## ఛత్తీస్‌గఢ్‌లో అతి చిన్న పోలింగ్ బూత్

### మూడే ఇళ్లు, ఐదుగురే ఓటర్లు!

**రాయపూర్, అక్టోబరు 14:** ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపోటములకు ఒక్క ఓటు కూడా కీలకమే అవుతుంది. అయితే, అయిదు ఓట్ల కోసం ప్రత్యేకంగా ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేసిన వైనం. దేశంలోనే అతి చిన్నపోలింగ్ బూత్ ఇది. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న చత్తీస్‌గఢ్‌లో ఈ పోలింగ్ బూత్ ఉంది. భూపేష్ బఘెల్ సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో తిరిగి అధికారం కోసం కృషి చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేసి అధికారంలోకి రావాలని బిజెపి పట్టుదలగా ఉంది. నవంబర్ 7న ఇక్కడ పోలింగ్ జరగనుంది. చత్తీస్‌గఢ్‌లోని భరత్‌పూర్ సన్హాట్‌లో షెరదాండ్ గ్రామం ఉంది. 15 యేళ్ల క్రితం అంటే 2008లో ఇద్దరు ఓటర్ల కోసం ఒక గుడిసెలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో ఈ గ్రామం వెలుగుచూసింది. కొరియాజిల్లా సోన్హట్ బ్లాక్ చంద్ర గ్రామ్ పంచాయతీకి చెందిన డిపెండెంట్ విలేజ్ ఇది. దట్టమైన అడవుల్లోని ఈ షెరదాండ్‌లో కేవలం మూడు ఇళ్లు ఉన్నాయి. 60 ఏళ్ల మహిపాల్ రామ్ అనే వ్యక్తి తన గుడిసెలో ఒంటరిగా ఉంటున్నారు. రెండో ఇంటిలో రామ్‌ప్రసాద్ చెర్వా అనే వ్యక్తి తన భార్య సింగారో, నలుగురు పిల్లలతో ఉంటున్నారు. మూడో ఇంటిలో దస్రు రాము అనే వ్యక్తి తన భార్య సుమిత్ర, ఒక కుమార్తె, మరో కుమారుడితో ఉంటున్నారు. ఈ మూడిళ్లకు కలిపి ఐదుగురు ఓటర్లు ఉన్నారు. వీరిలో ముగ్గురు మగవాళ్లు, ఇద్దరు ఆడవాళ్లు ఉన్నారు. ఈ ఐదుగురు ఓటర్లలో దస్రు రాము అయిదేళ్ల క్రితం జష్‌పూర్ నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 148వ పోలింగ్ స్టేషన్ వీరికోసమే ఏర్పాటు చేశారు. 2008 నుంచి ఒక గుడిసెలో ఓటింగ్ జరిగేది. ప్రస్తుతం ఇక్కడ పక్కా భవనం నిర్మించారు. కాగా, ఇదే అసెంబ్లీకి చెందిన కాంటోలో 12 మంది ఓటర్లు, రేవలలో 23 ఓటర్లు ఉన్నారు.

# మా ఆదేశాలను బేఖాతరు చేయలేరు

## మహారాష్ట్ర స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం, జాప్యంపై సిజెఐ మండిపాటు

**న్యూఢిల్లీ, అక్టోబరు,14:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, ఆయన వర్గానికి చెందిన శివసేన ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేయాలని కోరుతూ వచ్చిన పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా అసెంబ్లీ స్పీకర్‌జాప్యం చేయడాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. నిర్ణీత కాల వ్యవధిని ప్రకటించిన చర్యల ప్రక్రియను ప్రారంభించాలన్న తమ ఆదేశాలను అనుసరించ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులను స్పీకర్ బేఖాతరు చేయలేరని సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. జులై నుంచి ఇప్పటికి వరకు ఎలాంటి చర్యలు లేవు. పురోగత ఎందుకులేదని ప్రశ్నించింది. శివసేనవలో తిరుగుబాటు బావుటా ఎగురవేసిన శిందే జాప్యం చేస్తున్నారంటూ ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన సునీల్ ప్రభు, ఎన్సీపీలోని శరద్‌పవార్ మద్దతుదారులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరుపుతున్న సీజేఐ ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది.సుప్రీం కోర్టు ఉత్త



ర్వులను బేఖాతరు చేయలేరని ఎవరైనా స్పీకర్‌కు సలహా ఇవ్వండిఅంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారాన్ని ఎప్పటిలోగే తేలుస్తారో కాలవ్యవధి చెప్పాలని సొలిసిటర్ తుషార్ మెహతానూ ఆదేశించింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ముందే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకుంటుంది జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. స్పీకర్ ఇచ్చేకాల వ్యవధి సంతృప్తిగా లేకుంటే .. ఉల్లంఘించడానికి వీల్లేని విధంగా మంగళవారం ఉత్తర్వులిస్తామని హెచ్చరించారు. న్యాయస్థానం హుందాతనాన్ని సంరక్షించుకోవల్సి న బాధ్యత తమపై ఉందన్నారు. కోర్టు ఆదేశాలను పరిహసించేలా సభాపతి చర్యలు ఉండకూడదని హితవు పలికారు. స్పీకర్ కార్యాలయాన్ని గౌరవిస్తున్నాం కాబట్టే నిర్ణీత కాలవ్యవధిలోగా ఉండాలని గతంలో సూచించామని లేకుంటే 2 నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలిచ్చే వాళ్లమని ధర్మాసనం జస్టిస్ జేబీ పార్దీవాలా జస్టిస్‌మనోజ్ మిశ్ర సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ ఆయన వర్గానికి చెందిన శివసేవ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నిర్ణయం ఎప్పుడు తీసుకుంటారో కాలవ్యవధిని చెప్పాలంటూ మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌ను సుప్రీంకోర్టు 18న ఆదేశించింది. అంతకు ముందు జులైలో నోటీసు జారీచేసింది.

# ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌కు కోర్టు మందలిపు

## కోర్టులో రాజకీయ ప్రసంగం చేశారని ఆరోపణ



**హైదరాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడీ అరెస్టు చేసిన ఆప్ ఎంపి సంజయ్ సింగ్ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో వున్నట్లుండి రాజకీయ ప్ర సంగం చేయడం, ప్రధాని మోదితో పాటు పారిశ్రామికవేత్త గౌతం అదానిల పేర్లను పదే పదే ప్రస్తావించడంతో న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ఎ ంపిని తీవ్రంగా మందలించారు. లిక్కర్ స్కాం కేసు విచారణలో భాగంగా మనీలాండరింగ్ కేసులో శనివారం నాడు సంజయ్ సింగ్‌ను ఈడీ అధికారులు కోర్టులో హాజరు పరచిన సమయంలో ఆయన వున్నట్లుండి ఈడీ దర్యాప్తు సంస్థలా కాకుండా ప్రైవేటు ఎంటర్ ప్రైజెస్ కంపెనీలా వ్యవహరిస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి తొత్తులా వుంటో ందని ధ్వజమెత్తారు. తాను ప్రధాని మోది, పారిశ్రామికవేత్త గౌతం అదానిల గురించి ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు ఇదే ఈడీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేద ని, కాని తనపై ఎవరో ఫిర్యాదు చేశారనే సాకుతో నెలల తరపడి నిర్భంధంలో వుంచడం సరైంది కాదని సంజయ్ సింగ్ అన్నారు. కస్టడీ విచారణలో ఈడీ అధికారులు తనను సంబంధం లేని ప్రశ్నలతో వేధిస్తున్నారని, మీ తల్లి నుంచి ఎందుకు డబ్బులు తీసుకున్నారని, మీ భార్య ఖాతాకు పది వేల రూపాయలుల ఎందుకు పంపారు... ? అనే అర్థంపర్థంలేని ప్రశ్నలు వేసి విసిగించారని సంజయ్ సింగ్ తెలిపారు. ఒక ఎంపితో ఎలా మాట్లాడాలో ఈడీ అధికారులకు తెలియడం లేదని ఆయన వెల్లడించా రు. గౌతం అదాని గోల్‌మాల్ వ్యవహారాలపై తాను అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినా ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన తెలిపారు. అయితే సంజ య్ సింగ్ రాజకీయ ప్రసంగం చేయడాన్ని రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్ తీవ్రంగా పరిగణించారు. మీరు ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదు, ఇ లా రాజకీయ ప్రసంగాలు చేస్తే మరోసారి మిమల్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాల్సి వుంటుంది అని న్యాయమూర్తి హెచ్చరించారు. అనంతరం సంజయ్ సింగ్ రిమాండును మరో రెండు వారాలు పొడిగించాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా అందుకు అనుగుణంగా రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్ ఈ నెల 27 వ తేదీ వరకు రిమాండును పొడిగించారు.

## రష్యాకు కొరియా ఆయుధాల పంపిణీ



**న్యూయార్క్, అక్టోబర్ 14:** రష్యా, ఉత్తర కొరియా మధ్య ఆయుధాల ఒప్పందం గురించి అమెరికా ఇప్పటికే పలు నివేదికలను విడుదల చేసిన విషయం తెలి సిందే. అయితే తాజాగా ఉత్తర కొరియా రష్యాకు ఆయుధా రవాణాను సరఫరా చేసినట్లు వైట్ హౌస్ శనివారం ఆరోపించింది. ఇందుకు సంబంధించిన శాటిలైట్ చిత్రాలను కూడా విడుదల చేసింది. అమెరికా జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్‌కిర్బీ మాట్లాడుతూ ఉత్తర కొరియా ఇటీవల వారాల్లో రష్యాకు 1,000 కంటే ఎక్కువ సైనిక పరికరాలు, ఆయుధాల కంటైనర్‌లను పంపిణీ చేసినట్లు అమెరి కాకు సమాచారం ఉందని చెప్పారు. రష్యా, ఉత్తరకొరియా మధ్యసైనిక సంబం ధాలు ఆందోళన కలిగించే అంశమని అమెరికా ఉన్నతాధికారులు అన్నారు.

## శరన్నవరాత్రుల వేళ మోడీ రాసిన గర్భా పాట

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** దుర్గా మాతను భక్తితో కొలిచే దసరా నవరాత్రుల సందడి మొదలైంది. దేశంలో పండగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా గుజరాతీలు ఈ శరన్నవరాత్రులను అట్టహాసంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సంప్రదాయ నృత్యమైన గర్బా' చేస్తారు. ఈ క్రమంలోనే ఉత్సవాలకు ముందు గర్బా పాట ఆధారిత ఓ మ్యూజిక్ వీడియో విడుదలైంది. ఈ పాటను ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా రాయడం విశేషం. ఎక్స్ వేది కగా ప్రధాని మోడీ ఈ విషయాన్ని వెల్లడించారు." గర్బో' పేరిట రూపొందించిన ఈ పాటకు బాలీవుడ్ సంగీత దర్శకుడు తనిష్క్ బాగ్చీ స్వరాలు సమకూర్చగా, గాయని ధ్వని భానుశాలీ ఆలపించారు. ఈ పాట విడుదలైం దంటూ ట్విటర్‌లో ధ్వని ఓ పోస్ట్ పెట్టారు. దీనికి ప్రధాని మోడీ స్పందిస్తూ ఈ పాట రూపకల్పనలో భాగమైన వారికి కృతజ్ఞతలు తెలిపారు.యేళ్ల క్రితం ఈపాటను రాసినట్లు గుర్తుచేసు కుంటూ ఇది అనేక జ్ఞాపకాలను తిరిగి తీసుకొ చ్చిందన్నారు. చాలా సంవత్సరాలుగా తాను ఏమీ రాయలేదని,అయితే కొన్ని రోజులుగా ఒక కొత్త గర్బా పాట రాసినట్లు చెప్పారు. ఈ నవరాత్రుల సందర్భంగా విడుదల చేస్తానని తెలిపారు.





## తమిళనాడు, శ్రీలంక మధ్య ఫెర్రీ సర్వీస్ షురూ

**చెన్నై, అక్టోబర్ 14:** పొరుగు దేశాల ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించే దిశగా మరో ముందడుగు పడింది. తమిళనాడు తూర్పు ప్రాంతంలోని నాగపట్నం నుంచి శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని కంకేసాంతురై మధ్య సముద్ర మార్గం ద్వారా ఇంటర్నేషనల్, హైస్పీడ్ ప్యాసింజర్ ఫెర్రీ సర్వీస్ చెరియపాని శనివారం ప్రారంభమైంది. సుమారు నాలుగుదశాబ్దాల తర్వాత ఈ సముద్ర మార్గ ప్రయాణాన్ని పునరుద్ధరించడం విశేషం. నాగపట్నం పోర్ట్ వద్ద ఈ ఫెర్రీ సర్వీసును కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్, తమిళనాడు ప్రజాపనులు, హైవేస్, మైనర్ పోర్ట్సు మంత్రి ఇవి వేలు జెండా ఊపి ప్రారంభించారు. నాగపట్నం పోర్ట్ నుంచి ఉదయం 50 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో ఈ హెస్పీడ్ క్రాఫ్ట్ జర్నీ ప్రారంభించింది. తొలి జర్నీకి ప్రత్యేక ఫేర్‌ను నాగపట్నం షిప్పింగ్ హార్బర్ డిపార్ట్మెంట్ ప్రకటించింది. ప్రత్యేక ఫేర్ 18 శాతం జిఎస్టీతో కలుపుకుని రూ.7,670గా నిర్ణయించారు. ఇండియా, శ్రీలంక మధ్యఫెర్రీ సర్వీసు ప్రారంభం కావడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇరుదేశాల దౌత్య, ఆర్థిక సంబంధాలలో నూతన అధ్యాయ మని, ఇరుదేశాల మధ్య పటిష్టబంధానికి ఇదొక మైలురాయి అని అభివర్ణించారు. అనుసంధానం అనేది రెండు సిటీలను, రెండు దేశాలను, ప్రజ లను, వారి మనసులను మరింత సన్నిహితం చేస్తుందన్నారు. ఇండియా, శ్రీలంక మధ్య సాంస్కృతిక, వాణిజ్య, నాగరికతా సంబంధమైన పటిష్ట సంబంధాలు ఉన్నాయన్నారు. సంగమ్ ఏజె లిటరేచర్‌లోనూ ఇరుదేశాల మధ్య పడవలు, నౌకలు నడిచేవని ఉన్నట్లు గుర్తుచేశారు.

# ఇజ్రాయెల్, గాజా యుద్ధంపై ఇస్లామిక్ దేశాల అత్యవసర సమావేశం

**జెరూసలెం, అక్టోబరు 14:** ఇజ్రాయెల్, గాజా యుద్ధం అం తకంతకూ భీకరంగా మారడంతో పరిస్థితిపై చర్చించేందుకు అత్యవసర అసాధారణ సమావేశానికి ఇస్లామిక్ దేశాల అత్యున్నత గ్రూప్ ది ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ పిలుపునిచ్చింది. గాజాపై ఇజ్రాయెల్ సైనికచర్యలను తీవ్రతరం చేయగా, గాజాలో ఎలాంటి రక్షణకు నోచుకోని పౌరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉండటాన్ని ఈ సమావేశంలో చర్చించాలని ఓఐసి భావిస్తోంది. ఇస్లామిక్ సమ్మిట్ ప్రస్తుత సెషన్‌కు అధ్యక్షత వహిస్తున్న సౌదీ అరేబియాలోని జెద్దాలో వచ్చే వారంలో ఈ సమావేశం జరిగే అవకాశం ఉంది. సౌదీ అరేబియా కింగ్‌డమ్ ఆహ్వానం మేరకు, సంస్థ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తోంది. మంత్రుల స్థాయిలో ఈ సమావేశం ఉంటుంది. గాజాపై సైనిక చర్యల తీవ్రత, ఫలితంగా



సాధారణ పౌరుల ప్రాణాలు ప్రమాదంలో పడటం, గాజా ప్రాంత భద్రత, సుస్థిరతపై సమావేశంలో చర్చిస్తాం అని ఓసిఐ సొంత వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఐక్యరాజ్యసమితి తర్వాత అతి పెద్ద సంస్థగా ఓఐసి ఉంది. నాలుగు ఖండాల్లోని 57 దేశాలకు ఇందులో సభ్యత్వం ఉంది. ఇజ్రాయెల్‌తో చర్చలను సౌదీ అరేబియా సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్న మరుసటి రోజే ఓఐసి ఈ అత్యవసర సమావేశానికి పిలుపునివ్వడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అక్టోబరు 7న పెద్ద ఎత్తున ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి పాల్పడడంతో 1,300 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇందుకు ప్రతిగా ఇజ్రాయోల్ జరిపిన దాడుల్లో గాజా స్ట్రిప్‌లోని సుమాఉ 2,215 మంది మరణించారు. గాజాలో పాలస్తీనా ప్రజలకు నిలువనీడ లేకుండా చేయడం, తమను తాము కాపాడుకోలేని స్థితిలో ఉన్న సాధారణ పౌరులపై దాడి జరపడంపై ఇజ్రాయెల్‌ను సౌదీ ఆరేబియా తీవ్రస్థాయిలో తప్పుపట్టింది.

## దేశంలో కరోనా తాజా కేసులు-51

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్14:** భారత్ లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 51 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,561కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,67, 165మంది కోలుకోగా 359మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,32,037కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,772కి చేరగా,80,23, 122 మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07, 358కి చేరింది.అందులో 68,35,290మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.

## కాంగ్రెస్ తొలి జాబితా ఎప్పుడో చెప్పిన చత్తీస్‌గఢ్ సిఎం

**రాయ్‌పూర్, అక్టోబరు 14:** సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ చత్తీస్‌గఢ్ కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదలకు సిద్ధమైంది. ఈ నెల 15వ తేదీన తొలి జాబితాను విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ శనివారం తెలిపారు. అభ్యర్థుల తొలి జాబితాను ఆదివారం విడుదల చేస్తామని, రెండో జాబితా తరువాత విడుదలవుతుందని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.



సూచనలు, సర్వేలను పరిగణన లోకి తీసుకుని లిస్ట్ ఖరారు చేస్తున్నామని చెప్పారు. గెలుపే ప్రాతి పదికగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు. చత్తీస్‌గఢ్ మాజీ మంత్రి, బిజెపి సీనియర్ నేత రమణ్‌సింగ్ పోటీచేస్తున్న రాజ్‌నాథ్ గావ్‌లో కాంగ్రెస్ పార్టీ వ్యూహంపై అడిగిన ప్రశ్నకు సిఎం సమాధా నమిస్తూ, పార్టీ జాబితా బయటకు రాగానే అభ్యర్థి పేరు, పార్టీ వ్యూహం ఏమిటో తెలుస్తుందన్నారు. చత్తీస్‌గఢ్‌లో పోటీచేస్తున్నది బిజెపికాదని, రమణ్‌సింగ్, ఆయన బృందం మాత్రమేనన్నారు. టిక్కెట్లపంపిణీలో ఆయన పాత్ర చాలా స్పష్టంగా తెలుస్తోందని చెప్పారు. రాష్ట్రాన్ని 15ఏళ్ల పాటు లూటీ చేసిందెవరో చత్తీస్‌గఢ్ ప్రజలకు బాగాతెలుసునని భూపేష్ బఘెల్ విమర్శించారు. జెసిసి, బహుజన్ సమాజ్ పార్టీ మధ్యక పొత్తు ముగిసిందని, గోండ్వానా గణతంత్రపార్టీతో బిఎస్పి పొత్తు పెట్టుకుందని చెప్పారు. అయితే బిఎస్పీ బిజెపి పక్షమేనని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీని బిజెపికి టీమ్ బీగా అభివర్ణించారు. కాంగ్రెస్ డ్యామేజ్ చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తోందని ఆరోపించారు.చత్తీస్‌గఢ్‌లో మొదటివిడత జరిగే 20 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 2018లో 19 స్థానాలు గెలుచుకుంది. రాజ్‌నంద్‌దావ్‌లో మాత్రం రమణ్‌సింగ్ గెలిచారు. 2003 నుంచి 2018 వరకు రమణ్ సింగ్ ముఖ్యమంత్రిగా చేశారు.



## పాస్‌పోర్టు స్కామ్‌లో 24 మందిపై కేసు, 50 చోట్ల సిబిఐ తనిఖీలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** పశ్చిమబెంగాల్, గ్యాంగ్‌టక్‌లో ఉన్న సుమారు 50 ప్రదేశాల్లో సిబిఐ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. పాస్‌పోర్టు కేసులో ఆ తనిఖీలు జరుగుతున్నాయి. నకిలీ పత్రాలు చూపించి పాస్‌పోర్టులు జారి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో మొత్తం 24 మందిపై కేసు బుక్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో ఉన్న ఓ అధికారితో7 పాటు మరో మధ్యవర్తిని అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్‌లో మాత్రం 24 మంది పేర్లను చేర్చారు. ఈ జాబితాలో 16 మంది అధికారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. లంచాలు తీసుకుని అనర్హులకు పాస్‌పోర్టులు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కోల్‌కతా, సిలిగురి, గ్యాంగ్‌టక్‌తో పాటు మరికొన్ని నగరాల్లో సిబిఐ సోదాలు జరుగుతున్నాయి.



## ఓటర్లకు ఫ్రీ పోహా, జిలేబీ ఉచితం, దీని వెనుక ఓ మంచి ప్రయత్నం!

**ఇండోర్, అక్టోబరు 14:** ఐదు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎన్నికల ఫీవర్ నడుస్తోంది. సాధారణంగా ఆయా రాష్ట్రాల్లో ఓటర్లను ఆకట్టుకోవడానికి రాజకీయ పార్టీలు తాయిలాలు ప్రకటించడం ఆనవాయితీ. కానీ మధ్యప్రదేశ్‌లో ఇండోర్‌లోని ఓ దుకాణదారుల అసోసియేషన్ మాత్రం ఫ్రీఫ్రీ అంటూ ముందుకొచ్చింది. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముందుగా ఓటేసే అభ్యర్థులకు ఉచితంగా పోహా, జిలేబీ అందిస్తామని ప్రకటించింది.ఈ ఉచితంవెనుక కారణం ఉంది. మధ్యప్రదేశ్‌లోని 230 స్థానాలకు నవంబర్ 17న ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్, బిజెపి మధ్య గట్టిపోటీ ఉంది. ఈ నేపథ్యంలో ఇండోర్‌లోని ఫుడ్ హబ్ అయిన 56దుకాణ్ యజమానులు వినూత్న ఆఫర్‌ను ప్రకటించారు. ఎవరైతే తొలుత ఓటువేసి వేలికి ఇంకును చూపిస్తారో వారికి ఉచితంగా పోహా, జిలేబి అందిస్తామని తెలిపారు. ఉదయం 9గంటల వరకు ఈ ఆఫర్ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకే ఈ ఆఫర్‌ను ప్రకటించామని 56 దుకాణ్ ట్రేడర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుంజన్‌శర్మ వెల్లడించారు. పరిశుభ్రత విషయంలో దేశంలో ముందువరుసలో ఉన్న ఇండోర్‌ను ఓటింగ్ శాతంలోనూ అగ్రస్థానంలో నిలపాలన్నదే తమ ఈప్రయత్నమని తెలిపారు.ఓటింగ్ రోజు నిర్దేశిత సమయం దాటిన తర్వాత ఓటు వేసి వచ్చిన వారికి 10 శాతం డిస్కౌంట్ లభిస్తుందని చెప్పారు. ఇండోర్ అర్బన్ పరిధిలో ఐదు అసెంబ్లీ స్థానాలు ఉండగా 2018లో 14.72 లక్షల ఓటర్లలో 67 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సారి 15.55 లక్షల మంది అర్హులైన ఓటర్లు ఉన్నారు.



నీలకంఠాపురం గ్రామ సమీపంలోని తన సొంత పొలంలో వేసిన వేరుశనగ పంటను పరిశీలిస్తున్న రఘువీరారెడ్డి

నీలకంఠాపురం రఘువీరారెడ్డి రూటే వేరు

# నిన్న ఢిల్లీలో.. నేడుపొలంలో..

**అనంతపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త బ్యూరో:** కాంగ్రెస్ అధినేత, సిడబ్ల్యూసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి రూటే సపరేటు. నేడున్న రాజకీయ నాయకుల్లో పెద్ద పెద్ద పదవులు అనుభవించిన వారు దర్జాగా జీవితాన్ని అనుభవిస్తుంటారు. కులాసాగా జీవితాన్ని అనుభవిస్తూ పెద్ద పెద్ద నగరాల్లో ఉంటున్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండరు. అందులో పల్లెల్లో నివాసం నకు నేతలు దూరంగా ఉంటారు. అయితే నేటి ఎందరో రాజకీయ నాయకులకు భిన్నంగా తన దైన శైలిలో సిడబ్ల్యూసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి ఎక్కువగా పల్లె జీవితం గడుపుతున్నారు. ఎన్నో పెద్ద పెద్ద పదవులుకాంగ్రెస్ పార్టీలో అనుభవించిన ప్రస్తుతం సామాన్య జీవితం గడుపుతున్నారు. 40 సంవత్సరాలు రాజకీయ నాయకుడిగా అందులో పది సంవత్సరాలు వివిధ శాఖలకు మంత్రిగా పని చేసి ఒక రైతు బిడ్డగా తనకు ఎంతో ఇష్టమైన వ్యవసాయం ఆ శాఖకు మంత్రిగా కూడా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. రఘువీరారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు, అనంత వెంకటరామిరెడ్డి లోక్ సభ్యునిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ హయాంలో హంద్రీనీవా సుజల స్రవంతి పథకంకింద శ్రీశైలంప్రాజెక్టు నుంచి కృష్ణా జలాలను జీడిపల్లి రిజర్వాయర్‌కు తెచ్చే విషయంలో అహర్నిశలు కృషి రైతుల హృదయాల్లో నిలిచిపోయారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో కూడా రఘువీరారెడ్డి తన సొంత వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యేవారు. ప్రస్తుతం ఎఐసిసి కీలకమైన కమిటీ అయిన సిడబ్ల్యూసి సభ్యుల్లో మెంబర్ ఉన్నారు. కొద్ది రోజులు కిందట ఢిల్లీలో జరిగిన సిడబ్ల్యూసి సమావేశాల్లో రఘువీరారెడ్డి బిజీబిజీగా గడిపారు. శ్రీ సత్యసాయిజిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలోని సొంత వ్యవసాయ పొలంలో శనివారం వేరుశెనగ పంటలో బిజీ బిజీగా తోటి రైతులు రైతు కూలీలతో రఘువీరారెడ్డి గడపడం విశేషం.



చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించాలని మోకాళ్లపై నిరసన

అక్రమ అరెస్టుపై పెట్టే దృష్టిని గ్రామాల అభివృద్ధిపై సారించండి

బాబుతో నేనులో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,అక్టోబర్ 14, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఆలమూరు మండలం మడికిలో జరిగిన కార్యక్రమంలో మోకాళ్లపై నిరసన తెలిపారు. డీ హైడ్రేషన్ వల్ల చర్మ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చంద్రబాబు నాయుడికి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని సత్యానందరావు కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా జైలులో పెట్టారని వివరించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ వైసిపి వారికి ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టులపై పెట్టే దృష్టి గ్రామాల అభివృద్ధి దృష్టి సారించడంలో, కక్ష సాధింపు, అక్రమ అరెస్టులే తప్ప జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని



దేవుని ఆశీస్సులందుకున్నాం: తిరుమలలో మ్యాడ్ చిత్రం బృందం

**తిరుమల,అక్టోబర్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం మ్యాడ్‌చిత్రం బృందం దర్శించుకుంది. ఈ చిత్రం బృందంలో నటీనటులు దర్శకులతో కలిసి ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనం సమయంలో దేవుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆరోగ్యం ప్రజల హక్కు: డిప్యూటీ సీఎం

**తాడేపల్లిగూడెం,అక్టోబర్14,ప్రభాతవార్త:** ఆరోగ్యం ప్రజల హక్కు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. నా వైద్యం, నా ఆరోగ్యం కాపాడాలని, రక్షణగా ఉండాలని ప్రభుత్వాన్ని అడిగే హక్కు ప్రజలకు ఉందని పేర్కొన్నారు. అలాగే ప్రజలకు ఆరోగ్యం కల్పించవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం పై ఉందన్నారు. వైకాపా ప్రభుత్వం, ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఆరోగ్యం కల్పించడానికి ఎంతో బాధ్యతాయుతంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. రెండు నెలల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ముందుగా ప్రతి ఇంటికీ వాలంటీర్లు వచ్చి సర్వే చేసిన అనంతరం, వాలంటీర్లు, ఆశ కార్యకర్త, ఏఎన్ఎం వెళ్లి ఏడు రకాల పరీక్షలు ఉచితంగా చేసి టోకెన్ ఇస్తారన్నారు. అనంతరం నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి వచ్చి మరిన్ని పరీక్షలు ఉచితంగా చేయించుకుని మందులు ఉచితంగా పొందవచ్చన్నారు. మెరుగైన వైద్యం అవసరమైన వారిని గుర్తించి రిఫరల్ ఆసుపత్రులకు పంపించి ప్రభుత్వమే ఉచితంగా వైద్యం చేయించడంతో పాటు మందులు కూడా ఇస్తుందన్నారు. అంతటితో వదిలేయకుండా ప్రతి నెలా అవసరమైన మందులు ఉచితంగా ఇస్తూ ఫ్యామిలీ డాక్టర్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రాజమండ్రి జి.ఎస్.ఎల్. ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి ఖర్చుకు వెనుకాడకుండా పూర్తి ఆధునిక వైద్య పరీక్షల కోసం అవసరమైన కోట్లు రూపాయలు విలువ చేసే రెండు మొబైల్ మెడికల్ టెస్టింగ్ యూనిట్లు (రెండు బస్సులు), 20 మంది స్పెషలిస్టులను రప్పించి "హాస్పిటల్ ఆన్ వీల్స్" గా మెగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని మంత్రి కొట్టు తెలియజేసారు. దీనికి ఎంత ఖర్చు అయినా తాను సొంతంగా భరించి నియోజకవర్గ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నా మన్నారు. ఆ ఉద్యమ రూపంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలియజేశారు.

ఇంకా ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డీఓ కె.చెన్నయ్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు, పెంటపాడు జెడ్పీటీసీ, ఎంపిపిలు ఉప్పులూరి వరలక్ష్మి, దాసరి హైమావతి, మాజీ జెడ్పీటీసీ ముప్పిడి సంపత్‌కుమార్, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్నా జనార్దనరావు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు నల్లిమిల్లి గాంధీరెడ్డి, పెంటపాడు సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, ఎమ్మెల్సీలు రెడ్డి సూరిబాబు, నాగమణి, ఉప సర్పంచ్ కొప్పారి ప్రసాదరెడ్డి, గుండుమోగుల సాంబయ్య, నల్లిమిల్లి అంజిరెడ్డి, కర్రి వరహాలరెడ్డి, కొవ్వూరి భాస్కరరెడ్డి, ఎమ్పీడీవో బాలాజీ

# చంద్రబాబు ఆరోగ్యంపై జైలు అధికారుల తప్పుడు సమాచారం

## ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన నివేదికలో స్పష్టంగా నిజాలు బయటపడ్డాయి: మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆరోగ్యం విషయంలో జైలు అధికారులు ఎందుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత నిలదీశారు. ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన నివేదికలోనే ఆయన ఆరోగ్య పరిస్థితి బాగా లేదని చెబుతున్నారని, అయితే జైలు అధికారులు మాత్రం అంతా బాగుందని ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. వీరి వెనుక ఎవరున్నారో సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. బాబు కోసం మేము సైతం కార్యక్రమంలోభాగంగా ర ఆమగిరి మండలం నసనకోట గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకపోయినా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసి ఆయన ఆరోగ్యం దెబ్బతినేలా చేస్తున్నారని ప్రజలకు వివరించారు. అంతకు ముందు గ్రామంలోని ఆంజినేయస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. టిడిపి నేతలు, గ్రామస్తులతో కలిసి చంద్రబాబు ఆరోగ్యం కోసం ఆయన నామ, నక్షత్రం, గోత్రం పేరుతో ప్రత్యేక పూజలు చేయించి హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రిప రిటాల సునీత మాట్లాడుతూ.. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై మొదటి నుంచి తమకు అనుమానాలు ఉన్నాయని అయితే ప్రభుత్వం మాత్రం దీనిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా చంద్రబాబు ఆరోగ్యం గురించి సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఇప్పుడు సాక్షాత్తు ప్రభుత్వ వైద్యులే ఆయన చర్మం మీద దద్దుర్లు వచ్చినట్లు, చల్లని ప్రదేశాలలో ఆయన్ని ఉంచాలని సూచించారని సునీత అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆయన్ని సూపర్ స్పెషాలిటీకి తరలించి మెరుగైన చికిత్సలు అందించాలని ఆమె డిమాండ్ చేశారు. 73 ఏళ్ల వయస్సులో చంద్రబాబును ఇలాఇబ్బందులు పెడుతూ జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. ఎలాంటి తప్పు చేయాలని చంద్ర బాబు జైలులో ఇబ్బందులు పడుతూ గడుపుతు న్నారని వేల కోట్ల అవినీతిచేసి జగన్ మాత్రం బయట తిరుగుతున్నారని ఆమె విమర్శలు చేశారు. ఇప్పటికే ప్రజలు ఈ ప్రభుత్వ కక్ష సాధింపులను స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వచ్చే ఎన్నికల్లో వీరికి కచ్చితంగా బుద్ధి చెబుతారని ఆమె అన్నారు.



కరపత్రాలను పంచిపెడుతున్న మాజీ మంత్రి పరిటాలసునీత తదితరులు

# కుటుంబీకుల నుంచే చంద్రబాబుకు హాని

ఏమైనా జరిగితే భువనేశ్వరి, లోకేష్‌లదే బాధ్యత

కెమెరామెన్ గంగతో రాంబాబు సినిమాను ఉటంకించిన డిప్యూటీ సీఎం సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,అక్టోబర్14,ప్రభాతవార్త:** చంద్రబాబుకు తన కుటుంబీకుల నుంచే హాని పొంచి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేసారు. చంద్రబాబుకు ఏమైనా జరిగితే దానికి భువనేశ్వరి, లోకేష్ లు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన కెమెరామెన్ గంగతో రాంబాబు సినిమాను ఉటంకించారు. పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడులో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేసారు. పవన్ కళ్యాణ్ నటించిన కెమెరామెన్ గంగతో రాంబాబు సినిమాలో ఒక మాజీ ముఖ్యమంత్రి,మాజీ ముఖ్యమంత్రి కొడుకు మధ్య జరిగిన సన్నివేశాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న తండ్రి ప్రజల్లో సానుభూతి కోసం ఏదున్నన్నట్లు నటించడంతో ప్రజల్లో సానుభూతి వస్తుందని, ఆ తర్వాత ఎన్నికలు దగ్గరపడేకొద్దీ ఇదే ఉంది, ముందు ముందు ఇంకా చూపిస్తాను..ప్రజల సానుభూతి కూడగడతాను....అని మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆ తండ్రి చెప్పడంతో పదవి మీద కన్ను వేసిన ఆ మాజీ సీఎం కొడుకు తండ్రిని చంపేస్తాడంటూ....కెమెరామెన్ గంగతో రాంబాబు సినిమాలో సన్నివేశాలను మంత్రి కొట్టు సత్యనారాయణ ఈ సందర్భంగా ఉటంకించారు. తన భయం ఏమిటంటే భువనేశ్వరి, లోకేష్‌లు కలిసి చంద్రబాబుకు హాని తలపెడతారేమోనని మంత్రి కొట్టు అనుమానం వ్యక్తం చేసారు. ఆనాడు కట్టుకున్న భర్త చంద్రబాబు తన కన్న తండ్రి ఎన్.టి.రామారావుకు వెన్నుపోటు పొడిచి పదవిచ్చుకుపోతున్నప్పుడు చేసి చివరకు చావుకు కారణమైనా కూతురుగా భువనేశ్వరి కనీసం స్పందించలేదని గుర్తు చేసారు. చంద్రబాబుకు ఏమైనా జరిగితే భువనేశ్వరి, లోకేష్‌లు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. తెలుగుదేశం-జనసేన పార్టీలు కుమ్మక్కై తప్పుడు రాజకీయాలు చేస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ హెచ్చరించారు.

# శ్రీవాసవి పంచాయతన క్షేత్రంలో నేటి నుంచి దసరా మహోత్సవాలు

**తాడేపల్లిగూడెం,అక్టోబర్14,ప్రభాతవార్త:** ప్రఖ్యాతి గాంచిన తాడేపల్లిగూడెం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 56వ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు ఈ నెల 15వ తేదీ ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 25వ తేదీ బుధవారం వరకు దసరా ఉత్సవాలు జరుగుతాయి. తొమ్మిది రోజులు పాటు అమ్మ వారు రోజుకో అవతారంలో విశేషాలంకరణ, ఉత్స వమూర్తి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ నెల 26వ తేదీన అమ్మవారిని 350 కేజీల వెండి రథంపై ఊరేగింపు నిర్వహించనున్నారు. దీనికి వివిధ రాష్ట్రాల నుంచి 300 మంది కళాకారులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమా లను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. శ్రీ వాసవి మాతను దర్శించుకుని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఉత్సవాలకు సంబంధించిన వివరాలను శనివారం సాయంత్రం కన్యకా పరమేశ్వరి సత్రంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో 56వ శ్రీ దేవి శరన్నవరాత్రులు ఉత్సవ కమిటీ అధ్యక్షులు వలివేటి నటరాజు, శ్రీ ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు మండవల్లి చెన్ను నాగేంద్రరావు, కార్యదర్శి మండ బ్రహ్మాజీ, కోశాధికారి నున్న బాల త్రిపుర సుందరరావు, ఆలయ కార్యదర్శి ఆలపాటి కృష్ణకుమార్, రథోత్సవ కమిటీ అధ్యక్షులు కొనకళ్ల

# ఎంపి నిధులలో ప్రతి పైసను సద్వినియోగం చేశాం

అనంతపురం పార్లమెంట్ సభ్యుడు తలారి రంగయ్య

**అనంతపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త బ్యూరో:** ఎంపి లాడ్స్ నుంచి క్షేత్రస్థాయి వరకు పనులు చేపట్టడం ఎంతో ఆత్మసంతృప్తినిచ్చిందని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ ఎంపి లాడ్స్ (ఎంఒఎస్‌పిఐ) డిడిజి ఎస్.హెచ్ అరిందం మోడక్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియు వద్ద నున్న ఎంపి ఇంటి వద్ద తాడిపత్రికి చెందిన నిరంజన్ రెడ్డి కృత్రిమ కాలును న్యూ ఢిల్లీ ఎంపి లాడ్స్ (ఎంఒఎస్‌పిఐ) డిడిజి ఎస్‌హెచ్ అరిందం మోడక్, ఎంపి డా.తలారి రంగయ్య ఆధ్వర్యంలో అందజేశారు. 2019వ సంవత్సరంలో రైలు ప్రమాదంలో నిరంజన్ రెడ్డి రెండు కాళ్లు పోగొట్టుకోగా, ఎంపి లాడ్స్ (లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ ఫండ్స్) నుంచి రూ.14.79 లక్షలు వెచ్చించి ఆధునిక కృత్రిమ కాళ్ళు (ఆర్టిఫిషియల్ లింబ్ బ్లేడ్ అమరిక) బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి లాడ్స్ డిడిజి ఎస్.హెచ్.అరిందం మోడక్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయికి వచ్చి ఎంపి లాడ్స్ కేటాయించి చేపట్టిన పనులను పరిశీలించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంపి ల్యాడ్స్ క్షేత్రస్థాయి వరకు చేరుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు, అభివృద్ధికి ఉపయోగపడే పనులకు ఎంపి లాడ్స్ కేటాయించి పనులు చేపట్టడం పట్ల మినిస్ట్రీ తరఫున ఎంపికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన నిరంజన్‌రెడ్డికి కృత్రిమ కాళ్లను ఎంపి లాడ్స్ నుంచి అందజేయడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. పార్లమెంట్ నిధులను పంచాయితీ వరకు తీసుకురావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కూడా అవసరమైన నిధులను కేటాయించడం జరిగిందని, దిశ మీటింగ్‌లో కూడా ఎస్సీలకు వాటర్‌ప్లాంట్‌లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఎంపి నిధులలో ప్రతి పైసాను సద్వినియోగం చేసామన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా సేవ చేసేందుకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, జిల్లా ప్రజలకు రుణపడి ఉన్నాన్నారు. ఎంపి నిధుల్లో 70, 80 శాతం స్మశానాల నిర్మాణానికి నిధులు ఇవ్వగలిగామని, ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణానికి నిధులు ఇచ్చామని, 8 గ్రామాలకు చెందినప్రజలు ఇబ్బందులు పడుతుంటే రూ.2.78 కోట్ల రూపాయలు కేటాయించి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించామన్నారు. ఎంపి నిధులను సద్వినియోగం చేయడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎంపి లాడ్స్ డిడిజి, ఎంపి తదితరులు ఎంపి లాడ్స్‌తో ఏర్పాటు చేసిన నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ఆక్సీజన్ ప్లాంట్‌ను, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని క్రయోజెనిక్ ట్యాంకర్‌ను పరిశీలించడం జరిగింది. అనంతరం శింగనమల మండలం వడియం తరిమెల-పెద్దవడుగూరు మండలం చిట్టూరు రోడ్డుపై తరిమెల గ్రామం వద్ద రూ.3.6 కోట్ల ఖర్చుతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రభుత్వ విప్ సాంబశివారెడ్డితో కలిసి ఎంపి లాడ్స్ డిడిజి, ఎంపి తతితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్‌కుమార్‌రెడ్డి, పంచాయితీరాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, విశాలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, సంగమేశ్వర హెల్త్ ఎంప్స్ అండ్ సర్వీసెస్ ఏజెన్సీస్ క్లినికల్ హెడ్ చంచల్



కృత్రిమ కాళ్లు బహుకరిస్తున్న దృశ్యం

# చంద్రబాబుకు కనీస సౌకర్యాలు కల్పించడంలేదు

ఆరోగ్యసమస్యలపై జైలు అధికారులు పట్టించుకోవడంలేదు: తెలుగుయువత నేతల ఆందోళన

**తిరుపతి,అక్టోబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు ఆరోగ్యం ప్రమాదం అంచున ఉందని, భద్రత కల్పించడంలో పోలీసుయంత్రాంగం పూర్తిగా విఫలమైందని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు ఆరోపించారు. బాబుపై సుత్రం, కక్షతో సిఎం వైఎస్ జగన్ అక్రమకేసులు పెట్టి రాజమండ్రి జైల్లో ఉంచారని, ఆయనకు కనీసం సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆరోగ్యం తీవ్ర ఆందోళనగా ఉందని, ఆయన బరువు తగ్గిపోతున్నా వైద్యాధికారులు పర్యవేక్షణలో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. బాబును మానసికంగా, శారీరకంగా వేదనకు గురిచేస్తున్నారని, పోలీసు యంత్రాంగాన్ని తాము నమ్మడం లేదన్నారు. పోలీసు యంత్రాంగాన్ని తన గుప్పిట్లో పెట్టుకుని బాబుకు హాని తలపెడుతున్నారని మండిపడ్డారు. శనివారం తిరుపతిలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుయువత నాయకులు రవినాయుడు, కృష్ణయాదవ్, పేరుమాళ్ మధుబాబు, కరణం దివ్, శ్రీనివాస్‌యాదవ్, శ్రీరాంబాబి, లోకేశ్యాదవ్, సంతోష్,రఫీ, గోపీ తదితరులతో కలిసి చంద్రబాబు ఆరోగ్యంపట్ల వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం, వైసిపి నాయకులు జోక్యంగా మారి వ్యంగ్యాస్త్రాలు చేయడం బాధాకరమన్నారు. నిజంగా బాబుకు చర్మసమస్యలున్నాయని, ఆయన ఆరోగ్యం పై వైద్యులు సూచిస్తున్నా జగన్ ,ఆయన ప్రభుత్వం హైటెక్ అనందం పొందుతూనే కనీసం వైద్యం అందించడానికి వెనుకాడుతున్నారని వాపోయారు. ఇదీ పోలీసులకు హెచ్చరించారు. కేంద్రప్రభుత్వం వెంటనేకలగజేసుకుని బాబు ఆరోగ్యంపై నివేదికలు తీసుకుని రక్షణకల్పించాలని రవినాయుడు కోరారు.







దసరా సందర్భంగా విజయవాడ అతిపెద్దదాండియా,గార్బా వేడుకల గురించి వివరిస్తున్న సుమన్ మీనా,నేహాజైన్

# మెగా ఈవెంట్‌కు సర్వం సిద్ధం: సుమన్ మీనా,నేహాజైన్

లబ్బీపేట ఎస్ఎస్ కన్వెన్షన్ వద్ద ఎంట్రీపాసులు

విభిన్న అంశాల సమాహారంలో నాలుగు గంటల నాన్‌స్టాప్ షో

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** నగరంలో అతి పెద్ద దాండియా,గార్బా వేడుకలకు సర్వం సిద్ధం అయ్యిందని క్రియేటివ్ సోల్ వ్యవస్థాపకులు సుమన్ మీనా,నేహాజైన్ తెలిపారు. ఆదివారం లబ్బీపేట ఎస్ఎస్ కన్వెన్షన్ వేదికగా జరిగే ఈ కార్యక్రమం విభిన్న అంశాల సమాహారంగా ఉండనుందన్నారు. నిజానికి ఇదో అద్భుత అవకాశం గుజరాతీ,రాజస్థానీ విధానాల్లో పెద్ద దాండియా,గార్బా వేడుకలు కన్నులకు విందు చేస్తాయి. శనివారం ఈవెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ జైజావ కనకదుర్గమ్మకు నృత్య నీరాజనం అర్పిస్తూ 2017 నుండి క్రియేటివ్ సోల్ నిర్వహిస్తున్న దాండియా పండుగ నగర వాసులకు విన్నూత్న అనుభూతిని మిగులుస్తుందన్నారు. మెగా ఈవెంట్‌కు ముందస్తుగా ఎంట్రీ పాసేలు తీసుకొని హాజరు కావచ్చని ఆదివారం కూడ వేదిక వద్ద అందు బాటులో ఉంటాయని 9700346517(సూరజ్), 9908544747(సోను పటేల్),94400899262(బింకు), 9966411099 (గిరిషోహాసో), 9885210832(జైన్), 9959516016(పండు) నెంబర్లలో కూడ సంప్రదించవచ్చన్నారు. దాదాపు నాలుగు గంటలకు పైగా సాగే వివిధ కార్యక్రమాల్లో డిజె అనిల్, ఆర్‌జెవినయ్ తమ సంగీతంతో హోరెత్తిస్తారని సుమన్ మీనా,నేహా జైన్ తెలిపారు. మరోవైపు సాంప్రదాయ వస్త్ర ఫ్యాషన్ షో ఉంటుందని,దాండియాలో మంచి ప్రదర్శనకు లక్ష రూపాయలకు పైబడి బహుమతులు అందిస్తామన్నారు. దాండియా వర్క్ షాపులో శిక్షణ పొందిన వారే కాక సాధారణ ప్రజలు సైతం రాత్రి బ.30 గంటల తర్వాత తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులు అందుకోవచ్చన్నారు. ఈ ప్రదర్శనల్లో కళాకారులకు ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు.ప్రతి ఏటా దసరా ఉత్సవాలు వస్తున్నాయంటే ప్రజలు ఈ ఉత్సవాల కోసం ఎదురు చేస్తారు.అమ్మవారి సన్నిధానంలో వీరి ప్రదర్శనలు జరుగుతున్నాయి.

# ఏనుగుల దాడిలో రైతు దుర్మరణం

**కుప్పం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** వ్యవసాయ పొలాల వద్ద పంటకు కాపలాగా ఉన్న ఓ రైతును ఏనుగుల గుంపు హతమార్చిన సంఘటన శని వారం వేకువజామున వెలుగు చూసింది. ఈ సంఘటన కుప్పం నియోజకవర్గం తమిళనాడులోని కాళి కోయిల్ వద్దగల నల్లమాసనపల్లి లో చోటు చేసు కుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు నల్లమాసనపల్లికు చెందిన లక్ష్మణ్ (60)తన భార్యతో కలసి తమకు చెందిన వరి పొలాల వద్ద రాత్రిపూట కాపలాకు వెళ్లారు. అయితే హఠాత్తుగా వచ్చిన ఏనుగులు లక్ష్మణ్, అతని భార్యపై దాడికి దిగాయి. ఈసంఘటనలో లక్ష్మణ్ అక్కడికక్కడే మృతిచెందగా అతని భార్య గాయాల పాలయ్యింది. అనారోగ్య వ్యవసాయ పొలాలపైనున్న సైతం ఏనుగులు ధ్వంసం చేశాయి. తమిళనాడు అటవీ అధికారులు, పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా కాళికోయిల్ ప్రాంతం కుప్పం సరి హద్దుల్లో ఉన్న నేపథ్యంలో కుప్పం అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. రాష్ట్రపు అటవీ సమీప గ్రామాలప్రజలు, రైతులు ఎవరూ బయటకు రావద్దని అప్రమత్తంచేశారు.ఏనుగుల జాడ నిఘా ఉంచామని ఒకవేళఏనుగులు గ్రామాల్లోకి వస్తే వాటిని కచ్చితంగా చర్యలకు పాల్పడవద్దని సూచించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం, 15 అక్టోబర్, 2023


# కాయలను దసర పండుగ మహోత్సవానికి ఆహ్వానం పలికిన సాడి పద్మ



11లో

అలజడి సృష్టించేందుకే

# తెదేపా తప్పుడు ప్రచారం

**బరువు పెరిగి, పూర్తి ఆరోగ్యంతో చంద్రబాబు -ఆరోగ్యపరిస్థితిపై జైలు అధికార్లు నివేదిక**



విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి

చంద్రబాబు జైల్లో పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని, నెలరోజులు జైల్లో పూర్తి విశ్రాంతితో ఉండేసరికి ఇతరత్రా ఆరోగ్య సమస్యలు కూడా పోయి కిలో బరువు కూడా పెరిగారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు ఆరోగ్యపరిస్థితిపై జైలు అధికారులు విడుదల చేసిన అధికారిక నివేదిక ద్వారా వెల్లడైందన్నారు. శనివారం సోషల్ మీడియా వేదికగా ఈ అంశంపై స్పందించారు. స్కిల్ అవినీతి కేసులో చంద్రబాబుకు బెయిల్ రాకపోయేసరికి తేదేపా నేతలు అలజడి సృష్టించేందుకు దుష్ప్రచారానికి పాల్పడుతున్నట్లు స్పష్టమైందన్నారు. తెలుగు మిగతా 11లో

# నగరంలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన నగర మేయర్, కమిషనర్లు



11లో

అమరావతి రైతులకు

# పూర్తిస్థాయిలో న్యాయం జరగాలి

**పవన్‌పై జగన్ దిగజారి మాట్లాడడం సిగ్గుచేటు -మంత్రి బొత్సకు, సుబ్బారెడ్డికి గంటా కౌంటర్**



జగదాంబ, అక్టోబర్ 14, ప్రభాతవార్త

అమరావతి రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలని మాజీ మంత్రి గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మంత్రి బొత్సకు, మూడు జిల్లాల ఇన్‌చార్జి సుబ్బారెడ్డికి మాజీ మంత్రి గంటాశ్రీనివాసరావు కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్‌పై ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి దిగజారుడుగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. విశాఖ రాజధానిగా మిగతా 11లో

15 నుంచి 23 వరకు

# శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు


11లో

కెజిహెచ్ పనులు

# వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున**


11లో

సమస్యలు తెలుసుకుంటూ

# ప్రజలను ఆప్యాయంగా పలకరింపు

**10వ వార్డులో 3వ రోజు కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వం -తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంపీ ఎంవివి**


11లో

# ఉత్తర నియోజకవర్గం మండలం-3 సమీక్ష సమావేశం నిర్వహణ

**ముఖ్య అతిథిగా వై.వి.సుబ్బారెడ్డి**



11లో

విశాఖ ఉక్కు పరిశ్రమకోసం ప్రాణాలర్పించిన

# మహోన్నత వ్యక్తి స్వర్గీయ అమృతరావు

**గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి**


11లో

అధికారంలోకి వచ్చాక

# ప్రతి సంవత్సరం మెగా డీఎస్సీ

**ప్రతి ఏడాది జనవరి 1 జాబ్ క్యాలెండర్ ఇస్తామంటూ -అప్పుడు ప్రతిపక్ష నేతగా హామీల వరద**

విశాఖపట్నం అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఇప్పుడు అధికారంలోకి వచ్చి 4ఏళ్ల 7నెలలు అవుతుంది ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి మరో రెండు మూడు రోజుల్లో డీఎస్సీపై గుడ్ నాఉ్యస్ అని అన్నారు. రెండు మూడు రోజులు అయిపోయాయి గుడ్ న్యూస్ ఎక్కడా? నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేస్తారు ? మరిటెట్ ఎప్పుడు కండక్ట్ చేస్తారు? రాత పరీక్ష, ఇంటర్యూలు ఎప్పుడు నిర్వహిస్తారు? ఎప్పుడు పోస్టులు భర్తీ చేస్తారు. ఎన్నికలు పూర్తయ్యే సమయానికి ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేయగలరా? ఎందుకు ఈ వట్టి వాగ్దానాలు? నిరుద్యోగులను ఎన్ని రోజులని మభ్యపెడతారు? ఎన్నికలు సమీపిస్తున్న వేళ హడావిడిగా నిర్ణయాలు తీసికోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే ఈ ప్రభుత్వానికి అలావాటుగా మారింది ఇదేనా మీ చిత్తశుద్ధి 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 9061 పోస్టులతో 2018లో 7729 పోస్టులతో మెగా డీఎస్సీలు ప్రకటించి వేలాది నిరుదోయగుల కుటుంబాలలో వెలుగులు నింపిన ఘనత నారా చంద్రబాబునాయుడు ది నిరుద్యోగుల భవిష్యత్తుకి ఏం ఢోకా లేదు. 2024లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం పార్టీనే రాష్ట్రంలో అన్నీ శాఖల్లో బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేసేది తెలుగుదేశం ప్రభుత్వమే..

సాంకేతికత సహకారంతో భూరికార్డుల నవీకరణ,

# సమస్యలకు శాశ్వత పరిష్కారం

**భూవనరుల మంత్రిత్వశాఖ కార్యదర్శి అజయ్ టర్కీ**


11లో

# జెండా కొండలో పర్యాటకుల సందడి


12లో

# క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాల్లో ముందడుగు వేస్తున్న హెటిరో



11లో

## శ్రీ విజయదశమి మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పాడేరు, అక్టోబర్14, ప్రభాతవార్త: పాడేరు పట్టణం మెయిన్ రోడ్డు లో నిర్వహించనున్న శ్రీ విజయదశమి మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు అవిష్కరించారు. శనివారం పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లి భాగ్యలక్ష్మి నివాసం వద్ద ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివరాత్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విజయదశమి మహోత్సవాలకు సంబందించిన పోస్టర్‌ను ముద్రించారు. ఈ పోస్టర్ ను డాక్టర్ నరసింగరావు చేతుల మీదుగా అవిష్కరింప జేసారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యదర్శి బొజ్జనాగు తదితరులు పాల్గొన్నారు.


## వంజంగి మేఘాల కొండపై అద్భుత సూర్యోదయ దృశ్యాలు





పాడేరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త: ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి మేఘాల కొండపై ప్రకృతి ప్రసాదించే అద్భుత అందమైన దృశ్యాలు దర్శనం ఇస్తున్నాయి. ఏజెన్సీ లో చలికాలం ప్రారంభం కావడంతో రోజూ మంచు కురుస్తూ పర్యాటకులను తన్మయంకు గు రిచేస్తుంది. ఇదిలా ఉండగా పాడేరు వంజంగి మేఘాల కొండపై శనివారం ఉదయం మంచు కురుస్తూ మంచును చీల్చుకుంటూ సూర్యుడు వస్తున్న దృశాలు అక్కడ ఉన్న ప్రతీ ఒక్కరినీ ఎంతగానో ఆకర్షిస్తూ ఉంది. ఈ సీజన్‌లో ప్రతీ రోజూ ఇలాంటి ఎంతో ఆకర్షణీయమైన మంచు దృశ్యాలు, సూర్యుడు తెల్లవారుజామున ఉదయించే దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటాయి.

## గ్రూపు.1 అధికారిగా వెళ్తున్న ఏటిడబ్ల్యుఓకు ఘనంగా సన్మానం



రాజవొమ్మంగి, అక్టోబరు 14, ప్రభాతవార్త అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం, వై.రామవరం (లోయర్) మండలాల గిరిజన సంక్షేమ సహాయాధికారిగా పనిచేస్తూ ఎపిపియస్సీ ఫలితాల్లో గ్రూపు..1 అధికారిగా మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు లే సెక్రటరీ ఆడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు, ట్రెజరర్‌గా వెళ్తున్న హాసినిని అడ్డతీగల మండల కేంద్రంలో శనివారం గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, ఐటిడిఏ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలు ఇచ్చి పూలమాలలు శాలువాలను కప్పి సత్కరించారు. గిరిజన విద్య అభివృద్ధి తనకు సహకరించిన హెచ్.ఎం, వార్డెన్లు అందరికీ హాసిని అభినందనలను తెలిపారు. ఈకార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా గిరిజన సంక్షేమాధికారిణి నాగజ్యోతి, రాజవొమ్మంగి మండలానికి చెందిన శైలజ, కొప్పు విక్టోరియా ప్రమీలారాణి, సుబ్రమణ్యేశ్వరి, చిరంజీవి, సిబ్బంది చోడి సుధాకర్ పాల్గొన్నారు.

## ఏపీసిసి జనరల్ సెక్రటరీగా గుత్తుల శ్రీనివాస్ నియామకం



విశాఖపట్నం అక్టోబర్ 14, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా గుత్తుల శ్రీనివాస్ నియమితులయ్యారు ఈమేరకు ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజేషన్ జనరల సెక్రటరీ కేసి వేణుగోపాల్ శుక్రవారం నియమితుల పేర్లు ప్రకటించారు. కాంగ్రెస్ ఆర్టీ ని నమ్ముకుని ఉన్న తనను తన సేవలను పార్టీ అదిష్టానం ఎల్లపుడూ గుర్తిస్తుంది అని ఈసందర్భంగా గుత్తుల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. తనపై విశ్వసం తో అప్పజెప్పిన బాద్యతను సక్రమంగా నిర్వర్తిస్తాను అని అన్నారు. పార్టీ పూర్వ వైభవంకు రానున్న ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ విజయానికి తన శక్తి మేరకు కృషి చేస్తాను అని తెలిపారు తనను ఏపీసీసీ జనరల్ సెక్రటరీగా నియమించిన ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ ఏపిసిసి ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు, ఉత్తరాంధ్ర జిల్లా ఇన్చార్జి రాకేష్‌రెడ్డి ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద మ్మశ్రీ విశాఖ జిల్లా అధ్యక్షులు గొంప గోవిందరావు, కృతజ ్ఞతలు తెలిపారు. అలాగే తనతో పాటు నియమితులైననాయకులకు అభినందనులు తెలిపారు. అందరం సమిష్టి కృషి తో కాంగ్రెస్ కు పూర్వ వైభవం తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తాం అన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి సైనికుడిగా పనిచేస్తా

### పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ తాళ్ళూరి విజయకుమార్



పాయకరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త గత అసెంబ్లీఎన్నికలలో పాయకరావుపేటనియోజకవర్గకాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన తాళ్లూరివిజయకుమార్‌ను రాష్ట్రజనరల్‌సెక్రటరీగా నియమించారు. జాతీయకాంగ్రెస్‌పార్టీఅధ్యక్షులు మల్లిఖార్జునఖర్గే ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రకమిటీని ప్రకటించారు. ఈమేరకు ప్రధానపార్టీ కార్యాలయంలో జనరల్‌సెక్రటరీ ఆర్గనైజేషన్ కేసి వేణుగోపాల్ ఉత్తర్వులను విడుదలచేసారు. ఈనియామకాలకు విశేషంగా కృషిచేసిన ఎపిసిసి అధ్యక్షుడు గిడుగురుద్రరాజు, సిడబ్ల్యుసిసభ్యులు కొప్పులరాజు, ఎన్‌రఘువీరారెడ్డి, సుబ్బిరామిరెడ్డి, యం,యంపళ్ళంరాజు, ఎఐసిసి సెక్రటరీలు క్రిస్టఫర్ తిలక్, సిడిమెయ్యప్పన్, ఎపివర్కింగ్ ప్రెసిడెంట్లు రాకేశ్‌రెడ్డి, జంగాగౌతమ్, షేక్‌మస్థాన్‌వలీ, సుంకరపద్మశ్రీతోపాటుగా తదితరపార్టీపెద్దలకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు తాళ్ళూరి తెలిపారు. ఈసంధర్భంగా తాళ్ళూరివిజయకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బలోపేతం దిశగా అవిరామంగా కృషిచేస్థామన్నారు. వచ్చే 2024 ఎన్నికలలో పార్టీ ఇచ్చే కార్యాచరణ ప్రణాళిక అమలుకు కష్టించి సైనికునిలా పనిచేస్తామని ఈసంధర్భంగా తెలియచేసారు.

## రాష్ట్రకాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌కు సత్కారం



పాయకరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త రాష్ట్రకాంగ్రెస్‌పార్టీ జనరల్‌సెక్రటరీగా నూతనంగా నియమితులైన అనకాపల్లిజిల్లా పాయకరావుపేట పిసిసి డెలిగేట్ జగతాశ్రీనివాస్‌ను పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసంధర్భంగా కాంగ్రెస్‌పార్టీ కోటఉరట్ల మండలం పార్టీ అధ్యక్షులు నడింపల్లినూకరాజు ఆధ్వర్యంలో జగతా శ్రీనివాస్ సమక్షంలో వెంకటపతిరాజు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో కర్రిహేమంత్, పోలవరపుఅప్పలరాజు, బర్రెజ గన్నాధం ప్రసాద్ వీర్రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును విడుదల చేయాలంటూ చర్చిలో ప్రార్ధనలు



పాయకరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త మాజీము ఖ్యమంత్రి చంద్రబాబునాయుడ్ని అక్రమ అరెస్టుపేరుతో జైలులో ఉంచారని వెం టనే విడుదలచే యాలం టూ టిడిపిపేట మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణపార్టీ అధ్యక్షులు పెదిరె డ్డిశ్రీను ఆధ్వర్యంలో పాయకరావుపేట ఇందిరాకోలనీ ఎన్‌టిసి చర్చిలో శనివారం ప్రార్ధనలు చేసారు. ఈకార్యక్రమం అనంతరం ఇంటింటికీ బాబుతోనేను పేరిట కరపత్రాలను పంచారు. చంద్రబాబు అరెస్టు అమానుషంగా ప్రజలకు వివరించారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బైటకు రావాలంటూ వీరంతా తెలియచేసారు. ఈకార్యక్రమంలో పల్లావిలియంకేరి, పల్లాజయ కుమారి, బొందికాశీవిశ్వనాద్, బత్తినఅచ్చిరాజు, మలిపెద్దివెంకటరమణ, లెక్కలగోవిందు, కశింకోట సత్తిబాబు, వేములపూడిఅప్పారావు, పెదిరెడ్డిపండు, బోడపాటిశ్రీను, సిహెచ్‌పేర్రాజు, గంపలచిన రాజు, పెన్నింటిసూరిబాబు, ఏడిదసురేష్, ఏమ్మిలిదుర్గప్రసాద్, ముంజులూరి దుర్గాప్రసాద్, కట్టాశ్రీను, కుంచాప్రసాద్, దువ్విశ్రీను నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మా వృత్తిని కాపాడుకుంటాం!!

### రాష్ట్ర కార్పెంటర్ల నూతన అధ్యక్షుడు తాటికొండ రాంబాబు



పాయకరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త నేటిఆధునిక టెక్నాలజీవల్ల తమవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న అనేకమంది పనులులేక ఇబ్బందిపడు తున్నారని ఈవిషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వం తమవృత్తిలో పనిచేసేవారిని ఆదుకునే విధంగా కృషిచేస్తామని రాష్ట్రకార్పెంటర్ల నూతన అధ్యక్షులుగా నియమితులైన తాటికొండరాం బాబు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేఖరు లతో మాట్లాడుతూ అక్టోబర్ 8వతేదీన 26జిల్లాల్లోని కార్పెంటర్‌సంఘం నాయకులు తనను నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్నారని తనను ఎన్నుకున్న వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈసందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రపరిస్థితులు అంతా గ్లోబలైజేషన్ మీద నడుస్తున్నం దువల్ల వృత్తిపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. వృత్తిపరంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలపై తమ యూనియన్‌లో చర్చించి కార్పెంటర్ వృత్తిమీద ఆధారపడి జీవిస్తు న్న వారందరికీ న్యాయం చేస్తామని అన్నారు. అనంతరం నూతనఅధ్యక్షుడు తాటికొండరాం బాబును యూనియన్‌నాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో యూనియన్‌నూతన కార్యదర్శి శరత్, గుగ్గులపు శ్రీనివాస్, పెదగంటివెంకటేశ్వరరావు, పెదపూడినర్సి ంహమూర్తి, సున్నం మల్లిఖా ర్జునరావు, కొప్పోజుశ్రీనివాస్, సూరిబాబు, ధవలేశ్వరంసత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు అధికారులకు నోటీసులు జారీ..

నక్కపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త నక్కపల్లి మండలసర్వసభ్యసమావేశానికి ఎటువంటి అనుమతి లేకుండా గైర్హాజరు అయిన ముగ్గురు వివిధ శాఖల అధికారులకు సభ్యులు అభ్యంతరం తెలియపరచడంతో ఎంపిపి ఏనుగుపల్లినూకరత్నం ఆదేశాల మేరకు ఎండీఓ శ్రీనివాసరావు నోటీసులు జారీచేసారు. జరిగిన మండలపరిషత్ సమావేశంలో సభ్యులు అడిగిన హాజరును బట్టి సివిల్‌సప్లై డిటి, ఉద్యానవనశాఖ, ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు హాజరుకాలేదు. వీరి హాజరును బట్టి ఎందుకు సమావేశంనకు రాలేకపోయారో తెలియచేయాలని ఆనోటీసులలో కోరారు. ఈవిషయం జిల్లాకలెక్టర్‌కు పిర్యాదు చేయనున్నట్లు ఎండీఓ శ్రీనివాసరావు స్థానిక విలేఖరులకు తెలిపారు.

పోటో 01 కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు

## చంద్రబాబుతో మేము...

### చినతీనార్లలో ఇంటింటికీ టిడిపి కార్యకర్తలు



నక్కపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త టిడిపి జాతీయఅధ్యక్షులు మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమఅరెస్టు నిరశిస్తూ త్వరగా జైలునుంచి బైయిల్ వచ్చి విడుదల కావాలని కోరుతూ మండలంలోని చిన్నతీనార్ల గ్రామంలో మండలపార్టీఅధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రదర్శన నిర్వహించి ఇంటింటికీ చంద్రబాబుతో మేము అంటూ పలుకార్యక్రమాలు నిర్వహించారు. సుప్రీంకోర్టులో వేసిన క్వాష్ పిటీషన్‌ను పరిగణలోనికి తీసుకుని చంద్రబాబు మీద పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలని దేవదేవునికి ప్రతిఒక్కరూ ప్రార్ధనలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లాబిసిసంఘం అధ్యక్షులు గింజాలలక్ష్మణరావు, పార్టీనాయకులు వైబోయిన రమణ, ఆకేటిశాంతి, టిడిపిగ్రామశాఖ అధ్యక్షులు గరికిననూకరాజు, చర్చిప్రధాన పాస్టర్ దైవజ్నులు పిక్కిగంగరాజు, వాసుపల్లిసత్యమ్, దేవుడు, కొర్లయ్య, బాబూరావు, శివాజీ, ఎంపిటిసి కొండ్రకనకారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సర్వే నమోదు చేయాలి



రాజవొమ్మంగి, అక్టోబరు 14, ప్రభాతవార్త పంచాయతీల అభివృద్ధి లక్ష్యాలుపై మండల స్థాయి అధికారులుతో 13తేదీ మద్యాహ్నం రాజవొమ్మంగి మండలపరిషత్ మీటింగుహాలు లో యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు అద్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఇఓపిఆర్డీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీ పంచాయతీలో పంచాయతీ, రెవిన్యూ, హెల్త్ సబ్‌సెంటర్లు, అటవీశాఖ, విద్య ఇలా అన్ని శాఖలకు ప్రత్యేక సర్వే అంశాలను గుర్తించి నమోదు చేయాలన్నారు. అన్ని శాఖలు కలిపి 669 అంశాలను సర్వేలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతీ పంచాయతీ గుర్తించిన అంశాలపై గ్రామసభ జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు, ఇఓపిఆర్డీ బి. విజయ్‌కుమార్, ఏపిఓ సురేష్‌కుమార్, ఏపియం ఆదినారాయణ, ఐసిడియస్ సిడిపిఓ యల్. దేవమణి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్యాలయంలో పోస్టల్ మేళా



రాజవొమ్మంగి, అక్టోబరు 14, ప్రభాతవార్త అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో పోస్టల్ మేళా 13 తేదీన జరిగింది. బ్యాంక్ ఖాతాలకు ఎన్‌పిసిఐ లింక్ కానివారు ఇండియన్ పోస్టల్ పేమెంట్ బుక్‌లను పొందాలని డివిజనల్ ఇంప్రూమెం టేషన్ ఆఫీసరు డా.మనన్ అన్నారు. రాజ వొమ్మంగి మండలంలో 16వేల మంది ఉపాధిహామీ వేతనదారుల బ్యాంకు ఖాతాలకు ఎన్‌పిసిఐ లింక్ అయ్యిందని, ఇంకా 600 మంది లింక్ సమస్య ఏర్పడిందని ఏపిఓ సురేష్‌కుమార్ అన్నారు. జనవరి నెల నుండి ఉపాధిహామీ వేతనదారులు ప్రతీ ఒక్కరూ బ్యాంక్ ఖాతాకు ఎన్‌పిసిఐ లింక్ తప్పనిసరి అని డా.మనన్ వెల్లడించారు. తంటికొండ బిపియం అప్పలకొండ ఆద్వర్యంలో 30 మంది ఐసిపిబి ఖాతాలను చేసారు. ఐపిపిబికు రూ.210లు, ఆధార్, ఫోన్ నెంబరుతో తంటికొండ పోస్టాఫీసు పనిచేసే వేళల్లో రావచ్చునని అప్పలకొండ అన్నారు. ఈకార్యక్రమంలో డా.మనన్, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, కనిగిరి వీరబాబు, యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్, తంటికొండ బ్రాంచ్ పోస్టమాష్టర్ అప్పలకొండ పాల్గొన్నారు.

## నేటినుండి శ్రీప్రకాష్ సిబిఎస్‌ఈ క్లస్టర్ ఖోఖో పోటీలు

### ఆంధ్రా, తెలంగాణానుండి పోటీలలో పాల్గొననున్న 1200మందివిద్యార్థులు



పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త పాయకరావుపేట శ్రీప్రకాష్‌విద్యాసంస్థలో ఈనెల 15,16,17 తేదీలలో జరగనున్న సిబిఎస్‌ఈ క్లస్టర్-7 ఖోఖో పోటీలలో ఆంధ్రా, తెలంగాణా నుండి 1200మంది విద్యార్థులు పాల్గొనన్నుట్లు ప్రిన్సిఫాల్ మూర్తి శనివారం తెలియచేసారు. ఈపోటీలకు ఆంధ్రా, తెలంగాణా సిబిఎస్‌ఈ పాఠశాలల నుండి సుమారు 100టీమ్‌లు 1200మంది విద్యార్థులు అండర్-19 బాలుర, బాలికల విభాగంలో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈఆటలపోటీలకు సంభందించి అన్నిఏర్పాట్లు పూర్తయ్యాయని మొత్తం 4కోర్ట్‌లను ఆటలపోటీలకు అందుబాటులో ఉంచామని రాత్రిపూటకూడా ఈపోటీలు జరగనున్నట్లు తెలియచేసారు.

## బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్రప్రధానకార్యదర్శిగా రవిరాజు



పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్రప్రధాన కార్యదర్శిగా పాకలపాటి రవిరాజు నియమితులయ్యారు. కిసాన్‌మోర్చా ఉత్తరాంధ్రాజోనల్ ఇంచార్జిగా పాకల పాటిరవిరాజు పనిచేసారు. ఈసందర్భంగా రవిరాజు మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతం దిశగా సంతరించుకుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అనేక అభివృద్ధి, సంక్షేమపధకాలను అమలుచేస్తూ దేశప్రజలకు మంచిపరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. తనకు ఇంతటి విశిష్టమైన పదవి వచ్చేందుకు కృషిచేసిన బిజెపిరాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్రకిసాన్‌మోర్చాఅధ్యక్షులు చిగురుపాటికుమారస్వామి, జోనల్‌ఇంచార్జి గారపాటిసీతారామాంజనేయచౌదరి, రాష్ట్రప్రధానకార్యదర్శి సాగికాశీవిశ్వనాద్‌కు అలాగే ప్రత్యేక ఆహ్వానితులు బిజెపిశ్రేణులు తోటనగేష్‌కు వీరందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు రవిరాజు ఈసందర్భంగా తెలియచేసారు.

## చంద్రబాబు ఆరోగ్యం కుదుటపడాలని వెంకన్న ఆలయంలో కిడారి ప్రత్యేక పూజలు

### పుట్టిన రోజు వేడుకలకు దూరంగా మాజీ మంత్రి శ్రావణ్ కుమార్



అరకులోయ, అక్టోబర్ 14, ప్రభాత వార్త: టిడిపి అధినాయకుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యం కుదటపడాలని కోరుతూ శనివారం ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇంచార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు ఆరోగ్యం ఇటీవల క్షిణించడం తో వెంకన్న ఆలయం లో మాజీ మం త్రి కిడారి శ్రావణ్ కుమార్ పూజలు జరిపించారు. కాగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ జన్మదినోత్సవం అయినప్పటికీ, తమ నాయకుడు ఆరోగ్యం ముఖ్యమని బావించి, పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండి, వెంకన్న ఆలయం లో పూజలు నిర్వహించారు. ఈ సందర భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆరోగ్యం గా ఉండాలని కోరుతూ వెంకన్న ఆలయం లో పూజలు చేసినట్లు తెలిపారు. తమ నాయకుడి ఆరోగ్యంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. చంద్రబాబు కోలుకునే వరకు వైద్య నిపుణుల బృందం పర్యవేక్షణ లో ఉంచాలని డిమాండ్ చేసారు. కాగా చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ దేవాలయం ముందు బాబు తో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, నాయకులు పొద్దు అమ్మన్న, కిల్లో శ్యాం, కిల్లో సాయిరాం, రమేష్, విజయనిర్మళ, ఇచ్ఛావతి, కూన వనజ, ద్రౌపతి, కళావతి, బి బి లక్ష్మి, అప్పలరాజు, కామరాజు, అర్జున్, గోకుల్ దాసు, చందు పాడి, సౌజన్య, కుమారి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

### సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు



రాజవొమ్మంగి, అక్టోబరు 14, ప్రభాతవార్త అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు ప్రజారోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం సంజీవనగరం ఆర్‌అండ్‌బి రహదారి ప్రక్కనే పేరుకుపోయిన చెత్తను ప్రొక్లయిన్ సహాయంతో తొలగించి దూర ప్రాంతంలో వేయడం జరిగింది. త్రాగు నీటి చేతిపంపు మరమ్మత్తులను చేయించి వినియోగంలోకి తేవడం జరిగింది. ఏసమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని సర్పంచ్ నాగేశ్వరరావు ప్రజలకు తెలిపారు. ఈకార్యక్రమంలో కోపూరి పండు, బర్నికల రమణ, ఏగీస వెంకట రెడ్డి, కొడబాల ఆనంద్‌కుమార్, పులి రాజేష్ చేతిపంపు మరమ్మత్తులకు సహాకారాలను అందించారు.

## వైద్యసేవలు పొంది ఇంటికి చేరిన రిషివర్ధన్‌ని కలిసిన వైసిపి నేతలు



రాజవొమ్మంగి, అక్టోబరు 14, ప్రభాతవార్త అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామానికి చెందిన రిషివర్ధన్ అనే విద్యార్థి దీపావళి బాంబు పేలి ముఖం తీవ్రగాయాలు కావడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలను పొందటం జరిగింది. విద్యార్థికి వైద్యసేవలకు చాలా మంది ఆర్థిక సహాకారాన్ని అందించారు. వైద్యసేవలు ద్వారా ఇంటికి చేరుకున్న రిషివర్ధన్‌ను శనివారం వైసిపి నేతలు ఇంటికి వెళ్ళి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తనకు మారుడు వైద్యసేవలకు ఆర్థిక తోడ్పాటును అందించినవారికి తల్లి కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ ఆసుపత్రిలో అత్యవసర వైద్యసేవలు అందటానికి సహకరించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, వైసిపి నేతలకు తల్లి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్య క్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, అల్లూరి జిల్లా వైసిపి బిసిసెల్ అధ్య క్షులు అధికారి సత్యనారాయణ, వైసిపి నేతలు మాదాసు అబ్బు, నెల్లిపూ డి మాణిక్యాలరావు, దూరిపల్లి రత్నరాజు కాకర చంద్రుడు, దూరిపల్లి దాసు, పాండవుల అర్జున్ పాల్గొన్నారు.

## మండల స్థాయి వ్యవసాయ సలహా సమావేశం



కశింకోట, అక్టోబర్ 14 ప్రభాతవార్త మండల వ్యవసాయ అధికారి వారి కార్యలయంలో మండలం స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించిడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్.పీ.పీ శ్రీ కలగ గున్నయ్య నాయుడు, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎమ్.రామారావు, గొంతిన శివ, మండల వ్యవసాయ అధికారి స్వప్న మరియు కమిటి సభ్యులు పాల్గొనాడం జరిగింది. ఈ పంట నమోదుకు 15-10-23 చివరి తేదీ కావున రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకొని ఈ.కే.వై.సీ చేయించుకోవాలి అని ఏఓ తెలియజేశారు. రైతు భరోస కొత్తగా నమోదు చేసుకొనుటకు అర్హులయి ఇంకా నమోదు చేసుకొని రైతులందరూ తమ గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద ఈ నెల 15-10-23 చివరి తేదీ కావున, నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. గౌరవనియులైన ఎంపీపీ మాట్లాడుతూ బయ్యవరం మరియు ఇతర కొన్ని చుట్టుపక్కల ప్రాంతాలు సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల నారు పోసి ప్రధానపోలంలో పంట వేయకుండా వదలవేసిన భూములకు కరువుప్రాంతంలో నష్టం ప్రభుత్వం అందించవలసిందిగా అడగడం జరిగింది. అలాగే ఏ.ఎస్ పేట వెళ్లేదారిలో కొతులు బెడద ఎక్కువుగా ఉండటంవల్ల పంట పొలాలకు నష్టం వాటిల్లుతుంది కావున సమస్యకు పరిష్కార మార్గం చూపించమని కూడా అడగడం జరిగింది. ఏ.డి.ఏ అనకాపల్లి వారు మాట్లాడుతూ సకాలంలో పంట రుణాలు చెల్లించిన రైతులందరూ తమ బ్యాంకు బ్రాంచ్ నందు సంప్రదించి సున్న వడ్డీ పంట రుణాలు పోర్టల్ లో డేటా అప్లోడ్ చేయించుకోమని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయానికి సంబంధించిన ప్రభుత్వ పఢకాలన్నీ క్లుప్తంగా తెలియజేశారు.

## పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం అభివృద్ధికి గ్రౌండ్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

### ఎస్ఎంఎస్ ఫ్రెండ్స్‌శ్రమదానం జెసిబితో ఎత్తుపల్లాలు సదును



పాడేరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త: పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం పారిశుద్ధ్యం లోపిస్తూ మైదానం అంతా ఎత్తుపల్లాల తో ఉంటూ చెత్తాచెదారాలతో అపరిశుభ్రంగా ఉండే కళాశాల మైదానాన్ని పాడేరు పట్టణానికి చెందిన ఎస్ఎంఎస్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో శ్రమదానం చేస్తూ మైదానాన్ని క్రీడలకు, రన్నింగ్‌లు ఇతర అవసరాలకు అందుబాటులో ఉండేలా రూపుదిద్దటానికి ఎస్ఎంఎస్ ఫ్రెండ్స్ ముందుకు వచ్చారు. పాడేరు జూనియర్ కళాశాల మైదానం ఎవరి పర్యవేక్షణ లేని కారణంగా రాత్రి పూట మందుబాబులు ఈ గ్రౌండ్‌లోనే మద్యం సేవించడం అక్కడే మద్య సీసాలను వదిలేసి వెళ్లిపోవడం చేస్తున్నారు. అలాగే రాత్రి పూల బహిర్భూమికి సైతం ఈ గ్రౌండ్‌ను వినియోగిస్తూ గ్రౌండ్అంతా కంపు కొట్టేలా చేస్తున్నారు. గ్రౌండ్ ను అధ్వాన్నంగా తయారు చేస్తున్నారు. అయితే జిల్లా కేంద్రం కావడంతో క్రీడలకు లేదా వాకింగ్ లకు అనుకూలంగా ఏ గ్రౌండ్ లేకపోవడంతో అందరికీ ఇబ్బందిగా మారింది. దీంతో ఎస్ఎంఎస్ ఫ్రెండ్స్ గ్రౌండ్‌ను అభివృద్ధి చేయాలనే కంకణం కట్టుకుని స్నేహితులంతా కలిసి చెరోవంతు డబ్బులు వేసుకుని ముందుగా జెసిబిని అద్దెకు తీసుకుని మైదానంలో ఎత్తుపల్లాలు ఉన్న ప్రదేశాన్ని సదును చేయించారు. అలాగే గ్రౌండ్‌లో ఉన్న చెత్తాచెదారాన్ని, డిస్పోజుబుల్ బాటిల్స్, గ్లాసులను తొలగించి పాడేరు జూనియర్ కళాశాల మైదానాన్ని శనివారం పరిశుభ్రంగా చేసారు. గ్రౌండ్ అభివృద్ధికి ఎస్ఎంఎస్ ఫ్రెండ్స్ అంతా కలిసి శ్రమదానం చేసారు. జిల్లా కేంద్రం కావడంతో పాడేరులో క్రీడలకు సరైన క్రీడామైదానం లేదని గతంలో పాలిటెక్నికల్‌గ్రౌండ్ ఉండేదని అయితే అక్కడ మెడికల్‌కాలేజీ నిర్మాణంతో ఆ గ్రౌండ్అందుబాటులో లేకుండా పోయిందని పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఉన్నా అధ్వన్నంగా తయారు అవడంతో ఈ గ్రౌండ్‌ను అభివృద్ధి చేసి క్రీడలకు, వాకింగ్ లకు ఉపయోగపడేలా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ శ్రమదాన కార్యక్రమం చేపట్టినట్టు యువకులు పేర్కొన్నారు. అయితే ఈ గ్రౌండ్ పర్యవేక్షణ అందరి బాధ్యతని ఎస్ఎంఎస్ ఫ్రెండ్స్ కోరుతున్నారు. ఇక నుంచి ఈ గ్రౌండ్‌లో మందుబాబులు మద్యం సేవించకుండా అలాగే పారిశుద్ధ్యం లోపించకుండా ప్రతీ ఒక్కరూ సహకరించి గ్రౌండ్‌ను అహ్లాదకరంగా తీర్చిదిద్దటానికి సహకరించాలని యువకులు కోరుతున్నారు.

# 9వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- ముఖ్యఅతిథులుగా మేయర్, ఎంపీ ఎంవీవీ హాజరు**



**ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

స్థానిక 9వ వార్డు పరిధిలో గల విశాలాక్షినగర్ సంజయ్‌నగర్ కాలనీలో శనివారం రూ. 42 లక్షలతో రోడ్లు, కాలువలు అభివృద్ధికి వార్డు కార్పొరేటర్ ఉప్పుడి స్వాతిదాస్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరై పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్, ఎంవీవీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నగర అభివృద్ధే ధ్యేయంగా విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతున్నామని, వార్డు అభివృద్ధిలో భాగంగా రోడ్లు, కాలువలు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, జిల్లా సెక్రటరీ మారిశెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభించిన మేయర్





**ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**

అఖిల భారతీయ విద్యా భారతి శిక్షా సంస్థాన్ ఆధ్వర్యంలో బీవీకే విద్యాసంస్థలు ఆతిథ్యమిస్తున్న 34వ జాతీయ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను రెండవ రోజైన శనివారం తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారితో పాటు విశాఖ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, విడిబిఐ ఛైర్మన్ టిఎస్ఆర్ ప్రసాద్, విడిబిఐ ప్రెసిడెంట్ సాయి మహంతి, ఆరిలోవ సిఐ సోమశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశంలో క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అలాగే సీఎం జగన్మోహన్‌రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అనంతరం జరిగిన పోటీల్లో అండర్ 14 బాలికల విభాగంలో మధ్యక్షేత్ర పై రాజస్థాన్ జట్టు గెలుపొందింది. 2వ మ్యాచ్‌లో దక్షిణ మధ్య క్షేత్రం జట్టు పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌పై గెలిచింది.

# సమస్యలు తెలుసుకుంటూ ..

# ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ

**-10వ వార్డులో 3వ రోజు కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వం**

**- విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ**





**ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం స్థానిక 10వ వార్డులో వార్డు ఇంచార్జు జగ్గుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో శనివారం 3వ రోజు రాజీవ్‌నగర్, వెటర్నరీ కాలనీలో విశాఖ ఎంపీ, తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఎంవీవీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సుధీర్ఘ పాధయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటి వరకు 99 శాతం వరకు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని రానున్న ఎన్నికలలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకొనుటకు ప్రతి ఒక్కరూ ఆయనను ఆశ్వీరదించాలని వెల్లడించారు. జగన్ పరిపాలనపై ప్రజలు అభిప్రాయం అడగగా... వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం, ప్రభుత్వ అధికారులు మా వద్దకే రావడం చాలా బాగుందని మరలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మీరే రావాలని సంతోషంతో వారి అభిప్రాయం చెబుతున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు, బోండా శ్రీనివాస్, చోక్కర శేఖర్, అల్లంపల్లి రాజబాబు, కంటుబోతు తులసీరామ్, రజినిరెడ్డి, చింత శ్రీను, తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# 13వ వార్డులో టీడీపీ నేతల వినూత్న నిరసన



**ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**

స్థానిక 13వ వార్డు ఆరిలోవలో శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ టీడీపీ నేతలు వినూత్న నిరసన చేపట్టారు. దీనికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను వివరిస్తూ కరపత్రాలను పంచుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌రెడ్డి అధికారబలంతో చంద్ర బాబును అన్యాయంగా అరెస్టు చేశారని, మచ్చలేని నాయకుడు చంద్రబాబుపై ఇంతటి కుట్రకు పాల్పడిన జగన్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తప్పక బుద్ధిచెపుతారని తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మరావు, వార్డు క్లస్టర్ ఇంచార్జు తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, యల్లమల్లి సురేష్, వడిసేలు శ్రీను తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



# వైసీపీ జిల్లా నూతన కార్యదర్శిగా మారిశెట్టి నాగేశ్వరరావు

**ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**





విశాఖ జిల్లా నూతన కార్యదర్శిగా మారిశెట్టి నాగేశ్వరరావు నియమిస్తున్నట్లు ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. దీంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. నాపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన వై.వి. సుబ్బారెడ్డికి, విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్‌కు, నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారిను నాగేశ్వరరావు స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# మానవ హక్కులపై అవగాహన అవసరం

**-హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి శ్యాంప్రసాద్**

**విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**





నేటి తరం పాలకులు తమ మనుగడ అధికారం కోసం మాత్రమే పనిచేస్తున్నారని రాజ్యాంగం కల్పించిన మానవహక్కుల చట్టాలపై వారికి కనీస అవగాహన లేదని మానవహక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ అన్నారు శనివారం విశాఖ నగరంలోని అల్లూరి సీతరామారాజు విజ్ఞాన కేంద్రంలో జరిగిన మానవ హక్కుల అంశంపై ప్రత్యేకంగా అవగాహన సదస్సు ఆయన మాట్లాడుతూ కేవలం ధన, రాజకీయ బలాలు ఉన్నవారే మానవహక్కులు ఉల్లంఘిస్తున్నారని మానవహక్కులపై గ్రామస్థాయి నుంచి విస్తృత ప్రచారం కల్పించేందుకు తమ వంతు బాధ్యతగా ఈ తరహా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన లేకపోవడంతో ఎంతో మంది అత్యవసర సమయాల్లో సైతం ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు ఈసందర్భంగా పలువురు సభ్యులు వారికి జరిగిన సమస్యలపై తెలపగా వాటికి పరిష్కార మార్గాలను తెలిపారు. కార్యక్రమంలో గుండు అప్పలరాజు, విఎస్ఎన్ మూర్తి, సత్యనారాయణ, పైడి రాజురెడ్డి, ప్రసాద్‌రావు నక్కాని అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పోర్టు అథారిటీ, ఎన్బిసిసి ఎంఓయూ



**విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

విశాఖపట్నం పోర్టు ఆధారిటీ , ఎన్బిసిసి పరస్పర అవగాహన ఒప్పంద పత్రాలపై శుక్రవారం సంతకాలు చేశారు పోర్టు తరపున చైర్‌పర్సన్ డాక్టర్ ఎం. అంగముత్తు ఎన్బిసిసి తరపున పిఎస్ రావు, జనరల్‌మేనేజర్ రిటైల్ సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా విశాఖపట్నం పోర్టు పరిధిలోని వివిధ భవనాలను ఆధునికరించే పనిని ఎన్బిసీసీ చేడుతుంది. సుమారు 30 కోట్ల రూపాయలతో భవనాల ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. భవనాలలోని స్థలాన్ని సరైన దిశగా వినియోగించుకోవడం ఉద్యోగులకు మంచి పని వాతావరణాన్ని కల్పించడం తద్వారా ఉద్యోగుల నైపుణ్యాన్ని వినియోగించుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ఆర్ ఎన్ హరికృష్ణ వేణు ప్రసాద్ ఇంజనీరింగ్ అడ్వైజర్‌లు పాల్గొన్నారు.

# ఇండస్ ఇండ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**విశాఖపట్నం అక్టోబర్ 14, ప్రభాతవార్త**



ఇండస్ ఇండ్ బ్యాంక్ సీతమ్మధార బ్రాంచి శనివారం ఎవిఎంజి హాస్పిటల్ వెనుక ఉన్న టవర్-సి అపార్ట్‌మెంట్ నందు ఇండియా పాకిస్తాన్ వన్డే మ్యాచ్ సందర్భంగా విజయం సాధించాలని అభినందనలు తెలుపుతూ పిల్లలు , పెద్దలతో కలసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ వన్డే ప్రపంచ కప్‌నకు ఇండస్ అండ్ బ్యాంక్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ కె ఎస్ రావు, స్వామి, అనిల్, సాయి లక్ష్మి తరుణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులు డా. ఉమామహేశ్వరరావుకు ప్రధాని మోదీ ప్రశంసలు



**విశాఖపట్నం అక్టోబర్ 14, ప్రభాతవార్త**

డాక్టర్ విఎస్ కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంస్కృత అధ్యాపకునిగా , జాతీయ సేవా పథకం అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ పోలా ఉమామహేశ్వర రావుపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. ఆయన పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు తగు సూచనలు చేసినందుకు ఆయనను హృదయపూర్వకంగా అభినందిస్తూ కళాశాలకు అభినందనల పత్రం పంపించారు. మీ భాగస్వామ్యం మీ పిల్లల భవిష్యత్తు పట్ల మాత్రమే కాకుండా మన యువతరం ఎదుర్కొనే అనేక శవాల పట్ల మీ చిత్తశుద్ధి ని ప్రతిబింబిస్తుంది తల్లిదండ్రులుగా మీ వల్ల పిల్లలు ప్రతి అవకాశాన్ని ఉత్తమంగా వినియోగించుకోవడానికి ప్రేరణ విశ్వసాన్ని పొందుతారని అని నేను అనుకుంటున్నానని ప్రధాని మోదీ ప్రసంసించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. విజయబాబు అధ్యాపకులు అభినందించారు. డాక్టర్ ఉమామహేశ్వరరావు జాతీయ సేవా పథకంలో అనేకమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవ్వడం వలన జాతీయ సేవా పథకంలో అనేకమైన అవార్డులు వాటితోపాటు ఏపీ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు 2023 కూడా తీసుకున్న ఉమామహేశ్వరరావుని పలువురు అభినందించారు.

# విశాఖ వ్యాలీ స్కూల్‌కు పురస్కారం

**ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**



విశాఖవ్యాలీ స్కూల్‌కు ఇండియా గ్రాండ్ స్కూల్ ర్యాకింగ్స్‌లో పురస్కారాలు లభించాయి. ఎడ్యుకేషనల్ వరల్డ్ ఇండియా సంస్థ జాతీయ వ్యాప్తంగా ఉన్న స్కూల్లో వివిధ అంశాలలలో సర్వే నిర్వహించి ర్యాంకులను ప్రతి ఏడాది ప్రకటిస్తుంది. అందులో విశాఖవ్యాలీ స్కూల్‌కు లీడర్ షిప్ విభాగంలో దేశవ్యాప్త 3వ ర్యాంకు, ఆంధ్రప్రదేశ్‌లో 1వ ర్యాంకు ప్రకటించింది. కో ఎడ్యుకేషన్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌లో టాప్ టెన్‌లో స్థానం సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం డిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వర్ ప్రభాకర్ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భాన్ని పురష్కరించుకుని శనివారం పాఠశాల కమిటీ చైర్మన్ , జిల్లా కలెక్టర్ మల్లికార్జున ప్రన్సిపల్ ఈశ్వరీ ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు
భీమిలి, ఆనందపురం, తగరపువలస, పద్మనాభం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 16-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9052142215


# సాహితీ వినీలాకాశంలో జాలాది స్థానం అజరామరం

**-ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్**

**జగదాంబ, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



సాహితీ వినీలాకాశంలో జాలాది స్థానం అజరామరమని ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. సినీ గేయ రచయిత, కళాప్రపూర్ణ స్వర్గీయ సాలాది రాజారావు 12వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం ఆర్కే బీచ్ రోడ్డులో ఉన్న జాలాది విగ్రహానికి ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జానపదంలోని సున్నితమైన శృంగారాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన జాలాది అని కొనియాడారు. పుణ్యభూమి నాదేశం నమోనమామి దేశ భక్తి గీతం రాసి కళాప్రపూర్ణ అందుకున్న జాలాది పద్దెనిమిది వందలకు పైగా పాటలు రాసి జన హృదయాల్లో నిలిచిపోయే కళామతల్లి ముద్దుబిడ్డ జాలాది అని కీర్తించారు. కార్యక్రమంలో జాలాది కుమార్తె డా.విజయ జాలాది, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ప్రజా గాయకుడు దేవీశ్రీ, సకసం కార్యదర్శి కె.లోకేశ్వరరావు, కళారంగ ప్రముఖులు, పి.శ్యాంసుందర్, స్తాన్‌రెడ్డి, నాంచారయ్యతోపాటు జాలాది కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత సాంకేతిక పరిజ్ఞానంతో విస్తృత అవకాశాలు

**-గీతం వర్సిటీ వర్క్‌షాప్‌లో నిపుణుల వెల్లడి**

**విశాఖపట్నం అక్టోబర్ 14, ప్రభాతవార్త**



వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగం వరకు ప్రతి రంగంలోనూ పర్యావరణహిత సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యత పెరుగుతోందని ఈ నేపథ్యంలో రానున్న సంవత్సరాలలో గ్రీన్ జాబ్స్ హరిత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరిశ్రమలకు ఉజ్వల భవిష్యత్తు ఉందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం జరిగిన వర్క్‌షాప్‌లో నిపుణులు అభిప్రాయాలు వెల్లడించారు. వర్క్‌షాప్‌ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కెఎస్ కృష్ణ మాట్లాడుతూ పెరుగుతున్న పర్యావరణ సమస్యల కారణంగా పరిశ్రమలు ఔషధ రంగం వ్యవసాయ రంగం హరిత సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిసారిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఈ మార్పు భవిష్యత్తులో పర్యావరణ నిపుణులకు విస్తృత ఉపాది మార్గాలతో పాటు స్వయంగా పరిశ్రమల స్థాపించే అవకాశాలను కల్పిస్తోందని అభిప్రాయపడ్డారు. గీతం పర్యావరణ శాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ టెక్నాలజీ స్టార్టప్‌లు ప్రత్యామ్నాయ ఇందన వనరులు సర్క్యులర్ ఎకానమీ సహజ వనరుల నిర్వహణ వంటివి నూతన ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయన్నారు. పట్టణ వ్యవసాయం మిద్దె పంటలు కొత్తతరం వ్యవసాయ నిపుణులను ఆర్థికంగా ఆకర్షిస్తున్నాయని తెలిపారు. పర్యావరణ శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సురేష్‌కుమార్ వాయు కాలుష్యంని నిరంతరం పర్యవేక్షించడానికి తగినంత మంది నిపుణుల అవసరం ఉందన్నారు. దేశంలో నీటి కాలుష్య తీవ్రతపై ప్రసంగించిన పర్యావరణ శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. కిరణ్మయి రెడ్డి 21శాతం వ్యాధులకు నీటి నాణ్యతాలోపాలే కారణమన్నారు. ఏటా 4లోల మంది బాలలు డయోరియా వంటి సమస్యలు ప్రమాణాలను ఏవిధంగా తెలుసుకోవచ్చునో వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. వేదవతి రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ అనీమా సునీల్ దధిచి, పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ సరిత, వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ విడిఎన్ కుమార్ అబ్బరాజు పాల్గొని ప్రసంగించారు.

# ఘనంగా 67వ ధమ్మచక్ర మహోత్సవం



**జగదాంబ, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

విశాఖ నగరంలోని బుల్లయ్యకళాశాల సమీపంలో గల డాక్టర్ బి.ఆర్.అంబేడక్కర్ భవనంలో 67వ ధమ్మచక్ర మహోత్సవాన్ని అధ్యక్షులు (ఎఎంఎస్),బిఎస్ఐ ఉత్తరాంధ్ర కన్వీనర్ బొడ్డుకళ్యాణరావు, ప్రధాన కార్యదర్శి జె.వి.ప్రభాకర్‌ల నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ప్రముఖ బుద్ధ సాహిత్య రచయిత బొర్రా గోవర్థన్ హాజరై డాక్టర్ బాబాసాహెబ్ జీవితవిశేషాలను లోతైన వివరాలతో తెలియచేసారు.అంబేడ్కర్ బౌద్ధ ధమ్మదీక్ష తీసుకోవడం, తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు, ధమ్మ పతాకావిష్కరణ, దమ్మదీక్ష, దమ్మప్రవచనం చేసారు. సభాధ్యక్షతవహించిన బొడ్డు కళ్యాణరావు మాట్లాడుతూ ఇది చాలా శుభదినం అని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగపూర్‌లో ఆరు లక్షల మందితో బౌద్ధాన్ని స్వీకరించడం ద్వారా పునరుజ్జీవం కలిగిందన్నారు.బౌద్ధమత స్వీకరణ అంటే అది కేవలం ఎస్సీ,ఎస్టీలకు చెందినదిగా భావించడం పొరపాటని భారదదేశ ప్రజలంతా ఆచరించాల్సిన స్వేచ్ఛా మార్గం ఇది అని అన్నారు. కార్యక్రమంలో విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షుల ఉపాసక గొందినవీన్, బిఎస్ఐ సెక్రటరీ ఉపాసక పెయ్యల సిద్దార్థ డా.పిడియస్‌పాల్ జాయింట్ సెక్రటరీ ఎఎంఎస్ బత్తుల ఔతమ్‌బాబు,తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన మ్యూజికల్ నైట్

**జగదాంబ, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**





రాగమయి సంగీత సంస్థ ఆధ్వర్యంలో శనివారం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సంస్థ అధ్యక్షురాలు కందర్పరాధ ఆధ్వర్యంలో 'చురాలియా హై తుమ్ జో దిల్ కో పేరిట హిందీ, తెలుగు మ్యూజికల్‌నైట్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ గాయనీ, గాయకులు ఎస్.సురేష్‌ఖన్నా, జ్యోతి, ఎమ్మెస్ మాధవ్, శైలజామీరాజ్,అభినయ్, సత్యశ్రీ, మెలోడి నారాయణ, షిత, ఫణీంద్ర, సమన్విత,నిషిత, ఆర్వీవి సత్యనారాయణ,తదితరులు పాడిన హిందీ, తెలుగు సినీ గీతాలు అందరిని అలరించాయి.కీబోర్డు సోమేశ్, రాంబాబు, తబలాతోకరుణప్రసాద్ అప్పలరాజ్, ప్యాడ్స్ బాబ్జి,కాంగో సిహెచ్‌వి సత్యనారాయణ, జాజ్ పైడిరాజు వాద్యసహకారం అందించారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టును వాకర్స్‌కు వివరించిన టిడిపి నేతలు



**జగదాంబ, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ జోన్1 మీడియా కో ఆర్డినేటర్ బైరెడ్డి పోతన్నరెడ్డి, 21వ వార్డు ఇన్‌చార్జి, తూర్పు నియోజకవర్గం యువత అధ్యక్షులు పీతల అవినాష్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఆరు గంటల డి బీచ్‌రోడ్డులో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి ఆర్కే బీచ్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహం వరకు వాకర్స్‌ను సి అందరికి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. ఈ తుగ్లక్ పరిపాలన జగన్‌చేస్తున్న నితీరును దగడుతూ ఒక్క ఛాన్స్ అంటు గద్దెనెక్కినీ జగన్ కక్ష సాధింపు చర్యలు చేయడం తప్పా, రౌూష్ట యోజనాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి చేసిందేమి లేదన్నారు. బాబుతో నేను అనే కరపత్రాలను ఈ సందర్భంగా అందరికి పంచిపెట్టారు.వాకర్స్ చంద్రబాబు అక్రమ అరెస్టునువ్యతిరేకిస్తు ఈ తమ మద్దతు తెలిపారు. మత్స్యకార నేత జివి,ఆమచంద్ర, గొలగాని పోలారావు, 19వ వార్డు కార్పొరేటర్ నూకరత్నం,నక్క కనకరాజు, బుగతసత్యనారాయణ, మద్దిల రాజశేఖర్, దువ్విస్వామి, గొలగాని పురుషోత్తం, గాలి అప్పలరెడ్డి, ప్పన్న, ఒమ్మి అప్పారావు, కామేష్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
మురళీనగర్ బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 0891-2546779

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 25-10-2023 బుధవారం సా. 4.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మురళీనగర్ బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరిత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 107416540000258 | కృష్ణ ప్రసాద్ బెహరా, చిరునామా: ధాత్రి ప్రొమోటర్స్ & డెవలపర్స్, పాస్‌పోర్ట్ ఆఫీసు బిల్డింగ్, విశాఖపట్నం-530007. | 85.00 గ్రాములు |
| 107416530000259 | | 32.00 గ్రాములు |
| 107416630000766 | | 67.00 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 25-10-2023 తేదీన ఉదయం 11.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "మురళీనగర్ బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది:14-10-2023 సం/- బ్రాంచ్ మేనేజర్

## జగనన్నది సేవా దృక్పథం - ఏ భేదం లేకుండా అభివృద్ధి ఆయన నైజం

### సంక్షేమంతో ముందుకు సాగుదాం.. జగనన్ననే మరో మారు గెలిపిద్దాం

### -గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



కొయ్యూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రజలకు సేవా చేయాలనే ఆలోచన ఉన్నవాళ్ళే నాయకులుగా రాణించగలుగుతారని అటువంటి లక్షణాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే ఉన్నాయని అందువల్లే ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో ఇంత అద్భుతంగా సేవలు అందించగలుగుతున్నారని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మఠం భీమ వరం గ్రామ సచివాలయం పరిధిలోని జోగులమామిడి, కాకులమామిడి, పుట్టకోట, పెదలంక, మం దపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై 132 గడపలు సందర్శించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని గణాంకాలతో సహా వివరించారు. గ్రామస్తులు తెలియజేసిన తాగునీరు, పాఠశాల సంబంధించిన సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కొయ్యూరు ప్రాంతం నుంచి రమేష్ అనే వ్యక్తి ఎటువంటి ఇబ్బందులు లేకుండా బీటెక్ కంప్లీట్ చేయడం అనేది నిజంగా శుభపరిణామం. ఇది మారు మూల గ్రామం అయి ఉండడం ఇప్పటికే కొత్తూరులో ఒక స్కూలు నడుస్తూ ఉండడం రహదారి సౌకర్యం కూడా లేకపోవడం వలన స్కూలు మంజూరు చేసే పరిస్థితి లేదని అందువల్ల ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థులకు ప్రత్యేకంగా విద్యా వాలంటీర్ నియమించే ప్రయత్నం చేస్తామన్నారు. ఆ విద్య వాలంటీర్ పని చేసేందుకు స్థానికులుగా డిగ్రీ, ఇంటర్ పూర్తి చేసిన వాళ్ళ వివరాలు తమకు అందజేస్తే వాళ్లను వాలంటీరుగా నియమించే విధంగా కలెక్టర్‌తో మాట్లాడతామని అన్నారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలని భాగ్యలక్ష్మి కోరారు. గత ప్రభుత్వంలో కనీసం ఒక్క పథకం కూడా ఈ గ్రామానికి రాని పరిస్థితులు చూసామని ఈరోజు ప్రతి గడపలోను అర్హత ఉన్న ప్రతి పథకాన్ని పొందగలుగుతున్నారని తెలిపారు. గతంలో పంచాయితీ కార్యాలయం వద్ద నిరీక్షిస్తూ పెన్షన్ తీసుకున్నటువంటి పరిస్థితి వివరించారు. ఈరోజు మరం భీమవరంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సచివాలయం, ఆ సిబ్బంది ఆధ్వర్యంలో మీ వాలంటీర్ మీ ఇంటికి వచ్చి సంక్షేమ పథకాలు అందిస్తున్నటువంటి గొప్ప వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని చెప్పారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జగన్ మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ ఏ విధంగా అండగా నిలిచారో ఇప్పుడు అదే మాదిరిగా అండగా నిలవాలని కోరారు. కొయ్యూరు మండలం నుంచి మఠం భీమవరం రావడానికి రహదారి సౌకర్యం లేదన్న విషయాన్ని ఈ కార్యక్రమం ముగిసిన వెంటనే కలెక్టర్ తో ప్రత్యేకంగా చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనుమతులకు సంబంధించి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తో కూడా ప్రత్యేకంగా మాట్లాడి అత్యవసరంగా రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు.

**తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం....**

తాగునీటికి సంబంధించిన సమస్య ఎంత తీవ్రంగా ఉందన్న విషయాన్ని ఇప్పుడు ప్రతి ఒక్కరు తెలియజేశారని ఆ సమస్య పరిష్కారానికి ఖచ్చితంగా కృషి చేస్తామని కానీ నీరు ఎక్కడి నుంచి తెచ్చుకోవాలన్న విషయాన్ని తెలియజేస్తే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సచివాలయ అధికారులు వచ్చి వారికి సంబంధించిన ప్రతిపాదన సిద్ధం చేసి వెంటనే తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని భాగ్యలక్ష్మి ఈ సందర్భంగా పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్‌లో రూ.30లక్షల వరకు నిధులు కూడా మంజూరయ్యాయని, రహదారి సౌకర్యం లేక రిగ్గు రావడం ఇబ్బందిగా ఉందని దానికి కూడా పరిష్కారం చూపే ప్రయత్నం చేద్దామని తెలిపారు.

**వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసుకున్న వారికి ఉచిత శిక్షణ...**

గ్రామంలో వంద రోజులు ఉపాధి హామీ పనులు పూర్తి చేసుకునేటువంటి యువత ఉన్నారని చెప్పారని వారికి వివిధ విభాగాలలో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసిందన్నారు. ఎలక్ట్రికల్, ప్లంబింగ్, టైలరింగ్, టీవీ మెకానిక్ తదితర పనులపై ఉచితంగా వసతి కల్పించి రోజుకు కొంత మొత్తంలో డబ్బులు కూడా ప్రభుత్వమే చెల్లించి శిక్షణ ఇస్తుందని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ శిక్షణ మూడు నెలల పాటు ఉంటుందని 26 వేల వరకు ఆ శిక్షణ సమయంలో స్టైఫండ్ కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ట్రైనింగ్ అనంతరం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని చెప్పారు. పాడేరుకి మఠం భీమవరంలో సెల్ టవర్ అందుబాటులోకి వచ్చిందని త్వరలో డిబ్బకోట, చింతలపాలెం, పీకొత్తూరులో సెల్ టవర్ నిర్మాణాలకు సంబంధించి సర్వే కూడా పూర్తి అయిందని అక్కడ కూడా త్వరలో ఏర్పాటు చేస్తారని చెప్పారు. మఠం భీమవరం పంచాయతీలో అదు పుట్టు త్వరలో నిర్మాణం కాబోతున్నాయని భాగ్యలక్ష్మి వెల్లడించారు. పలక జీడి నుంచి కాకుండా రోడ్డు ఫార్మేషన్ అయ్యేటువంటి వైజాగు నుంచి నిత్యావసర సరుకులు, ఆనాన్నపాడికి కావలసినటువంటి సరుకులు తెచ్చుకునేలా సౌకర్యం కల్పించాలని ప్రజలు వినతిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బి.సువర్ణ కుమారి, ఎంపిటిసి తమర్బ యాదవ్, ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అప్పన్న నూకరాజు, మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్, వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, బీసీ డైరెక్టర్ గాడి నాగమణి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రేగటి ముసలి నాయుడు, లిసర్గుంపులలి రమేష్, కోడా రాజబాబు, వైఎస్సార్ సిపి పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రేమల గంగాధర్, నేలపు సూరిబాబు, సోషల్ మీడియా కన్వీనర్లు గాడి అచ్చిరాజు, అల్లాడ నగేష్, సర్పంచ్ తుంగం సువర్ణ కుమారి, వైస్ సర్పంచ్ గొల్లోరి ముక్తమ్మ, గొల్లోరి జోగినాథ్, వైఎస్ఆర్సిపి నాయకులు రాంబాబు, సచివాలయ కన్వీనర్లు దొన్ను దొర, నూతన్ రాజు, రుక్మిణి వైఎస్ఆర్సిపి నాయకులు ముకుంద, నగేష్, దేవయ్య, త్రినాథ్ సచివాలయ కన్వీనర్ దామోదర్, మాజీ వైస్ సర్పంచ్ గణపతి, మాజీ సర్పంచ్ బాలు రెడ్డి, వార్డు మెంబర్ వెంకటరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు వెలుసరి రాజు, నాయకులు వీరన్న, వాలంటీర్ గణపతి, వైఎస్ఆర్సిపి నాయకులు సోమరాజు, కన్వీనర్ సరియా నూతన రాజు, వైఎస్సార్సీపీ నాయకులు కిముడు బలరాం, జర్రా నగేష్, గోవర్ధన్, గృహ సారథులు పాంగి రమేష్, సరియా సుబ్బారావు, జర్రా పాల్ ప్రసాద్, జర్రా జాన్ పాల్, సరియా రాంబాబు, సరియా పొన్ను, వైఎస్సార్సీపీ కార్యకర్తలు జగన్, జోషిబు మామిడి, యోహాన్, కృష్ణ, కిముడు కేశవరావు, పాంగి అమోసు, కాకరి పండయ్య, ముర్ల కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

ఎటపాక, అక్టోబర్ 14, ప్రభాతవార్త



చంద్రబాబు ఆరోగ్యంపై అసత్య ప్రచారాలు మానుకోవాలని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు మండల టీడీపీ కార్యాలయంలో శనివారం జరిగిన పత్రిక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడికి వెంటనే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు నిర్వహించి, హౌస్ అరెస్టులో ఉంచి రిమాండ్‌గా పరిగణించాలని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం ప్రమాదకరంగా ఉందని జగన్మోహన్ రెడ్డి సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి హేళనగా మాట్లాడడం సంస్కార హీనతను తెలియజేస్తుందని అన్నారు. సజ్జల కనుసైగలతో పనిచేస్తున్న పోలీస్ యంత్రాంగాన్ని తాము నమ్మకం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని చంద్రబాబుని ప్రజలకు దూరం చేయాలని కుట్ర చేస్తోందని దుయ్యబట్టారు. సుప్రీంకోర్టులో కేసు జరుగుతున్నందున చంద్రబాబు ఆరోగ్య కారణాల రీత్యా తక్షణమే ఆయనను మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో వైద్య పరీక్షలు నిర్వహించి, హౌస్ రిమాండ్‌కు అనుమతి ఇవ్వాల్సిందిగా సుప్రీం కోర్టును కోరుతున్నామని అన్నారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా కలుగజేసుకొని ఆయనకు కేంద్ర ప్రభుత్వ భద్రతా జెడ్ క్యాటగిరిలో హౌస్ రిమాండ్‌కు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్, కృష్ణ ఇంఛార్జి మాదినేని రాజేష్ తెలుగు యువత నియోజక వర్గ ఉపాధ్యక్షులు విజ్జగిరి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబిక అమ్మవారి అమావాస్య రోజు ప్రత్యేక పూజలు

యలమంచిలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి అమావాస్య రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం అమావాస్య సందర్భంగా నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న సమురాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు భారీగా భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రద ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రతినిధులు లక్ష్మీనారాయణ గంధం శివ, ఆడారి శంకర్రావు, నాగిరెడ్డి గణేష్, కె.శ్రీను, కె.శ్రీరాములనాయుడు భక్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుకు మెరుగైన వైద్యం అందించాలి : తెలుగుయువత డిమాండ్



గాజువాక అక్టోబర్ 14, ప్రభాతవార్త

స్కిల్ డవలప్మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్య మంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి నేటికీ 34రోజులు గడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికు ఏమి తెలియనట్లు డ్రామాలాడుతున్నాడని విశాఖ పార్లమెంటరీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటి రాజు మండి పడ్డారు. శనివారం గాజువాక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పెంటి రాజు మాట్లాడుతూ 14ఏళ్ల ముఖ్యమంత్రిగా, 14ఏళ్ళు ప్రతిపక్ష నాయకుడుగా సేవలందించి, 40ఏళ్ళు సుదీర్ఘరాజకీయ అనుభవం కల్గిన చంద్రబాబు నాయుడును అక్రమంగా రాజమండ్రి జైల్లో బంధించి జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేసారు. జైల్లో ఇబ్బందులకు గురి చేయడం వలన అనారోగ్యం పాలైన చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. నిర్దోషిగా తక్షణమే బేషరతుగా విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడుకు ఏమి జరిగిన ముఖ్యమంత్రి జగన్‌దే బాధ్యత అని అన్నారు. చంద్రబాబు ప్రాణానికి ఎటువంటి హాని కలిగిన రానున్న రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజవర్గ తెలుగు అధ్యక్షులు బలగా బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ముమ్మిడివరపు రాము, జిల్లా ఉపాధ్యక్షులు గంతకోరు శ్రీను, అధికార ప్రతినిధులు నంబారు సింహాద్రి, దాసరి గణేష్, పల్లా పెంటారావు తెలుగుయువత నాయకులు వియ్యపు నరేష్, చొప్ప నూకరాజు, అప్పలరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో 150 మంది కార్యకర్తలు చేరిక

యలమంచిలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గంలో రాంబిల్లి మండలం కొండదేవుల పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రంగాల నూకరాజు, వార్డు మెంబర్లు సూరడ దానయ్య, రంగాల అప్పారావు, మాజీ వార్డు మెంబర్ అండి బోయిన పార్వతి, ఒనము పార్వతి, అండి బోయిన శివ, అండి బోయిన లక్ష్మి, కొమ్మోజు లక్ష్మితో పాటు 150 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, సీనియర్ నాయకులు రవిరాజు, మండల ప్రధాన కార్యదర్శి లాలం తాతబాబు, యూనిట్ ఇంచార్జ్ ఎరిపిల్లి చిట్టిబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు గరికిన గోవిందు, మాజీ ఎంపీటీసీ శేఖర్ రాజు, నకర బోయిన రమణ, చెల్లూరి ఆనంద్, మాజీ ఎంపీటీసీ దేవుడు, సూరాడ రమణ,సహ దేముడు, కె గోపి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు : మండల టీడీపీ నాయకులు

ముంచంగిపుట్టు, అక్టోబర్ 14, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, చంద్రబాబు ఆరోగ్యంగా బయటికి రావాలని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తల ఆంజనేయ స్వామి ఆలయం ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా బయటికి రావాలని ప్రజాస్వా మ్యానికి ఇవి చీకటి రోజులని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దారుణమన్నారు. తెలుగు ప్రజల ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబుపై ఆధారాలు లేని కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దుర్మార్గమైన చర్య. ఇది ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి జరిగిన అవమానమని తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక ఆసహనంతో ఈ వైసీపీ జగన్ ప్రభుత్వం విధంగా అరెస్ట్ చెయ్యడం పిరికిపంద చర్యనని ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా అక్రమ అరెస్టును చేదించుకొని వస్తారని చంద్రబాబు మీద నింద వెయ్యడం సూర్యుని వెలుగుకి చెయ్యి అడ్డు పెట్టడమే అంటూ తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం తెలుగు ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి, చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని పాంగి శాస్త్రి బాబు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ గడ్డంగి రామమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్‌రాయ్, కిలగడ సర్పంచ్ కోడా శివ శంకర్, రంగభయాలు సర్పంచ్ కిల్లో ధనియా, టీడీపీ సీనియర్ నాయకులు నిలకంఠ పాత్రో, సామల బాబూజీ, రఘూపతి పడల్, కిల్లో లైకోన్, కూడా సుబ్రహ్మణ్యం, రఘునాథ్, నైకం గోపాల్, గంపరాయి గంగాధర్, భోగడాయిత గోపాల్, చెండా గోపాల్, నాగేశ్వరరావు, ముకుంద పడల్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శీతల గ్లూకోజ్ సేవించిన మహిళకు అస్వస్థత

### తూతుమంత్రంగా అధికారుల తనిఖీలు....

ముంచంగిపుట్టు, అక్టోబర్ 14, ప్రభాతవార్త







ముంచంగిపుట్టు మండల కేంద్ర గ్రామంలో నివాసం ఉంటున్న సర్ని లక్ష్మీ అనే మహిళ శనివారం పోలీస్ స్టేషన్ కూడలి సమీపంలో గల అందవరపు మోహన్ అను కిరాణా షాప్ వద్ద టాటా గ్లూకోజ్ డ్రింక్స్ ను కొనుగోలు చేసి ఇంటికి తీసుకుని వెళ్లింది. అనంతరం టాటా గ్లూకోజ్‌ను ఓపెన్ చేసి సేవించింది. అనంతరం మండల కేంద్రంలో వారపు సంత కావడంతో నిత్యావసర సరుకులు కొనుగోలు చేసేందుకు లక్ష్మీ సంతకు వెళ్లింది. సరుకులు కొనుగోలు చేస్తున్న సమయంలో తీవ్ర అస్వస్థతకు గురై ఆకస్మాత్తుగా మొహం తిరగడం, వాంతులు, విరోచనాలు కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక సిహెచ్సికి తరలించారు. అనంతరం లక్ష్మిని వైద్యసిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి పాయిజన్ తీసుకున్నట్లు వైద్యులు గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించారు. దీంతో ప్రాణాపాయం నుండి లక్ష్మి బయటపడింది. లక్ష్మిని ఇంటికి తీసుకు వెళ్లాగా గంట తర్వాత ఆమె మరల అస్వస్థతకు గురవడంతో వైద్యసిబ్బందిని సంప్రదించి ఇంటిలోనే వైద్య సేవలు అందించారు. కుటుంబ సభ్యులు లక్ష్మి సేవించిన టాటా గ్లూకోజ్ బాటిల్స్‌ను పరిశీలించగా అవి రెండు నెలల ముందే కాలం చెల్లినట్లు గుర్తించారు. భార్య లక్ష్మికు ఏ సమయంలో ఏమి జరుగుతుందో భయాందోళనకు గురవుతున్నామని, తమ పిల్లలు సేవించి ఉంటే మరోలా ఉండేదని, ఆమె భర్త సురేష్ స్థానిక విలేకరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

**తూతుమంత్రంగా అధికారులు తనిఖీలు....**

కిరాణా దుకాణాల్లో జోరుగా కాలంచెల్లిన సరుకులు, సీతాలపానియలు విక్రయిస్తూ వ్యాపారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అభం శుభం తెలియని ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కాలం చెల్లిన సరుకులు, డ్రింక్స్ విక్రయాలు చేసుకొంటూ వ్యాపారులు అందినకాడికి దోచుకుంటూ యథేచ్ఛగా సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో వాటర్ బాటిల్స్, పుచ్చిపోయిన ధన్యాలు, పిజ్జా డ్రింక్ బాటిల్స్ ఇలా ఒకటి కాదు రెండు కాదు. నిత్యం ప్రజల ఆరోగ్యాలు హరించేలా కాలం చెల్లిన సరుకులు అంటగడుతూ ప్రజల ప్రాణాలతో వ్యాపారులు చెలగాటం ఆడుతున్నారు. ఇంత జరుగుతున్నప్పటికి సంబంధిత అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తుండటం వ్యాపారులతో అధికారులు కుమ్మకై తూతుమంత్రంగా తనిఖీలు చేపడుతు చేతులు దులుపుకొంటున్నారనే ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలం చెల్లిన సరుకులు, డ్రింక్స్ విక్రయాలు అదుపు చేసి, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని మండలవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ దుర్గా నవరాత్రులు మహోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

గాజువాక, అక్టోబర్14,ప్రభాతవార్త



గాజువాక పాతకర్నవానిపాలెం బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయంలో శనివారం శ్రీ పెంటమాంబ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా నవరాత్రులు మహోత్సవాల గోడపత్రిక కేఎన్ఆర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ పెదగంట్యాడ జంక్షన్‌లో నేటి నుంచి విజయ దశమి వరకు దేవీ నవరాత్రుల పూజలు జరుగుతాయని అన్నారు. భక్తులు దుర్గాదేవి మాలధారనతో తొమ్మిది రోజులపాటు పూజలు హోమాలు చేస్తారని అన్మారు. తొమ్మిది రోజులు తొమ్మిది రూపాల్లో భక్తులకు అమ్మవారి దర్శనం ఉంటుందని అన్నారు. పలు సేవా,సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. నిర్వాహక కమిటీ ప్రతినిధులు అచ్చిరెడ్డి, ధర్మా రెడ్డి, అరుణ్ సంతోష్ రెడ్డి, మనోహర్, కృష్ణ, వంశీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కండిపిల్లి వీధిలో ఘనంగా అన్నసమారాధన


గాజువాక, అక్టోబర్ 14,ప్రభాతవార్త



కండిపిల్లి వీధిలో విజయదుర్గ అమ్మవారి ఆలయం 10వ వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ హైకోర్టు న్యాయవాది అండి బోయిన లక్ష్మీ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథి అండి బోయిన అప్పారావు లక్ష్మీలకు అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అండిబోయిన లక్ష్మీ మాట్లాడుతూ కండిపిల్లి వీధిలో విజయదుర్గ అమ్మవారి ఆలయం కమిటీ సభ్యులు గుడి ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసి పలు గ్రామాల నుండి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదములు అందించడం జరుగుతుందని, అంతేకాకుండా దేవి నవరాత్రులను తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలలో అమ్మవారిని అలంకరించి ఘనంగా పూజలు హోమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విజయదుర్గ అమ్మవారు కోరిన కొరుకుల తీర్చే కల్ప తరువుఅని, అమ్మవారి దయ వలన చుట్టుపక్కల గ్రామవాసులు అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు. ఈ చల్లని తల్లి దయ ప్రతిభక్తులపైన ఉంటుందని,ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించి ఇంత ఘనంగా సత్కరించిన కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లావణ్య, శివప్రసాద్,రాము,ఆలయ ధర్మకర్తలు, తెప్పలు దుర్యోధన లక్ష్మి,వాసి శెట్టి వెంకటేశ్వరరావు, చిన్నిపిల్లి తమ్మారెడ్డి, పాతూజు త్రినాధ రావు, కండిపిల్లి సత్యనారాయణ, కండిపిల్లి వెంకటరమణ,సంఘ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కు లీగల్ సెల్ అధ్యక్షులు రత్నరాజు పుట్టినరోజు శుభాకాంక్షలు

అరకులోయ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అరకులోయ ఇంచార్జ్, మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు రత్నరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యం ఇటీవల కొంత మేరకు క్షీణించడంతో మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండిపోయారు. అంతేకాకుండా తన జన్మదిన వేడుకలకు దూరంగా ఉన్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తమ నాయకుడు చంద్రబాబు ఆరోగ్యం కుదుట పడాలని కోరుతూ స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అయితే లీగల్ సెల్ అధ్యక్షులు రత్నరాజు నేతృతంలో టిడిపి నాయకులు, పలువురు కార్యకర్తలు మాత్రం కిడారికి జన్మదినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కిడారి మాట్లాడుతూ తనకు తన జన్మ దినోత్సవం వేడుకలు ముఖ్యం కాదని, చంద్రబాబు నాయుడు ఆరోగ్యమే ప్రధానమని, అందుకే ఈ తన పుట్టినరోజు వేడుకలను జరుపుకోలేదని స్పష్టం చేశారు.

## పారిశుధ్య కార్మికుల యోగక్షేమాలపై ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆరా

### చిరు వ్యాపారులు, కార్మికులకు ఆప్యాయతతో పలకరింపు



అరకులోయ, అక్టోబర్ 14, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం పరిధిలో గిరి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న స్థానిక శాసనసభ్యులు చెట్టి పాల్గుణ నిరంతరం ప్రజల మధ్యనే గడుపుతున్నారు. దీనిలో భాగంగానే శనివారం వేకువ జామున అరకులోయ ప్రధాని రహదారిలో కలియ తిరుగుతూ చిరు వ్యాపారులు, ప్రజలను పలకరిస్తూ, వారితో ప్రేమగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పారిశుధ్య కార్మికుల యోగక్షేమాలపై ఆరా తీశారు. సాధారణ పౌరుడిలా ప్రధాన రహదారి లో నడుచుకుంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరించి, వారి సమస్యలను తెలుసుకుంటూ అందరి అభిమానాన్ని చూరగొన్నారు. కాగా జగనన్న నేతృత్వంలో గిరిజన అభివృద్ధి తన ధ్యేయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసన కార్యక్రమం

పీఎం పాలెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తు విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అదేశాల మేరకు విశాఖ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ఆఫీస్‌లో జరుగుతున్న నిరసన కార్యక్రమం భాగంగా తూరుపు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్ఎల్‌సి దువ్వరపు రామారావు, దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త గండి బాబ్జి, విశాఖ జివిఎంసి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్, పార్లమెంటరీ ఉపాధ్యాయులు, కార్యదర్శులు, రాష్ట్ర నాయకులు, భీమిలి నియోజకవర్గం 5వ, 7వ, 8వ వార్డులు నాయకులు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాసి అప్పలరాజు, రాష్ట్ర నాయకులు మొల్లి లక్ష్మణరావు, విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రదానకార్యదర్శి నాగోతి శివాజీ, భీమిలి నియోజకవర్గం బీసీ అధ్యక్షులు నమ్మి శ్రీనివాస్, భీమిలి నియోజకవర్గ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి జెపి రాజు, జిల్లా నాయకులు బి.దొరబాబు, వాసుపల్లి బండయ్య, దాడి వెంకటేశ్వరరావు, రామపాత్రుని సురేష్, కలిగ కిషోర్, హేమంత్, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ భరద్వాజ్‌కు సన్మానం

నక్కపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



ప్రముఖ ఛెస్ట్ వైద్య నిపుణులు డాక్టర్ సాయి భరద్వాజ్‌ను శనివారం ఉపమాక దుర్గాభవానీ పీఠం గురుభవానీ దవరసింగి రాంబాబు శనివారం సత్కరించారు. పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలకు శ్వాసకోశ, ఆస్మా, ఊపిరితిత్తుల సంబంధించి వ్యాధులతో బాధపడేవారు అత్యవసర సమయంలో విశాఖ వంటి దూరప్రాంతాలకు వెళ్లకుండా తునిలో డాక్టర్ భరద్వాజ్ విశేషమైన వైద్య సేవలందిస్తున్నారని గురుభవానీ రాంబాబు చెప్పారు. పాయకరావుపేట పట్టణానికి ఆనుకుని తునిలో పలమనాలజీ సేవలను అందిస్తున డాక్టర్ భరద్వాజ్ను అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రంతో గురుభవానీ రాంబాబు సత్కరించారు.



## ఉపమాక వెంకన్నకు ప్రత్యేక పూజలు

నక్కపల్లి, అక్టోబరు 14, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం మహాలయ అమావాస్య సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. తెల్లవారుజామున కొండపై వున్న స్వామి నిజరూపానికి ఆలయ అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు పంచామృతాభి షేకం నిర్వహించి, ప్రత్యేక అలంకరణ చేశారు. కింద ఆలయంలో క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి, ఉభయ దేవేరులతో కూడిన స్వామి వారికి ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు పీసపాటి శేషాచార్యుల, భాగవతం సాయి గోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నలుమూలల నుంచి అనేక మంది భక్తులు ఆలయానికి వచ్చారు. దాతల సహకారంతో శనివారం మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

## శ్రీ దేవీ నవరాత్రుల మహోత్సవాలు గోడ పత్రికను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం

మాడుగుల, అక్టోబరు14, ప్రభాతవార్త



ఈ నెల 15 నుంచి 23 వరకు మాడుగులలో దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీదేవి ఆలయ కమిటీ వారు తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువలోని స్వగృహంలో శనివారం ఆవిష్కరించారు. నవరాత్రి మహోత్సవాలు విచ్చేసే భక్తులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ వారికి మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఛైర్మన్ శ్రీనాథ్ శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు బొమ్మిశెట్టి శ్రీనివాస్, కమిటీ కోశాధికారి ఏఎన్‌వి ప్రసాద్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ కక్ష సాధింపులతో చంద్రబాబుకి అనారోగ్యం

### మాడుగుల టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు

మాడుగుల, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రభుత్వ కక్షసాధింపులకు తోడు, జైలు అధికారులు చంద్రబాబుకి కనీస సౌకర్యాలు కూడా కల్పించనందునే ఆయన ఆరోగ్యం ప్రమాదకరంగా మారిందని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ 73ఏళ్లున్న వ్యక్తి, ఆయనచుట్టూ అపరిశుభ్ర వాతావరణం కల్పించి, ప్రభుత్వమే కావాలని ఆయన్ని ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే చంద్రబాబు వ్యక్తిగత వైద్యుల్ని జైల్లోకి అనుమతించి, వారితో ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలానే చంద్రబాబుని వెంటనే కేంద్రప్రభుత్వ వైద్యసంస్థకు తరలించి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు. వైద్యసేవలు పొందడం చంద్రబాబు హక్కని జైలు నిబంధనలే చెబుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగి వ్యవహరించాలన్నారు. క్షీణించిన చంద్రబాబు ఆరోగ్యం పై వెంటనే రాష్ట్ర గవర్నర్ స్పందించాలని, రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ఆరోగ్యంగా ఉండటం, క్షేమంగా బయటకు రావడమే ముఖ్యమని అన్నారు. ఈ ప్రభుత్వం చంద్రబాబు విషయంలో ఎంత మూర?ంగా వ్యవహరిస్తే, అంతగా నష్టపోతుందని అన్నారు. చంద్రబాబుకి చిన్న అపకారం జరిగినా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాధ్యుడవుతారని పైలా అన్నారు.

## ఆర్లి గ్రామంలో దేశం ప్రజావేదిక

మాడుగుల, అక్టోబర్ 14, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం,కే కోటపాడు మండలం, ఆర్లి గ్రామంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి ప్రజావేదిక కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జి పివిసి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ జగన్ రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదు ప్రజా క్షేత్రంలోని తేల్చుకుంటాం అన్నారు. ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థలన్నీ అడ్డపెట్టుకొని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులతో రాజకీయా కక్ష సాధిస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్మెంట్, ఇన్నర్ రింగ్‌రోడ్, ఫైబర్ గ్రిడ్, అంటూ ఒకదాని తర్వాత మరో కేసులు పెడుతున్నారు అన్నారు. కానీ జగన్ రాజకీయ కక్షతోనే దాన్ని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారన్నారు. ఇందులో ఎలాంటి అవినీతి జరగకుండా కేవలం రాజకీయ కక్ష దురాలోచనలతో అక్రమ కేసులు మోపుతున్నారు. ఈ వైసీపీ పాలనలో నేరస్తులు బయటి తిరుగుతున్నారు, నిరపరాదులు చెరసాలలో ఉంటున్నారు. అనకాపల్లి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కసిరెడ్డి అప్పల నాయుడు, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇంఛార్జి జురెడ్డి రాము, ఎక్స్ సర్పంచ్ రొంగలి అప్పలనాయుడు, బోలెం అక్కన్న పాత్రుడు, నారాయణ మూర్తి, దొరబాబు, వంటకు శ్రీను, సీరంరెడ్డి రెడ్డి, దేముల్లు, నాగిరెడ్డి అప్పలనాయుడు, ఏటా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పరిచయ వేదిక కార్యక్రమంలో అంగూరి



నక్కపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి సూచన మేరకు జనసేన పరిచయ వేదిక కార్యక్రమంలో కోటవురట్ల మండలం కొడవటిపూడి గ్రామం నందు జనసేన నాయకురాలు, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివకుమారి జన సైనికులు, వీర మహిళలతో కలిసి పలు కార్యక్రమాలు పాల్గొన్నారు. ప్రతి ఇంటి మీద జనసేన పార్టీ జెండా ఎగరాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ప్రమాదవసాత్తు కాలువలో పడి బాలుడు దుర్మరణం

గాజువాక, అక్టోబర్ 14,ప్రభాతవార్త



ప్రమాదవసాత్తు కాలువలో పడిన మూడేళ్ల బాలుడు దుర్మరణం చెందాడు. మల్కాపురం పోలీస్ స్టేషన్ దరి ఆంధ్ర స్టీల్ ఏకె కార్పొరేషన్ కాలనీలో ఈ విషాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 40వ వార్డ్ మల్కాపురం పోలిస్టేషన్ పరిధి ఎకేసి కాలనీలో నివాసం ఉంటున్న పెంటకోట వరలక్ష్మి కుమారుడు లేకాంక్ష(4)తో నివాసం ఉంటుంది. భర్త చనిపోవడంతో కూలి పనులు చేసు కుంటూ జీవిస్తుంది. శనివారం కుమారుడు లేకాంక్ష(3) అంగన్వాడీ కేద్రం కెళ్ళి సాయంత్రం తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన తల్లి గాలించగా మార్గమధ్యలో కాలువలో బాలుడు మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యిం ది. విషయం తెలుసుకున్న మల్కాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కెజిహెచ్‌కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మల్కాపురం పోలిస్టేషన్ సిఐ పర్యవేక్షణలో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, పూర్తి వివరాలు తెలియవలసి ఉందని పోలీసులు తెలిపారు.

## కాయలను దసర పండుగ మహోత్సవానికి ఆహ్వానం పలికిన సాడి పద్మ

విశాఖపట్నం అక్టోబర్ 14, ప్రభాతవార్త

విశాఖ సీతమ్మధార ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి ఆఫీస్ వద్దకు విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి కాయల వెంకటరెడ్డి ని సాధరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో రేసపువానిపాలెం శ్రీ భూలోకమాత దేవి నవత్రాలు గ్రామ కమిటి శ్రీ శాంతి స్వరూపిణి దుర్గాదేవి శరన్నవరాత్రులు ఆలయ కమిటీ గాంధీ నగర్ వద్ద శ్రీదేవి నవరాత్రులు లక్ష్మీ యూత్ అసోసియేషన్ , 24వ వార్డు గ్రామస్తులు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాలయ వెంకటరెడ్డిని ఆహ్వానించడం జరిగింది ఈకార్యక్రమంలో సాడి కేశవరెడ్డి, మండల ఇంచార్జి కర్రి మురళీకృష్ణ రెడ్డి మజ్జి ఉమామహేశ్వరరెడ్డి బేరి గురునాథ్ రెడ్డి బాజి రేసలపు జగదీష్ రెడ్డి మోహన్‌రెడ్డి, గుప్తా ప్రసాద్, రాజేశ్, ట్రావెల్స్ రెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అలజడి సృష్టించేందుకే ...

7వ పేజీ తరువాయి..

డ్రామాలు పార్టీ నాయకులు ప్రజలు గమినిస్తూనే ఉన్నారన్నారు. ఈ మేరకు చంద్రబాబు ఆరోగ్యపరిస్థితిపై జైలు అధికారులు నివేదికలు చేసిన అధికారిక నివేదిక సోషల్ మీడియాలో పోస్టు చేశారు. చంద్రబాబుకు జైల్లో ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయన్నారు. ప్రత్యేక గది కేటాయించి, ఇంట్లో వండిన ఆహారం మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. బాబు ఆరోగ్య పరిస్థితిని ముగ్గురు డాక్టర్లు రోజుకు మూడు సార్లు తనిఖీ చేస్తున్నారన్నారు. ఎనిమిది మంది సెక్యూరిటీ సిబ్బంది కాపలా కాస్తున్నారన్నారు. చంద్రబాబు పూర్తిగా ఆరోగ్యంగా ఉండేందుకు జైలు అధికార్లు అన్ని రకాల చర్యలు చేపడుతున్నారన్నారు. ప్రజలు సంతృప్తి ప్రామాణికంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు విజయసాయి రెడ్డి తెలిపారు. అనారోగ్య బాధితులకు వైద్యపరంగా చేయిపట్టుకొని నడిపించాలని, చెకప్‌లు, శస్త్ర చికిత్సలు, మందులు అన్నింటా అండగా నిలవాలని, అలాగే ఆరోగ్యశ్రీని వినియోగించుకోవడంపై అవగాహన కల్పించాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఆయన తెలిపారు.

## ఇజ్రాయిల్ పై హమాస్ దాడుల తర్వాత రెండు అమెరికా, ఐరోపా ఖండాల్లో దేశాల్లో యూదులపై పెరుగిపోతున్న దాడులు విద్వేషం : ఎంపీ విజయసాయిరెడ్డి

భారతదేశంలో కులవిద్వేషాలు మత ఘర్షణలు తరచు జరుగుతాయని వివిధ సామాజిక వర్గాల మధ్య సామరస్యం తక్కువని పాశ్చాత్య దేశాల మేధావులు పాత్రికేయులు ఎప్పటి నుంచో వ్యాఖ్యానిం చడం చూస్తూనే ఆన్నాం. ఇండియాలో అప్పుడప్పుడు మతవిద్వేషాలు కొన్ని ప్రాంతాల్లో కులాల మధ్య కుమ్ములాటలు నిజమేకాని ఐరోపా దేశాలు ఇందుకు మినహాయింపు కాదని తాజా ఘటనలు నిరూపిస్తు_న్నాయి గతంలో అంటే 20001 సెప్టెబర్ 11న ఆల్ కాయిదా అనే ఇస్లామిస్ట్ తీవ్రవాద సంస్థ న్యూయార్క్ నగరంలోని ట్విన్ టవర్స్‌పై వైమానికి దాడి చేసి వాటిని కూల్చేసింది. ఇంకా ఆమెరికా రక్షణ శాఖ ప్రధాన కార్యాలయం పెంటాగాన్ భవనాలపై కూడా అదే సమయంలో దాడికి ప్రయత్నిపంచింది. అమెరికా డొమెస్టిక్ విమానాలను దారి మళ్లించి వాటితో వరల్డ్ ట్రేడ్ సెంటర్ జంట టవర్లను ఢీకొట్టిన ఆల్ కాయిదా యువకులు ఎక్కువ మంది అరబ్బులు కావడంతో ఆమెరికాలో అరబ్బులపైన అరబ్బుల మాదిరగా కనిపించే ఇరానియన్లు, సిక్కులు, సహా ఉత్తరాది భారతీయులపైనా జేనం కొందరు దాడులు చేసి గాయపరిచారు గొప్ప ప్రజాస్వామ్య దేశంగా పరిగణించే ఆమెరికాలో కూడా ఇండియాతో పోల్చితే జాతి విద్వేషాల ఫలితంగా చెలరేగే హింస ఎక్కువే ఇటీవల పాలస్తీనా అరబ్బుల దర్భర జీవన పరిస్థితిలు అనే అంశాల కారణంగ గాజా స్ట్రిప్ లోని హమాస్ అనే తీవ్రవాద సంస్థ ఇజ్రాయెల్ లోకి వేలది రాకెట్ల వర్షం కురిపించింది తర్వాత ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) గాజా స్ట్రిప్ పై ప్రతీకార దాడులు జరపడంతో మొత్తం మీద దాదాపు నాలుగువేల మందికి పైగా మరణించారు యూదులు నివసించే ప్రాంతాలపై హమాస్ దాడులు వందకు పైగా ఇజ్రాయెల్ యూదులను కిడ్నాప్ చేసి గాజా ప్రాంతంలోకి తీసుకురావడం వంటి ఘటనల గురించి తెలిశాక ఐరోపా దేశాలు అమెరికాలోని స్థానిక యూదులపై దాడులు పెరుగుతున న్నట్లు వార్తలోస్తున్నాయి. ఇజ్రాయెల్ లో కన్నా అమెరికాలోనే యూదులు ఎక్కువ యూదు వ్యరిరేకతా ఎక్కువే ఇజ్రాయోలలోని 71లక్షలమందితో సహా ప్రపంచ వ్యాప్తంగా కోటీ 40లక్షల మంది యూదులున్నారు. ఒక్క అమెరికాలోనే ఇజ్రాయెల్ కన్నా ఎక్కువగా ంటే 76లక్షల మంది యూదులనున్నారు. జుడాయిజం అనేమంతం యూదు జాతి సమ్మిళితమై ఉండే ఈ యూదులు ఎక్కడున్నా మిగిలిన వారితో పోల్చితే సంపన్నులు వారిలో అపర కుబేరులు మేధావులు శాస్త్రవేత్తలు ఎక్కువ ఈ కారణంగా సహజంగానే పాశ్చాత్య ప్రపంచలో యూదులపై దాడులు తరచు జరుగుతూనే ఉంటాయి దీన్నే ఇంగ్లీష్ లో యాంటీ సెమిటిజం అంటారు.దాదాపు వందేళ్ల క్రితమే జర్మనీలోని స్థానిక జర్మన్లలో అక్కడ తరతరాలుగా జీవిస్తున్నా యూదులపై అసూయాద్వేషాలుంటేవి దీన్ని అసర చేసుకుని నియంత అడాల్ఫ్ హిట్లర్ లక్షలాది మంది జ్యూస్ ను అక్కడ ఊచకోతకోయిం చాడు వారి కోసం ప్రస్తుత ఇజ్రాయెల్ పాలస్తీనా ప్రాంతంలో ప్రత్యేక దేశం 1948 మేలో ఏర్పాటు చేశారు తర్వాత యూదు వ్యతిరేకత తగ్గింది. గాని ఉత్తరాదిలోని కొన్న ప్రాంతాల్లో చరిత్రకంగా పరిస్థితులు కారణంగా ముస్లింలంటే కాస్త వ్యతిరేకత అనుమానాలు, ఉన్నట్టే అమెరికా ఐరోపా దేశాల్లో కూడా యూదు వ్యతిరేకతతో ఈ జాతివారిపై దాడులు అప్పుడప్పుడూ జరుగుతూనే ఉన్నాయి. ప్రపంచలోగాని కొన్ని దేశాల్లోగాని కొన్ని మతాలు లేదా జాతుల ప్రజల మధ్యవిద్వేషాలు పూర్తిగా సమసిపోవడానికి సమయం పడుతుంది ఈలోగ హింసాత్మక దాడులు జరగకుండా ప్రభుత్వాలు పౌర సమాజంలోని సంస్థలు తగిన చర్యలు తీసికోవడం అత్యవసరం ఈనెల ఆరంభంలో యూదులు చెప్పుకోదగ్గ సంఖ్యలో ఉన్న జర్మనీ ఫ్రాన్స్స వంటి దేశాల్లో యూదు జాతివారిపై దాడులు ఎక్కువయ్యా యని వార్తలోస్తున్నాయి. అదీకాగ గత పాతికేళ్ళుగా పశ్చిమాసియా దేశాల రాజకీయ సంక్షోభం ఫలితంగా ఈ పారిశ్రామిక ఐరోపా దేశాల్లోకి ముస్లిం అరబ్బులు పెద్ద సంఖ్యలో వచ్చి స్థిరపడడం జరిగుతోంది క్రైస్తవ సమాజంలో యూదులపై తరతరాలుగా ఉన్న అనుమానాలు వలసవచ్చి స్థిరపడిన ముస్లిం అరబ్బుల్లో ఉన్న యూదు విద్వేషాల కారణంగా ఇప్పుడు ఇంగ్లండ స్పెయిన్ పోర్చుగల్, జర్మనీ ఫ్రాన్స్‌లో యూదులపై దాడులు ఎక్కువయ్యాయి వెంటనే ఈ దాడులు నిలిపవేయడానికి అక్కడి ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకుంటున్నాయి. ప్రపంచీకరణ ఫలితంగా అన్ని జాతులు మతాలు దేశాల ప్రజలు అన్ని దేశాలకు ఉపాధి కోసం వెళ్ళి స్థిరపడుతున్న కారణంగా హమాస్ దాడి వంటి సంఘటనలు జరిగినప్పుడు పైన చెప్పిన విద్వేషాలు తాజాగా రగులుకోవడం సర్వసాధారణమైపోయింది. వాటిని నియంత్రించడమే తక్షణ కర్తవ్యంగా అందరూ భావించాలి.

## నగరంలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన నగర మేయర్, కమిషనర్లు

విశాఖపట్నం అక్టోబర్ 14, ప్రభాతవార్త

విశాఖ నుంచి అతి త్వరలో రాష్ట్ర పరిపాలనను కొనసాగించనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అక్టోబర్ 16న విశాఖ నగరానికి వివిధ కార్యక్రమాల ప్రారంభోత్సవాలను విచ్చేయుచున్నందున నగర పర్యటన ఏర్పాట్లలో ఎంటువంటి ఆటంకాలు కలగకుండా తగిన చర్యలను చేపట్టాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె ముఖ్యమంత్రి నగర పర్యటన కార్యక్రమాలలో భాగంగా ప్రారంభోత్సవం కానున్న ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ పరిశీలనలో మధురవాడ ఐటి సెజ్ హిల్ 3నందు ఏర్పాటు చేసిన హెలిపాడ్ పరిసరాలను ఆ సమీపంలోని జీవీఎంసీ బీచ్ క్లీనింగ్ మిషన్లను ప్రారంభోత్సవానికి సిద్ధం చేస_న్న ప్రదేశాన్ని హిల్ 2 లో గల ఇన్ఫోసిస్ కార్యాలయానికి వెళ్లే రహదారిలో పరిశుభ్రతతో అందంగా తీర్చిదిద్దే చర్యలను చేపట్టవలసినదిగా కమిషనర్ మేయర్ కు వివరించారు. అనంతరం ఇన్ఫోసిస్ కార్యాలయంలో సీఎం ప్రారంభోత్సవ ప్రదేశాన్ని ప్రసంగించేస్టేజీలను కార్యాలయ అంతర్భాగాలను కమిషనర్ మేయర్ కు చూపించి వివరించారు. ఈ పరిశీలన అనంతరం మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రారంభోత్సవం చేయనున్నందున సంబంధిత ఏర్పాట్లు సరిహారా పరిశుభ్రత భద్రతతో కూడిన చర్యలతో ఎటువంటి ఆటంకాలు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలని కార్యాలయ ప్రతినిధులకు మేయర్ సూచించారు. తర్వాత ముఖ్యమంత్రి పర్యటన బీచ్ తీర ప్రాంతాలకు రానున్నందున నగరంలో బీచ్ తీర ప్రాంతాల్లో వ్యర్థాలు లేకుండా నిత్యం రోడ్లను పరిశుభ్రతతో పచ్చదనంతో అందంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కమిషనర్ కు మేయర్ తెలిపారు. విశాఖ నగరం అందాలకు ప్రఖ్యాతిల్లగా సూచించేలా విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధిపరిచే బాధ్యత జీవీఎంసీ యంత్రాంగంపై ఉన్నదని మేయర్ అధికారులకు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు డాక్టర్ వి సన్యాసిరావు, రెండవ జోనల్ కమిషనర్ కె కనకమహాలక్ష్మి, ప్రధాన వైద్యాధికారి బి నరేష్‌కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ సునీత పర్యవేక్షక ఇంజనీర్ శాంతిరాజు, ఎ ఎం ఓ హెచ్ డాక్టర్ కిషోర్ వైసీపీ నాయకులు గొలగాని శ్రీనివాస్, ఇన్ఫోసిస్ ఇ న్ఫ్రాస్ట్రక్చర్ హెడ్ ఎంఎల్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రైతులకు...

7వ పేజీ తరువాయి..

కావాలని ముందుగా స్వాగతం పలికింది మేమేనన్నారు. నామినేటెడ్ పదవుల్లో రెడ్లకే వైసిపి పార్టీ ప్రాధాన్యత నిచ్చిందన్నారు. అయితే ఒక బస్‌స్టాప్ కడితే కూలిపోతున్న రోజుల్లో ఇక్కడ రాజధాని రావడం అంటే విడ్డూరంగా ఉందన్నారు.విశాఖ ప్రశాంత వాతావరణాన్ని పాడుచేయటంలేదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా వైసిపి నేతల కుంభకోణాలు కనిపిస్తున్నాయి అన్నారు. రానున్న ఎన్నికల్లో చివరి రోజులు ఎవరికో ఎన్నికల్లో తెలుస్తుందని గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే పలా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 15 నుంచి 23 వరకు....

విశాఖపట్నం అక్టోబర్ 14, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఈనెల 15నుంచి 23వ తారీకు వరకు శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవములను అత్యంత వైభవంగా నిర్వహించబడును అని ఈఉత్సవాల లో భాగంగా ప్రతి రోజు శ్రీ అమ్మవారికి ప్రత్యేక అలంకారములు, సేవలు చేయబడును. 15వ తేదీ ఆదివారం ఆదిలక్ష్మీ లక్ష కుంకుమార్చన ఉదయం 9గంటలకు, 16వ తేదీ సోమవారం ధనలక్ష్మీ లక్ష చామంతులు పూజ ఉదయం 9గంటలు నుంచి 17 మంగళవారం ధాన్యలక్ష్మీ లడ్డులు పూజ ఉదయం 9గంటల నుంచి 18వ తారీఖున ధైర్యలక్ష్మీ తులసి పూజ, 19వ తేదీన గురువారం సంతానలక్ష్మీ కలువ పూజ 20వ తేదీ శుక్రవారం విద్యాలక్ష్మీ-శ్రీమ్మప్రియాగం ఉదయం 9గంటల నుంచి 21వ తేదీన శనివారం గజలక్ష్మీ లక్ష గాజులు పూజ ఉదయం 9గంటల నుంచి 22వ తేదీ ఆదివారం విజయలక్ష్మీ శాకాంబరీరూప ఉదయం 23వ తారీకు సోమవారం శ్రీ కనకమహాలక్ష్మీ అలంకారం 108ఘంగార పుష్పములు ఉదయం 9గటల నుంచి ఈ ఉత్సవములు 15వ ఆదివారం ఉదయం 9గంటల దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు దక్షిణ నియోజకవర్గం వాసుపల్లి గణేష్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభిస్తారు. శ్రీ దేవి శరన్న వరాత్రి ఉత్సవములు కారణంగా ప్రతి రోజు ఉదయం 11.30 జరుగు పంచామృతాభిషేకం 17 మంగళవారం ఉదయం 7గంటలకు జరుగు అష్టదళ పద్మారాధన 19వ తేదీ గురువారం ఉదయం 8గంటలకు తులసి పూజ 20వ తారీకున ఉదయం 8గంటలకు క్షీరాభిషేకం సేవలు నిలుపుదల చేయబడును ప్రతి రోజు ఉదయం 5గంటల కు మరియు సాయంత్రం 6గంటలకు పంచామృతాభిషేకం సేవలు యాదావిధిగా జరుపుబడును అని దేవాలయం కార్యనిర్వహణాధికారి కె శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.

## క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాల్లో ముందడుగు వేస్తున్న హెటిరో....

నక్కపలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. హెటిరో సంస్థ చైర్మన్, రాజ్యసభ సభ్యులు, డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి సూచనల మేరకు ప్రజలను నిత్యము రాకపోకలు కొనసాగిస్తున్న ప్రాంతాలలో పరిశుభ్రతగా ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను ప్రతి శనివారం మండలంలోని నిర్వహిస్తున్నారు. ఇప్పటికే నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి ఆవరణలో అభివృద్ధిలో భాగంగా ఆసుపత్రిలో అనువణువు శుభ్రం చేశారు. తుప్పలను తొలగించి అందంగా ఆసుపత్రిని తీర్చిదిద్దారు. అందులో భాగంగా మూడో శని వారం స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో పేరుకుపోయిన తుప్పలను పాఠశాల లోపల క్లోరినేషన్ చేయడంతో పాటు బూజులను దులిపి శుభ్రం చేశారు. ప్రతి శనివారం హెటిరో సంస్థ నుంచి 20 ఉద్యోగులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై జెసిబి సహాయంతో తొలగించారు. శనివారం ఉదయం కేజీబీవీ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో సంస్థ సీనియర్ జనరల్ మేనేజర్ ఎన్.రాజారెడ్డి, సేఫ్టీ విభాగానికి చెందిన జనరల్ మేనేజర్ ఎస్.కుల్లా రెడ్డి, ఫైనాన్స్ విభాగపు డైరెక్టర్ ఎం.సుబ్బారెడ్డి, సెక్యూరిటీ విభాగానికి చెందిన ఎన్.ఎస్.ఎన్.మూర్తిలు కలసి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారు కూడా సంస్థ ఉద్యోగులతో పాటు తుప్పలు తొలగించే కార్యక్రమంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మనం ఆరోగ్యం వంతులుగా ఉండాలంటే మనం నివసించే ప్రదేశం శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని అప్పుడే మంచి ఆరోగ్యాన్ని పొందిన వాళ్లమవుతామని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని రానున్న కాలంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించుకున్నామని సీనియర్ జనరల్ మేనేజర్ రాజారెడ్డి అన్నారు చైర్మన్ డా,బండి పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ ప్రతి శనివారం చైర్మన్ ఆదేశాల మేరకు పలు సంస్థల పరిసరాలను శుభ్రం చేరిన ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిని దత్తత తీసుకున్నామని అందులో భాగంగా ఈ కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే మండలంలో చైర్మన్ ఆదేశాల మేరకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా విద్యా వైద్యం త్రాగునీరు గ్రామాలకు రహదారి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా పరిశ్రమ చుట్టూ ఉన్న గ్రామాలు ప్రజలు ఆరోగ్యం ఉండాలనే ఉద్దేశంతోనే పనిచేస్తున్నామని అన్నారు. ఆ గ్రామాల అవసరతలను బట్టి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఫైనాన్స్ డైరెక్టర్ సుబ్బారెడ్డి చెప్పారు. రానున్న కాలంలో మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రతి శనివారం నిర్వహిస్తామని ప్రధానంగా విద్యాసంస్థలలో చేపట్టనున్నామని తెలిపారు. నక్కపల్లి 50 పడక ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చైర్మన్ సూచనలను అనుసరించి ప్రజలకు ఉపయోగపడే అన్ని పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే ఏర్పాటు చేసిన వాటిని కొద్ది రోజుల్లో చైర్మన్ డా.బండి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల స్థానిక ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా ప్రారంభించిన ఉన్నామని తెలిపారు. ఉపసర్పంచ్ వీసం రాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ప్రిన్సిపాల్ ఎస్‌కె.షాలిమ, కెజిబివి స్కూల్ స్టాఫ్‌తోపాటు హెటిరో ప్రతినిధులు హెచ్‌ఆర్ టీం గార్డెన్ టీం, హాస్టల్ టీం, సీఎస్ఈఆర్ టీం ప్రతినిధిగా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైవాడ రైతులకు ఎత్తుపోతలపథకం ద్వారా సాగు నీరు అందించాలి

### అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి



మాడుగుల, అక్టోబర్ 14, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని రైవాడ రైతులకు ఎత్తు పోతల పథకం ద్వారా సాగు నీరు అందించాలని పంటలు నష్ట పోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న రైతు సంఘం జిల్లా అద్యక్షులు గండి నాయన్ బాబు సిపిఎం మండల కార్యదర్శి బిటి దొర డిమాండ్ చేసారు, శనివారం దేవరాపల్లి మండలంలోని రైవాడ ప్రాంతాన్ని పరిశీంచిన తరువాత వారు మాట్లాడారు. రైవాడ రైతులు పరిస్థితి, గోదావరిపై ప్రయాణికులు గోంతుఎండి చచ్చినట్లు ఉందని వారు తెలిపారు. రైవాడ ప్రాజెక్టు కోసం వందలాది ఎకారాలు భూములు ఇల్లులు త్యాగాలు చేసిన రైతులకు సాగునీరును అందించక పోవడం దుర్మార్గమన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అదికారంలోకి వస్తే ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు అందిస్తామని మంత్రి మాటల్లో డొల్ల తనం బైట పడిందన్నారు, రిజర్వేయరు ప్రక్కనే ఉన్న రైతులు వరినాట్లు వేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఎండిన పోలాలును పసువులకు మేపెస్తున్న దృశ్యం కట్టతడి పెట్టిందని తెలిపారు. జిల్లాలోని 12 మండలాల్లో ఇదే పరిస్థితి ఉందని వెంటనే అనకాపల్లి జిల్లాను కరువు జీల్లాగా ప్రకటించాలని రుణాలు మాపి చేయాలని పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు మరోపక్క కామాదేనువు లాంటి ప్రాజెక్టును పాలకులు పూర్తిగా విస్మరించారని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈప్రాజెక్టు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి విశాఖ ప్రజలు త్రాగునీటి అవసారాలకు వేలాది ఎకారాలు రైతులకు సాగునీటిని అందిస్తున్న ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యనికి గురైయిందన్నారు, ఈసంవత్సరం వర్షబావ పరిస్థితులు రైతంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే రిజర్వేయరు చూడడానికి ఇబ్బంది కరంగా ఉందన్నారు గట్టు చెట్లుతో పూర్తిగా నిండి పోవడంతో వేళ్ళు భూమిలోని వెళ్లి గట్టు గుళ్ళబారి ప్రాజెక్టుకు ప్రమాదం పోంచి ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క రూపాయి కూడ ప్రాజెక్టులకు ఖర్చు చేయలేదన్నారు. గతంలో రైవాడ ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరును ఇస్తే ఇప్పుడు ఒక్క పంటకే నీరు ఇస్తూన్నారని భవిష్యత్తులో ఇదికూడా గ్యారెంటీ లెదన్నారు ఇప్పటికైన ప్రభుత్వ వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన నిదులు కేటాంచి పనులు చేపట్టాలని కోరారు.

## వైద్యులు, ఆసుపత్రుల రక్షణ చట్టం సవరించాలి..ప్రభుత్వానికి ఐఎంఏ విజ్ఞప్తి




చోడవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఆసుపత్రులు వైద్యులపై దాడులు జరిగితే చేపడుతున్న చర్యలకు సంబంధించిన రక్షణ చట్టాన్ని సవరించి ఆ చట్టంలో మరిన్ని కఠిన నిర్ణయాలు పొందుపరచాలని భారతీయ వైద్యుల సంఘం విజ్ఞప్తి చేసింది. శనివారం సాయంత్రం చోడవరంలో జరిగిన ఐఎంఏ సమావేశంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు జి రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో వైద్యులు ఎదుర్కొంటున్న పరిస్థితులు చేపట్ట వలసిన చర్యలు గురించి భవిష్యత్ ప్రణాళిక గురించి చర్చించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2008లో వైద్యులు ఆసుపత్రుల రక్షించటాన్ని తొలిసారిగా ఏర్పాటు చేశారని చెప్పారు. ఎవరైనా దుండగులు అకారణంగా ఆసుపత్రులపైన వైద్యులు పైన దాడులకు పాల్పడితే అట్టి వారిపై చర్యలు చేపడుతూ మూడు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించే విధంగా చట్టం రూపొందించారన్నారు. అందువల్ల నిందితులు వెంటనే బెయిల్ పై వచ్చేస్తున్నారని ఇందువల్ల వారిలో భయభ్రాంతులకు లేకుండా పోతున్నాయన్నారు. దీంతో మరల దాడులు జరగగలవు అన్న ఆందోళన వ్యక్తం అవుతుంది అన్నారు ఈ నేపథ్యంలో ఈ చట్టంలో మార్పులు తెచ్చి ఆసుపత్రులు డాక్టర్లపై దాడులకు పాల్పడిన వారికి కనీసం ఏడు సంవత్సరాలు జైలు జీవితం అనుభవించవాదంగా, నాన్ బెయిల్ బుల్ వారంటూ ఇచ్చే విధంగా రూపొందించాలని కోరారు. లేని ఎడల వైద్యులలో అభద్రతాభావం పెరిగి నిరాశ నిస్రుహలకు లోన్ అవుతారు అన్నారు. ఇందు సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రికి ఆరోగ్య శాఖ మంత్రికి వైద్యశాఖ వనతాధికారులకు వినతిపత్రాలు అందజేయడం జరిగిందని ఆయన చెప్పారు. అలాగే పోలీస్ కేసు నమోదులో కూడా మార్పులు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోనే అతిపెద్ద భారత వైద్య సంఘంలో 1560 శాఖలు ఉన్నాయని నాలుగు లక్షల మంది సభ్యులు ఉన్నారని చెప్పారు ఏపీలో 100 శాఖల ద్వారా 20000 మంది సభ్యులు ఉన్నారన్నారు. ఈ సంఘంలో ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు కూడా సభ్యులుగా ఉన్నారని అందరి సంక్షేమం శ్రేయస్సు కోసమే ఈ సంఘం పనిచేస్తుందని ఆయన వివరించారు. అలాగే ఆరోగ్యశ్రీని కూడా ఆసుపత్రికి అనుమతి ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో తమ సంఘ సభ్యులు కూడా పాల్గొని సేవలు అందిస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమం కోరి పనిచేస్తున్న వైద్యుల సంఖ్యామానికి అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అయ్యే కొడుతుంది. మన రాష్ట్రంలో గల ఆసుపత్రుల వైద్యుల రక్షణ చట్టం చూసి పొరుగు రాష్ట్రాలు అలాంటి చట్టాన్ని రూపొందించి అక్కడ వైద్యులకు ఆసుపత్రులకు రక్షణ కల్పిస్తుందని ఆ విధంగానే మన రాష్ట్రంలో ఉన్న చట్టంలో మార్పులు చేసి నిర్దిష్టమైన నియమావళి రూపొందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు డాక్టర్ అప్పలనాయుడు డాక్టర్ జగ్గారావు డాక్టర్ ఇందిర దేవి లను చోడవరం ఐఎంఏ తరపున ఘనంగా సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నూతన అధ్యక్షుడు డాక్టర్ ముర్రు జయచంద్ర నాయుడు, ఐఎంఏ సెక్రెటరీ డాక్టర్ ఫణీంద్ర, చోడవరం ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రాజన్న నాయుడు, డాక్టర్ బండారు సత్యనారాయణ, డాక్టర్ శకుంతల రావు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ బంగారు కృష్ణ, డాక్టర్ శారద తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సాంకేతికత సహకారంతో భూరికార్డుల నవీకరణ...

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి

సాంకేతికతసహకారంతో భూ రికార్డుల నవీకరణ చేపట్టడం వల్ల భూ సంబంధిత అంశాలకు చెందిన సమస్యలకు శాశ్వత పరిష్కారంలభిస్తుందని భూ వనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అజయ్ టర్కీ చెప్పారు. శనివారం ఆనందపురం మండలం చందక గ్రామంలో సాంకేతిక సహకారంతో భూ రికార్డుల నవీకరణ కార్యక్రమంలో సర్వే సెటిల్‌మెంట్ అండ్ లాండ్ రికార్డ్సు కమిషనర్ సిద్ధార్ జైన్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఆయన డ్రోన్స్ సహాయంతో భూరికార్డుల రీ సర్వే చేయకముందు, రీ సర్వే చేసిన తర్వాత అంశాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను సందర్శించారు. చందక గ్రామ ప్రజలతో భూ రికార్డుల రీ సర్వేపై తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అజయ్ టర్కీ గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడారు. రీసర్వే గ్రామంలో ఎంతకాలం నుంచి జరుగుతుందని రైతులను అడిగారు. గ్రామంలో అయిదు నెలలుగా సర్వే జరుగుతందని, రైతులందరికీ తెలిసే జరుగుతుందన్నారు. రీ సర్వే వల్ల భూ తగాదాలు చాలా వరకు పరిష్కరామయ్యానన్నారు.సబ్‌డివిజన్ నెంబరులతో వ్యక్తిగత భూహక్కు పత్రాలను అందించడం వల్ల ఎన్నో సమస్యలు పరిష్కరం జరిగిందని గ్రామ ప్రజలకు అజయ్ టర్కీతో చెప్పారు. గతంలో రీ సర్వే కోసం భీమిలి, ఆనందపురం వెల్లవలసి వచ్చేదని, ఇప్పుడు గ్రామంలోనే రీ సర్వే చేసి భూ హక్కు పత్రాలు ఇవ్వడం ఆనందంగా ఉందని రైతులు అన్నారు. ఈ సందర్భగా అజయ్ టర్కీ మాట్లాడుతూ రైతులతో ముఖాముఖి మాట్లాడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కార్యదర్శి సోమోని బోరా, సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్సు అడిషనల్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, కేంద్ర గ్రామీణాభివృద్ధి,భూవనరుల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికార్లు,జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, భీమిలి ఆర్డీఓ భాస్కర్ రెడ్డి, ఎన్ఐసీ, ఐటీ టీం అధికార్లు , గ్రామ సర్పంచ్ బంక శ్రీను, ఎంపీపీ మజ్జి వెంటకరావు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో కానరానీ సౌకర్యాలు

### సమస్యలతో లబ్ధిదారులు... క్షేత్ర పర్యటనలో జనసేనాని



చోడవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

రోలుగుంట, రావికమతం మండలాల్లో చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు శనివారం క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. సందర్భంగా జగనన్న లే ఔట్లలో పేదల ఇక్కట్లు కొన్ని గ్రామాల్లో అసలు ప్రారంభమే కాని లేఔట్లు అసంపూర్తి నిర్మాణాలు అరకొర సౌకర్యాలు దర్శనమిచ్చాయని చెప్పారు. వైసిపి ప్రభుత్వ నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం చోడవరం నియోజకవర్గంలో అత్యంత లోప భూయిష్టంగా అసంపూర్తి నిర్మాణాలతో జరుగుతూ ప్రచార ఆర్భాటం తప్ప వాస్తవంగా నిరుపేదల కలను సాకారం చెయ్యలేక పోయిందనీ రాజు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కంచుగుమ్మల, శరభవరం బలిజిపాలెం గ్రామాలలో కనీసం రోడ్లను కూడా పోల్చలేదు సరి కదా ఒక్క ఇల్లు కూడా నిర్మాణం ప్రారంభం కాలేదు. శరభవరంలో పేదలు తమ గోడు వెళ్ళ బోసు కొంటూ తమకు ఇళ్ల ను వెంటనే నిర్మించి ఇవ్వాలని పూరి పాకల్లో నివసిస్తున్నామని తెలిపారు. కొంతలం, బుచ్చింపేట గ్రామంలో కూడా కొన్ని ఇళ్ళు మాత్రమే నిర్మాణం ప్రారింభించారు కొంతలం గ్రామంలో కొన్ని స్థలములు వైసిపి పార్టీ అనుకూలురకు నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని అక్కడ పేదలు వాపోయారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రచార ఆర్భాటం కోసం ప్రతి గ్రామంలోనూ జగనన్న కాలనీల పేరుతో నిర్మాణాలు చేశామని ఈ ప్రభుత్వం చెప్పుకుంటుందని, స్థలాల కొనుగోలులో అవినీతి, నిర్మాణాల్లో నాణ్యత లోపం, లబ్ధిదారులు ఎంపికలో ఆశ్రిత పక్షపాతం జరిగింది అని నిర్ధారణ అయిందని ఇది వైసిపి నాయకులకు కార్యకర్తలకు మేలు చేసిందని అన్నారు. అసంపూర్తిగా ఉన్న కాలనీలను సత్వరమే పూర్తి చేసి పేదలకు అందించాలని వచ్చే తమ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకి నిజాయితీగా ఇండ్ల పథకాన్ని అందిస్తామని చెప్పారు. కొత్తకోట గ్రామంలో లేఔట్ నందలి లబ్ది దారులను మభ్యపెట్టి స్థానిక వైసిపి నాయకులు ఒక కాంట్రాక్టర్ను తీసుకువచ్చి ఒక్కొక్క లబ్ధిదారి నుండి రూ.25 వేల వారికి ఇప్పించి వారితో ఇల్లు పూర్తి చేస్తామని నమ్మించి ప్రారంభించారు. ఆ కాంట్రాక్టర్ కొన్ని రోజుల తర్వాత అవి వదిలేసి లబ్ధిదారులే తిరిగి ఇంకా తన డబ్బులు చెల్లించాలని చెప్పడం వలన అనేకమంది లబ్ధిదారులు ఇల్లు కట్టుకోకుండా మిగిలిపోయారు ఇది చాలా చాలా ఖండనీయమన్నారు. దీనిపై తక్షణమే అధికారులు దృష్టి పెట్టి పేదవారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. దొండపూడి గ్రామంలో 100 మంది దాటి పేదవారిని గుర్తించినప్పటికీ కేవలం ఐదుగురుకి మాత్రమే అందునా వారు కూడా వైసిపి అనుకూలమైన వారికి పట్టాలు ఇచ్చి మిగిలిన వారికి ఎటువంటి పట్టాలు మంజూరు చెయ్యలేదు. పొన్నవోలు గ్రామంలో 24 మందికి పట్టాలు ఇచ్చినప్పటికీ కనీసం పనులు కూడా ప్రారంభించలేదు స్థలం మొత్తం ఖాళీగానే ఉంది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రచార ఆర్భాటం కోసం ప్రతి గ్రామంలోనూ జగనన్న కాలనీల పేరుతో నిర్మాణాలు చేశామని ఈ ప్రభుత్వం చెప్పుకుంటుందని, స్థలాల కొనుగోలులో అవినీతి, నిర్మాణాల్లో నాణ్యత లోపం, లబ్ధిదారులు ఎంపికలో ఆశ్రిత పక్షపాతం జరిగింది అని నిర్ధారణ అయిందని ఇది వైసిపి నాయకులకు కార్యకర్తలకు మేలు చేసింది అని, అసంపూర్తిగా ఉన్న కాలనీలను సత్వరమే పూర్తి చేసి పేదలకు అందించాలని వచ్చే తమ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకి నిజాయితీగా ఇండ్ల పథకాన్ని అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట, రావికమతం మండల పార్టీ అధ్యక్షులు బలిజ మహారాజు, మైచర్ల నాయిడు ప్రధాన కార్యదర్శి పరవాడ దొరబాబు, శివాజీ, ఈశ్వరరావు, వరహాల రావు, గిరీష్, కృష్ణ, లోవ తదితరులు పాల్గొన్నారు. దాసరి చిన్నబ్బాయి, చింతల కిషోర్, లోట్ల శివ, కోన రమణ, శివ శంకర్, పోలమ్మ, కాకర శ్రీను, గట్రెడ్డి రమేష్, పరవాడ దొరబాబు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటా అధైర్య పడవద్దు.. పార్టీ నాయకులకు ఎమ్మెల్యే భరోసా



చోడవరం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

బుచ్చయ్యపేట మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆర్. శివరాంపురం గ్రామ సర్పంచ్ నమ్మి అప్పలరాజు యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆయనను శనివారం రాత్రి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ విశాఖపట్నం కొమ్మాది లో అప్పలరాజు స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అప్పలరాజు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. అలాగే నీకు ఎటువంటి సమస్య వచ్చినా నాకు ఫోన్ ద్వారా తెలియజేస్తే నేను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## ఉత్తర నియోజకవర్గం మండలం-3 సమీక్ష సమావేశం నిర్వహణ

విశాఖపట్నం అక్టోబర్ 14, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం షాధిఖానా కళ్యాణమండపంలో జేసిఎస్ మండల-3 ( 45, 46, 47, 55 వార్డులకు) సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో జరిగింది ఈ సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా విశాఖపట్నం అనకాపల్లి విజయనగరం అల్లూరి సీతారామరాజు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు, డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి, 55వ వార్డు కార్పొరేటర్ కె వి యన్ శశికాళ కోఆప్షన్ మెండర్ సేనాపతి అప్పారావు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు అల్లు శంకరరావు,కార్పరేటర్ సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, శ్రీనివాసరావు, వావిలపల్లి ప్రసాద్, రెయ్యివెంకటరమణ బర్కత్ ఆలి యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, రాష్ట్ర నాయకులు ఫరూకి, కాశీవిశ్వనాథ్ పేడాడ రమణికుమారి, జిల్లా యువజన అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, వసంతల అప్పారావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమకోసం ప్రాణాలర్పించిన..

గాజువాక అక్టోబర్14,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం ప్రాణ త్యాగం చేసిన ఉద్యమ సత్యాగ్రహి, మహోన్నత వ్యక్తి స్వర్గీయ టి. అమృతరావు అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం అమృతరావు ఉద్యమం చేపట్టి 54ఏళ్ళు అయిన సంధర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ వైఎస్సార్‌టియుసి ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప ఆధ్వర్యంలో శనివారం ప్లాంట్‌లోని అమృతరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంట్‌ను విశాఖలో ఏర్పాటు చేయాలని గుంటూరు నుంచి విశాఖ వచ్చి ఆమరణ నిరాహార దీక్షకు దిగారని దీంతో కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లో ప్రవేటీకరణ కానివ్వమని, రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు కర్మాగారాన్ని నడపటానికి సిద్దంగా ఉందన్నారు. అమృతరావు పోరాట ఫలితంగానే పాంట్ ఏర్పడిందని, ఇటువంటి ప్లాంట్‌ను కాపాడుకునేందుకు ఎంతటి త్యాగాలకైన సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఉక్కు ఉద్యోగులు మాటూరి శ్రీనివాసరావు, పట్టా రామఅప్పారావు, వై.టి.దాసు, నీరుకొండ రామచంద్రరావు, కర్రి దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కెజిహెచ్ పనులు ...

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి

కెజిహెచ్, ఆంధ్రా వైద్య కళాశాల పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. శనివారం కెజిహెచ్, ఆంధ్రా వైద్య కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కెజిహెచ్‌లో పలు వార్డులను ఆయన సందర్శించారు.కార్డియాలజీ, ఎంఆర్ఐ స్కానింగ్ విభాగంలో పనులను పరిశీలించి త వ్రరగా పూర్తి చేయాలని ఆదేశించారు. క్యాజువాల్టీ, పీడియాట్రిక్ వార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. వార్డుల్లో ఉన్న రోగులతో మాట్లాడారు. వైద్యసేవలు అందుతున్న తీరుపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు, కెజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ పద్మజ, ఆర్ఎంఓ వాసుదేవరావు, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ భవానీ శంకర్, డాక్టర్ వాణి తదితర్లు పాల్గొన్నారు.

## సమస్యలు తెలుసుకుంటూ ...

విశాఖపట్నం అక్టోబర్ 14, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం స్థానిక జీవీఎంసీ 10వ వార్డు వార్డు వైసీపీ ఇంచార్జి మాజీ కార్పొరేటర్ జగ్గుపల్ల అప్పలరాజుతో కలిసి విశాఖ ఎంపీ తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ 3వ రోజు శనివారం రాజీవ్ నగర్ వెలర్నరీ కాలనీ, పర్యటించారు ఈసందర్భంగా ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏపీ ముఖ్యమంత్రిగా గెలిపించుకొనుటకు ప్రతి ఒక్కరూ ఆయనను ఆశీర్వదించాలని వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాన పై ప్రజలుఅభిప్రాయం అడగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందిచడం ప్రభుత్వ అధికారులు మావద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి ని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మీరే రావాలని సంతోషంతో వారి అభిప్రాయం చెబుతున్నారు.ఈకార్యక్రమంలో ఏపీ ఐఐసి డైరెక్టర్ మొల్లి అప్పారావు, నగర మహిళా అధ్యక్షురాలు కృపాజ్యోతి, రాజీవ్‌నగర్ గ్రామ అధ్యక్షులు కనకల కృష్ణ ఇందిరానగర్ గ్రామ అధ్యక్షులు ప్రసాద్ ఏపీ నగాల డైరెక్టర్ మోహన్ రావు, వైఎస్ఆర్సీపీ సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పలనాయుడు, ఒమ్మి శ్రీను, పతివాడ కనకరాజు, బొండా శ్రీను, చొక్కర శేఖర్‌రావు మూడు జిల్లాల ఎస్పీ జోనల్ విభాగం ఇంచార్జి అల్లంపల్లి రాజబాబు, రజినిరెడ్డి, ఇట్లా వరలక్ష్మి, స్రవంతి శారద, పిఎన్ అప్పారావు మైఖైల్ శ్రీను కె కన్నబాబు, చింత శ్రీను, మండపం కుమారి, కె తులసీరామ్, సంపత్ కిలపర్తి గోవింద్ శివ, కాంతం నారాయణమ్మ వీరమ్మ బసవయ్య యువి రమణ, కుమారస్వామి కర్రి ప్రసాద్, ముల్లి రామారావు మొల్లి అప్పలరాజు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మహిళలు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి దేవి శరన్నవరాత్రులు...22న భారీ అన్నదానం



మాధవధార, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఆలయ ధర్మకర్త సనపల కీర్తి ఆదివారం నుండి దేవి శరన్నవరాత్రులు మొదలవుతున్నాయని ఈ పూజల్లో భక్తులందరూ పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవాలని ఆలయ ధర్మకర్త సనపల కీర్తి శనివారం మాట్లాడుతూ ప్రభాతవార్తకు తెలిపారు. ఈనెల 22న భారీ అన్నదానాన్ని నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ యక్రుత్ నామ సంవత్సరం ఆశ్వయుజ సూపం శుద్ధపాడ్యము ఆదివారం అనగా 15 నుండి ఆశ్వీయుజ శుద్ధ దశమ 24మంగళవారం వరకు శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి, గాయత్రి దేవి, కనకదుర్గా దేవి దేవాలయంలో శ్రీ కనకదుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవములు జరుగును. ఈ నెల 15 ఉదయం 8:36ని.లకు చిత్తపక్షత్ర యుత, వృశిక అర్యమందు శ్రీ వినాయక పూజ పుణ్యాహవాచనం, రక్షాబంధనం, సర్వ దేవతామండపీ అవాసన, శ్రీ కనకదుర్గాదేవి ప్రధాన పూర్ణ కలశ స్థాపన, ఉదయం చండీ సప్తశతి హెూమం, మహన్యాస పూర్వక రుద్రాభిషేకము వేదపండితుల ఆధ్వర్యము జరుగుతు. ఈ పర్వదినములలో శ్రీ కనకదుర్గాదేవి (అమ్మవారు వివిధ రూపాలలో విశేష్ అలంకరణములో భక్తులకు దర్శనమిచ్చును.



15 నుండి 24 వరకు ప్రతీ రోజు జరుగు పూజాకార్యక్రమాల వివరములు ఉదయం 9గం.లకు అమ్మవార్లకు క్షీరాభిషేకం, అష్టోత్తర శత కలశములతో (108) వివిధ నది జలాలతో, హరిద్రలేవన, సుగంధాది ద్రవ్యములతో అభిషేకములు, భక్తులు స్వహస్తాలతో జరుగును. తదుపరి అమ్మవారి అలంకరణ, స్త్రీలందరితో సామూహికను కుంకుమార్చన జరిపించబడును. ఉదయం 9.30గం.ల నుండి గణపతి హెూమం, చండీ సప్తశతి హెూమం, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రం వేదపండితుల ఆధ్వర్యంలో జరుగును. రాత్రి 7గం. నుండి అమ్మవారి తిరువీధి మహెూత్సవం, దర్బారు సేవ, నీరాజనం, మంత్రపుష్ప వేదస్వస్తి జరుగును అని టిడిపి సీనియర్ నాయకులు, ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు.

# ఉచిత శిక్షణ తరగతుల శిబిరం



మాధవధార, అక్టోబర్ 14,ప్రభాతవార్త

జీవీఎంసీ 53వ వార్డ్ శివనగర్‌లో కేకేఆర్ ఈశ్వర్ అసోసియేషన్ అధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతుల శిబిరాన్ని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ప్రారంభించారు. ఈ మేరకు అసోసియేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ సదరం జ్ఞానేష్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తొలుత కేకే రాజు కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఇలాంటి ఉచిత శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి,మహిళలను ప్రోత్సహిస్తున్న అసోసియేషన్‌ను అభినందించారు. బర్కత్ అలీ మాట్లాడుతూ 53వార్డ్‌లో ఈ శిబిరం ఏర్పాటు చేయడం వల్ల అనేక మంది కోర్సులను నేర్చుకుని, భవిష్యత్తులో ఉపాధి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో భరతనాట్యం, కోలాటం, టైలరింగ్ వంటివి కోర్సులు ఉచితంగా నేర్పిస్తారని, శిక్షణ ఇవ్వడానికి సంబంధిత టీచర్లు స్వచ్ఛందంగా నేర్పించడానికి ముందుకు వచ్చారని, ఉత్తర నియోజక వర్గం అంతటా ఈ శిబిరాలను త్వరలోనే విస్తరిస్తామని నిర్వాహకులు జ్ఞానేష్ అన్నారు. అలాగే ఈ శిక్షణ మహిళలకు సంబంధించినది గనుక అధ్యక్షురాలిగా పెద్దాడ జోష్న, సెక్రెటరీగా కాళ్ళ ప్రియాంకను నియమించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, మండల ఇంచార్జి లు పైడి కృష్ణారావు మాస్టర్, అమర్ రెడ్డి, 53వ వార్డ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ లీక్ అయిన ప్రమాదంలో బాధితులకు అండగా ఉంటాం : ఎంవీఆర్ ట్రస్ట్



గొలుగొండ, అక్టోబర్ 14, ప్రభాతవార్త

మండలంలో గుండుపాల గ్రామంలో గ్యాస్ సిలిండర్ లీకైన ప్రమాదంలో దగ్ధమైన పూరిగుడిసె బాధిత కుటుంబాన్ని అనకాపల్లి జిల్లా ఎం.వి.ఆర్ ట్రస్ట్ సభ్యులు శనివారం పరామర్శించారు. ఈ ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన ఇంటిని పరిశీలించి కుటుంబాన్ని ఆదుకుంటామని బాధితులు పంపరబోయిన రాజబాబు కుటుంబాలకు భరోసా కల్పించారు. సర్వం కోల్పోయిన రెండు కుటుంబాల సభ్యులు నిరాశ్రయులు అయ్యారని తెలుసుకొని పరామర్శించడానికి వచ్చామని ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఎం.వి.ఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ ట్రస్ట్ పిఆర్ఓ సతీష, నర్సీపట్నం నియోజవర్గ ఇన్చార్జి నానాజీ, మీడియా కన్వీనర్ సూర్య చిన్ననాయుడు, గోపాల్ విఘ్నేష్ పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



కొయ్యూరు,అక్టోబర్14,ప్రభాతవార్త

వైయస్సార్ ఆరోగ్యశ్రీ 104 వాహనం, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష లాంటి కార్యక్రమాలతో ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా ఇస్తుందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మఠం భీమవరం గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 20 రోజులుగా ఈ వైద్య శిబిరానికి తీసుకురావడం కోసం అనేక మంది వైద్య సిబ్బంది వాలంటీర్లు, కలిసి పనిచేసారని, అందుకే ఇంత అత్యధిక మంది శిబిరానికి రాగలిగారాన్నారు. ఇటువంటి కార్యక్రమం ఇదివరకు ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని భద్రంగా ఉంచాలన్న ఉద్దేశంతో ఎన్నడూ లేని విధంగా జగన్మోహన్ రెడ్డి ఈ విన్నూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. కేజీహెచ్ నుంచి గైనకాలజిస్ట్, పిల్లల నిపుణులు, ఆర్థోపెడిక్స్ సంబంధించిన నిపుణులంతా కూడా ఈ రోజు ఇక్కడికి రావడం జరిగిందని అన్నారు. వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నడుస్తుంది అన్నారు. కేజీహెచ్‌కు వెళ్తే తప్ప అందని వైద్యం ఈరోజు మన ఊర్లోనే అందుతుండడం గొప్ప విషయం అన్నారు. పాడేరు నియోజకవర్గంలో ఐదు మండలాల్లో ఉన్న ప్రతి పంచాయతీని సందర్శించడం జరిగిందని, ఇదే మఠం భీమవరం తనకు ఆఖరి పంచాయితీ అన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు చెప్పిన ఉపాధి హామీ పనులకు సంబంధించి త్వరలో అందరికీ పనులు చెప్పే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక సర్పంచ్ బి.సువర్ణ కుమారి, ఎంపిటిసి తమర్భ యాదవ్, ఎంపీపీ బడుగు రమేష్, వైస్ఎంపీపీ అప్పన్న వెంకటరమణ, మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్, వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, బీసీ డైరెక్టర్ గాడి నాగమణి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రేగటి ముసలి నాయుడు, సర్పంచులు రమేష్, కోడా రాజబాబు, వైఎస్సార్ సిపి పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రేముల గంగాధర్, నేలపు సూరిబాబు, సోషల్ మీడియా కన్వీనర్లు గాడి అచ్చిరాజు, అల్లాడ నగేష్, సర్పంచ్ తుంగల సువర్ణ కుమారి, వైస్ సర్పంచ్ గొల్లోరి ముక్తమ్మ, గొల్లోరి జోగినాథ్, వైఎస్ఆర్సిపి నాయకులు రాంబాబు, సచివాలయ కన్వీనర్లు దొన్ను దొర, నూతన్ రాజు, రుక్మిణి వైఎస్ఆర్సిపి నాయకులు ముకుంద, నగేష్, దేవయ్య, త్రినాథ్ సచివాలయ కన్వీనర్ దామోదర్, మాజీ వైస్ సర్పంచ్ గణపతి, మాజీ సర్పంచ్ బాలు రెడ్డి, వార్డు మెంబర్ వెంకటరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు వెలుసురి రాజు, నాయకులు వీరన్న, వాలంటీర్ గణపతి, వైఎస్ఆర్సిపి నాయకులు సోమరాజు, ఇంకా వార్డు మెంబర్లు గృహసారథులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ నిరసనగా చీపుర్లతో గ్రామాల్లో ఉడ్చూతూ టిడిపి నిరసన



పాడేరు,అక్టోబర్14, ప్రభాతవార్త

పాడేరు మండలం మోదాపల్లి పంచాయితీ పందిదుర్రు గ్రామం లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నిరసనగా శుక్రవారం బాబుతో నేను కార్యక్రమం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు అరెస్ట్‌కు నిరసనగా గ్రామంలో నాయకులు చీపుర్లు చేతపట్టి గ్రామంలో తుడుస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. అలాగే గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మత్యరాస మణికుమారి, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మాజీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రావిజయరాణి, గ్రామపెద్దలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకార సంక్షేమానికి ఐక్యంగా ఉండాలి

## నర్సీపట్నం స్వర్ణకార సంక్షేమ సంఘం అధ్యక్షులు చిట్టిమోజు రమేష్



నర్సీపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

స్వర్ణకార సంక్షేమానికి ఐక్యంగా ఉండాలని నర్సీపట్నం స్వర్ణకార సంక్షేమ సంఘం అధ్యక్షులు చిట్టి మోజు రమేష్ అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సి పాలిటీ అబీద్ సెంటర్లో గల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వర్ణకార సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఐక్యంగా ఉండాలని ఆయనన్నారు. అదే విధంగా నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లో స్వర్ణకార వృత్తిపై ఆధారపడి పని చేస్తున్న సభ్యులు తెలియని వ్యక్తుల వద్ద ఎటువంటి బంగారు వ్యాపార లావాదేవీలు జరపవద్దని ఆయన కోరారు. గత రాత్రి పట్టణ సిఐ ఆధ్వర్యంలో స్వర్ణకారులతో సమావేశం నిర్వహించారన్నారు. ఎక్కడెక్కడో దొంగతనాలు పాల్పడిన వ్యక్తులు ఏదో ఒక ప్రాంతంలో అటువంటి ఆభరణాలను విక్రయిస్తున్నారని, దీంతో ఆయా నగలు అపహరణకు గురైన వ్యక్తులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అటువంటి వ్యక్తులను గుర్తించి వారి వద్ద నుంచి పోయిన సొత్తును తిరిగి రాబట్టడం జరుగుతుందన్నారు. సదరు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు దగ్గర చోరీకి గురైన సొత్తు లేకపోతే ఎవరికైతే విక్రయించారో వారి వద్ద నుండి చోరీ సొత్తును రికవరీ చేయడం జరుగుతుందని పట్టణ సిఐ మెచ్చరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా తెలియని వ్యక్తులు బంగారు, వెండి ఆభరణాలు తీసుకువచ్చి విక్రయించినట్లు అయితే సదరు వ్యక్తుల వద్ద నుండి కొనుగోలు చేయకుండా నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు, కార్యదర్శులతో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధితో స్వర్ణ యుగం

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



కొయ్యూరు,అక్టోబర్14,ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్రంలో స్వర్ణ యుగంలా సాగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. కొయ్యూరు మండలం మఠం భీమవరం గ్రామ సచివాలయం పరిధిలోని పోతవరం, మఠం భీమవరం, చీడికోట, వాలుగూడెం, గొడుగు మామిడి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 321 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా నాలుగేళ్ల జగనన్న సంక్షేమ పాలనలో గడపగడపలోను ఆర్థిక సాయం ఎంత మొత్తంలో అందింది అన్న వివరాలను గణాంకాలతో సహా వివరించారు. మళ్లీ మనకు అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఇదివరకు సంక్షేమ కార్యక్రమాల రూపంలో ఆర్థిక ప్రయోజనాల పొందని ప్రజలంతా ఈరోజు జగన్మోహన్ రెడ్డి దయవల్ల పొందగలుగుతున్నారని చెప్పారు. శ్రేణులంతా ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కాలంలో జరిగిన మేలును వివరించే ప్రయత్నం చేయాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తామంతా ప్రజలతో మమేకమవుతున్న తరుణంలో జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా జనమంతా ఏకమవుతున్నారని ఆ విషయం తమకు స్పష్టంగా తెలుస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు పథకాలు అందేలా అధికారులను ఆమె ఆదేశించారు. సచివాలయ, గ్రామ వాలంటీర్ వ్యవస్థతో పాలనలోనే విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రజలంతా ఆయనకు మద్దతుగా నిలవాలని కోరారు.

### ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ...

ఈ కార్యక్రమంలో భాగంగా పలువురకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులు తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలను మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. అంతే కాకుండా ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు రైతు భరోసా పథకంలో ఆర్థిక సహకారం కూడా అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని ఆమె తెలిపారు. స్థానిక సర్పంచ్ బి.సువర్ణ కుమారి, ఎంపిటిసి తమర్భ యాదవ్, ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అప్పన్న వెంకటరమణ, మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్, వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, బీసీ డైరెక్టర్ గాడి నాగమణి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రేగటి ముసలి నాయుడు, సర్పంచులు రమేష్, కోడా రాజబాబు, వైఎస్సార్ సిపి పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రేముల గంగాధర్, నేలపు సూరిబాబు, సోషల్ మీడియా కన్వీనర్లు గాడి అచ్చిరాజు, అల్లాడ నగేష్, సర్పంచ్ తుంగల సువర్ణ కుమారి, వైస్ సర్పంచ్ గొల్లోరి ముక్తమ్మ, గొల్లోరి జోగినాథ్, వైఎస్ఆర్సిపి నాయకులు రాంబాబు, సచివాలయ కన్వీనర్లు దొన్ను దొర, నూతన్ రాజు, రుక్మిణి వైఎస్ఆర్సిపి నాయకులు ముకుంద, నగేష్, దేవయ్య ,త్రినాథ్ సచివాలయ కన్వీనర్ దామోదర్, మాజీ వైస్ సర్పంచ్ గణపతి, మాజీ సర్పంచ్ బాలు రెడ్డి, వార్డు మెంబర్ వెంకటరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు వెలుసురి రాజు, నాయకులు వీరన్న, వాలంటీర్ గణపతి, వైఎస్ఆర్సిపి నాయకులు సోమరాజు, వార్డు మెంబర్లు గృహసారథులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రంలో హాల్ టికెట్లు పంపిణీ: ఐటీడీఏ పీవో వి.అభిషేక్

పాడేరు అక్టోబర్14,ప్రభాతవార్త

ఐటిడిఎ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత సివిల్స్ శిక్షణ రాత పరీక్షకు పరీక్ష కేంద్రాల్లో హాల్ టికెట్లు జారీ చేస్తామని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తెలియజేశారు. ఈనెల 15వ తేదీ సాయంత్రం వరకు ఐటీడీఏ కార్యాలయంలో హాల్ టికెట్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఐటిడిఏ కార్యాలయంలో హాల్ టికెట్లు పొందని అభ్యర్థులు సంబంధిత పరీక్షా కేంద్రంలో హాల్ టికెట్లు పొందువచ్చని చెప్పారు. పాడేరు పరీక్షా కేంద్రాన్ని సూచించుకున్న అభ్యర్థులు 16వ తేదీ ఉదయం ఐటీడీఏ కార్యాలయంలో హాల్ టికెట్లు పొందాలని పేర్కొన్నారు.

# కాఫీ సాగు రైతులకు అన్నివిధాల ప్రోత్సాహం

## ఒక జిల్లా - ఒక పంట అధ్యయన బృందం పర్యటన : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు అక్టోబర్14, ప్రభాతవార్త

కాఫీ రైతులను అన్ని విధాల ప్రోత్సహిస్తున్నామని ఢిల్లీ నుంచి విచ్చేసిన ఇన్వెస్ట్ ఇండియా బృంద సభ్యులైన సౌమ్య, ఆకాశ లకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చెప్పారు. ఒక జిల్లా ఒక పంట అనే అంశంపై అధ్యయనం చేయడానికి ఢిల్లీ నుండి వచ్చిన ఇన్వెస్ట్ ఇండియా బృందం సభ్యులతో శనివారం ఐటిడిఏ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో మిగిలిన ప్రాంతాల కన్నా ఇక్కడి పరిస్థితులు విభిన్నమని, ఇక్కడి గిరిజనులు కాఫీ పంటను సాంప్రదాయ పద్ధతిలో పండిస్తారని, పాడేరు డివిజన్లో గల 11 మండలాల పరిధిలో సుమారు 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు వలన 2.46 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని వివరించారు. అరకు కాఫీ బ్రాండ్ పేరుతో కాఫీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ కాఫీ సాగు ఎలా మొదలైంది, ఎలాంటి ప్రోత్సాహం అందిస్తున్నది, గిరిజనులకు అందుతున్న ప్రయోజనాలు, వారికి అందిస్తున్న యంత్రాలు, వారికి కల్పిస్తున్న మార్కెట్ సౌకర్యాలు గూర్చి కూలంకషంగా పవర్ పాయింట్ ప్రజంట్ ద్వారా వివరించారు. అదేవిధంగా ఇటీవల బెంగళూరు లో జరిగిన అంతర్జాతీయ కాఫీ కాన్ఫరెన్స్‌లో అరకు కాఫీకి అవార్డు వచ్చిందని, కాఫీ పంటలో ఉత్తమ రైతు అవార్డు పొందిన పెదబయలు మండలం లక్ష్మీపురం పంచాయతీ కప్పద గ్రామం రైతు కిల్లో యశ్వని ని బృంద సభ్యులకు పరిచయం చేశారు. బృంద సభ్యులకు కలిగిన అనుమానాలను కలెక్టర్, పిఓ నివృత్తి చేశారు. అదేవిధంగా బృంద సభ్యులు రైతులతో మాట్లాడి కాఫీ సాగు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి జిసిసి, ఐటీడీఏ ఉత్పత్తుల గిఫ్ట్ హేంపర్‌ను అందించారు. బృంద సభ్యులు సౌమ్య, ఆకాంక్ష మాట్లాడుతూ ఒన్ డిస్ట్రిక్ట్-ఒన్ ప్రొడక్ట్ అధ్యయనానికి దేశంలోని అన్ని జిల్లాలలో వివిధ బృందాలు పర్యటిస్తున్నాయని, తమ బృందం విశాఖపట్నంలో చేపల ఉత్పత్తి మీద, ఈ జిల్లాలో కాఫీ ఉత్పత్తి మీద అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని చెప్పారు. జాయింట్ కలెక్టర్ కే శివ శ్రీనివాస్, ఐటీడీఏ పీవో వి.అభిషేక్, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, కాఫీ బోర్డ్ డిడి రమేష్, జిసిడి ఎం సింహాచలం పాల్గొన్నారు.

# సౌర్య జాగరణ నగర సంకీర్తన శోభయాత్ర



పాడేరు,అక్టోబర్14,ప్రభాతవార్త

విశ్వాహిందుపారిషద్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి రామమందిరం నిర్మాణం పూర్తి అవుతున్న సందర్భంగా అలాగే వి.హె.పి. ఆవిర్భవించి 60వసంతాలు అయినా సందర్భంగా శనివారం పాడేరు తలర్సింగి నుండి గుడివాడ మీదుగా శ్రీమోదకొండమాలయం వరకు సౌర్య జాగరణ నగర సంకీర్తన శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రంలో జిల్లా కార్యదర్శి కూడా రామకృష్ణ పరమహంస, ధర్మప్రసారప్రముఖు ఆర్.అప్పలరాజు. సేవప్రముఖు బి.రామూర్తి. బజరంగ్ ప్రముఖులు కె.వెంకటరమణ మండల అధ్యక్షులు చిట్టిబాబు పాల్గొన్నారు.

# 20న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

పాడేరు,అక్టోబర్14,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 20న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డా.వనము చిట్టబ్బాయి తెలియజేశారు. ఈ జాబ్ మేళాను రసాయన విభాగం, జేకేసి విభాగం వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నట్టు, ఇందులో హెటిరో కంపెనీ నక్కపల్లి వారు పాల్గొంటున్నారని కావున బీఎస్సీ కెమిస్ట్రీ చదివిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందులో అరకు, చింతపల్లి కళాశాలో బీఎస్సీ కెమిస్ట్రీ చదివిన విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణ పనులను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శనివారం పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణ నేపథ్యంలో డ్రైనేజీ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి చోడవరం మెయిన్ రోడ్డు వరకు రోడ్డు పనులు త్వరలో ప్రారంభం జరుగుతుందని ఆయన తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# అగ్రిసెట్ ఫలితాలలో బి.ఆర్. అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులు విజయకేతనం



నర్సీపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ఎ.ఎస్.జి.ఆర్. ఎ.యు. అనుబంధ సంస్థ ఆయన బి.ఆర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు అగ్రిసెట్ 2023లో తమదైన ప్రతిభ కనబరచారు. అగ్రికల్చర్ బీఎస్సీలో ప్రవేశం కొరకు నిర్వహించిన అగ్రిసెట్ అర్హత పరీక్షలో డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ స్టేట్ 13వ ర్యాంక్తో పాటు 100 లోపు 10 ర్యాంక్లు సాధించిన ఏకైక, మొట్టమొదట ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీ బి.ఆర్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజ్ అని అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ రావు తెలిపారు. అగ్రిసెట్లో ఏజీ బీఎస్సీ అర్హతగాను. మొత్తం 10 సీట్లును ఈ కాలేజీ విద్యార్థులు కైవశం చేసుకున్నారు. అలాగే గత 4 సంవత్సరాలుగా ప్రతి సారి 10 సీట్లు తగ్గకుండా అగ్రిసెట్లో అర్హత పొందుతున్న ఏకేక ప్రైవేట్ విద్య సంస్థ అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను బి.ఆర్.అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ అధ్యక్షులు బచ్చు శ్రీనివాసరావు, అగ్రికల్చర్ ప్రిన్సిపల్, తదితర సిబ్బంది అభినందించారు.

# రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన



పాడేరు,అక్టోబర్14, ప్రభాతవార్త

పాడేరు మండల పరిధిలోని గబ్బంగి పంచాయితీ పనసపల్లి గ్రామంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు ఉపాధి గడపగడపకు మన ప్రభుత్వం నిధులు 19.50లక్షల రూపాయలతో నూతన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సీపీ డాక్టర్స్ వింగ్ జోనల్ ఇంచార్జ్ డా.తమర్బరసింగ రావు పాల్గొన్నారు. అలాగే స్థానిక సర్పంచ్ గొల్లోరి నీలకంఠం, ఎంపీటీసీ దూసూరు సన్యాసిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరీ మంగ్లన్న దొర, పాడేరు మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, ఏఎంసి ఛైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా పంచాయితీరాజ్ అధ్యక్షులు గబ్బాడ చిట్టిబాబు, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు వనుగు బసవన్న దొర, జిల్లా కార్యవర్గ సభ్యుడు సిరగం దశమూర్తి, మండల ఉపాధ్యక్షుడు పసుపుల సత్యనారాయణ, సర్పంచులు వంతాల రాంబాబు, వంతాల సీతమ్మ, ఎంపిటిసిలు కుంతురు నరసింహమూర్తి, లకే రామకృష్ణ పాత్రుడు, డిఎఎసి మెంబర్ మినుముల కన్నా పాత్రుడు, వైసిపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ విస్తృత ప్రసారం

## ఆమ్ ఆద్మీ అల్లూరి జిల్లా ఇంఛార్జి సుజాత సల్మాన్



హుకుంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

మండలం కేంద్రంలో గల వారపు సంతలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జ్ మొస్య సుజాత సాల్మన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధాంతాలను విధి విధానాలను ప్రజా పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఢిల్లీ పంజాబ్‌లో జరుగుతున్న అభివృద్ధి, గత 7 సం.గా గిరిజన ప్రాతాల్లోని మారు మూల గ్రామంలో సామాజిక సేవ చేసిన అంశాలతో కూడిన కరపత్రికలను సంతలో వచ్చిన గిరిజనులకు ఇచ్చి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె అందరిని పలకరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నన్ని ప్రజల క్షేమాన్ని అభివృద్ధిని ఆకాంక్షించే ఆమ్ ఆద్మీ పార్టీని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని చీపురు గుర్తుకు ఓటు వేసి గిరిజన అభివృద్ధికి ముందుకొస్తున్న తనను ప్రోత్సహించి ఓటు ద్వారా ఆశీర్వదించాలని ఆమె కోరారు. గత ఏడు సంవత్సరాలుగా సామాజిక సేవలో ఉన్నానని అధికారం వస్తే ఇంకా ఎక్కువ మందికి మంచి చేస్తానని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వంతల ప్రసాద్ మహేష్ లక్ష్మి నాగలక్ష్మి సమూయేలు సిద్ధూ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెండాకొండలో పర్యాటకుల సందడి

హుకుంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో అత్యంత ఎత్తైన శిఖరంగా గుర్తింపు పొంది అభివృద్ధి చెందుతున్న సీతమ్మ పర్వతం (జెండాకొండ)లో శనివారం పర్యాటకులు భారీగా తరలివచ్చారు. శుక్రవారం రాత్రి ఆ ప్రాంతాల్లో బస చేసి శనివా రం ఉదయం ఈ అందాలను తిలకి స్తుంటారు. ఈ ప్రాంతాంలో రోడ్డు సౌకర్యం కల్పించి టూరిస్టులు బస చేయుటకు మౌళిక సదుపాయాలు అధికారులు కల్పిస్తే దేశ విదేశాల నుంచి పర్యాటకులు వచ్చి ప్రకృతి అందాలను చూసి ఆస్వాదిస్తారని స్థానికులు కోరుతున్నారు. కొంత మంది. పర్యాటకులు కొండలో గుడారాలు ఏర్పాటు చేసుకుని అక్కడే బస చేస్తున్నారు. మరి కొంతమంది పర్యాటకులు ఓలుబిడ్డ గ్రామంలో బస చేసి శనివారం వేకువజామునే కాలినడకన కొండలో చేరుకుని అక్క డ సుందర దృశ్యాలను ఆశక్తిగా తిలకిస్తున్నారు. కొండలో మంచు అందాలు, అందమైన మేఘాలు, సూర్యోదయం ప్రకృతి అందాలు, దింసా రాళ్ళు, తేనేపట్టు గుహలు, సీతమ్మ కొండ స్టాప్ యు పాయింట్ చూడడానికి చిన్న పిల్లలు సైతం కేరింతలు కొడుతూ సందడి చేస్తున్నారు. టూరిస్టులకు గైడ్గా వెళ్లిన ఓల్ బేడ్డ గ్రామస్తులు చందు, నిఖిల్, చెర్రీ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా కలెక్టర్ జిల్లా యంత్రాంగంతో జీకేవీధి మండలంలో

# స్పందన కార్యక్రమం ఏర్పాటు చేయండి

## 16 పంచాయితీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించండి

## -అరకు పార్లమెంట్ బిజెపి జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకూరి శేఖర్



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

జీకేవీది మండలంలో 16 పంచాయితీలలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని ఆ సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలో స్పందన కార్యక్రమం ఏర్పాటు చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐటీడీఏ పీవో అభిషేక్‌లకు కోరారు. మండలంలో అనేక గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాటు చేయకపోవడం రహదారుల సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో అనేక ప్రాంతాలలో అంబులెన్స్ వెళ్లలేని దుర్భరమైన పరిస్థితిలు ఏర్పడుతున్నాయని కొన్ని సందర్భాలలో ఆసుపత్రులకు తరలింపులో ఆలస్యం కారణంగా మార్గమధ్యంలోనే ప్రాణాలు పోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. తూతూ మంత్రంగా ప్రభుత్వాలు పనిచేయడంతో పాటు గిరిజన ప్రాంతాలలో పూర్తిస్థాయి అభివృద్ధి ప్రణాళికలు లేకపోవడంతో గిరిజన ప్రజానీకం తీవ్రంగా నష్టపోతుందని 77 ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో ఈనాటికి అనేక గ్రామాలు అభివృద్ధికి అట్టడుగున ఉన్నాయంటే ప్రజా ప్రతినిధులు అధికారుల వైఫల్యమేనని ప్రజా సమస్యలపై దృష్టి సారించి తమ ఆధ్వర్యంలో గూడెంకొత్తవీధిమండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు వేసే చర్యలు చేపట్టాలని పాడేరు కేంద్రంగా స్పందన ఏర్పాటు చేయడంతో జీకేవీధి నుండి పాడేరు వచ్చి తిరు గు ప్రయాణమవ్వడానికి చాలా సమయం వెచ్చించాల్సి వస్తుందని రాత్రి 10,11గం.కు స్వగ్రామాలకు చేరుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. జీకేవీధి కేంద్రంగా జిల్లా యంత్రాంగం స్పందన కార్యక్రమం ఏర్పాటు చేస్తే మండలంలో సమస్యలన్నీ తమకు తెలుస్తాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం దిశగా స్పందన కార్యక్రమం ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని కోరారు.

# టిడిపి అధినేత అక్రమ అరెస్టుకు నిరసనగా 100 కి.మీ.బైక్ ర్యాలీ

## ఎంవివి ప్రసాద్ ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన టిడిపి నేతలు -అక్రమంగా అరెస్టులు చేస్తారా?

## -అన్యాయాలను ఎదిరించి ముందుకు సాగుతాం : మాజీ జిసిసి చైర్మన్ ఎంవివి ప్రసాద్



గూడెంకొత్తవీధి/కొయ్యురు, అక్టోబర్,14 ప్రభాతవార్త

అక్రమ అరెస్టులతో టిడిపి నేతల అభిమానుల ప్రభంజనాన్ని ఆపలేరని దౌర్జన్యపు రాజకీయాలకు స్వస్తి పలకడానికి వైసీపీ ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ మాజీ జిసిసి చైర్మన్ ఎంవివి ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ కొయ్యూరు చింతపల్లి జికెవీధి మండలాల మీదుగా 100 కిలోమీటర్ల భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మణికుమారి మాట్లాడుతూ వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని అబద్ధపు సాక్ష్యాలతో మా అధినేత నారా చంద్రబాబు నాయుడు కేసును తారుమారు చేసే ప్రయత్నం జరుగుతున్నప్పటికీ నిజనిజాలు నిర్భయంగా బయటికి వచ్చి మా అధినేత ఆణిముత్యంలో బయటకు వస్తారని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులతో జైళ్లకు పంపిస్తే భయపడతామని అనుకుంటే పొరపాటేనని అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగుతామని ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు న్యాయం చేస్తామని రౌడీ రాజ్యానికి మెడలు వంచే సమయం దగ్గర పడిందని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్తారని ఆమె తీవ్రంగా ప్రతిఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు బొర్రా నాగరాజు, కొట్టగుల్లి సుబ్బారావు, మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్, మండల నాయకులు ముర్ల కోటేశ్వరరావు, కొర్ర బలరాం, మొట్టడం రామకృష్ణ, టిడిపి శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# జీవో నెం.21, 31లను రద్దు చేయాలి: ఏఐటియుసి



యలమంచిలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ విస్తృత స్థాయి సమావేశం కాంప్లెక్స్ వద్ద శనివారం నిర్వహించారు. ఈ సమావేశమునకు ఆంధ్రప్రదేశ్ ఆటో మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె.రహిమాన్, అనకాపల్లి జిల్లా ఆటో అండ్ మోటార్ యూనియన్ జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రమాదాల నివారణ పేరుతో గజిట్ నోటిఫికేషన్ 894, తీసుకువచ్చి వందల్లో ఉన్న ఫైన్లు వేళల్లో, వేళల్లో ఉన్న ఫైన్లు, లక్షల్లో ఉన్నాయని దీనికి అనుసంధానంగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం జీవో నెం.21, 31లను ప్రవేశపెట్టి ఆటో, మోటార్ రంగాల కార్మికులపై ఆర్టిఏ, పోలీసు వారితో కేసులు రాయిస్తూ అధిక జరిమానులు వసూళ్లు చేస్తున్నారని వివరించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రమాదాల నివారణ పేరుతో 894, గజిట్, నోటిఫికేషన్ తీసుకొచ్చి దీనికి అనుసంధానంగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం జీవో నెం.21, 31 లను ప్రవేశపెట్టి 100, ఉన్న ఫైన్లు 1,000 వేలల్లో ఉన్న ఫైన్లు, 10,000 నుంచి లక్షల్లో, ఫైన్‌లు రాస్తున్నారని సూచించారు. ఆటో మోటార్ రంగా కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21,31లను రద్దు చేయాలని, రోజువారి పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను జిఎస్టి పరిధిలో తేవాలి. యలమంచిలి ఏరియాలో అన్ని ప్రాంతాల్లో ఆటో, మోటార్ వాహనాలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలి డిమాండ్ చేస్తూ ఈనెల రాష్ట్రవ్యాప్తంగా 18న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు చేయాలని, ఆంధ్రప్రదేశ్ ఆటో మోటార్ వర్కర్స్, ఫెడరేషన్ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్అంత పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏ.నాగు, బి.అప్పల నాయుడు, గొర్రెల రాము, పి.నుకేసు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నక్కపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

నక్కపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

నక్కపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో 2002 -2003 సంవత్సరంలో చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థులు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు అప్పట్లో బోధించిన ఉపాధ్యాయులు పాల్గొంటారని కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త
25 Glorious years

# చంద్రబాబునాయుడును ఇబ్బంది పెడితే జైలు గోడలు బద్దలవుతాయి

## తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షుడు వేమలి చైతన్యబాబు

విజయనగరం అర్బన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త



విద్యార్థులకు, యువతకు ఉద్యోగాలు చేసుకోవడానికి అవసరమైన స్కిల్ కావాలని అందుకే ప్రపంచస్థాయి సంస్థ సిమెన్స్‌తో కలిసి స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేసి, వాటి ద్వారా స్కిల్ అందించడాన్ని చూసి జగన్మోహన్‌రెడ్డి ఓర్వ లేకపోయారని తెలుగు యువత పార్లమెంటు నాయకులు వేమలి చైతన్యబాబు అన్నారు. శనివారం పార్లమంఎటు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2021లో నమోదు అయిన కేసుని 2023 వరకు ఏం చేయకుండా, భవిష్యత్ గ్యారంటీతో ప్రజల్లోకి వెళ్ళి ప్రజలకు చంబ్రాబునాయుడు మరింత దగ్గరవుతున్నారన్న అక్కసుతో, రాజకీయ కక్షతో గత నెలలో అరెస్టు చేశారన్నారు. ఇన్ని రోజులైనా ఇప్పటికీ కోర్టుకు సరైన ఆధారాలు సమర్పించలేదంటే అక్రమ కేసు అని ప్రజలు నిర్ణయించుకున్నారని రాష్ట్ర ప్రజలంతా ఆయనకు మద్దతుగా ఉన్నారన్నారు. ఎంతో క్రమశిక్షణతో ఆహార నియమాలు పాటించే చంద్రబాబు జైలు వారిని గొంతెమ్మ కోరికలు కోరలేదని, వేడినీరు అందించమన్నా అందించకుండా వేదిస్తుండటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జైల్లో కనీసం సౌకర్యాలు కల్పించకపోవడం వల్లనే ఆరోగ్యవంతంగా ఇబ్బందులు పడుతున్నారని, డీహైడ్రేషన్ కూడా వచ్చింది అంటే ఏ విధంగా ఇబ్బంది పెడుతున్నారో అర్థం అవుతుందన్నారు. ఆయనేం నేరం రుజువు కాబడిన వ్యక్తి కాదని, ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో రిమాండ్‌లో ఉన్న వ్యక్తి అని, 14 ఏళ్ళు ప్రజలకు ముఖ్యమంత్రిగా సేవలు అందించిన వ్యక్తిని రాజకీయ కక్షతో ఇబ్బందులు పెట్టడం దారుణమని అన్నారు. ఆయుస్సులో ఆరోగ్యపరంగా ప్రభుత్వ ఇబ్బందులకు గురిచేస్తోందని విషయం తెలిసి ప్రజలు ఆందోళనలో ఉన్నారన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గొలగాన సురేంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొగిరి పైడిరాజు, రాష్ట్ర కార్యనిర్వాహక మద్దిల ప్రవీణ్, నియోజవర్గ అధ్యక్షుడు పెరిరెడ్లి సత్యనారాయణ, పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శిలు పాలూరి రాజినాయుడు, కర్రోతు రాజు, పార్లమెంటు కార్యదర్శి గంగిరెడ్ల సురేష్, గొల్లు దేవుడుబాబు పాల్గొన్నారు.

# పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలి

విజయనగరం అర్బన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త




దివ్యాంగులకు సహకరించేందుకు పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు సిఎస్ఆర్ నిధులను కేటాయించాలని కేంద్ర సామాజిక న్యాయ, సాధికార శాఖ సహాయ మంత్రి ఎ.నారాయణస్వామి తెలిపారు. ప్రస్తుతం 80 శాతం మేం సహాయాన్ని అందిసుతనానరని, ఇది శతశాతం కావాలన్నారు. శనివారం రాజీవ్ క్రీడా ప్రాంగణంలో అలింకో సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉపకరణలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైకల్యం అనేది భగవంతుని శాపం కాదని, మానవ తప్పిదమేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. వైద్యులు తప్పిదం కూడా లేక పోలేదని, చిన్నప్పుడే ఇంటి వద్దనే అంగవైకల్యాన్ని గుర్తించి వైద్యులు తగు వైద్యాన్ని అందించడం బాధ్యతగా బావించాలన్నారు. అలింకో సంస్థ ద్వారా పంపిణీ చేస్తున్న ఉపకరణాలు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగి ఉన్నాయని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ అంగవైకల్యం అంటే బాధలు అనే బావం ఒకప్పుడు ఉండేదని, నేడు ప్రజా ప్రభుత్వం భరో నిస్తూ మేం ఉన్నామనే నమ్మకాన్ని కలిగిస్తుందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అంగవైకల్యం కలిగిన వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నాయన్నారు. మెడికల్ క్యాంపుల నిర్వహణలో పాల్గొన్న వారికి భోజనం, రవాణా సౌకర్యాలను జడ్పీ నుంచి సమకూర్చడం ఆనందంగా ఉందన్నారు. ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదలకు అంగవైకల్యాన్ని అదిగమించడానికి కేంరద ప్రభుత్వం సహకరించాలని కోరగానే మంత్రి సానుకూలంగా సపందించి 3.25 కోట్ల రూపాయలను మంజూరు చేయడానికి ముందుకు వచ్చారని జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎమ్మెల్యేలు కంబాల జోగులు, కడుబండి శ్రీనివాసరావు, నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, అలింకో ఎం.డి సంజయ్‌మండల్, ఎంపిపిలు, జడ్పీటీసీలు, డిఆర్‌డిఎ మెప్మా పిడిలు కల్యాణ చక్రవర్తి, సుధాకర వికలాంగుల శాఖ ఏడి జగదీష్, ఎంపిడిఒలు జిల్లా అధికారులు లబ్దిదారులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31లోగా జగనన్న ఇళ్లులు పూర్తి చేయాలి

గుర్ల, అక్టోబర్ 14 ప్రభాతవార్త



జగనన్న ఇళ్లులు డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ రామచంద్రరావు తెలిపారు. శనివారం ప్రభాతవార్త అడిగిన ప్రశ్నకు ఆయన మాట్లాడుతూ నవరతానలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా మండలంలో 1964 ఇల్లు మంజూరు కాబడ్డాయి వీటిలో 1531 ఇల్లు పూర్తయ్యాయన్నారు. 96 ఇల్లు శ్లాబ్ ఎత్తు వరకు వచ్చాయని 26 ఇల్లు శ్లాబ్ వేశారని తెలిపారు. 111 ఇల్లు పునాది స్థాయిలో ఉన్నాయన్నారు. మిగిలినవి ఇల్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఇంతవరకు లబ్దిదారులకు సుమారు 25.30 కోట్ల రూపాయలు బిల్లులు అందజేయడం జరిగిందని తెలిపారు. నిర్మాణ దశలో ఉనన ఇల్లులు డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని కలెక్టర్ నుంచి ఆదేశాలు వెలువడ్డాయని తెలిపారు. ప్రతీ లబ్దిదారులు ఇల్లు నిర్మాణం సకాంలో పూర్తి చేయాలని, పూర్తి చేసే విధంఅ స్థానిక సిబ్బంది, నేతలు సహకరించాలని కోరారు.

# రహదారి భద్రత నియమాలు పాటించాలి సిఐ

రామభద్రపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ప్రతీ ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలని, లేకపోతే చర్యలు తప్పవని బొబ్బిలి రూరల్ సిఐ తిరుమలరావు హెచ్చరించారు. శనివారం సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్ రోడ్డు పక్కనే ఉన్న షాపుల యజమనాఉలు, ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. రామభద్రపురం జంక్షన్లో రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా పద్దతులు పాటించాలని లేకపోతే ప్రమాదాలు జరిగినపుపడు అందరూ బాధ్యులవుతారని హెచ్చరించారు. రహదదారి ప్రామాణాలు పాటించకపోతే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఐ సురేంద్రనాయుడు, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నిర్దోషిగా బటటకు రావాలి : సంధ్యారాణి

సాలూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త



టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్యం బాగుపడాలని అలాగే నిర్దోషిగా బయటకు రావాలని సాలూరు మండలం మరిపల్లి పంచాయతీ గంగన్నదొర వలసలో ఉన్న రామాలయంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం అక్కడికి చేరుకునన సంధ్యారాణికి ఆ గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన వైసిపి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు అగ్రహంగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో జగన్ పార్టీకి బుద్ధి చెబుతారన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ హయంలో సీఎంగా ఉన్న చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది భరోసా కల్పించారు. టీడీపీ అధ్యక్షుడు పరమేష్, సర్పంచ్ తొత్తడి నారాయణమ్మ, కసినబోయిన వెంకటరమణ, నూకరాజు, కొట్టిన బొర్రందొర, బాస్కరరావు, లక్ష్మినారాయణ, తొట్టడి అప్పారావు పాల్గొన్నారు.

# సేవలు వేల కట్టలేము!

కొత్తవలస, అక్టోబర్ 14 ప్రభాతవార్త




మండలంలోని మంగళపాలెంలోని శ్రీ గురుదేవ ట్రస్టు 25వ వార్షికోత్సవ సందర్భంగా ఎప.నారాయణస్వామి (మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపావర్మెంట్ ఆఫ్ ఇండియా) ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందకూరి రఘురాజు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, మాజీ ఎమ్మెలీస పి.మాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో ముందుగా గురదేవ చారిటబుల్‌ట్రస్టు గురుదేవా ఆసుపత్రి సందర్శించి లేయింగ్ పౌండేషన్ స్టోన్ పర్ సెరెబ్రల్ పాలసి బ్లాక్‌ని ప్రారంభించడం జరిగింది. గురుదేవ చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలకు ఆ ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీశ్‌కుమార్‌ను అభినందించారు. దివ్యాంగులకు ఉచిత కృత్రిమ అవయవాలు పంపిణీ జరిగింది. కృత్రిమ కాళ్ళు, చేతులు, వీల్ చైర్స్, బ్లైండస్టిక్స్, చంక కర్రలు, అంధులకు పెన్షన్లు, వృద్దులకు రేషన్, భజన సంఘం సభ్యులకు చీరలు పంపిణీ చేశారు.

# ఉచిత పశు గర్భకోశ చికిత్స శిబిరం

లక్కవరపకోట, అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని మార్లాపల్లి గ్రామంలో శనివారం ఎల్.కోట వెటర్నరీ డాక్టర కె.గాయత్రి ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ వ్యాధులు చికిత్సా శిబిరం నిర్వహించి వైద్యం అందజేశారు. శిబిరంలో 45 పశువులకు చూలు తనిఖీలు, కృత్రిమ గర్భదారణ ఇంజక్షన్లు ఎదకి రాని పశువులను, తింగ పొర్లుతున్న పశువులకు, గర్భకోశ వ్యాదులకు వైద్యం అందించినట్లు ఆమె తెలిపారు. అలాగే ఈ శిబిరంలో రైతులకు ఆడపెయ్యిల ఉత్పత్తి పథకం, పశుగ్రాస పెంపకం ప్రాముఖ్యత, ఉపాధిహామీ పథకం ద్వారా పశుగ్రాస పెంపకం, చలి కాలంలో పశు పోషణ యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కోసం తెలియజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంలో మరడాం సర్పంచ్ సూపర్

దత్తిరాజేరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త



వయస్సులో చిన్నవాడైన రాజకీయంలో అనుభవం లేకపోయినా విద్యావంతుడు ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్న మృదు స్వభావి అయిన మరడాం గ్రామ సర్పంచ్ భర్తపోతల శంకరరావు గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ రాకీయమే ఉద్యోగం లాగా పని చేస్తూ ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుని వారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని భరోసా కల్పించే మనో ధైర్యాన్ని ఇస్తున్నాడని గ్రామ ప్రజలు హర్ష ం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏ సర్పంచ్ చేయని విధంగా గ్రామాన్ని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య సహకారంతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశాడని ఎస్.హెచ్ 26 జాతీయ రహదారి నుంచి ఊర్లో రామ మందిరం సిపి రోడ్డు వేయించానని మధుర గ్రామమైన మర్రివలసకు సిసి రోడ్డుపని పూర్తి చేశానని గ్రామంలో కాలువలులో చెత్తను తీసే ట్రాక్టర్ ద్వారా బయటకు తరలించడం జరుగుతుందన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజల దగ్గర మనల్ని పొందున యువనాయకుడు మరడాం మదుర గ్రామమైన అడవి కొత్తవలస గ్రామంలో లోవోల్టేజి సమస్యతో ఉందని సర్పంచ్ అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగిన సమస్య పరిష్కారం కాలేదని ఆ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు న్యాయం చేస్తానన్నారు.

# ప్రతీ గ్రామంలో నిఘా : సిఐ దర్మారావు

శృంగవరపుకోట, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఎస్.కోట ఎస్ఈబి పరిధిలో ఉన్న ఎస్.కోట, జామి మండలాల్లో ప్రతీ గ్రామంలో బెల్ట్‌షాపులు ఏర్పాటు, నాటు సారా అమ్మకాలపై గట్టి నిఘా ఉంచామని వ్.కోట ఎస్ఈబీ సిఐ దర్మారావు తెలిపారు. జిల్లా ఎస్ఈబీ జాయింట్ డైరెక్టర్ ఎం.వెంకటరావు ఆదేశాలు మేరకు ఎస్.కోట, జామి మండలాల్లో ప్రతీ గ్రామంలో సిబ్బందితో దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామాల్లో గట్టి నిఘా ఉంచుతామని తెలిపారు. ఇప్పటికే నాటుసారా రవాణా అమ్మకాలనను పూర్తిగా అరికట్టామని అలాగే అక్రమ బెల్ట్‌షాపులు ఏర్పాటును కూడా అరికట్టామన్నారు. గతంలో గంజాయి డ్రగ్స్, మత్తు, పదార్థాలు నిషేదిత వస్తువులు సేవించడం వల్ల కలిగే అనర్థాలు గురించి గ్రామాల్లో ఎవర్నెస్ కార్యక్రమాలు నిర్వహించామని ఆయన తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో అక్రమ బెల్ట్‌షాపులు ఏర్పాటుపై గట్టి నిఘా ఉంచామని అలాగే 14,500 లోల్‌ఫ్రీ నెంబర్ కూడా గ్రామాల్లో ఏర్పాటు చేసి సమాచారం అందించాలని గ్రామస్తులను కోరుతున్నామని సిఐ దర్మారావు తెలిపారు.

# ఇదెక్కడి న్యాయం! ..పేదలపై ప్రతాపం

గరుగుబిల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని గొట్టువలస రెవెన్యూ పరిధిలో గల సర్వే నెం 272,273,274 నెంబరు ్లలో నిరుపేద రైతులకు ప్రభుత్వం 2008వ సంవత్సరంలో డి పట్టాలు అప్పటి ప్రభుత్వం ఇచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రైతులు తమ జీవితాన్ని వీటిపై ఆధారం చేసుకుని జీవిస్తున్నారు. అలాంటి ఆధారమైనటువంటి జీవితాన్ని నడిరోడ్డున పడే పని చేసే విధంగా రెవెన్యూ తీరు మారిందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఈ పేదల భూములను అటవీశాఖకు అప్పగించాలని తొందరపాటు తనంతో తప్ప తప్పు మీద తప్పు చేస్తున్నారు. పేదల పక్షాన నిలబడాల్సినటువంటి అధికారులు నిర్లక్ష్యంగా ఒంటెద్దు పోకడల మాదిరిగా ప్రవర్తించడం మండల ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తూ ఉంది. ఈ అటవీశాఖ భూమి విషయంలో మండల రెవెన్యూ అధికారులు బలవంతంగా రైతులు వద్ద నుంచి భూములు తమ అధీంలోకి తీసుకోవాలని ఉద్దేశ్యంతో బెదిరింపు చర్యలు చేపడతా ఉన్నారని, బాదితులు ఇదేమిటని ప్రశ్నిస్తే మీ రరేషన్ కార్డు, పెన్షన్లు, అలాగే ప్రభుత్వ పథకాలు అనేవి లేకుండా చేస్తామని అధికార జులుం చూపిస్తూ ఉన్నారు.అలాగే ఇదే కొండ ప్రాంతంలో మైనింగ్ ఇచ్చినటువంటి 45 ఎకరాలను ఈ అధికారులు ఎందుకు అటవీశాఖకు మొదలయించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేసు_న్నారు. అధికారులు చూపించినటువంటి 279 గల భూమి ఎక్కడుందో అధికారులు తెలపాలని అధికారులు చూపించినటువంటి 279 భూమిని మాత్రమే అటవీశాఖకు అప్పగించాల్సి ఉండగా మాకు డీ పట్టాలి ఇచ్చినటువంటి భూములపై అధికారులు పట్టు పట్టి మాకు ఇచ్చినటువంటి భూములను స్వాదీనం పరుచుకోవాలనుకోవడం ఇది ఎక్కడ న్యాయం అని బాధితులు వారి బాధను వెల్లబుచ్చుచున్నారు.

## మా కన్నీళ్లకు కారణం అధికారులు

మా పిల్లాపాపలను వదిలి రాత్రింభవల్లు అనకుండా, రాయురప్పను తీసివేసి చదును చేసి సాగు చేస్తే, మా జీవనాధారానికై పలు చెటలను వేసుకుని తల్లిలా చూసుకుంటున్నటువంటి మా నేల తల్లిని, మాకు కాకుండా చేసేందుకు అధికారులు తీరు మా కళ్లల్లో కన్నీళ్ళు రాక మానడం లేదు అని పలువురు రైతులు గగ్గోలు పెడుతున్నారు. కష్ట జీవులపై కనికరం లేనటువంటి అధికారులు తీరు బాధితులు కుటుంబాలలో కన్నీరు మిగిల్చే విధంగా వ్యవహరించడం సరికాదని బాదిత రైతులు వాపోతున్నారు.

## బాదిత రైతులకు సీపీఎం పార్టీ తోడుగా ఉంటుంది ...

రైతుల పట్టా భూములను బలవంతంగా అటవీశాఖకు బదలాయించడం సమంజసం కాదని సీపీఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు విమర్శించారు. గొట్టివలస, ఉల్లిభద్ర రెవెన్యూ పరిధిలో అటవీశాఖకు బదలాయించి తలచిన భూములను శనివారం సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న రైతులకు 2008లో ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని ఆ భూములపై రైతులు విలువైన టేకు, నీలగిరి మొక్కలను నాటే వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. గరుగుబిల్లి మండల రెవెన్యూ అధికారులు నిబంధనలకు విరుద్ధంఅ సర్వే నెంబర్ 272,273,274లో ఉనన రైతులను కనీసం సంప్రదించకుండా వారి భూములను అటవీశాఖకు బదలాయించారని ఈ చర్య చట్టపరంగా తీవ్ర తప్పిదమని తెలిపారు. అటవీశాఖకు బదలాయించిన భూమి సర్వే నెంబర్ 279గా అధికారులు పేర్కొని 272,273,274 సర్వే నెంబర్లలో పట్టాలు పొంది సాగులో ఉన్న రైతులను భూముల నుంచి తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.. చటాటన్ని కాపాడాల్సిన రెవెన్యూ పోలీస్ యంత్రాంగం గరుగుబల్లి మండలంలో చట్టాన్ని ధిక్కరిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి.వి.రమణ, రైతు ప్రతినిధులు బొండపల్లి ప్రసాదరావు, బోను శంకరరావు, బోనెల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఉన్నతమైన వైద్య పరీక్షలు నిర్వహించాలి

కురుపాం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి హౌస్ అరెస్టులో ఉంచి రిమాండ్‌గా పరిగణించాలి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్ అన్నారు. శనివారం కురుపాం మండల కార్యక్రమంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఆరోగ్యం ప్రమాదకరంగా ఉందని అయితే జగన్మోహన్‌రెడ్డి సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి చంద్రబాబు ఆరోగ్యం గురించి హేళనగా మాట్లాడటం వారి సంస్కార హీనతు తెలియజేస్తుందన్నారు. సజ్జల కనుసైగతో పనిచేస్తున్న పోలీస్ యంత్రాంగంపై మాకు నమ్మకం లేదు రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగాన్ని తన గుప్పెట్లో పెట్టుకుని చంద్రబాబు ప్రజలకు దూరం చేయాలని కుట్ర చేస్తోందన్నారు. సుప్రీంకోర్టులో కేసు జరుగుతున్నందున చంద్రబాబు ఆరోగ్య కారణాల రీత్యా తక్షణమే ఆయనను మల్టీ స్పెషలిటీ హాస్పటల్లో వైద్య పరీక్షలు నిర్వహించి హౌస్ రిమాండ్‌కు అనుమతి ఇవ్వాల్సిందిగా సుప్రీంకోర్టును కోరుతున్నామన్నారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కలుగజేసుకుని ఆయనకు కేంద్ర ప్రభుత్వం భద్రతా వలయం జెడ్ కేటగిరిలో హౌస్ రిమాండ్‌కు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం మండల కన్వీనర్ కొండయ్య, ఎస్.టి సెల్ అధికార ప్రతినిధి కృష్ణబాబు, కురుపాం అసెంబ్లీ యువత కార్యదర్శి ఆరిక సాయి, కలిశెట్టి శ్రీను, కర్రి శ్రీను, వెంకటరమణ, చంటి, నాయకులు పాల్గొన్నారు.

# మళ్ళీ జగనన్నే రావాలి : ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఏ ప్రాంతానికి వెళ్ళినా మళ్లీ జగనన్న రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం జామి మండలం విజినిగిరి సచివాలయం పరిధిలోని తానవరంలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సచివాలయం వాలంటీర్ వ్యవస్థలు ద్వారా ప్రజల వద్దకే పరిపాలన అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం సీఎం జగన్‌కు రెండు కళ్లు లాంటివని ఆదిశగా పరిపాలన అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గొర్లె సరయు, మండల వైసిపి అధ్యక్షుడు గొర్లె రవికుమార్, మండల జెసిఎస్ ఇన్‌చార్జి ఇన్‌చార్జి శివరెడ్డి చంద్రునాయుడు, మాజ వస్ ఎంపిపి ఎస్.నారాయణరావు, పలువురు వైసిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం

లక్కవరపుకోట, అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం నుంచి శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు వేద పండితులు అక్కాజోష్యుల శ్రీహరి శర్మ తెలిపారు. నేటి నుంచి 25వ తేదీ వరకు తొమ్మిది రోజులు అమ్మవారి అవతారానుసారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహిస్తామని గోత్రనామాలతో పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే 21వతేదీ శ్రీ వెంకటేశ్వర స్వామివారికి విశేష అబిషేకంతో మాల సేవ నారాయణ హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మత్స్యకారులకు అండగా వైసిపి ప్రభుత్వం

పాచిపెంట, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మత్స్యకారులకు అండగా వైసిపి ప్రభుత్వం ఉంటుందని ఎంపిపి బి.ప్రమీల అన్నారు. మండల కేంద్రం స్థానిక పెద్దగెడ్డ జలాశయంలో శనివారం చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి బి.ప్రమీల మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి ఏ ఆశయ సాధనకై ఈ పెద్దగెడ్డ జలాశయం నిర్మాణం చేపట్టారో ఈ రోజు అతని తనయుడు నేటి ముఖ్యమంత్రి వై.ఎస.జగన్మోహన్‌రెడ్డి ఆ దిశగా పరిపాలన చేయడం జరుగుతుందన్నారు. ఈ పెద్దగెడ్డ జలాశయం ద్వారా సుమారు 200 మంది గిరిజన మత్స్యకార రైతులు, చేపలను వేలాడుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అలాగే అర్హుడైన ప్రతి ఒక్క మత్స్యకార రైతుకి కూడా మత్స్యకారి పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. సబ్సిడీ ద్వారా చేపలు పట్టుకునేందుకు వలలు కూడా అందించడం జరుగుతుందన్నారు. చేపల వేటకు వెళ్ళే సమయంలో ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతి చెందితే ఆ కుటుంబానికి వైఎస్సార్ మత్స్యకార బీమా ద్వారా పది లక్షల రూపాయుల ప్రభుత్వం అందిస్తుందన్నారు. దురదృష్టవశాత్తూ ఇటీవలే మన పెద్దగెడ్డ జలాశయంలో ఈదురుగాలులు బీభత్సానికి ఇద్దరు మత్స్యకారుల మృతి చెందడం జరిగిందని, అయితే ఇందులో ఒకరికి మాత్రమే సబ్యత్వ నమోదు, వైఎస్సార్ మత్స్యకార బీమా ఉండటం వల్ల బీమా డబ్బులు పది లక్షల రూపాయలు అందుతున్నాయని, మరో వ్యక్తికి సభ్యత్వంతో పాటు బీమా లేక పోవడం వల్ల ఒక కూపాయి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. మృతి చెందిన వ్యక్తికి బార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని వారి జీవితాలు ఈ రోజు రోడ్డున పడ్డాయన్నారు. ఈ పెద్ద గెడ్డ జలాశయంలో చేపలు పట్టకుండా ఎవరైతే జీవనం సాగిస్తున్నారో వారందరిక కూడా సభ్యా నమోదు చేయాలని, వారందరిక బీమా చేయించే బాధ్యత కూడా మత్స్యకార శాఖాధికారులలే తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు, పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి పాచిపెంట వీరంనాయుడు, వైస్ ఎంపిపి కొండపల్లి రవీంద్రనాద్, సా ్థనిక సర్పంచ్ ఇజ్రాడ అప్పలనాయుడు, స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రి మహోత్సవాలు కరపత్రాలు విడుదల

విజయనగరం అర్బన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త



స్థానిక బొండాడవీధిలో 130 సంవత్సరాలుగా వేం చేసియున్న శ్రీ మహాగణపతి కామాక్షి సమేత ఏకాంబరేశ్వరస్వామి వారి దేవాలయంలో దసరా నవరాత్రుల మహోత్సవం సందర్భంగా అక్టోబర్ 15వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడునని పాలక మండలి అధ్యక్షుడు సోమరాజ్ విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రదాన అర్చకులు ఓంకార ఆచార్య సిద్దాంతి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 15వతేదీ ఆదివారం కామాక్షి అమ్మవారి చెంత కలశస్థాపన ఏర్పాటు చేసి ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, కార్పొరేటర్ కేదారిశెట్టి సీతారామూర్తి విచ్చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు అమ్మవారికి కుంకుమార్చనలు, విశిష్ట పూజలు 108 మంది సువాసినిలచే శ్రీ చక్ర కుంకమార్చన జరుగుతుందన్నారు. అక్టోబర్ 20వ తేదీన మహిళ మండలి సభ్యులచేత అమ్మవారికి ఊరేగింపు సారె సమర్పించడం జరుగుతుందన్నారు. నవరాత్రులలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాఉ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగాధరాచారి, కాకినాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షుడు సోమరాజ్ చేతుల మీదుగా ఉత్సవాలు కరపత్రాలు విడుదల చేశారు.

# వైసిపిని వీడి టీడీపీలో చేరికలు

మక్కువ, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని చప్పబుచ్చింపేట పంచాయతీ గున్ని కొండవలస, మోసూరు వలస, మూకలవలస గ్రామాల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశంపార్టీలోకి చేరారు. సాలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి, మక్కువ మండల సీనియర్ నాయకులు మావుడి ప్రసాద్ నాయుడు, గ్రామస్తులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం తూరుమామిడి గ్రామంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించి గడపగడపకు వెళ్ళే చంద్రబాబు అక్రమ అరస్టునుపై గ్రామస్తులతో వివరించి కరపత్రాలను పంచారు. ఈ కార్య క్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు గుల్ల వేణుగోపాలరావు, చింతల తవిటినాయుడు మింది సింహచలం, బొంగు వాసుదేవరావు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరిమాను చెట్టు తరలింపు నేడు

## ఏర్పాట్లును సమీక్షించిన అదనపు ఎస్.పి, ఆర్‌డిఓ -15వేల మందికి అన్నదానానికి గ్రామస్తుల ఏర్పాట్లు -హాజరు కానున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, ఎంఎల్ఎ బడ్డుకొండ

నెల్లిమర్ల, అక్టోబరు 14 ప్రభాతవార్త

జరజాపుపేటలో వెలసిన పైడితల్లమ్మ చెట్టును గట్టి పోలీసు భద్రత మధ్య ఆదివారం విజయనగరానికి తరలించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. వారం రోజుల కిందట జరజాపుపేటలో తుమ్ము వెంకటరమణ, సన్యాసిరావు, అశోక్‌కుమార్‌లకు చెందిన చింతచెట్టును సిరిమానుచెట్టుగా ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గత వారంలో రోజులుగా వేలాది మంది భక్తులు ఆ చెట్టు వద్ద పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే రాత్రి పూట జరజాపుపేట గ్రామస్తుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 31వ తేదీన విజయనగరంలో సిరిమాను ఉత్సవం జరుగునున్న దృష్ట్యా చెట్టు వద్ద పూజలు అనంతరం కొట్టివేసి విజయనగరం హుకుంపేటలోని పూజారి వెంకటరావు ఇంటికి తరలించనున్నారు. ఇందుకోసం వందలాది మంది పైడిమాంబ భక్తులతో పాటు పోలీసులు ఆదివారం ఉదయానికి జరజాపుపేట చేరుకోనున్నారు. ఉదయం 8 గంటలకు తొలుత పూజారి వెంకటరావు గ్రామానికి చెందిన అమ్మవార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమానికి నెల్లిమర్ల ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడుతో పాటు రాష్ట్ర ఉపసభాపతి, విజయనగరం ఎంఎల్ఎ కోలగట్ల వీరభద్రస్వామి , పలువురు జిల్లా స్థాయి అధికారులు హాజరు కానున్నారు.

## ఏర్పాట్లను సమీక్షించిన అధికారులు

సిరిమాను చెట్టు తరలింపులో భాగంగా చెట్టు వద్ద ఏర్పాట్లును జిల్లా అదనపు ఎస్పి అస్మా ఫర్హీన్‌తో పాటు విజయనగరం ఆర్‌డిఓ సూర్యకళ తదితరులు శనివారం చెట్టు వద్దకు వచ్చి ఏర్పాట్లను సమీక్షించారు. అలాగే భోగాపురం సిఐ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 15వేల మందికి అన్నదానానికి ఏర్పాట్లు

సిరిమాను చెట్టు తరలింపును దృష్టిలో పెట్టుకుని ఆదివారం జరజాపుపేట చేరుకునే భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాదానికి జరజాపుపేట గ్రామ పెద్దలు భారీ స్థాయిలో ఏరా ్పట్లు చేశారు. నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు జరజాపుపేట గ్రామ పెద్దలు మద్దిల వాసు, నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, నల్లి శేఖర్, మద్దిల శ్రీను, అవనాపు సత్యనారాయణ, కాళ్ల రాజశేఖర్, పోలుబోతు సత్యనారాయణ,మద్దిలశ్రీను, మద్దిల మురళీకృష్ణ, మద్దిల రాంబాబు, కింతాడ కళావతి, కాళ్ల సత్యవతి, తాలాడ సన్నిబాబు, కిల్లంపల్లి రామారావు తదితరులు యువకులు కమిటీగా ఏర్పడి 15 వేల మంది కి అన్నదానానికి ఏరా ్పట్లు చేశారు. గ్రామంలో మూడు చోట్ల ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.



నేటి అలంకరణ

# శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి



"హ్రీంకారారసన గర్భితానల శిఖాంసౌః క్లీం కళాం బిభ్రతీం
సౌవర్ణాంబర ధారిణీం వరసుధాధౌతాం త్రినేత్రోజ్జ్వలామ్
వందే పుస్తక పాశమంకుశధరాం స్రగ్భూషితాముజ్జ్వలాం
తాంగౌరీం త్రిపురాంపరాత్పరకళాం శ్రీచక్ర సంచారిణీమ్"

శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజు దుర్గమ్మ బాలాత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిస్తుంది. త్రిపురుని భార్య త్రిపుర సుందరీదేవి, అంటే ఈశ్వరుడి భార్య అయిన గౌరిదేవి అని అర్థం. మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం త్రిపుర సుందరీదేవి అధీనంలో ఉంటాయి. అభయహస్త ముద్రతో, అక్షమాల ధరించిన ఈమెను ఆరాధిస్తే మనోవికారాలు తొలగిపోతాయి. ఈతల్లి నిత్యసంతోషాన్ని ప్రసాదిస్తుంది. త్రిపుర సుందరీదేవి శ్రీచక్రంలోని త్రిపురాత్రయంలో మొదటి దేవతగా భక్తులచే పూజలందుకుంటుంది. షోడశ విద్యకు ఈమే అధిష్టాన దేవతగా నిలిచివుంటుంది. అందుకే ఉపాసకులు త్రిపుర సుందరీదేవి అనుగ్రహం కోసం బాలార్చన చేస్తారు. సత్సంతానాన్ని అనుగ్రహించే దేవతగా త్రిపురసుందరీదేవి భక్తుల పూజలందుకుని వారిని అనుగ్రహిస్తుంది. ఈ రోజు రెండు నుంచి పదేళ్లలోపు బాలికలను అమ్మవారి స్వరూపంగా పూజచేసి కొత్త బట్టలు పెట్టాలి.

**అలంకారం :** అమ్మవారిని లేత గులాబీ వర్ణంతో లేదా కనకాంబరం వర్ణంతో వున్న పట్టుచీరను అలంకరిస్తారు.

**మంత్రం :** "ఓం ఐం హ్రీం శ్రీం బాలా త్రిపుర సుందర్యై నమోనమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**నైవేద్యం :** అమ్మవారికి బెల్లం పరమాన్నం కట్టెపొంగలి చేయాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

# మహిళా సాధికారత కోసం ..

మహిళా సాధికారత కోసం తన కెరియర్‌ను వదులుకున్నారు ఈమె. దేశవ్యాప్తంగా వేలాదిమందికి పుట్టగొడుగుల పెంపకంలో శిక్షణనిచ్చి ఆర్థికస్వావలంబన కల్పించారు. 'మష్రూం లేడీ ఆఫ్‌ఉత్తరాఖండ్'గా పేరు తెచ్చుకున్న డాక్టర్ హిరేషా వర్మం మనోగతమిది.

నాన్న సైన్యంలో కమాండెంట్. దీంతో దేశ సరిహద్దు ప్రాంతాల్లోనే నా బాల్యమంతా గడిచింది. నాసిక్‌లో డిగ్రీ, చెన్నై నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హెచ్‌ఆర్‌లో హ్యూమన్ రిసోర్స్‌లో మాస్టర్స్ చదివా. దూరవిద్యలో ఎంబిఎ తర్వాత టాటా టెలికాంలో రెండేళ్లు ఉద్యోగం చేశా. ఆ అనుభవంతో 'హంజెన్ టెక్నాలజీస్' 2010లో హంజెన్ కన్సల్టెంట్స్ ప్రాకంభించా. ఉత్తరాఖండ్‌ను 2013లో వరద ముంచెత్తింది. సహాయక చర్యల్లో పాల్గొనడానికి ఓ ఎన్జీవోతో కలిసి.. దుస్తులు ఆహారం, నిత్యావసర వస్తువులూ అందించా. మగవాళ్లు పట్టణాలకు వలస వెళ్లడంతో పిల్లలు, మహిళలే అక్కడెక్కువ కనిపించారు. నిరక్షరాస్యతతో వారెవరికీ ఉపాధిలేదు. అడవి నుంచి కట్టెలు తెచ్చి అమ్మి పిల్లలను పోషిస్తుంటారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాతా వారే గుర్తొచ్చేవారు. నావంతు సాయమేదైనా చేయాలనిపించింది.

**శిక్షణ ఇచ్చి.....** ఆ పర్వత ప్రాంతాల్లో పుట్టగొడుగుల పెంపకం విజయవంతం అవుతుందని తెలిసింది. అందులోనే వారికి శిక్షణనిస్తే మంచిదనిపించి అధ్యయనం ప్రారంభించా. నిపుణులను కలుసుకున్నా. సోలాన్‌లోని ఐసిఎఆర్- డైరెక్టరేట్ ఆఫ్ మష్రూమ్ రిసెర్చ్ (డిఎమ్మార్) సెంటర్‌లో శిక్షణ తీసుకున్నా. ప్రభుత్వ శిక్షణా తరగతుల్లో చేరి మెలకువలు తెలుసుకొన్నా. మా క్వార్టర్స్‌లోని చిన్న గదిలో ఆయిస్టర్ పుట్టగొడుగులు పెంచా.



ఆ తర్వాత ఉత్తరాఖండ్‌కెళ్లి మహిళలను కలుసుకొని వీటి పెంపకం ద్వారా ఉపాధి పొందొచ్చంటే ఎవరూ నమ్మలేదు. వాటి వల్ల కలిగే లాభాలను వివరించా. ఉచిత శిక్షణనిచ్చి, దానికి కావాల్సినవన్నీ అందించా. మొదట అయిదుగురు, ఆ తర్వాత 10 మంది వచ్చారు. ఇప్పుడా సంఖ్య 5 వేలకు చేరింది. వారు పండించేవాటిని మార్కెటింగ్ చేయడానికి 2015లో 'హన్ ఆగ్రో కేర్' ప్రారంభించా. రూ.60 లక్షల బ్యాంకు రుణంతో యూనిట్‌నీ మొదలుపెట్టా.

**తెలంగాణాలోనూ...** చైనా వెళ్లి ఈ సాగు గురించి మరింత తెలుసుకొన్నా, డిఎమ్మార్ సహకారంతో హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్మూ-కశ్మీర్, మహారాష్ట్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వేలమంది మహిళలకు శిక్షణనిప్పించి ఆర్థిక స్వావలంబన పొందేలా చేస్తున్నా. హైదరాబాద్ మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వైజాగ్ భారతీయ ఇంజినీరింగ్ సైన్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ సహకారంతో మహిళలకు శిక్షణ ఇప్పిస్తున్నా. ఈ సాగుకుకావాల్సిన సేంద్రియ ఎరువును ప్రభుత్వమే అందించేది. కొవిడ్‌లో పంపిణీ ఆగింది. దీంతో సొంతంగా ఎరువు తయారీ నేర్పించా. ఇది కూడా వారికి ఉపాధి మార్గమైంది. అలగే



ఆర్డర్లు లేక పండించిన పుట్టగొడుగులు వృథా కాకుండా పచ్చళ్లు అప్పడాలు, కుకీస్ వంటివాటి తయారీలో శిక్షణనిచ్చా. చైనా, ఇండోనేషియాల నుంచి మెడిసినల్ మష్రూమ్‌లు వనకు దిగుమతి అవుతుంటాయి. వీటి పెంపకాన్ని నేర్చుకొని శిక్షణనిచ్చా. మిగతవాటికన్నా వీటి ధర 5వ రెట్లు ఎక్కువ. గతంలో ఉపాధి లేనివారంతా నెలకిప్పుడు రూ.15 వేల ఆదాయం పొందుతున్నారు. విదేశాలకూ ఎగుమతి చేస్తున్నాం. అలాగే 'హన్ ఆగ్రో కేర్ టర్నోవర్ రూ.3 కోట్లు. ఎంటర్‌ప్రైజింగ్ ఉమెన్ ఆంత్ర ప్రెన్యూర్, 'మష్రూం లేడీ ఆఫ్ ఉత్తరాఖండ్ వంటి 50కి పైగా అవార్డులను అందుకోవడం గర్వంగానూ ఉంది. ❑



## నేడు అటుకుల బతుకమ్మ


బతుకమ్మ సంబురాల్లో రెండవ రోజైన అశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు అటుకులు పెట్టతారు. కాబట్టి అటుకుల బతుకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు, తదితర పూలను రెండు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** బెల్లం, అటుకులు

## చెలి చిట్కా

వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘనపదార్థా లను మానేసి, కేవలం ద్రవపదా ర్థాలను మాత్రమే తీసుకోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినాలు వెలుపలికి పోతాయి. ❑

# ఆరోగ్యానికి నేతి కాఫీ




**బ్లాక్,చాక్లెట్, కోల్డ్.. అంటూ బోలెడు కాఫీలు తాగుంటారు. మరి.. ఫీ కాఫీ? కాఫీలో నెయ్యేంటీ అని ఆశ్చర్యపోకండి. ఆరోగ్యానికి ఇది చాలా మంచిది అంటున్నారు నిపుణులు.**

● అమ్మాయిలు, మహిళల్లో హార్మోనుల్లో అసమతౌల్యత పెద్ద సమస్య. ఫీ కాఫీ ఆ సమస్యను అదుపులోకి తేవడంలో సాయపడుతుంది అంటున్నారు నిపుణులు. ఆరోగ్యం బాగుండాలి, బరువు తగ్గాలి అనుకునే వారికి ఫీ కాఫీ ఉత్తమ ఎంపిక. కప్పు కాఫీలో టేబుల్ స్పూను నెయ్యి కలిపి పరగడుపునే తీసుకోమంటున్నారు. దీనివల్ల తర్వాత ఏం తీసుకున్నా శరీరంలో ఇన్సులిన్ శాతం పెరగకుండా చూసుకుంటుందట. మధు మేహం, మెటబాలిజం సమస్యలున్న వారు దీనిని ప్రయత్నించవచ్చు. కెఫిన్‌తో కొందరిలో ఆందోళన లాంటివి పెరుగుతాయట. అలాంటి వాటిని నెయ్యి తగ్గిస్తుంది.

●. నెయ్యి ఆహారాన్ని తేలిగ్గా జీర్ణం చేయడమే కాదు. త్వరగా శక్తి నిస్తుంది. దీన్నో కొవ్వు పదార్థంగా చూస్తాం కానీ.. జీర్ణక్రియను మెరుగుపరుస్తూ శరీరంలో పేరుకున్న కొవ్వును తగ్గిస్తుంది. అలా బరువును అదుపు చేయడంలోనూ సాయపడుతుంది. పాలు, నెయ్యి పడని వారు మాత్రం డైటీషియన్ సలహా తీసుకోడం మంచిది. ● మెటబాలిజం మెరుగు పడాలంటే ఉదయాలను కొవ్వు, ప్రొటీన్లతో కూడిన ఆహారంతో మొదలు పెట్టాలటారు. అలాంటివారూ ఫీ కాఫీని పరగడుపున ఎంచుకోవచ్చుట. వ్యాయామానికి ముందు దీన్ని తీసుకుంటే శరీరానికి ఇంధనంగా పనిచేస్తుంది. అయితే రోజులో రెండుసార్లకు మించి మాత్రం ఈ కాఫీ వద్దు. ముఖ్యంగా సాయంత్రం 5 తర్వాత దీన్ని తీసుకోవద్దు. నిద్రలేమికి కారణమవుతుంది. ❑

# అటుకుల ప్రసాదాలు


## అటుకుల కేసరి..



**కావలసినవి :** అటుకులు, చక్కెర- కప్పు చొప్పున, నెయ్యి- అర కప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకులు వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి, కొద్దిగా నీళ్లు పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియబెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపాలి. అంతే కేసరి.

## బెల్లం మిఠాయి..



**కావలసినవి :** అటుకులు-2 కప్పులు, కొబ్బరి తురుము-కప్పు, బెల్లం-పావుకిలో, నెయ్యి-కప్పు, యాలకుల పొడి-అర చెంచా, నువ్వులు-అరకప్పు, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు.

**తయారీ :** జీడిపపన్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి.. అందులో కొబ్బరి తురుము, జీడిపప్పు, కిస్మిస్ వేయాలి. కాస్త ఉడకనిచ్చి, అటుకులు, మిగిలిన నెయ్యి వేయాలి. రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, కలియతిప్పి, దించేసరి. అటుకులు, కొబ్బరి బెల్లంతో రుచికరమైన కొబ్బరి మిఠాయి తయారైపోతుంది.

## మోదకం...



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, నెయ్యి-కప్పు, బెల్లం-పావు, యాలకుల పొడి- అరచెంచా, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు, నచ్చిన ఫుడ్ కలర్ - కొద్దిగా.

**తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి-అందులో అటుకుల పొడి, యాలకుల పొడి, జీడిపప్పు, కిస్మిస్, ఫుడ్‌కలర్ వేసి కలపాలి. ఆ మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.

## లడ్డు



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, పంచదార-కప్పు, కొబ్బరితురుము-అర కప్పు, యాలకుల పొడి- అర చెంచా, నెయ్యి-తగినంత, జీడిపప్పు, కిస్మిస్- అరకప్పు.

**తయారీ :** కడాయిలో కాస్త నెయ్యి వేసి అటుకులు వేయించాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి ఇంకాస్త వేయించాలి. చల్లారాక గ్రైండ్ చేసి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో జీడిపప్పు, కిస్మిస్, పంచదార పొడి, నెయ్యి వేయాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలియతిప్పి.. చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. ఇంకా తియ్యగా కావాలనుకుంటే.. మిక్స్‌డ్ ఫ్రైట్ జామ్ కొద్దిగా కలపవచ్చు. ఇవి వారం పాటు తాజాగా ఉంటాయి.

## తియ్యటి అటుకులు...



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, కొబ్బరి పాలు-రెండు కప్పులు, పంచదార-కప్పు, ఆకుపచ్చ ఫుడ్ కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసికలియతిప్పికొద్దిగా ఉడికించి దించేయాలి.ఈ తియ్యటి అటుకుల పైన కాస్త కొబ్బరి కోరు చల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షనీయంగా ఉంటుంది. ❑

# ఆడ,మగ తేడాలెందుకు?

**పిల్లలను ఆడ, మగ తేడా లేకుండా** పెంచాలంటున్నారు నిపుణులు. ప్రస్తుతం ఇద్దరికీ సమానంగానే చదువు చెప్పించడం, ఉద్యోగర్హతలను అందించడంలో తల్లిదండ్రులు ముందడుగు వేస్తున్నారు. అయినా.. 'జెండర్ న్యూట్రల్ లైఫ్ స్కిల్స్'ను ఇంటి పనుల వంటివాటితో చిన్నప్పుడే పిల్లలకు నేర్పించాలని చెబుతున్నారు.



అన్నం తిన్న కంచం నుంచి తాగిన కాఫీ కప్పు వరకు ఇంట్లో అక్క లేదా చెల్లి కడగాల్సిందే. ఆడపిల్లలా నీకెందుకురా ఆ పనులు అంటూ అబ్బాయలను మందలించే అలవాట్లు ప్రస్తుతం కాస్తంత తగ్గాయి. అయినా ఎవరి పని వాళ్లు చేసుకోవడాన్ని బాల్యం నుంచే అలవరచడం మంచిది. ఇంట్లో ప్రతి పనినీ చేసే విధానాన్ని పిల్లలకు అలవరచాలి. అవసరం అయితే పనుల్ని విభజించి కొన్ని పనులు ఒక వారం ఒకరికి, తర్వాత మరొకరికి కేటాయించాలి. ఫలానా పని అమ్మాయిలదే అని కాకుండా ఏ పనైనా ఎవరైనా చేయొచ్చు అనే ఆలోచనాధోరణి చిన్నప్పటి నుంచే ఆడ, మగ ఇద్దరికీ అలవాటవ్వాలి. ఆడపిల్లలు, మగపిల్లలనే తేడా లేకుండా సమానంగా పనులు నేర్పించగలిగితే వారిలో పెడధోరణి కనిపించదు.

**వంటింట్లో...** మగపిల్లలను కూరగాయలు తరగమని, ఆడపిల్లలను వారికి సాయం చేయమని చెప్పాలి. లేదా ఇద్దరినీ కలిసి వంట చేయడం నేర్చుకోమనాలి. దీంతో సమానత్వమే కాదు, పోషక విలువల గురించీ తెలుసుకుంటారు. ఆహారంపై అవగాహన తెచ్చుకుంటారు. రోజూ కనీసం అరగంటైనా వంటింట్లో పిల్లలకు అవకాశ మివ్వాలి. దాని కోసం చదువు, క్రీడల సమయాన్ని సమన్వయం చేసుకోవడం నేర్పిస్తే చాలు. వంటలో కావాల్సిన నైపుణ్యాలూ వస్తాయి.

**ఆర్థికపరమైన...** ఇంటికయ్యే ఖర్చుల నుంచి వారి చదువుల వరకు పిల్లలకు అన్నీ చెప్పాలి. ఒక నెలకు.. వారినే ప్రణాళిక వేయమనాలి. సలహాలు మాత్రమే ఇస్తూ గమనించాలి. వారిలో ఎవరు చురుకుగా నిర్ణయాలు తీసుకుంటున్నారో, తేలికగా సమస్య లను పరిష్కరిస్తున్నారో.. గుర్తించి, మిగతా వారికి ఆ నైపుణ్యాలను అవతలివారి నుంచి నేర్పించాలి. ప్రతి అంశంప్రతి ఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉందని చెప్పాలి. ఇవన్నీ వారిలో ఆర్థికప్రణాళికపై అవగాహనను పెంచుతాయి.సమానంగా బాధ్యతలు నిర్వర్తించే తీరు అలవడుతుంది.

**మర్యాదలో..** తల్లిదండ్రులు ఒకరికొకరు గౌరవ, మర్యాదలిచ్చుకోవాలి. తల్లిని తండ్రి అగౌరవ పరచడం, మాటలతో వేధించడం వంటివన్నీ పిల్లల మనసులో ముద్రపడతాయి. ఆడపిల్లంటే గౌరవం ఉండక్కర్లేదు అనే భావం మగపిల్లల మనసులో పేరుకుపోయే ప్రమాదం ఉంది. ఆ తర్వాత వాళ్లు కూడా తల్లినే కాదు. బయటి అమ్మాయిలను కూడా అగౌరవపరచడానికి వెనుకాడరు. అలాకాకుండా పెద్దవాళ్ల మంచి ప్రవర్తన పిలకు పాఠాలుగా మారితే, వారు శారీరక, మానసిక వికాసం పొందుతారు. మంచి వ్యక్తులుగా ఎదుగుతారు. ❑

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# మచ్చల్ని సహజంగా..



**సౌందర్య పోషణలో భాగంగా చాలామంది హెయిర్ డైలు వేసుకోవడం కామన్. అయితే కొన్ని సందర్భాల్లో అవి చర్మానికి అంటుకొని అక్కడ మచ్చలాగా ఏర్పడుతుంది. ఇక ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. అయితే ఇలాంటి మచ్చల్ని తొలగించుకోవడానికి ఇంట్లోనే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందాం..**

▸ వెనిగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చ పడిన చోట రుద్దడం వల్ల అక్కడి మృత చర్మం తొలగి పోయి, మచ్చ పడిన ప్రదేశం తిరిగి కాంతివంత మవుతుంది.

▸ నిమ్మ కాయను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక ముక్కను తీసుకొని దాంతో మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. కాసేపు అలాగే ఉంచిన తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

▸ దుస్తులపై పడిన మరకల్ని తొలగించడానికి మనం డిటర్జెంట్ ఉపయోగి స్తుంటాం. అయితే దీంతో చర్మంపై పడిన డై మచ్చల్ని కూడా పోగొట్టచ్చు. ఇందుకోసం కాస్త డిటర్జెంట్‌ని మచ్చ పడిన చోట రాసి చేతివేళ్లతో నెమ్మదిగా రుద్దాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్ క్లాత్‌తో ఆ ప్రదేశాన్ని సబ్బుపోయే దాకా శుభ్రం చేస్తే సరిపోతుంది.

▸ బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షి యల్ నూనెలు కూడా డై మచ్చను తొలగించడంలో సహాయపడతాయి. వీటిలో ఏదైనా కాస్త నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి మునివేళ్లతో రుద్దాలి. కొంతసేపటి తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఒకవేళ ఈ చట్కాలను రాత్రి పడుకునే ముందు పాటించి నట్లయితే

## 12వ వార్డులో బాబుతో నేను కార్యక్రమానికి విశేష స్పందన

ఇచ్ఛాపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ 12వ వార్డులో బాబుతో నేను కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మిస్డ్‌కాల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తారకేష్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, చిన్నారెడ్డి, మోహంత్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శ్రీనురెడ్డి, సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. అలాగే 11వ వార్డులో తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ ఆశి లీలారాణి ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. కస్పా గౌడవీధిలో గల హనుమాన్ విగ్రహం వద్ద హనుమాన్ ఛాలీసా చదివి చంద్రబాబునాయుడును విడుదల చేయాలని, ఆయన ఆరోగ్యం బాగుండాలని పోలాల అమావాస్య సందర్భంగా పూజలు నిర్వహించారు. కొఠారిలో ఎఎంసి మాజీ చైర్మన్ సాడి సహదేవరెడ్డి, మాజీ సర్పంచ్ సాడి రాధాకుమారి ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోర రాజేంద్రప్రసాద్, దుక్క భీమరాజు, బోర సారథి, దుర్యోధన, బాబయ్య, మూర్తి, ఢిల్లీరావు, చంటి, భాస్కరరావు, ప్రకాష్, జానకమ్మ, జయమ్మ, దేశమ్మ, పాల్గొన్నారు.

## రిటైర్డ్ కెప్టెన్‌కు ఘన సన్మానం




ఇచ్ఛాపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

సుమారు మూడు దశాబ్దాల పాటు ఇండియన్ ఆర్మీలో పని చేసి ఆఫీసర్ హోదాలో కెప్టెన్‌గా రిటైర్ అయిన గొల్లవీధికి చెందిన దక్కత నర్సింహమూర్తి (సుమాన్)కు తోటి మిత్రులు, క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. స్థానిక సురంగిరాజా మైదానంలో వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు సన్మానం చేశారు. ఏలియన్స్ క్లబ్ ప్రతినిధులు, జనసేన నాయకులు కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దక్కత గోపినాధ్‌రెడ్డి, తిప్పన లక్ష్మణరెడ్డి, యోగి, బుజ్జి, మురళీధర్, వెంకటరమణ, శంకర్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛావతి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 9 రోజుల పాటు గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. కూష్మాండ, స్కంధమాత, మహాచండి, కాలరాత్రి, తదితర 9 రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ నెల 23 వరకు నవరాత్రి వేడుకలు నిర్వహిస్తారు. ప్రతిరోజు అభిషేకాలు, మర్ధన, పూజ, సహస్రనా మార్చన, దేవి సప్తసతి పారాయణం రెండు పూటలా నిర్వహిస్తామని చెప్పారు. 18న తులా సంక్రమణం సందర్భంగా విశేష పూజలు, 22న సామూహిక ప్రసాదం, 23న పూర్ణాహుతి, 24న విజయదశమి అనంతరం 25న నిమజ్జనోత్సవం ఉంటుందని చెప్పారు. తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

## రహదారుల దుస్థితిపై వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీసిన జనసేన జిల్లా నేత రామ్మోహన్



ఆముదాలవలస, అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలోని శ్రీకాకుళం నుంచి ఆముదాలవలస ప్రధాన రహదారి దుస్థితిపై జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు నిలదీశారు. గత ప్రభుత్వంలో నిధులు మంజూరు కాబడినా నేటికీ రహదారి పనులు పూర్తవ్వకపోవడం ఇప్పటి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. ఇక్కడ స్థానికంగా శాసనసభాపతి తమ్మినేని సీతారాం, మంత్రి ధర్మాన ప్రసాదరావు ఉన్నప్పటికీ కూడా ప్రజల గోడును పట్టించుకునే నాధుడే లేరని వాపోయారు. అలాగే దేశంలోనే అత్యధికంగా పెట్రోల్ ధరలు మన రాష్ట్రంలోనే వసూలు చేస్తూ రోడ్ల అభివృద్ధిని మాత్రం గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కళ్లు తెరిచి ప్రతిపక్ష నాయకుల మీద అక్రమ కేసులపై శ్రద్ధ తగ్గించి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు.

## 5వేల మందికి అన్న ప్రసాదం వితరణ

ఆమదాలవలస, అక్టోబర్ 14 ప్రభాతవార్త



వినాయక చవితి వారోత్సవాల్లో భాగంగా 5వేల మందికి అన్నప్రసాదం వితరణ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. ఆముదాలవలస లక్ష్మీటాకీస్ దరి, దుంపల శ్యామ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం నిమజ్జనం మహోత్సవం పూర్తయిన సందర భంగా భక్తులకు మహా అన్నప్రసాదం వితరణను నిర్వాహక కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా సమీప ప్రాంతాలకు చెందిన భక్తులు, మహిళలు అన్నదానం వితరణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో అమ్మవారి నూతన కిరీటంతో భారీ ఊరేగింపు


ఆముదాలవలస, అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఆముదాలవలస పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజానీకం యొక్క ఇలవేల్పు, భక్తులు కోరికలు తీర్చే తల్లి, పిలిచిన వెంటనే పలికే కొంగు బంగారం పాలిపోలమ్మ తల్లికి నూతన బంగారు కిరీటం సిద్ధం అయ్యింది. ఇక అమ్మవారు సరికొత్త అలంకరణతో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఒక కిలో పసిడితో కిరీటాన్ని రూపొందించారు. సభాపతి తమ్మినేని సీతారాం సతీమణి వాణిశ్రీ అమ్మవారి కోసం కిరీటాన్ని సిద్ధం చేయించారు. ఆదివారం ఉదయం గాంధీ విగ్రహం నుంచి పాల పోలమ్మ ఆలయం వరకు ఆముదాలవలస పట్టణంలో కన్నుల పండుగగా కిరీటాన్ని ఊరేగించి అమ్మవారికి ప్రతిష్టించనున్నారు. దేవి నవరాత్రులు సమయంలో కిరీట ధారణతో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సంప్రదాయబద్ధంగా వేద పురోహితులు, పండితులు, పట్టణ, పుర ప్రజానీకం సమక్షంలో అమ్మవారికి కిరీట ధారణ చేయనున్నారు. ఆదివారం మంగళవాయిద్యాలు, మేళతాళాల నడుమ అమ్మవారి కిరీటాన్ని పట్టణంలో ఊరేగించనున్నారు. అత్యధిక సంఖ్యలో ప్రజానీకం ఈ కార్యక్రమానికి విధిగా తరలి రావాలని సభాపతి సతీమణి మరియు తమ్మినేని శ్రీరామమూర్తి-ఇందుమతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన నిర్వాహకురాలు వాణి సీతారాం కోరారు. సభాపతి తమ్మినేని సీతారాం కిరీటం ఊరేగింపు కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తారని ఆమె తెలిపారు.

## ప్రజాగ్రహంలో వైసీపీ కొట్టుకుపోతుంది : బాబు మేలుకోరి హనుమాన్ చాలీసా

### -టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

ఆముదాలవలస, అక్టోబర్ 14 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ కి పెరుగుతున్న జనాదరణలో వైసీపీ కొట్టుకుపోతుందని జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. శనివారం 16వ వార్డు డాబాలవారి వీధిలో జీడి ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికి చంద్రబాబు నాయుడుకు జరిగిన అన్యాయాన్ని ప్రచారం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని అందుకు ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహ జ్వాలలో బయట పడడంతో వైసీపీ అక్కసు వెళ్లగక్కిందని తెలిపారు. ప్రజాగ్రహానికి విలవిలలాడిన జగన్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని అందుకు తీవ్ర మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని తెలిపారు. చంద్రబాబు ఆరోగ్యం మెరుగుపడి త్వరగా బెయిల్ రావాలని కోరుతూ వార్డు మహిళలు హనుమాన్ చాలీసాను చదివారు. మహిళలు బీసీలు, ఎస్సీ, ఎస్టీలు అణగారిన వర్గాలు అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలియజేస్తుండడంతో వైసీపీ వెన్నులో వణుకు పుట్టిందని రవికుమార్ తెలిపారు. ప్రతి గడపలో వైసీపీ ఆగడాలను వివరిస్తూ చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలుగుదేశం పార్టీని గెలిపించే విధంగా శ్రేణులందరూ సమాయత్తం అవుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ కనుమరుగవుతుందని ఇప్పటికే వర్గ విభేధాలతో కొట్టుమిట్టాడుతున్న వైసీపీకి ప్రజాదరణ తగ్గిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని గీత, గుడ్ల రాజ్యలక్ష్మి, బోయిన సునీత, శిల్లా గురునాధరావు, ఇంజరాపు విశ్వనాథం, ఈశ్వరరావు, ఐఆర్‌ఎస్ ప్రసాద్, తంగి గురయ్య, కూన అప్పలనాయుడు, బగాది భాస్కరరావు, రాడ విజయ్‌కుమార్, తెలుగుదేశం పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా తక్షణ సహాయం అందజేత

కోటబొమ్మాళి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి కరణాలవీధికి చెందిన సదాశివుని ఉమామహేశ్వరి ఇటీవల మృతి చెందారు. తన కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయగా తక్షణ సహాయం కింద 10వేల రూపాయలు స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార ్యక్రమంలో 4వ వార్డు సభ్యుడు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు డబ్బీరు ప్రదీప్‌కుమార్, 5వ వార్డు సభ్యురాలు చిగురువలస ఆదిలక్ష్మి, పండిత గోవిందరావు, మురళీ, వాలంటీర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యే రెడ్డి శాంతి 'గడపగడపకు' కార్యక్రమానికి పోటెత్తిన మహిళలు



కొత్తూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం పారాపురం గ్రామంలో స్థానిక ఎమె ్మల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు ముందుగా ఆమె హరిజనవీధిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మండల వైకాపా నేతలతో కలిసి గ్రామంలో ఇంటింటా తిరిగి నాలుగున్నరేళ్లలో వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు అనేక విధాలుగా లబ్ది పొందిన పలువురు లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రభుత్వ తీరును అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు తెలిపిన వివరాలు పట్ల ఎమ్మెల్యే రెడ్డి శాంతి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో తిరిగి జనగన్న ప్రభుత్వానికే మద్ధతు పలకాలని ఆమె ప్రజలను కోరారు. అంతకంటే ముందు పారాపురంలో చేపట్టిన గడపగడపకు కార్యక్రమానికి గ్రామస్తులు, మహిళలు పెద్దఎత్తున ప్రజలు హాజరై మంగళహారతులతో నీరాజనాలు పలకడం విశేషం. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట కుంచాల రత్నం మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, వైకాపా జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గండివలస ఆనందరావు, పిఎసిఎస్ డైరెక్టర్ కె.నూకరాజు, సర్పంచ్‌లు సర్పంచ్ ప్రతినిధులు పెదకోట సాధుబాబు, యర్లంకి ధర్మారావు, ఎద్దు సంతోష్‌కుమార్ గంధవరపు నాగేంద్ర, లోతుగెడ్డ తిరుపతిరావు, పంకజ్‌దాస్, కుంచాల రాంబాబులతో సహా మండల స్థాయి వైకాపా నేతలు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్తిలో కలమట 'బాబుతో నేను'

కొత్తూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతం అల్తి గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును వైకాపా ప్రభుత్వం అన్యాయంగా అక్రమ అరెస్ట్ చేసి ఇబ్బందులకు గురి చేయడంపై శనివారం పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తి తెదేపా శ్రేణులతో కలిసి గిరిజన గ్రామాల్లో గల అన్ని వీధుల్లో ఇంటింటిని సందర్శించి బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ విధానాన్ని తెలియపరిచే కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న ఆరాచకాలను తెదేపా నేతలపై పెడుతున్న అక్రమకేసులు గురించి ప్రజలకు వివరించారు. రానున్న 2024 ఎన్నికల్లో తెదేపాకు మద్ధతు తెలపాలని ప్రజలను ఆయన కోరారు. రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి వెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వరలక్ష్మికి ఉత్తమ మహిళా రైతు నేస్తం అవార్డు

బూర్జ, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని పాలవలస పంచాయతీ పరిధిలో ఉన్న పి.రామన్నపేట గ్రామానికి చెందిన పనస వరలక్ష్మి అనే మహిళ రైతుకు ఉత్తమ రైతు నేస్తం అవార్డు లభించింది. ఆమె ప్రకృతి వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులు సాధించినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. రైతు నేస్తం 19వ వార్షికోత్సవం సందర్భంగా కృష్ణాజిల్లా గన్నవరం స్వర్ణభారత్ ట్రస్టులో శనివారం పూర్వపు ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా మహిళా రైతు వరలక్ష్మికి రైతు నేస్తం అవార్డు అందించారు. అవార్డు గ్రహీత వరలక్ష్మికి ప్రజాప్రతినిధులు, అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామపెద్దలు అభినందించారు.

## నీలమణి దుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

పాతపట్నం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయంలో ఆదివారం నుంచి 24వ తేదీ వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని ఆలయ ఈఓ టి.వాసుదేవరావు, ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు తెలిపారు. శనివారం వారు ఆలయ ఆవరణలో విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 15 నుంచి తొమ్మిది రోజుల పాటు తొమ్మిది అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారన్నారు. ఈ నెల 15న బాలత్రిపురసుందరీదేవి, 16న గాయత్రీదేవి, 17న అన్నపూర్ణాదేవి, 18న మహాలక్ష్మీదేవి, 19న మహాచండిదేవి, 20న సరస్వతీదేవి, 21న లలితా త్రిపురసుందరీదేవి, 22న దుర్గాదేవి, 23న మహిషాసురమర్ధిని, 24న విజయదశమి రోజు రాజరాజేశ్వరిదేవిగా నీలమణి దుర్గ అమ్మవారు పూజలందుకుంటారని తెలిపారు. ఈ శరన్నవరాత్రుల వేడుకల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

## ఎంపీడీఓ నరసింహ ప్రసాద్‌పండాకు సన్మానం

పాతపట్నం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



పాతపట్నం మండలం ఈఓపిఆర్‌డిగా సుధీర్ఘకాలం పని చేసిన నరసింహ ప్రసాద్‌పండా ఎంపీడీఓగా పదోన్నతిపై పశ్చిమగోదావరి జిల్లా అచంట మండలం ఎంపీడీఓగా బదిలీపై వెళ్లారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ జయంతి ప్రసాద్ ఆధ్వర్యంలో మండల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఎంపీపీ సావిత్రమ్మ, ఎంపీడీఓ జయంతి ప్రసాద్, యు.ఆర్.డి కృష్ణారావు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ కుట్రలో భాగమే



కోటబొమ్మాళి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ కుట్రలో భాగమేనని మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణలు అన్నారు. శనివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బాబుతో మేము కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఆరోగ్య పరిస్థితులపై వైసీపీ వారు హేళన చేయడం విచారకరమన్నారు. గ్రామంలో టీడీపీ శ్రేణులంతా ఇంటింటికి సందర్శించి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ గురించి వివరించారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషు, మామిడి రాము, సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, మండవెల్లి మోహనరావు, నాళ్ల ఆదినారాయణ (చిన్ని) టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, సిమ్మ సింహాచలం, దుబ్బ బాబూరావు, నౌపడ రామారావు, మెండ పాపారావు, నక్క కృష్ణారావు, వెలమల రాము, మహిళా నాయకురాలు మెండ దమయంతి, బూత్ క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు, ఐటిడిఎపి కోఆర్డినేటర్లు నాలుగు మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## కేలవలస గ్రామంలో 'బాబుతో నేను'

సారవకోట, అక్టోబర్ 14 ప్రభాతవార్త

సారవకోట మండలం కేలవలస గ్రామంలో శనివారం స్థానిక తెలుగుదేశంపార్టీ యువ నాయకులు శిమ్మ రామకృష్ణ, శిమ్మ బాలకృష్ణల ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా బాబుతో నేను కార్యక్రమంలో మండల టీడీపీ రథసారధి, తెలుగుదేశంపార్టీ బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తేజ్‌కుమార్ ప్రజలకు బాబు అక్రమ అరెస్ట్ గురించి వివరించి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, టీడీపీ నాయకులు పట్ట ఉమామహేశ్వరరావు, నక్క తవిటినాయుడు, పొదిలాపు వేణు, పిల్లా నందకిషోర్, దువ్వారి జయరాం, అప్పలనాయుడు, సూరపు రమేష్, సూరపు ఈశ్వర్ పాల్గొన్నారు.

## డల్లాస్ లో సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు



నెల్లిమర్ల, అక్టోబరు 14 ప్రభాతవార్త

అమెరికాలోని డల్లాస్ నగరంలో ఫ్రిస్కోలో గల శుభం ఈవెంట్ సెంటర్‌లో శనివారం ఉదయం జరిగిన వైసిపి యుఎస్ఎ కమిటి,డల్లాస్ కమిటి ఆధ్వర్యంలో జరిగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమెరికాలో భారత సంతతి ముఖ్యంగా తెలుగు వారు వైఎస్ఆర్‌సిపి కార్యక్రమాల గురించి , పార్టీ కోసం చేయాల్సిన కృషి విషయమై చర్చించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి పాలనా విధానాన్ని వివరించారు. అలాగే అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను , పరిపాలన సంస్కరణతలు వివరించారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## పటువర్ధనం నిర్వాసితులకు అధికారులు చేసిందేమిటి?

వంగర, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మడ్డువలస ప్రాజెక్ట్‌లో పాక్షికంగా ముంపునకు గురైన పటువర్ధనం గ్రామ నిర్వాసితులకు సంబంధిత అధికారులు ఇంత వరకూ చేసిందేమిటన్నది అంతుబట్టడం లేదు. అధికారులు కోర్టుకు వెళ్లినప్పటికీ కాలయాపన చేస్తున్నారే తప్ప తమకు ఎటువంటి పునరావాస మౌళిక సదుపాయాలు కల్పనకు ముందుకు రావడం లేదని ఆందోళన వ్యక్తం ఏస్తున్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వస్వం త్యాగం చేసిన వారికి పునరావాస మౌళిక వసతులు కల్పించవల్సి ఉన్నప్పటికీ గత 12 ఏళ్లుగా వారిని ప్రభుత్వాలు, అధికారులు పూర్తిగా పట్టించుకోవడం లేదన్న ఆందోళన మధ్య పాడు బడిన ఇళ్ల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. మడ్డువలస రిజర్వాయర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఒక 6 మగ్గూరు తప్ప పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న గ్రామాల్లో భూములు, ఇండ్లు త్యాగం చేసిన నూకలవాడ, కొట్టిస, లక్ష్మీపేట, దేవకివాడ, నరేంద్రపురం, పటువర్ధనం గ్రామాల్లో 3272 కుటుంబాలను ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబాలుగా గుర్తించడమైనది. 2009లో గ్రామాల వారీగా నిధులు కేటాయిస్తూ స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌కు రూ.27.13 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగింది. గ్రామాల వారీగా కేటాయించిన నిధులతో ఆరు గ్రామాల నిర్వాసిత కుటుంబాలకు పునరావాస సౌకర్యాలు కల్పించి పటువర్ధనం గ్రామాన్ని విస్మరించడం జరిగింది. ఈ నేపథ్యంలో హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు పటువర్ధనం గ్రామ నిర్వాసితుల పునరావాస, మౌళిక సౌకర్యాలు మూడు నెలల్లో కల్పించాలని ఇటు ప్రభుత్వానికి, అటు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందే కాని హైకోర్టు ఆదేశాలు అమలు పర్చడంలో అధికారులు వెనుకడుగు వేయడం వల్ల మరలా న్యాయం కోసం హైకోర్టు ఆదేశాలు దిక్కరణ కింద ఇటు ప్రభుత్వానికి అటు అధికారులకు కంటెంప్ట్ ఆఫ్ కోర్టు నోటీసులు జారీ చేయడం జరిగింది. రెండు దశాబ్దాలుగా గ్రామంలో పాడుబడిన ఇండ్ల చుట్టూ ప్రాజెక్ట్ నీరు నిల్వ, కలుషిత వాతావరణం, విషపురుగులు, పాములు, దోమలతో ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి కాక తప్పడం లేదు. నిర్వాసితులు దీర్ఘకాల అనారోగ్యాలకు బలి కావాలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి సత్వర చర్యలు తీసుకుని నాడు ఎంపికైన ప్రదేశం బాగేమ్మపేట, పటువర్ధనం గ్రామాల మధ్య వారి పునరావాస ఇండ్ల సౌకర్యాలు కల్పిస్తారా లేదా అదే పాత గ్రామంలో కొనసాగడమా అన్నది తేల్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే ప్రస్తుతం గ్రామంలో 53 కుటుంబాలకు కాలనీ ఇళ్లు మంజూరు చేశారు. గ్రామంలో 615 కుటుంబాల వరకు గతంలో ఉండేవారు. ఇందులో కొంత మంది గ్రామం విడిచి వెళ్లిపోయారు. ప్రస్తుతం సుమారు 400 కుటుంబాల వరకు పాడుపడిన ఇళ్లల్లోనే తల దాచుకుంటున్నారు. కొద్దిమందికి పాత గ్రామంలో ఇళ్లు మంజూరు చేసి మిగతా కుటుంబాల వారికి ఇళ్లు లేకపోవడం తదితర కారణాలతో ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. వీరికి సమన్యాయం చేస్తే గ్రామంలో గల ప్రజలకు ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఉండేవి కావు. ప్రస్తుతం కోర్టు ఆదేశాల కోసం అక్కడ నిర్వాసిత గ్రామ ప్రజలు ఎదురు చూస్తున్నారు. అంత వరకు వారు ఇబ్బందులు పడక తప్పదు.

## సభలు, సమావేశాల్లో చురుగ్గా పాల్గొంటున్న తలే రాజేష్

రాజాం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గంలో డాక్టర్ తలే రాజేష్ సభలు, సమావేశాల్లో చురుగ్గా పాల్గొనడంతో వైసీపీ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటు ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ రాజకీయాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న వైసీపీ యువ నాయకుడు తలే రాజేష్. ప్రస్తుతం జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజల బాగోగులను దగ్గరుండి అడిగి తెలుసుకున్నారు. ఎలాగైతేనేమి రాజాం వైసీపీ టికెట్ కోసం ప్రజలకు దగ్గరవుతుండడం చెప్పుకోదగ్గ విషయమే.

## నేటి నుంచి వీరఘట్టంలో దసరా ఉత్సవాలు

### అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన యజ్ఞకర్త శర్మయాజీ



వీరఘట్టం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

వీరఘట్టంలో అందరు కోర్కెలు తీర్చే అందరి దైవం శ్రీకోట దుర్గమ్మ అమ్మవారి దసరా ఉత్సవాలు ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించేందుకు ప్రముఖ యజ్ఞకర్త ఎస్‌విఎల్‌ఎన్ శర్మయాజీ అన్ని ఏర్పాట్లును ఇప్పలికే పూర్తి చేశారు. తొమ్మిది రోజుల పాటు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఇటీవల యాజీ ఆధ్వర్యంలో కోటి రూపాయలకు పైగా నూతనంగా అన్ని హంగులు, ఆర్భాటాలతో ఆధ్యాత్మికతను పెంపొందించే విధంగా నిర్మించిన దేవాలయంలో మొదటి దసరా కావడంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. దేవాలయం భక్తులను ఆకర్షించే విధంగా ఆర్భాటాలతో ఎంతో సుందరంగా ప్రశాంత వాతావరణంలో నిర్మించారు. అయితే ఈ ఏడాది భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్న అంచనాతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు కూడా పూర్తి చేశారు. ప్రతి ఏడాది జరిగే విధంగా మహిళలచే కుంకుమ పూజలను ప్రత్యేకంగా నిర్వహించనున్నారు. అదే విధంగా ప్రతి ఏడాది ఆనవాయితీగా వస్తున్న భవానీ స్వాములు, సంతోషిమాత స్వాములకు మాలలు వేసి భక్తిశ్రద్ధలతో కొలిచే విధంగా తయారు చేసి ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతకు కేరాఫ్‌గా దుర్గాలయాన్ని చేయడం ఎంతైనా అరుదైన విషయమే మరి. యాజీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దసరా ఉత్సవాలకు మహిళలతో కుంకుమ పూజలు జరిపించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు కూడా పూర్తి చేశారు.

## నేటి నుంచి శ్రీపోలిపల్లి పైడి తల్లమ్మ ఆలయంలో ధర్మ ప్రచార వారోత్సవాలు

రాజాం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఆదివారం నుంచి శ్రీపోలిపల్లి పైడితల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ధర్మ ప్రచార వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ బలివాడ వైకుంఠ మాధవరావు తెలిపారు. నేటి ఉంచి అక్టోబర్ 21 వరకు అమ్మవారు ప్రాంగణంలో పలు ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భక్తులు యావన్మంది తరలి వచ్చి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త వాచకర్ల దుర్గాప్రసాద్, ఆలయ అర్చకులు వేమకోటి సూర్యనారాయణశర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలి

### టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల, అక్టోబరు 14 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండాలని,త్వరితగతిన విడుదల కావాలని కోరుకుంటూ టిడిపి అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో పార్టీ మహిళా నాయకురాలు అవనాపు రమణమ్మ ఆద్వర ్యంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అవనాపు రమణమ్మతో పాటు పార్టీ మహిళా విభాగం జిల్లా అదికార ప్రతినిధి కింతాడ కళావతి,కాళ్ల సత్యవతి, పార్టీ నాయకులు అవనాపు సత్యనారాయణ, కాళ్ల రాజశేఖర్, మద్దిల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### సారిపల్లి ఆలయంలో...

అలాగే సారిపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు హాజరయి హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గేదెల రాజారావు, బోనుమహంతి ఆదినారాయణ,సారిపల్లి బాబూరావు,పి.వెంకటరావు, సారిపల్లి గోపాలకృష్ణమూర్తి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో

## వరల్డ్ కప్‌లో భారత్ హ్యాట్రిక్ విజయాలు సాధించడంతో అభిమానుల సంబరాలు

**హైదరాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** వరల్డ్ కప్‌లో భాగంగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల నరేంద్ర మోది స్టేడియంలలో భారత్, పాక్ జట్ల మధ్య శనివార ం జరిగిన వన్ డే మ్యాచ్ హైదరాబాద్‌లో క్రికెట్ అభిమానులకు అబ్బురపరిచే సంతోషాన్ని ఇచ్చింది. ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లో జరిగినా హైదరాబాద్‌లో ఎక్కడ చూ సినా అభిమానులు టివిలకు, బిగ్ స్క్రీన్‌లకు అతుక్కుపోయారు. ఆఖరుకు వాహనాలో వెళ్లే వారు సైతం వాహనాలను నడుపుతూనే తమ చేతిలోని సెల్‌పోన్లలో మ్యాచ్ ను చూసేందుకు మక్కువ చూపారంటే పరిస్థితిని ఊహించుకోవచ్చు. కార్లతో పాటు ద్విచక్ర వాహనదారులు సైతం సెల్‌ఫోన్లలో మ్యాచ్‌ను వీక్షించగా ఇరానీ హోటళ్లలో నూ ఇదే తరహా సందడి కనిపించింది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం రెండు గంటలకు మొదలవగా రాత్రి 8.15 గంటలకు ముగిసింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ భారత బౌలర్ల ధాటికి 191 పరుగులకే అలవుట్ అయ్యింది. ఒక దశలో 151 పరుగులకు రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి మంచి స్కోరు చేసేలా కనిపించిన పాక్ ఆ తరువాత భారత బౌలర్ల ధాటికి ఒక్కసారిగా కుప్పకూలింది. దీని తరువాత భారత బ్యాటింగ్‌లో హిట్ మ్యాన్ రోహిత్ శర్మదే హైలైట్‌గా చెప్పాలి. వరుసగా ఫోర్లు, సిక్ సలు బాదిన రోహిత్ పాక్ బౌలర్లను వణికించాడు. దీంతో భారత్ 30 ఓవర్ల తరువాత మూడు వికెట్లకు 192 పరుగులు చేసి గెలుపొందింది. ఈ విజయంతో భారత్ వరుసగా మూడవ మ్యాచ్‌లోనూ విజయం సాధించినట్లయ్యింది. భారత్ విజయం సాధించగానే హైదరాబాద్‌లో అనేకచోట్ల అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.



భారత్-పాక్ మ్యాచ్‌లో టీమిండియా గెలుపు అనంతరం హైదరాబాద్‌లో శనివారం అభిమానుల ఆనందోత్సాహం



భారత్ -పాక్ మ్యాచ్ వీక్షించేందుకు హాజరైన కేంద్రహోంమంత్రి అమిత్‌షా

## భారత్ -పాక్ మ్యాచ్‌కు హాజరైన అమిత్‌షా

**అహ్మదాబాద్:** అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా జరిగిన భారత్ -పాక్ మ్యాచ్‌కు కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా హాజరయ్యారు. సాధారణ ప్రేక్షకుడిలా ప్రేక్షకుల మధ్య నిల్చుని భారత బ్యాటింగ్‌ను వీక్షించారు. రోహిత్ సిక్స్ లు కొట్టిన సందర్భంలో పక్కనే ఉన్న ఓచిన్నారిని ఆయన ముద్దుచేశారు. భారత్ విజయానికి చేరువ అవుతున్న వేళ ప్రేక్షకులకు విజయసంకేతం చూపించడం లైవ్‌లో కనిపించింది. అలాగే అమిత్‌షాతోపాటు ఆయన కుటుంబసభ్యులు కూడా మ్యాచ్ తిలకించారు. అలాగే మాజీ క్రికెటర్ సచిన్ టెండుల్కర్ సైతం ఈమ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చారు. ఈసందర్భంగా భారత్ ఆటగాళ్లను కలిసి కాసేపు ముచ్చటించారు.



అహ్మదాబాద్‌లో భారత్ -పాక్ మ్యాచ్ వీక్షించేందుకు హాజరైన అభిమానులు

ఆట



## భారత్ దెబ్బకు పాకిస్థాన్ చిత్తుచిత్తు!

### 7వికెట్లతేడాతో టీం ఇండియా ఘన విజయం

### టోర్నిలో వరుస విజయాలతో హ్యాట్రిక్

### పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో నిలిచిన భారత్

**అహ్మదాబాద్:** అదేజోష్ ..అదే జోరు .అదే ఆట..ఆదే ఫలితం ..వన్డే ప్రంచకప్‌లో పాకిస్థాన్ జట్టుపై టీంఇండియా జైత్రయాత్ర కొనసాగుతుంది. శనివారం అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియంలో జరిగిన భారత్ -పాకిస్థాన్ మ్యాచ్‌లో పాక్‌పై 7వికెట్ల తేడాతో భారత్ ఘనవిజయం సాధించి దాయాదిపై తన తిరుగులేని ఆధిఖ్యాన్ని నిలబెట్టుకుంది. ఇప్పటివరకు ప్రపంచకప్‌లో తలపడిన 8మ్యాచ్‌లో 8దింటిని భారత్ గెలిచింది. తొలుత బౌలింగ్‌లో కట్టడి చేసిన ఇండియా ..బ్యాటింగ్‌లోనూ టి20 తరహాలో చెలరేగిపోయింది. దీంతో వన్డే ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ (86) మరోసారి చెలరేగి ఆడటంతో పాకిస్థాన్ నిర్దేశించిన 192 పరుగుల లక్ష్యాన్ని 30.3 ఓవర్లలోనే ఛేదించింది. భారత్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా "ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్"గా నిలిచాడు.

అంతకుముందు తొలుత టాస్ గెలిచిన రోహిత్ శర్మ ..పాకిస్థాన్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. దీంతో పాకిస్థాన్ 50ఓవర్లు కూడా పూర్తిగా ఆడలేకపోయింది. భారత బౌలర్ల దాటికి 42.5 ఓవర్లలో 191 పరుగులకు కుప్పకూలింది. ఓదశలో పటిష్టస్థితిలో నిలిచిన పాకిస్తాన్ ఒత్తిడికి చిత్తై వికెట్లు సమర్పించుకుంది. కేవలం 36 పరుగులు మాత్రమే జోడించి చివరి 8వికెట్లు కోల్పోయింది. ఆజట్టు బ్యాట్స్‌మెన్ బాబర్ అజమ్ ఒక్కడే హాఫ్ సెంచరీ సాధించాడు. ఐదుగురు బ్యాట్స్‌మెన్‌లు సింగల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. టీంఇండియా బౌలర్లు సమిష్టిగా రాణించారు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ ,హార్థిక్ పాండ్యా, కుల్‌దీప్ యాదవ్, రవీంద్ర జడేజాలు



తలా 2వికెట్ల చొప్పున పడగొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఆటగాళ్ల పాకిస్థాన్ బౌలరన్లను చెడుగుడు ఆడుకున్నారు. జ్వరం కారణంగా తొలిరెండు మ్యాచ్‌లకు దూరమైన ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ వచ్చీరాగాణే 3ఫోర్లు కొట్టి ఫాంలోకి వచ్చాడు. కానీ ఆరంభాన్ని భారీ స్కోర్‌గా మలచలేకపోయాడు. 16పరుగులు చేసి వెనుదిరిగాడు. విరాట్ కోహ్లీ (16) సైతం త్వరగానే వికెట్ కోల్పోయాడు. అయితే ఆఫ్ఘానిస్థాన్‌తో మ్యాచ్‌లో సెంచరీ చేసిన రోహిత్ శర్మ ఈమ్యాచ్‌లోనూ జోరును కొనసాగించాడు. టీ20 తరహాలో బ్యాటింగ్ చేస్తూ ..ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లు కొట్టాడు. దీంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టి భారత్ లక్ష్యం దిశగా దూసుకెళ్లింది. 6సిక్సులు ,6ఫోర్లు కొట్టిన రోహిత్‌శర్మ ..అదే ఊపులో భారీ షాట్ ఆడేక్రమంలో క్యాచ్‌ఔట్‌గా వెనుదిరిగాడు. దీంతో సెంచరీకి మో 14పరుగుల ముందే నిరాశగా పెవిలియన్ చేరాడు. అనంతరం శ్రేయస్ అయ్యర్ (53), కెఎల్ రాహుల్ (19) లాంఛనంగా విజయాన్ని పూర్తిచేశారు. కాగా ఈమ్యాచ్ విజయంతో భారత్ వన్డే ప్రపంచకప్‌లో ఆడిన మూడుమ్యాచ్‌లలో గెలిచి పాయింట్ల పట్టికలో మొదటిస్థానంలో నిలిచింది. భారత్ తన తర్వాతి మ్యాచ్‌ను ఆక్టోబర్ 19న పూణే వేదికగా బంగ్లాదేశ్‌తో తలపడనుంది.

# వాణిజ్యం

## ఈక్విటీలో తగ్గుతోన్న పెట్టుబడులు!

**ముంబై, అక్టోబరు 14:** ఈ సంవత్సరం ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు తగ్గాయని అనరాక్ పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో రియల్ ఎస్టేట్‌లో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు 12 శాతం తగ్గి యుఎస్‌డి 2.3 బిలియన్లకు చేరుకున్నాయి. రియల్ ఎస్టేట్‌లో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు గత యేడాది కాలంలో యుఎస్‌డి 2.7 బిలియన్లుగా ఉన్నాయి. రియాల్టీ కన్సల్టెంట్ అనరాక్ కేపిటల్ రిపోర్ట్ ఫ్లక్స్-1హెచ్ 2024 ప్రకారం, భారతీ య రియల్ ఎస్టేట్ రంగంలోకి ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడుల సగటు టిక్కెట్ పరిమాణం 2023 ఏప్రిల్-సెప్టెంబరు కాలంలో యుఎస్‌డి 100 మిలియన్ల నుంచి 2024 మొదటి సగంలో యుఎస్‌డి 117 మిలియన్లకు పెరిగింది. దేశీయంగా ప్రైవేట్ ఈక్విటీ (పిఇ) పెట్టుబడులు ఈ కేలండర్ యేడాది మూడో త్రైమాసికంలో 65శాతం తగ్గాయి. 1.81 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గతేడాది జులై-సెప్టెంబర్‌లో ఏకంగా 5.23 బిలియన్ డాలర్లుగా ఉంది. లండన్ స్టాక్ ఎక్స్చేంజీ గ్రూప్ బిజినెస్ సంస్థ రెఫినిటివ్ వివరాల ప్రకారం లావాదేవీలు కూడా భారీగా 50 శాతం పడిపోయాయి. 465 నుంచి భారీగా తగ్గి 232కు తగ్గాయి.



ఇక ఈ యేడాది ఏప్రిల్-జూన్‌లో నమోదైన 353తో పోలిస్తే డీల్స్ 34శాతం తగ్గాయి. విలువ 35శాతం తగ్గుముఖం పట్టాయి. 2023 జనవరి-సెప్టెంబర్‌లో డీల్స్ 414 నుంచి 283కు తగ్గగా, ఇంటర్నెట్ ఆధారిత కంపెనీలలో 2.8బిలియన్ డాలర్లు, ఐటి సంస్థలలో 1.48 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. సింగపూర్ సావరిన్ వెల్త్ ఫండ్ జిఐసి కలిసి 2 వాణిజ్య ఆస్తులను-ఒకటి ముంబైలో మరొకటి గురుగావ్ వద్ద బ్రూక్‌ఫీల్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ నుంచి యుఎస్‌డి 1.4 బిలియన్ల ఎంటర్‌ప్రైజ్ విలువతో సంపాదించింది. 'ఈక్విటీ పెట్టుబడులు పెట్టుబడిదారుల ప్రాధాన్యత మార్గంగా కొనసాగుతున్నాయని అనరాక్ చెప్పారు. ఈక్విటీ షేరు 89 శాతం వద్ద ఆరోగ్యకరంగా కొనసాగడం దీనికి నిదర్శనమని చెప్పారు.

## పిఎఫ్ డబ్బు విత్‌డ్రాకు 'యుఎఎన్' తప్పనిసరి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఇపిఎఫ్ఒ) ప్రతి ఒక్క ఉద్యోగికి ఉంటుంది. ఉద్యోగి జీతం నుంచి కొంత మొత్తం పిఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. అయితే దానిలో నగదును విత్‌డ్రా చేయాలన్నా? లేదా నామినేషన్ యాడ్ చేయాలన్నా? మరే ఇతర సర్వీస్‌నైనా మీరు ఇపిఎఫ్ నుంచి పొందుకోవాలంటే మాత్రం ఆ ఖాతాకు మీ ఫోన్ నంబర్ తప్పనిసరిగా లింక్ అయ్యి ఉండాలి. అది కూడా వినియోగంలో ఉన్న ఫోన్ నంబర్ మాత్రమే అయి ఉండాలి. ఆ ఫోన్ నంబర్ పిఎఫ్ యూనివర్సల్ అకౌంట్ నంబర్ (యుఎఎన్)కు లింక్ అయ్యి ఉండాలి. ఇపిఎఫ్ఒ సబ్‌స్క్రైబర్లకు తప్పనిసరిగా యూనివర్సల్ అకౌంట్ నంబర్ లేదా యుఎఎన్ ఉంటుంది. ఇది 12 అంకెలతో ఉంటుంది. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ దీనిని జారీచేస్తుంది. ఇపిఎఫ్‌కు సంబంధించిన అన్ని లావాదేవీలు, సర్వీసులు పొందడానికి ఈ యుఎఎన్ అవసరం. ఇది ఒక ఐడి నంబర్ లా ఉపయోగపడుతుంది. పాస్‌బుక్‌పై బ్యాలెన్స్‌ను అప్‌డేట్ చేయడం, అడ్వాన్స్ విత్‌డ్రావల్స్, రిటైర్‌మెంట్ తర్వాత చివరి సెటిల్‌మెంట్‌కు కూడా ఈ యుఎఎన్ కీలకం. ఇపిఎఫ్ఒ మార్గదర్శకాల ప్రకారం, మీ మొబైల్ నంబర్‌తో యుఎఎన్‌ని లింక్ చేయడం తప్పనిసరి. మీరు మీ మొబైల్‌త నంబరును యుఎఎన్‌తో లింక్ చేసిన తర్వాత, మీరు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ద్వారా ప్రావిడెంట్ ఫండ్ ఖాతా గురించిన అన్ని అప్‌డేట్‌లను పొందుతారు. మీరు ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌లో కొత్త సభ్యులైతే,మీరు మీ మొబైల్ నంబర్‌ను వీలైనంత త్వరగా లింక్ చేయాలి. అంతేకాకుండా మీరు కొతతన మొబైల్ నంబర్‌ను పొందినట్లయితే వెంటనే మీ ఇపిఎఫ్ఒ ప్రొఫైల్‌లో దానిని అప్‌డేట్ చేయడం అవసరం. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఇపిఎఫ్ చందాదారులు ఇపిఎఫ్ వెబ్‌సైట్‌లో వారి ఆధార్ కార్డుకి లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌ను మాత్రమే నమోదు చేసుకోవాలి.



## ఐడిబిఐ బ్యాంకు బిడ్డర్ల పరిశీలన పూర్తి!

**ముంబై, అక్టోబరు 14:** ఐడిబిఐ బ్యాంకు కొనుగోలు దారులను పరిశీలించే కీలక ప్రక్రియను భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ఇండియా వేగవంతం చేయనుంది. అక్టోబరు చివరి నాటికి దీన్ని పూర్తి చేయాలని ఆర్‌బిఐ లక్ష్యంగా ఉందని, ఆర్‌బిఐ నుంచి కూడా సంబంధిత క్లియరెన్సులు వస్తే, తద్వారా బ్యాంకులో మెజారిటీ వాటా విక్రయ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వంతో జరిగిన చర్యల్లో, నెలాఖరు నాటికి సరైన అంచనా పూర్తవనుంది. దీనివల్ల వచ్చే యేడాది జనవరి-మార్చిలో బిడ్‌లను ఆహ్వానించేందుకు అనుమతించవచ్చు. అనంతరం మార్చి చివరి నాటికి ఐడిబిఐ వాటా విక్రయాన్ని ముగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఐడిబిఐ బ్యాంకులో ఎల్ఐసికి ప్రస్తుతం 49.24 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 45.48 శాతం వాటాలు ఉన్నాయి. ప్రైవేటీకరణలో భాగంగా 30.48శాతం ఎల్ఐసి వాటా, 30.24 ప్రభుత్వ వాటాలను విక్రయించనున్నారు. వాటాల విక్రయం తర్వాత ప్రభుత్వానికి 15 శాతం, ఎల్ఐసికి 19శాతం వాటాలు మిగిలుంటాయి.



## ఐపిఒలతో రూ.26,300 కోట్లు సేకరణ

**ముంబై, అక్టోబరు 14:** ఈ యేడాది తొలి ఆరు నెలల్లో ఐపిఒల ద్వారా 31 కంపెనీలు రూ.26,300 కోట్లు సమీకరించాయి. ఇది రికార్డు కాగా, సెకండాఫ్‌లో మరింత అధికంగా నిధుల సమీకరణకు తెరలేవనుంది. ప్రైమ్ డేటాబేస్ గణాంకాల ప్రకారం మరో 41 కంపెనీలు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయి. తద్వారా ఏకంగా రూ.44 వేల కోట్లు సమకూర్చుకునే యోచనలో ఉన్నాయి. నిజానికి గతేడాది తొలి అర్ధభాగంతో పోలిస్తే ఇష్యూలు 14 నుంచి 31కు జంప్ చేసినప్పటికీ నిధుల సమీకరణ రూ.35,.456 కోట్ల నుంచి రూ.26,300 కోట్లకు తగ్గింది. లిస్టింగ్ సన్నాహాలలో ఉన్న మొత్తం 69 కంపెనీలలో మూడు కొత్తతరం సాంకేతిక సంస్థలు కాగా, ఉమ్మడిగా రూ.12వేల కోట్ల సమీకరణపై కన్నేసినట్లు ప్రైమ్ డేటాబేస్ ఎండి ప్రణవ్ హల్దియా వెల్లడించారు. ఈ యేడాది తొలి అర్థభాగంలో న్యూటెక్ సంస్థ యాత్రా మాత్రమే లిస్ట యింది. రూ.775 కోట్లు సమీకరించింది. అయితే గతేడాది దిగ్గజాలు పేటిఎం, జొమాటో, నైకా లిస్టకావడం విశేషం. ప్రస్తుతం మార్కెట్లు ఒడుదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కారణంగా ద్వితీయార్థంలో పలు కంపెనీలు ఐపిఒలను చేపట్టనున్నట్లు హాల్దియా అభిప్రాయపడ్డారు. సుమారు రెండు దశాబ్దాల తదుపరి టాటా గ్రూప్ నుంచి టాటా టెక్నాలజీస్ లిస్ట్ కానుంది. ఇంతకుముందు 2004లో బాంబే హౌస్ కంపెనీ ఐటి సేవల దిగ్గజం టిసిఎస్ పబ్లిక్ ఇష్యూకి వచ్చిన విషయం విదితమే. ఆటో రంగ దిగ్గజం టాటా మోటార్స్ అనుబంధ కంపెనీ టాటా టెక్నాలజీస్ హై ఎండ్ టెక్ సొల్యూషన్స్ అందిస్తోంది. ఆటోమోటివ్ ఇఆర్అండ్‌డి సర్వీసులు సమకూర్చుతున్న కంపెనీ ఐపిఒలో భాగంగా మాతృ సంస్థ టాటా మోటార్స్ 8.11 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచనున్నట్లు అంచనా. ఈ యేడాది ఆగస్టు, సెప్టెంబర్‌లలోనే అత్యధికంగా 21 కంపెనీలు ఐపిఒలు చేపట్టాయి. వీటిలో మ్యాన్‌కైండ్ ఫార్మా రూ.4,326 కోట్లు, జెఎస్ డబ్ల్యూల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.2,800 కోట్లు, ఆర్ఆర్ కేబుల్ రూ.1,964 కోట్లు సమీకరించాయి. అతితక్కువగా ప్లాజా వైర్స్ రూ.67 కోట్లు అందుకుంది.



## భారత్ నుంచి మొబైల్ ఎగుమతులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు నాటికి భారత్ నుంచి మొబైల్ ఫోన్ల ఎగుమతులు దాదాపు రెండింతలు పెరిగాయని పరిశ్రమ సంఘం తెలిపింది. తాజాగా విడుదల ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) అంచనాల ప్రకారం, మొబైల్ ఫోన్ ఎగుమతులు ఆగస్టు సమయానికి దాదాపు రూ.45,700 కోట్లకు చేరుకున్నాయి. గతేడాది ఏప్రిల్-ఆగస్టు మధ్య భారత్ నుంచి మొబైల్ ఫోన్ ఎగుమతులు సుమారు రూ.24,850 కోట్లుగా నమోదయ్యాయి. అందులో రూ.23వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన మొబైల్‌ఫోన్‌లతో ఆపిల్ అత్యధిక ఎగుమతులను సాధించింది. దీంతో మొత్తం ఎగుమతుల్లో సగానికి పైగా వాటాను దక్కించుకుంది. ప్రపంచ వాణిజ్యంలో సవాళ్లు ఉన్న నేపథ్యంలో భారత్ నుంచి మొబైల్‌ఫోన్ల ఎగుమతులు 80శాతానికిపైగా భారీ వృద్ధిని సాధించాయని ఐసిఇఎ చైర్మన్ తెలిపారు. ఐసిఇఎ ప్రకారం 2022-23లో భారత్ నుంచి మొబైల్ ఫోన్ల ఎగుమతులు రూ.90 వేల కోట్ల కంటే ఎక్కువగా జరిగాయి. అంతకుముందు 2021-22లో రూ.45వేల కోట్ల విలువైన ఎగుమతులు నమోదయ్యాయి. ఈ యేడాదికి ప్రభుత్వం రూ.లక్షల కోట్ల విలువైన ఎగుమతులను లక్ష్యంగా భావిస్తోంది. ఇప్పటికే 2025-26 నాటికి రూ.25 లక్షల కోట్ల ఎలక్ట్రానిక్స్ తయారీని సాధించాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. అందులో ఎగుమతుల ద్వారానే రూ.10 లక్షల కోట్లను అందుకోవాలని భావిస్తోంది. 2025-26 నాటికి రూ.41.5 లక్షల కోట్ల మొబైల్ ఫోన్ల ఎగుమతులు జరుగుతాయని ప్రభుత్వ అంచనా.



## కస్టమర్లకు ఇంటర్నెట్ కష్టాలు!

**ముంబై, అక్టోబరు 14:** జాతీయ స్థాయిలో ఇంటర్నెట్ సరఫరాకు సంబంధించి గత ఆరునెలలుగా వందలాది ఫిర్యాదులు నమోదయ్యాయి. బ్రాడ్ బ్యాండ్, ఫైబర్, డిఎస్ఎల్ సేవలపై కొన్ని సంస్థలు ఇంటర్నెట్ అంతరాయంపై సర్వే నిర్వహించాయి. ఇంటర్నెట్ సేవలు అందించే కంపెనీలు దాదాపు రూ.75 వేల కోట్లతో వినియోగదారులకు సదుపాయాలు ఏర్పాటు చేస్తామని చెబుతున్నాయి. అయినప్పటికీ, కనెక్టివిటీ కష్టాలు మాత్రం తప్పడం లేదు. నిరంతరం ఇంటర్నెట్ సరఫరాలో తీవ్ర అంతరాయంతో ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో 56శాతం మంది నెట్ కనెక్షన్‌లో అంతరాయం వల్ల ఇబ్బందిపడుతూ సంబంధిత సంస్థలకు ఫిర్యాదు చేస్తున్నారు. కంపెనీలు ముందుగా వాగ్దానం చేసిన వేగం కంటే నెట్ తక్కువ వేగంతో వస్తుందని ఫిర్యాదులో తెలిపారు. వీరిలో 21శాతం మంది ప్రతి నెలా మూడు సార్లకుపైగా ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దేశం అంతటా 303 జిల్లాల నుంచి 51వేల మందితో ఈ సర్వే నిర్వహించారు. ఇందులో 67శాతం పురుషులు, 33శాతం మహిళలు ఉన్నారు. 46శాతం మంది వినియోగదారులు తమ ఫిర్యాదులను పరిష్కరించడానికి సర్వీస్ ప్రొవైడర్లు 24 గంటల కంటే ఎక్కువ సమయం తీసుకుంటున్నారని తెలిపారు. రిమోట్ వర్క్, వర్క్ ఫ్రం హోం, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, ఎంటర్‌టైన్‌మెంట్ వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని నివేదిక చెబుతుంది. 70శాతం మంది యూజర్లు ఇంటర్నెట్ సరఫరాలో మెరుగైన సేవలదించే ఇతర సర్వీస్ ప్రొవైడర్‌కు మారడానికి ఆసక్తిగా ఉన్నట్లు సర్వే వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.